నమూనా గత నాలుగేళ్లుగా వెలుగులో...
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 302, పేజీలు : 10+6 వెల : 6.50

'సుప్రీం'లో మహిళా న్యాయమూర్తుల బెంచ్ 5లో

నినాదానికే పరిమితమైన గరీబీ హఠావో : ప్రధాని

## రాష్ట్రానికి మరో జాతీయ రహదారి



### కడప-రేణిగుంట ఎక్స్‌ప్రెస్ హైవే మొదటి ప్యాకేజికి రూ. 1732 కోట్లు

### కేంద్ర రవాణా మంత్రి గడ్కరీ వెల్లడి

**రాజంపేట అర్బన్, డిసెంబరు 1 ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరో జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. మహారాష్ట్రలోని సోలాపూర్-చెన్నై ఎకనమిక్ కారిడార్ నిర్మాణంలో భాగంగా కడప - చిత్తూరు జిల్లాల మధ్య కడప-రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపడుతున్నారు. 2 ప్యాకేజిలుగా నిర్మించిన ఈ జాతీయరహదారి నిర్మాణంలో భాగంగా మొదటి ప్యాకేజికి 1732.66 కోట్లతో నిర్మించేందుకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరి గురువారం తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ రహదారుల నిర్మాణం సోలాపూర్ - చెన్నై ఎకనమిక్ కారిడార్ నిర్మాణంలో కీలకం కానుంది. అంతేగాకుండా నేరుగా ఈ రహదారి నిర్మాణం వల్ల ప్రయాణ దూరం భారీగా తగ్గనుండడమే కాకుండా ట్రాఫిక్ గ్రీన్‌ఫీల్డ్ హైవేలో ట్రాఫిక్ పెరుగుతోంది. కాగా కడప - రేణిగుంట హైవే నిర్మాణాన్ని 122 కిలోమీటర్లు దూరం నిర్మించనున్నారు.
కడప జిల్లా సరిహద్దుల నుండి సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, పుల్లంపేట, ఓబుల వారిపల్లె, రైల్వేకోడూరు, రేణిగుంట మండలాల మీదుగా వెళుతోంది. మొదటి ప్యాకేజి కడప నుండి ప్రారంభమై ఓబులవారిపల్లె చిన్నఓరంపాడు వరకు 64.2 కిలోమీటర్లగా నిర్ణయించారు. ఈ ప్యాకేజిపై ప్రస్తుతం కేంద్ర రదారుల మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. మొదటి ప్యాకేజిపనులకు ఈ యేడాది జులై 22న ≫2

# వైద్యం మరింత 'సాంకేతికం'

- 'ఫ్యామిలీ డాక్టర్' కోసం మరో 260 సంచార వాహనాలు
- 104 నంబర్‌కు ఫిర్యాదులు
- సహజ కాన్పులకూ ఆరోగ్యశ్రీ
- వైద్య ఆరోగ్య రంగంపై సమీక్షలో సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యరంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఆరోగ్యశాఖలోని ఆశా వర్కర్ల స్థాయి వరకు కుడా ట్యాబులు/సెల్ ఫోన్లు ఇవ్వాలన్నారు.ఇందులో ఆరోగ్యశాఖకు సంబంధించిన అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్యశ్రీ సహా వివిధ కార్యక్రమాలకు సంబంధించి యాప్‌లో ఉంచాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు సిఎం జగన్ వెల్లడించారు. ఆరోగ్యశ్రీ సేవల విషయంలో జరిగిన ఏమైనా తప్పులుంటే కచ్చితంగా చర్యలు తీసుకోవాలన్నారు. డయాలసిస్ రోగులకు 108 అంబులెన్స్ అందుబాటులో ఉండాలన్నారు. గురువారం వైద్యఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో కీలక సమీక్షను నిర్వహించారు.
అక్టోబరు21 నుంచి రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పథకం అమలును సిఎం జగన్ ఈ సమావేశంలో సమీక్షలో ఆరా తీసారు. 26జిల్లాల్లో నెలరోజుల్లో వ్యవధిలో 7166 విలేజీ క్లినిక్‌ల్లో రెండు సార్లు చొప్పున, 2866 విలేజీ క్లినిక్‌లలో ఒకసారి చొప్పున ఫ్యామిలీ డాక్టర్ 104 వాహనంతో పాటు వెళ్లారని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు.ఈ నెలాఖరు నాటికి 104 సంచార వైద్యవాహనాలు మరో 260 అందుబాటులోకి వస్తాయన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో 7,86,226 మందికి సేవలను అందించినట్లు అధికారులు సిఎం జగన్‌కు వెల్లడించారు. హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వారిని 1,78,387 మందిని గుర్తించామన్నారు. 1,25,948 మంది మధుమేహంతో బాధపడుతున్న వారిని గుర్తించినట్లు వివరించారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌కు సంబంధించిన పర్యవేక్షణ కోసం సమర్ధ యంత్రాంగం ఉండాలన్నారు. రాష్ట్ర, అసెంబ్లీ, మండల సాయిలో ఈ అధికార యంత్రాంగానికి సంబంధించి అధికారులుండాలన్నారు. రాష్ట్ర,జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఉండాలన్నారు. ఆరోగ్య రంగంలో ఏలాంటి ఫిర్యాదైన 104 ద్వారా స్వీకరించాలన్నారు. విలేజీ క్లినిక్‌లు సహా అన్ని చోట్ల నెంబరు ఉండాలన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ కింద పూర్తి వివరాలు,అవగాహన ప్రజలకు అందించాలన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌కు సంబందించిన సమగ్ర సమాచారం ఎఎన్‌ఎం, ఆశావర్కర్లు దగ్గర అందుబాటులో ఉండా ≫2



## జి20 సారథ్యం చేపట్టిన భారత్

### దక్షిణాది దేశాల వాణిని వినిపిస్తాం: జైశంకర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ప్రపంచంలో బలమైన ఆర్థిక వృద్ధి ఉన్న 20 దేశాల కూటమికి భారత్ ఏడాది పాటు అధ్యక్షబాధ్యతలునిర్వహిస్తోంది. ఇప్పటివరకూ ఈస్థానంలో ఉన్న ఇండోనేసియా నుంచి అధ్యక్షబాధ్యతలను ఇటీవల జరిగిన జి20 సదస్సులోభారత్ చేపట్టింది. ఏడాదిపాటు ఈ పదవిలో కొనసాగుతుంది.



దేశవ్యాప్తంగా 32 ప్రాంతాల్లో వివిధ అంశాలపై 200 సమా వేశాలునిర్వహిస్తారు. జి20 అధ్యక్షబాధ్యతల నేపథ్యంలో భారత్‌ప్రత్యేక లోగోను కూడా రూపొం దించింది. దేశంలోని వంద స్మారక చిహ్నాలపై ఈలోగోను ప్రదర్శించే ఏర్పాట్లు చేసారు. ఈ లోగోను త్రివర్ణపతాకం స్ఫూర్తితోరూపొందించారు. ఈసందర్భంగా భారత విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ మాట్లాడుతూ దక్షిణాది ప్రపంచ దేశాలవాణిని జి20లో సమర్థవంతంగా వినిపించేందుకు ఛాన్స్ లభించిందని, ఇంధనం, ≫2

## ఆ 180 ఎకరాలెక్కడివి?

### మంత్రి జయరామ్‌కు సిబిఐ నోటీసులు

### కుటుంబీకుల పేరుతో రిజిస్ట్రేషన్

### ఏక కాలంలో కొనుగోలుపై ఐటి ఫోకస్



**కర్నూలు,డిసెంబరు 1,ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం కుటుంబానికి ఐటి నోటీసులు జారీ చేసింది. ఈ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఏకకాలంలో 180ఎకరాలుభూమి ఎలాకొనుగోలు చేశారు అనే అంశంపై ఐటి శాఖ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. ఈ భూమి అంతా కూడా తన కుటుంబ సభ్యుల పేరిట ఒకేరోజు రిజిస్ట్రేషన్ కావడం అంతా నగదు ఎలా సమకూర్చారనేదానిపై ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంసంగా మారింది. అయితే రాష్ట్ర మంత్రి జయరాం మాత్రం ఐటి నోటీసులు జారీ అనేది అబద్దమని ఇది కేవలం ప్రతిపక్షం బురదజల్లే కార్యక్రమం అని కొట్టి పడేస్తుండడం కొసమెరుపు. మొదటి నుండి మంత్రిని అనేక ఆరోపణలు చుట్టుముడుతూ ఉక్కిరిబిక్కిరి పెడుతున్నాయి. తెలంగాణ మంత్రుల ఇంట కేంద్ర సంస్థల దాడుల నేపథ్యంలో మంత్రి జయరాం సతీమణికి ఐటి నోటీసులంటూ వస్తున్న వార్త రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీసింది. మంత్రి సొంత నియోజకవర్గం ఆలూరు మండల పరిధిలోని ఆస్పరి, చిన్నహోతూరు, పెద్దహోతూరు గ్రామాల్లో గతంలో 180ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. అప్పట్లో తన భార్య రేణుకమ్మ పేరుతో 30ఎకరాల రిజిస్ట్రేషన్ చేయగా మిగిలిన భూమిని తన కుటుంబ సభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చడానికి ఐటి శాఖ మంత్రి భార్యకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

**ఈ భూముల వెనక కథ కమామిషు..**

2004ప్రాంతంలో ఆస్పరి, చిన్నహోతూరు, పెద్ద హోతూరు గ్రామాల పరిధిలో సుమారు 180 ఎకరాల భూమిని ఇతిన కంపెనీ మార్కెట్ విలువలో నాలుగో వంతుకు కొనుగోలు చేసింది. ఎకరం ధర వేలలోపు ఉన్నట్లు భాదిత రైతులు చెబుతున్నారు. ఈ భూములు ఫ్యాక్టరీ నెలకొల్పడానికి కొంటున్నానని పొలం ఇచ్చిన రైతుల ప్రతి ఇంటిలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని ఇతినా కంపెనీ చెప్పడంతో అప్పట్లో రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారు. అయితే ఇతినా చెప్పిన మాట నిలబెట్టుకోలేకపోయింది. ఆలు లేదు సూలు లేదు కొడుకుపేరు సోమలింగం అన్నట్లు భూముల యితే కొనింది కానీ అక్కడ ఎలాంటి ఫ్యాక్టరీ కట్టలేదు ప్రతి ఇంటికి ఉద్యోగం ఇవ్వలేదు. రైతులకు మొహంచాటేసిన ఇతినా కంపెనీ పొలిటికల్‌గా అప్రోచ్ అయితే తన సమస్యకు పరిష్కారం దొరుకుతుంది పొలిటికల్ లీడర్ అయితేనే రైతుల నుండి భూములు స్వాధీనం చేసుకోగలడని భావించి ఇతినా కంపెనీ ఎండి మంజునాథ్ మంత్రి గుమ్మనూరు జయరాంను ఆశ్రయించారు. అక్కడే మంత్రి తన అధికారానికి పదునుపెట్టాడు.
ఎండి వైఫల్యాన్ని పసిగట్టి ఆ మేరకు ఆ రైతుల భూములను కొనుగోలు చేయడానికి రంగంలో దిగారు. కంపెనీతో ఓ రేట్ మాట్లాడుకుని రైతులకు ఒక ధర ప్రకారం 180ఎకరాల భూమిని తన కటుంబ సభ్యుల పేరుతో వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాక మంత్రి కొనుగోలు చేశారు. అన్నేసి ఎకరాలు ఏకకాలంలో కొనడంపై అప్పట్లో పెద్ద దుమారం రేగింది. ఈ భూమి కొనుగోళ్ల వ్యవహారంపై అతి తక్కువ సమయంలో అంత డబ్బు ఎలా జమ చేశారనేది ఐటికి కంటి మీద కునుకు లేకుండ చేస్తూ నోటీసులు జారీ అనే అంశం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగిస్తుంది.

**ఎండి ఫోర్జరీ సంతకాలు చేశాడని పోలీస్ కేసులు..**

ఈ భూముల అమ్మకం బాగోతం గుట్టుగా సాగిందని కంపెనీ డైరెక్టర్‌గా తన ప్రేమయం లేకుండా తన సంతకాలను అన్న మంజునాథ్ ఫోర్జరీ చేసాడని తమ్ముడు మను బెంగళూరు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. అన్నదమ్ముల మధ్య విభేదాలుతలెత్తి పోలీస్‌కేసులు చేసుకోవడంతో ≫2



రోడ్డుపై బైఠాయించిన చంద్రబాబు టిడిపి శ్రేణులు

## ముందడుగుకు కృషిచేస్తే అడుగు వేయనివ్వరా?

### పోలవరం ప్రాజెక్టువద్ద చంద్రబాబును ఆపిన పోలీసులు

### రోడ్డుపైనే బైఠాయించిన మాజీ సిఎం, ప్రాజెక్టు వద్ద తీవ్ర ఉద్రిక్తత

### వైఎస్సార్సీని బంగాళాఖాతంలో కలపాలి: చంద్రబాబు

**పోలవరం, నరసాపురం - ప్రభాతవార్త :** తమ్ముళ్లా.... పోలవరం నాకు ఏమన్నా కొత్తా... నేను ముఖ్యమంత్రిగావుండగా ప్రతి నెలా ఒకసారి వచ్చేవాడిని. అవునా..కాదా మీరే చెప్పండి అని చంద్రబాబు అన్నప్పుడు జనం పెద్ద ఎత్తున అవును అవును అంటూ హర్ష ధ్వానాలు చేసారు. అయితే పోలవరం ప్రాజెక్టు సందర్శకు మాత్రం మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ జాతీయ నాయకుడు చంద్రబాబును పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ప్రజలు పార్టీ శ్రేణులు పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. మాజీ ముఖ్యమంత్రిని అడ్డుకోవడం సబబుకాదని నిలదీసారు. చంద్రబాబు రెండు రోజుల పర్యటనలో అడుగడుగునా ఆటంకాలు ఎదురవ్వగా పోలవరం వచ్చేసరికి మొత్తం సీన్ మారిపోయింది. జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో పోలీసులు కూడా వారిని అదుపుచేయడం సాధ్యంకాలేదు.
దీనికి తోడు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు అనుమతివ్వాలని చంద్రబాబు పట్టుపట్టడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తతగా మారింది. ఆయన పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. తనను ఎందుకు అనుమతివ్వరో లిఖితపూర్వకంగా వ్రాసి ఇవ్వాలని డిమాండ్ చేసారు. పోలవరం విషయంలో తాను చేసిన అనేక పనులను ఈ సందర్భంగా ≫6



## గుజరాత్ తొలిదశలో 59.24% పోలింగ్

**అహ్మదాబాద్,డిసెంబరు 1:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిదశ 89 నియోజకవర్గాలకు గురువారం జరిగిన పోలింగ్‌లో సాయంత్రం ఐదు గంటలసమయానికి 59.24శాతం నమోదయింది. ఉదయం ఎనిమిది గంటలనుంచి ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. చివరి గంటలోనే పోలింగ్‌శాతం పెరిగిందని ఎన్నికల అధికారులు చెపుతున్నారు. ఐదు గంటలకుముందు వచ్చిన ఓటర్లతో గడువు ముగిసినాసరే పోలింగ్ కేంద్రాలవద్ద పోలింగ్‌కొనసాగుతోంది. మొదటి దశ ఎన్నికల్లో 788 మంది అభ్యర్థులు తమ భవిష్యత్తును పరీక్షించుకోనున్నారు. స్వల్ప సంఘటనలు మినహా పోలింగ్ 89స్థానాల్లోను ప్రశాంతంగానే జరిగింది. దక్షిణ గుజరాత్; సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో మొదటిదశ పోలింగ్ ముగిసింది. పోస్టల్ బ్యాలట్లు, కొన్ని చివరి ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్‌కేంద్రాల సమాచారాన్నికూడా జోడించాల్సి ఉందని ఎన్నికల సంఘం ప్రకటించింది. కొన్నిచోట్ల పోలింగ్ కొద్దిసేపునిలిచిపోయింది. ఇవిఎంలు మొరాయించడంతో కొన్నిచోట్ల, కొన్నిచోట్ల వివిపాట్‌లు పనిచేయకపోవడం వల్లకూడా పోలింగ్ కొంతసేపుఆగింది. తిరిగి వాటిని కొత్త వాటితోమార్చడంతో పోలింగ్‌ను పున ≫2



## చంపేస్తున్న చలి

### దట్టమైన పొగమంచు.. ముంచంగిపుట్టులో 7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు

**ముంచంగిపుట్టు, డిసెంబరు 1, ప్రభాతవార్త :** ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చలి పులి తన ప్రతాపాన్ని చూపుతుంది. గడిచిన కొద్దిరోజులు అంతంత మాత్రంగా ఉన్న చలి గురువారం తన ప్రతాపాన్ని చూపింది. దీంతో సరిహద్దు ప్రాంతాల గిరిజనులు గజగజ వణికిపోతున్నారు. ముంచంగిపుట్టు మండలంలో రోజురోజుకూ చలి తీవ్రత పెరిగి ఉష్ణోగ్రతలు కనిష్టస్థాయికి పడిపోతున్నాయి. దీంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలం పనులు, ఇతర పనులు ≫2

## ప్లాస్టిక్ వినియోగంపై భారీ జరిమానాలు

### ఉత్పత్తుల దిగుమతి, తయారీపై తొలి తప్పుకు రూ.50వేలు, రెండో సారి చేస్తే రూ.లక్ష జరిమానా


**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్లాస్టిక్ వ్యర్ధాల నిర్వహణకు సంబంధించిన నిబంధనల్లో ఎపి ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొచ్చింది.ఇందుకు సంబంధించి ఒక పర్యాయం వినియోగించి పడవేసే(సింగిల్ యూజ్) ప్లాస్టిక్ ఉత్పత్తులపై భారీగా జరిమానాలు విధించేందుకు ప్రభుత్వం కార్యరంగం సిద్ధం చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా జరిమానాలువేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు ≫2

## 7న 'జయహో బిసి' మహాసభ

### రాష్ట్రవ్యాప్తంగా 84వేల మంది కీలక బిసి నేతలకు ఆహ్వానం

### ముఖ్యఅతిథిగా సిఎం వైఎస్ జగన్

### పార్టీ పార్లమెంటరీ నేత ఎంపి విజయసాయిరెడ్డి



**అమరావతి, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ఆధ్వర్యంలో డిసెంబరు 8న చేపట్టాలనకున్న బిసిల ఆత్మీయ సదస్సును ఒక రోజు ముందుగానే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని పార్టీ పార్లమెంటరీ నేత , ఎంపి విజయసాయిరెడ్డి తెలిపారు. గురువారం విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో జయహో బిసి మహా సభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా బిసినేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎంపి విజయసాయిరెడ్డి 7వ తేదీ ఉదయం 8 గంటలకు మొదలయ్యే ఈ సమావేశం సాయంత్రం వరకు కొనసాగుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కీలక ప్రసంగం చేయనున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో జోనల్ వారీగా బిసి సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

**బిసి కులాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిన ఏకైక సిఎం జగన్: జంగా కృష్ణమూర్తి**

డిక్లరేషన్‌లో పొందుపరిచిన అంశాలతోపాటు చెప్పని కొత్త అంశాలను కూడ చేర్చి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. ఎన్నికల ముందే బిసి డిక్లరేషన్‌ను ప్రకటించారన్నారు. అధికారంలోకి వచ్చాక బిసి డిక్లరేషన్‌లో చెప్పిన ప్రతిఅంశాన్ని ఈ ప్రభుత్వం అమలు చేయటం జరిగిందన్నారు.

**బిసిలను వెన్నుముక కులాలుగా వర్ణించిన గొప్పనేత జగన్: మంత్రి 'చెల్లుబోయిన'**

గ్రామస్థాయంలో సర్పంచ్‌నుంచి ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, కార్పొరేషన్ల చైర్మన్లు, మెంబర్లు, ఆలయ కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు, బిసి కార్పొరేషన్లు, డైరెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల, పార్లమెంట్ సభ్యులవరకు అందరూ ఈ సమ్మేళనానికి హాజరవుతారని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. బిసిలనువెన్నుముక కులాలుగా వర్ణించిన గొప్పనాయకుడు సిఎం జగన్ అనిఅన్నారు. ఈ సమా వేశంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, బూడి ముత్యాలనాయుడు, జోగి రమేష్, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, మార్గాని భరత్ తదితరులు హాజరయ్యారు.

ఉజ్జయినిలో రాహుల్ జోడో యాత్ర 5లో



గురువారం సిఎం జగన్‌ను కలుసుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి

# సిఎంను కలుసుకున్న కొత్త సిఎస్

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను చేపట్టిన డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆ హోదాలో తొలిసారిగా సిఎం జగన్‌ను కలుసుకున్నారు .గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కార్యాలయంలో ఆయనను కలుసుకున్న సీఎస్ జవహర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాన్ని సిఎంకు అందించారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని సిఎం జగన్‌కు ప్రభుత్వప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షస్తూ ప్రభుత్వాన్ని అన్ని విధాలుగా ప్రగతిపథంలో నడిపిస్తానని తెలిపారు. ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జవహర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.సమీర్‌శర్మ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిన్నటి వరకు పనిచేసారు.ఆయన పదవి విరమణ చేయడంతో ఆయనను ప్రభుత్వసేవలకు వినియోగించుకునే ఉద్దేశంతో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్‌గా,ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ టూ చీఫ్ మినిష్టర్‌గా నియమించారు.అప్పటి వరకు సీఎం జగన్‌కు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జవహర్‌రెడ్డిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించారు.ఆయన స్దానంలో వ్యవసాయ. పశుసంవర్ధకశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న పూనం మాలకొండయ్యకు సీఎంవో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఏపీ ప్రభుత్వం నియమించింది.నూతన .పదవి బాధ్యతలను స్వీకరించిన డాక్టర్ సమీర్‌శర్మ, పూనం మాలకొండయ్యలు గురువారం సీఎం జగన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు,.తమను కీలక పదవుల్లో నియమించి నందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ జరిమానాలు

≫ జారీ చేసింది.అటవీ పర్యావరణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ పేరిట ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి.పాలిథిన్ క్యారీ బ్యాగుల ఉత్పత్తి,విక్రయాలు, ఈ కామర్స్ కంపెనీలపైనా దృష్టి పెట్టాలని ఏపీ కాలుష్య నియంత్రణ మండలికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.నిషేదించిన ప్లాస్టిక్ ఉత్పత్తుల దిగుమతి తయారీపై తొలిసారిగా తప్పు పరిగణిస్తే రూ.50వేలు, రెండో సారి రూ.లక్ష జరిమానా విధించాలని ఆదేశించింది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను నిల్వ చేసినా,పంపిణీ చేసినా డిస్ట్రిబ్యూటర్ స్దాయిలో రూ.25వేల నుంచి రూ.50వేల వరకు జరిమానా విధిస్తారు.దీంతో పాటు సీజ్ చేసిన ఉత్పత్తులపై కేజీకి రూ.10 చొప్పున జరిమానా వేయనున్నారు.వీధి వ్యాపారులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లను వినియోగిస్తే రూ.2500 నుంచి రూ.5వేల వరకు జరిమానా విధించాలని ప్రభుత్వం ఆదేశాల్లో స్పష్టంచేసింది. దుకాణాలు,సంస్దలు,మాల్స్ తదితర ప్రదేశాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను విక్రయిస్తే రూ.20వేల నుంచి రూ.40వేలు వరకు జరిమానా విధించనున్నారు.

# వైద్యం మరింత 'సాంకేతికం'

≫ లన్నారు. ఆరోగ్యశ్రీలో వైద్య చికిత్సలు మే 2019 ఆరోగ్యశ్రీ కింద వైద్యచిక్సిత సంఖ్య 1059గా ఉంది.జనవరి 2020లొ 2059కి పెంచుతూ సీఎం జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.వైద్యం ఖర్చు రూ.1000లకు మించితే ఆ బిల్లులను ఆరోగ్యశ్రీ పరిధిలో చెల్లింపుకు నిర్ణయించారు. జూలై2020లో 2200లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా 54 క్యాన్సర్ చికిత్స ప్రొసీజర్లను చేర్చారు.నవంబర్ 2020లో 2436కి వైద్యసేవలు పెంచారు. బోన్ మ్యారోతో పాటు 235 ప్రొసీజర్లు చేర్చారు.మే-జూన్ 2021లో 2446కు ఆరోగ్యశ్రీ చికిత్సలకు పెంచారు.వీటిల్లో 10 కోవిడ్ ప్రొసీజర్లు చేర్చారు.2022లో 3255కు పెంచుతూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు.తాజాగా 809 వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.కొత్త ప్రొసీజరులతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసేవలు వెంటనే అందుబాటులోకి వస్తాయన్నారు.ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలో అక్కడ అందే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు.కొత్తగా 809 వైద్యచికిత్సలను ఆరోగ్యశ్రీలో చేర్చామన్నారు.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎటువంటి బకాయిలు లేకుండా చూస్తున్నామన్నారు. ఎంపానెల్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం,విశ్వాసం కలిగిందన్నారు.మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారుఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్దితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నాన్నారు.అనుభవం.సమర్ధత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ పైలెట్‌ప్రాజెక్ట్‌గా అమలు చేస్తున్నామన్నారు. వచ్చే ఉగాది నాటికి రాష్ట్రమంతటా విస్తరిస్తామన్నారు. విలేజీ క్లినిక్‌లో మందులకు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సిఎం జగన్‌కు ఈసమావేశంలో వివరించారు.రాష్ట్రంలో విలేజీ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. ఆరోగ్యశ్రీ కేసులకు చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో చూసే ఆడిట్ కూడా ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో జరగాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇబ్బందులు ఎదరుయితే ప్రభుత్వం దృష్టికి రోగులు తీసుకొచ్చేలా మనం టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జగనన్న మాతో ఉన్నాడు,ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరాలో సాయం అందుతుందనే నమ్మకం ప్రజల్లో ఎర్పడిందన్నారు.

తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్దిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్దాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.భారత్‌సహా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కాన్సర్ మరణాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.మన రాష్ట్రంలోను క్యాన్సర్ మరణాలు అధికంగా వున్నాయన్నారు.ఒక్క 2020లోనే 34వేలమంది క్యాన్సర్ మరణాలు సంభవించాయన్నారు.అధికారుల నివేదికను అనుసరించి ప్రాథమిక దశలో ఈ వ్యాధిని గుర్తించనందువలనే మరణాలు జరుగుతున్నాయన్నారు.విలేజీ క్లినిక్ నుంచి క్యాన్సర్‌ను గుర్తించే చర్యలు చేపడతామన్నారు.

విశాఖ,తిరుపతి, గుంటూరులో క్యాన్సర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పెట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని రీతిలో వైద్యఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నాంఈ సమీక్షా సమావేశానికి వైద ్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి, ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు జె.నివాస్, ఏపీ వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ అండ్ ఎండీ డి,మురళీధర్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎన్ హరీంద్ర ప్రసాద్, వైద్యఆరోగ్య శాఖ డీజీ డ్రగ్స్ రవిశంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




ప్రపంచ ఎయిడ్స్‌డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కేంద్ర కుటుంబ సంక్షేమ కార్యదర్శి గోపాలకృష్ణన్ తదితరులు

# రహదారి

≫ టెండర్లు పిలిచారు. ఇప్పటికి 3 సార్లు టెండరు గడువును పొడిగించారు. తాజాగా కూడ ఈనెల 28 నాటికి చివరి గడువుగా నిర్ణయించారు. మొదటి ప్యాకేజి 1200 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచారు. తాజాగా కేంద్ర మంత్రి ప్రకటనను పరిశీలిస్తే అంచనా వ్యయం 532 కోట్లు పెరిగినట్లు తెలుస్తోంది. మొదటి ప్యాకేజిలోనే చెయ్యేరునదిపై భారీ వంతెనను సుమారు కిలోమీటరు దూరం నిర్మించనున్నారు. అలాగే సిద్ధవటం మండలంలో ఓ ఫ్లైఓవర్‌ను కూడ నిర్మించనున్నారు. మొదటి ప్యాకేజి 532 కోట్లు పెరిగిన నేపథ్యంలో రెండో ప్యాకేజి 57.7 కిలోమీటర్ల దూరం మరింత పెరుగుతుందో వేచి చూడాల్సి ఉంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో ప్రస్తుతం ఆయా మండలాల మీదుగా జరుగుతున్న రహదారి దాదాపు 80 శాతం శేషాచల అటవీ ప్రాంతంలోనే వెళ్లనుంది. దీనివల్ల ప్రధాన ట్రాఫిక్ గ్రీన్‌ఫీల్డ్ హైవేమీదుగా సాగనుంది. సాధారణ ట్రాఫిక్ ప్రస్తుతం ఉన్న రోడ్డుమీదుగా జరగనుంది.

# ఆ 180 ఎకరాలెక్కడివి?

≫మంత్రి కుటుంబ సభ్యులు సైతం ఎండి మంజునాథ్‌పై ఆస్పరి పోలీస్‌స్టేషన్‌లో అప్పట్లో కంప్లైంట్ ఇచ్చారు. ఎండిపై తమ్ముడు పెట్టిన ఫోర్జరీ సంతకాల కేసు మంత్రి కుటుంబీకులు పెట్టిన చీటింగ్ కేసు రెండు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐటి నోటీసుల వ్యవహారం రచ్చరచ్చగా మారింది. అదేమోగాని మొదటి నుండి మంత్రి జయరాంపై ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. గతంలో కొడుకుపై బెంజ్‌కారు భాగోతం తమ్ముళ్లమూలంగా గతంలో పేకాట వ్యవహారం రాష్ట్రనలుమూలల మారుమోగిన సంగతి విధితమే. ఇతినా కంపెనీ ఎండి డైరెక్టర్ ఇద్దరు కూడా అన్నదమ్ములు కావడం,వీరి సొంత గ్రామం కూడా ఆలూరు నియోజకవర్గం చిన్నహోతూరు కావడం గమనార్హం.

# చంపేస్తున్న చలి

≫ చేసుకునేందుకు ఉదయం, సాయంత్రం బయటకు వచ్చేందుకు సహసించలేకపోతున్నారు. ముంచంగిపుట్టులో గురువారం ఉదయం 7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. మంచు దట్టంగా కురుస్తుండటంతో రోజువారీ పనులకు వెళ్లే కూలీలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, బడికి వెళ్లే చిన్నారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచే చలిపులి తన ప్రతాపాన్ని చూపిస్తుంది.

## వారం - వర్జ్యం

**2-12-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ
నవమి ఉ.09-30; పూర్వాభాద్ర ఉ.09-29
వర్జ్యం సా.06-46 ల 08-18
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## ఒడిశా రోడ్డు ప్రమాదంలో
# విశాఖ వాసుల మృతి
### ఆగివున్న లారీని ఢీకొట్టిన కారు, అక్కడికక్కడే నలుగురు మృతి

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రం ఖుర్దా రోడ్డు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగివున్న లారీని వెనుక నుంచి కారు ఢీకొన్న సంఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. గురువారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ విషాద సంఘటనలో విశాఖకు చెందిన నలుగురు వ్యక్తులు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. అందులో నగరంలోని బీచ్ రోడ్డు ప్రాంతానికి చెందిన బ్యూటీషియన్ మారియా ఖాన్ (24), విశాలాక్షినగర్ ప్రాతానికి చెందిన రాఖీ (45), ఫొటోగ్రాఫర్ కబీర్‌తో పాటు మరో వ్యక్తి చనిపోయినట్టు ప్రాథమిక సమాచారం. ఈ నలుగురు భువనేశ్వర్‌లోని ఓ వివాహానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్టుగా తెలుస్తోంది. సంఘటన గురించి తెలిసిన వెంటనే మృతుల బంధువులు స్నేహితులు హుటాహుటిన ఖుర్దాకు బయలుదేరి వెళ్లారు.

# చేపట్టిన భారత్

≫ఆహారం, ఎరువులపరంగా ఎదురవుతున్న సమస్యలను ఈ వేదికపై చర్చించే అవకాశం లభించిందన్నారు. సుస్థిర అభివృద్ధి, వాతావరణ కార్యాచరణ, పర్యావరణ పరిస్థితుల ఈవేదికపై చర్చకు రాకపోవచ్చని అంచనా. అందకుమించిన కీలక అంశాలు ఈ వేదికపై చర్చించేందుకు నిర్ణయించారు. ఢిల్లీలోజరిగిన ఒక వర్సిటీ కనెక్ట్ కార్యక్రమంలో జైశంకర్ మాట్లాడుతూ జి20 అధ్యక్షబాధ్యతలుచేపట్టడం ఒక సంక్లిష్టసమయంలో అంతర్జాతీయ వ్యవహారాలను పర్యవేక్షించే అరుదైన అనుభవం దక్కిందన్నారు. పర్యావరణ జీవనశైలిపై ఎక్కువ ఫోకస్ ఉంటుందని,వాతావరణ సహిత అభివృద్ధితోపాటు వ్యక్తిగత జీవన శైలి, జాతీయ స్థాయిలో సుస్థిర అభివృద్ధి వంటివి ఉంటాయని ఆయన అన్నారు. భారత్ జి20 అధ్యక్షస్థానం ఆసాంతం సంప్రదింపులు, సమిష్టితత్వం,నిర్ణయాత్మకంగాను ఉంటుందని జైశంకర్ వివరించారు. భారత్ జి20 సంచాలకులు సమన్వయకులు హర్ష్‌వర్ధన్ ష్రింగ్లామాట్లాడుతూ భారతీయులకు జి20 అధ్యక్షత లభించే అరుదైన అవకాశం లభించిందన్నారు. భారత్ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వం, విభిన్న జాతుల జీవనశైలి, పర్యాటకరంగం, అభివృద్ధి చెందుతున్న తీరును ప్రపంచదేశాలకు చాటిచెప్పే అవకాశం కలిగిందన్నారు. జి20 షేర్పా అమితాబ్‌కాంత్‌మాట్లాడుతూ జి20 సదస్సుపరంగా ప్రధాన ఇనరేంద్రమోడీ ప్రపంచ సదస్సుకు అజెండాను నిర్ణయిస్తారన్నారు. ప్రపంచజిడిపిలో 85శాతం జి20 దేశాల్లోనే ఉందని, ప్రపంచజనాభాలో మూడింట రెండొంతులమంది జి20 దేశాల్లోనే ఉన్నందున ఎంతో అరైదన అవకాశం భారత్‌కు దక్కిందన్నారు. ప్రధాని నాయకత్వంలో జి20 కార్యాచరణ హితమైన సమ్మిళిత, సంస్కరణల వేదికగాను, భవిష్యత్తుకు దిక్సూచిగాను మారుతుందన్నారు.

# 59.24% పోలింగ్

≫రుద్ధరించారు. తాపిజిల్లాలోనే అత్యధికంగా ఓటింగ్ జరిగింది. 72.32శాతంగా ఉంది. గిరిజనజనాభా అధికంగా ఉన్న ఈ జిల్లాలో రెండు అసెంబ్లీస్థానాలున్నాయి. వ్యారా, నిజార్‌స్థానాల్లో ఉన్నాయి. నర్మదాజిలాల్లలో 68.09శాతంతో రెండోస్థానంలో నిలిచింది. సౌరాష్ట్రప్రాంతంలోని భావ్‌నగర్‌లో అతితక్కువగా అంటే 51.34శాతంనమోదు అయింది. నర్మదజిల్లాతోపాటు మరో నాలుగుజిల్లాల్లో 60శాతానికిపైగా పోలింగ్ నమోదయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. నవ్‌సారిలో 65.91శాతం, దంగ్‌లో 64.84, వల్సాద్‌లో 62.46, గిర్‌సోమ్‌నాథ్‌లో 60.46శాతంచొప్పున నమోదయ్యాయి. ప్రధాన పార్టీల కార్యకర్తలమధ్య స్వల్పఘర్షణలుమినహా మొదటిదశ పోలింగ్‌ప్రశాంతంగాముగిసిందని చెప్పింది.జామ్‌నగర్‌జిల్లాలోని జంజోద్‌పూర్ తాలూకా ధ్రాఫా గ్రామంలో స్థానికులు నిరసన వ్యక్తంచేసారు. మహిళలకు పురుషులకు వేరువేరు పోలింగ్‌కేంద్రాలు ఎందుకు ఏర్పాటుచేయలేదని నిలదీసారు. బాయ్‌కాట్‌చేస్తామనిప్రకటించారు. గతంలో వేరువేరు కేంద్రాలున్నాయని గుర్తుచేసారు. ఇక జునాగఢ్‌లో కాంగ్రెస్‌నేత ఒకరు పోలింగ్‌కేంద్రంలోకి వెళ్లేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో ఘర్షణ జరిగింది. తనభుజాలపై గ్యాస్‌సిలిండర్‌ను పెట్టుకుని ద్రవ్యోల్బణానికి నిరసన ప్రకటిస్తూ పోలింగ్‌కేంద్రానికి వచ్చారు. ఇలాంటి నిరసనలు మరికొన్నిప్రాంతాల్లోనుజరిగాయి. 104 ఏళ్ల రమిజాభాయి అనేవృద్ధురాలు పోస్టల్ బ్యాలట్‌కాకుండా నేరుగా పోలింగ్‌కేంద్రానికి వచ్చి ఓటువేసిందని ఎన్నికలసంఘం ప్రకటించింది. మొదటి మూడు గంటలపోలింగ్‌లో వివిధ కేంద్రాల్లో 33 బ్యాలట్‌మెషిన్లు, 29 కంట్రోల్ యూనిట్లు, 69 వివిపాట్‌లను మార్చినట్లు తెలిపింది. అన్నిజిల్లాల్లోను రిజర్వులో ఇవిఎంలు, కంట్రోల్‌యూనిట్లు, వివిపాట్‌లను ఉంచామన్నారు. ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే మార్చామన్నారు. మాజీ సిఎం విజయ్‌రూపాని, రాష్ట్ర బిజెపిచీఫ్ సిఆర్‌పాటిల్, రాజ్యసభ సభ్యుడుపరిమల్ నత్వాని, బిజెపి అభ్యర్థిజామ్‌నగర్‌నార్త్ రవిబాజడేజా, మాజీ విపక్షనేత పరేష్ ధనాని, రాష్ట్ర ఆమ్‌ఆద్మీపార్టీ అధ్యక్షుడు గోపాల్ ఇటాలియాలు పోలింగ్ ప్రారంభంలోనే తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. రెండోదశ పోలింగ్ డిసెంబరు ఐదోతేదీ జరుగుతుంది.

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృషభం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు, ఓర్పుతో ఉండండి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**కర్కాటకం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**సింహం:** పోటీ పరీక్షల్లో విజయం. అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు.

**కన్య:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. కుటుంబ వివాదాలు తీరుతాయి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**వృశ్చికం:** దేవాలయాలు సందర్శిస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. చర్చలు వాయిదా.

**ధనుస్సు:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. చోర భయం పొంచి వుంది, జాగ్రత్త.

**మకరం:** వివాదాలకు దూరంగా వుండండి. స్త్రీలకు శుభ యోగం. ప్రయాణ సూచన.

**కుంభం:** కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ప్రముఖులతో పరిచయం.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు
64.81 కోట్లు
మరణాలు-66.41 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 289
మరణాలు - 0

**తెలంగాణలో**
తాజా కేసులు- 16
మృతులు -0

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:01/12/22

```
DAY - SINGAM SERIES  Dr No:163
1st Prize Rs.100000/- 432573
2nd Prize Rs.7000/- 33545
3rd Prize Rs.3500/-
04506 13770 13968 14782 52058
62800 68406 89609 93717 99462
4th Prize Rs.200/-
0785 1139 2698 3420 3560 4612 5781
6212 6449 9022
5th Prize Rs.100/-
0186 0660 4462 4853 5023 6035 6107
6229 6448 8880
6th Prize Rs.50/-
0068 2393 3882 6130 6998 8155 9397
0264 2411 3919 6155 7029 8183 9437
0288 2866 3940 6236 7037 8311 9443
0464 2867 4058 6265 7191 8498 9673
0690 2878 4384 6301 7277 8559 9717
0966 2939 4458 6347 7595 8564 9785
1065 3036 4489 6381 7626 8580 9831
1166 3075 5004 6526 7684 8588 9877
1439 3190 5140 6538 7768 8646 9989
1802 3229 5161 6600 7862 8671 9993
1950 3247 5490 6646 7981 8903
2110 3345 5506 6674 8003 8946
2119 3431 5706 6754 8115 9010
2198 3505 5876 6819 8118 9135
2293 3679 5934 6841 8140 9137
```

```
DAY - KUIL SERIES  Dr No:163
1st Prize Rs.100000/- 746184
2nd Prize Rs.7000/- 53352
3rd Prize Rs.3500/-
08764 45244 54185 54965 59854
67845 72082 87146 94047 99563
4th Prize Rs.200/-
1612 1726 4827 5227 5229 5463 6100
6585 7220 8725
5th Prize Rs.100/-
0052 0283 0373 2154 2928 4030 7694
8914 9798 9932
6th Prize Rs.50/-
0076 1421 3304 4835 5731 7303 9176
0130 1466 3389 4870 5822 7487 9271
0137 1719 3449 4878 5849 7524 9334
0234 1782 3878 5046 5936 7530 9448
0288 2004 3956 5074 5940 7574 9472
0344 2117 4031 5189 5951 7629 9475
0526 2471 4044 5192 6125 7645 9485
0604 2547 4162 5279 6312 7870 9627
0611 2627 4205 5286 6361 8209 9674
0836 2675 4335 5293 6486 8256 9840
1018 2804 4359 5367 6677 8267
1104 2863 4451 5416 6758 8405
1235 2922 4626 5422 6812 8686
1241 3047 4692 5498 7033 8951
1357 3079 4784 5700 7073 9086
```

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:01/12/22

```
DAY - ROSA SERIES  Dr No:163
1st Prize Rs.100000/- 998461
2nd Prize Rs.7000/- 92258
3rd Prize Rs.3500/-
03304 03634 17529 31410 41887
48085 69870 83522 88861 92377
4th Prize Rs.200/-
4029 4915 5890 6115 6435 6529 6757
6761 9778 9822
5th Prize Rs.100/-
1472 3345 4206 4506 6096 7238 7360
7565 9568 9751
6th Prize Rs.50/-
0145 1708 3390 4720 5988 7419 8742
0196 1754 3397 4853 6104 7432 8936
0202 2004 3445 4905 6192 7454 8997
0224 2138 3619 4961 6242 7519 9182
0665 2162 3762 5099 6347 7534 9291
0734 2539 3770 5200 6402 7578 9430
0746 2637 3854 5202 6457 7612 9474
0938 2976 4055 5236 6622 7930 9678
0959 2994 4068 5265 6747 7944 9802
1167 3034 4130 5269 6775 8067 9996
1171 3039 4156 5293 6906 8192
1224 3097 4249 5547 7045 8208
1345 3130 4622 5584 7089 8351
1359 3183 4629 5761 7213 8540
1562 3341 4695 5936 7222 8560
```

```
DAY - DEER SERIES  Dr No:163
1st Prize Rs.100000/- 292958
2nd Prize Rs.7000/- 42636
3rd Prize Rs.3500/-
00405 25438 34219 38729 39507
73047 76505 83167 90509 98650
4th Prize Rs.200/-
0236 0879 4600 5903 6298 6879 8639
8790 9319 9779
5th Prize Rs.100/-
0804 0813 1373 4531 5655 5938 6036
7061 7781 9933
6th Prize Rs.50/-
0004 1508 2906 4080 5210 6673 8409
0196 1543 2986 4164 5273 6765 8598
0238 1553 3060 4269 5335 6910 8634
0256 1624 3246 4307 5496 7096 8842
0285 1627 3309 4329 5552 7306 9047
0304 1650 3312 4348 5605 7389 9186
0430 1770 3344 4358 5707 7469 9267
0434 1923 3402 4541 6068 7488 9324
0817 2023 3588 4555 6083 7650 9572
0902 2141 3654 4620 6102 7779 9966
1012 2225 3756 4665 6182 7823
1019 2457 3782 4721 6209 8176
1287 2500 3802 4788 6226 8196
1289 2550 3918 4989 6296 8201
1507 2672 4057 5196 6559 8336
```

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:01/12/22

```
DAY - THANGAM SERIES  Dr No:163
1st Prize Rs.100000/- 618429
2nd Prize Rs.7000/- 25501
3rd Prize Rs.3500/-
01827 08092 18984 24838 26039
45833 66504 70873 95009 96542
4th Prize Rs.200/-
0656 1822 3545 4810 5312 5547 5946
6420 7644 9933
5th Prize Rs.100/-
0098 2759 3036 3480 4143 5980 6457
7081 7411 8578
6th Prize Rs.50/-
0017 1403 3423 4401 6205 7820 9175
0019 1517 3454 4529 6223 7840 9238
0027 2065 3473 4609 6345 7909 9346
0573 2079 3583 4614 6412 7944 9367
0801 2121 3711 5205 6662 8122 9371
0833 2148 3780 5282 6785 8242 9615
0869 2223 3806 5288 6801 8393 9700
0890 2557 3807 5346 7038 8544 9750
0956 2581 3887 5511 7265 8555 9824
0978 2613 3919 5525 7363 8738 9973
1007 2752 3948 5542 7526 8743
1016 2762 3957 5754 7629 8884
1086 2881 4021 6030 7646 9005
1231 3198 4134 6137 7682 9054
1389 3415 4228 6139 7710 9158
```

```
DAY - VAIRAM SERIES  Dr No:22
1st Prize Rs.50000/- 153247
2nd Prize Rs.7000/- 86599
3rd Prize Rs.3500/-
04075 11592 27472 47322 59609
63080 68623 96577 97151 99886
4th Prize Rs.200/-
0953 2251 2457 2547 3355 5336 5696
6044 6888 9391
5th Prize Rs.100/-
0253 2669 2836 3145 3658 6023 6482
7804 9551 9811
6th Prize Rs.50/-
0039 1224 2462 3859 5276 6843 9440
0152 1528 2508 3918 5387 6885 9534
0283 1571 2689 4243 5426 7155 9583
0361 1681 2789 4356 5436 7263 9636
0369 1824 2814 4612 5532 7553 9647
0472 1902 2864 4757 5556 7561 9705
0497 1932 2871 4781 5647 7688 9782
0512 1996 3025 4815 6027 7727 9785
0564 2060 3103 4895 6046 7809 9885
0577 2064 3237 4927 6098 7891 9903
0789 2117 3376 4959 6173 8132
0830 2123 3475 4963 6389 8698
0989 2296 3550 5003 6394 8786
1063 2350 3742 5047 6623 9088
1192 2362 3794 5167 6810 9339
```

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:01/12/22

```
DAY - NALLANERAM SERIES  Dr No:163
1st Prize Rs.50000/- 562819
2nd Prize Rs.7000/- 58264
3rd Prize Rs.3500/-
03330 03412 08797 27340 34942
45425 53486 68043 71157 85327
4th Prize Rs.200/-
0500 1459 4926 5538 6858 7138 7838
8113 8603 9118
5th Prize Rs.100/-
0861 1611 3736 3944 3948 4650 7716
8827 9438 9529
6th Prize Rs.50/-
0037 1641 2968 4709 6190 7864 8858
0100 1656 3273 4959 6272 7899 9041
0184 1910 3354 4984 6331 7929 9100
0242 2096 3426 5144 6395 8025 9145
0283 2145 3509 5186 6659 8196 9182
0325 2154 3551 5194 6708 8209 9287
0398 2241 3747 5397 6763 8255 9396
0463 2254 3918 5444 7080 8386 9627
0891 2315 4046 5448 7512 8395 9924
0916 2446 4082 5458 7594 8513 9969
1371 2472 4124 5610 7695 8546
1409 2516 4392 5625 7702 8697
1452 2870 4471 5720 7757 8715
1519 2898 4576 5926 7759 8805
1572 2940 4691 6055 7775 8824
```

```
DAY - MANI SERIES  Dr No:22
1st Prize Rs.50000/- 723997
2nd Prize Rs.7000/- 59132
3rd Prize Rs.3500/-
06334 09679 31131 33261 42168
42965 52787 57200 73056 79230
4th Prize Rs.200/-
0123 3182 3209 3851 4043 4151 4845
6155 6682 7756
5th Prize Rs.100/-
0207 1086 2240 2267 2972 3648 6150
7211 8114 8302
6th Prize Rs.50/-
0248 1812 2831 4282 5811 6830 8667
0402 1876 2832 4395 5960 6921 8714
0547 2023 3254 4402 6010 7079 8863
0633 2095 3328 4453 6048 7220 8896
0684 2151 3331 4634 6057 7786 8923
0962 2241 3386 4684 6072 7913 8957
0971 2442 3459 4751 6135 7927 8973
1222 2501 3582 4841 6172 7933 9062
1232 2519 3610 4937 6358 7969 9307
1333 2533 3708 5060 6461 8220 9950
1557 2562 3844 5071 6529 8325
1606 2637 3885 5331 6532 8369
1746 2788 3924 5594 6552 8436
1747 2795 4004 5741 6556 8488
1775 2819 4170 5807 6818 8545
```

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:01/12/22

```
DAY - KUMARAN SERIES  Dr No:163
1st Prize Rs.50000/- 928724
2nd Prize Rs.7000/- 25782
3rd Prize Rs.3500/-
05886 14398 17220 40181 46615
49820 53131 72031 74005 89004
4th Prize Rs.200/-
0187 1273 2583 3489 4025 5454 6229
7065 8710 9997
5th Prize Rs.100/-
0323 1055 1840 4041 6677 7677 8223
8249 9228 9493
6th Prize Rs.50/-
0117 1649 3975 5425 6823 7974 9289
0194 1931 4014 5485 6857 8003 9508
0217 2081 4044 5513 6953 8046 9616
0362 2215 4182 5530 7015 8092 9708
0464 2371 4219 5739 7063 8179 9717
0507 2378 4257 5920 7064 8194 9836
0898 2617 4380 5946 7254 8390 9841
0906 2805 4389 6103 7312 8578 9890
1005 2978 5009 6134 7404 8800 9935
1093 3186 5075 6183 7462 8818 9995
1108 3278 5159 6332 7557 8909
1181 3287 5160 6334 7590 8921
1266 3610 5169 6384 7689 9006
1576 3616 5180 6735 7693 9050
1647 3637 5272 6766 7856 9096
```

```
DAY - VISHNU SERIES  Dr No:163
1st Prize Rs.50000/- 236658
2nd Prize Rs.7000/- 52830
3rd Prize Rs.3500/-
05261 10153 13607 16447 25229
25687 33632 43120 53862 75293
4th Prize Rs.200/-
1534 1598 3759 3776 3837 4199 5415
6637 8607 8668
5th Prize Rs.100/-
1533 2848 3878 6701 7088 7187 7699
8170 8248 9780
6th Prize Rs.50/-
0103 1371 2619 4556 5889 7156 8973
0119 1623 2705 4645 5949 7254 8996
0191 1725 3022 4695 5950 7387 9009
0346 1845 3033 4752 6104 7475 9074
0641 1905 3124 4910 6238 7569 9094
0645 1997 3274 5039 6284 7580 9111
0743 2034 3400 5114 6345 7855 9126
0818 2148 3406 5119 6494 7967 9282
0890 2185 3465 5159 6512 8047 9396
0988 2260 3505 5301 6762 8124 9984
1015 2274 3640 5445 6787 8154
1114 2372 3876 5529 6819 8345
1280 2382 4376 5538 6835 8571
1304 2460 4419 5642 6929 8888
1356 2476 4482 5860 7089 8930
```

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:01/12/22

```
SWARNALAXMI SERIES  Dr No:163
1st Prize Rs.50000/- 237937
2nd Prize Rs.7000/- 48703
3rd Prize Rs.3500/-
15730 26236 26932 37134 48317
59460 61612 72525 83417 94327
4th Prize Rs.200/-
1754 2281 3685 4371 4452 6967 7521
9087 9268 9650
5th Prize Rs.100/-
0436 0512 2243 2554 3387 3599 5928
7823 8629 9915
6th Prize Rs.50/-
0008 1472 2918 5116 6258 7613 9051
0028 1518 2933 5192 6284 7645 9084
0188 1587 3254 5200 6295 7665 9103
0200 1597 3317 5258 6334 7687 9182
0206 1601 3322 5305 6335 7990 9325
0296 1695 3380 5412 6355 7997 9444
0396 1753 3969 5462 6506 8025 9489
0573 1959 4291 5527 6674 8065 9824
0583 2071 4502 5683 6773 8115 9964
0761 2079 4524 5802 6966 8136 9982
0785 2393 4719 5917 6986 8462
0868 2427 4793 6031 6996 8734
1000 2498 4846 6129 7049 8770
1211 2526 4922 6185 7067 8921
1231 2862 5031 6193 7300 8964
```

```
DAY - LION SERIES  Dr No:22
1st Prize Rs.50000/- 558974
2nd Prize Rs.7000/- 69231
3rd Prize Rs.3500/-
14245 14780 25297 36769 47619
58411 69900 71912 82456 93186
4th Prize Rs.200/-
2307 2548 3535 6743 6796 6836 7616
8427 9526 9627
5th Prize Rs.100/-
0661 1394 2385 3066 4162 6837 7221
8495 8986 9136
6th Prize Rs.50/-
0128 1385 3118 4114 5140 6213 9004
0140 1411 3134 4147 5273 6230 9068
0149 1441 3158 4171 5337 6366 9120
0389 1446 3178 4302 5434 6568 9168
0400 1679 3393 4345 5477 6925 9236
0471 1698 3408 4405 5609 6996 9261
0524 1871 3501 4423 5620 7256 9299
0541 2060 3553 4569 5662 7366 9415
0574 2151 3672 4633 5806 7432 9655
0666 2247 3683 4839 5887 7687 9868
0768 2319 3806 4840 5900 8047
0870 2501 3859 4865 6052 8075
0948 2846 3969 4886 6141 8421
0971 3096 3998 5061 6182 8484
1044 3103 4095 5062 6194 8729
```

# 'తిరుమల లడ్డూలకు కొరత రానివ్వం'

## అధునాతన పరికరాలతో 6లక్షల లడ్డూల తయారీకి ప్రణాళికలు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** 'ఏడుకొండల వాడా... వేంకటరమణా గోవిందా... గోవింద' అంటూ భక్తితో తిరుమలకు చేరుకుని ఆ దేవ దేవుడ్ని దర్శించుకున్న భక్తులు ఎంతో ప్రియంగా స్వీకరించే 'లడ్డూ' ప్రసాదాల కొరత రానీయకుండా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రత్యా మ్నాయ చర్యలు చేపడుతున్నారు. ఇందుకు బూందీ పోటులో అధునాతనపరికరాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా అధిక ఉత్పత్తి చేసేవిధంగా కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే శ్రీవారి బూందీపోటులో 24గంటలూ పనిచేస్తున్న కార్మికులతో సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు తయారుచేస్తున్నారు. రోజువారీగా 80వేలమంది పైగా భక్తులు తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకొంటున్నారు. స్వామివారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్న అనంతరం అంతే ప్రియంగా ప్రతి భక్తుడు కనీసం ఐదు,పది లడ్డూ లను కొనుగోలు చేస్తున్నారు. ఎవరైనా ప్రముఖులు వచ్చిన సందర్భాల్లో మరిన్ని అదనంగా లడ్డూలు కొనుగోలు జరుగుతుంటాయనేది టిటిడివర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో రోజువారీగా 6లక్షల వరకు లడ్డూలు తయారుచేస్తే భక్తులకు లడ్డూ ప్రసాదంకొరత రాదు. ఏకంగా భక్తుల రద్దీ పెరిగితే ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూలకే పరిమితం చేస్తారు. దీనిపై సామాన్యభక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న సందర్భాలు అనేకం.

ఇప్పటికే తిరుమలలోని లడ్డూవితరణశాలలోని కౌంటర్లలో ఉద్యోగులను డిప్యూటేషన్‌పై నియ మించి శ్రీవారి సేవకులను సహాయకులుగా లడ్డూలు విక్రయిస్తున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లు సేవలు సత్వరం అందడంలేదు. ఐదు లడ్డూలు కావాలన్నా ఇరవైనిమిషాలు నిరీక్షించాల్సి వస్తోంది. ఈ పరిస్థి తుల్లో టిటిడి అధికారులు భక్తులకు లడ్డూల కొరత రానీయకుండా చర్యలు చేపట్టేందుకు సిద్ధమ య్యారు. శ్రీవారిభక్తులు ఎంతో ప్రియంగా భావించే లడ్డూప్రసాదాల తయారీలో కీలకమైన బూందీ తయారీకి అధునాతన యంత్రపరికరాలు వినియో గించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ద మైంది. భక్తుల సంఖ్య లక్షవరకు పెరిగినా కోరినన్ని లడ్డూలు ఇచ్చే దిశగా కార్యాచరణ రూపొందించింది. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు) నాలుగు లక్షలవరకు ,200 రూపాయలు కల్యా ణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు ,వడలు 1500వరకు తయారుచేస్తున్నారు. ఈ ప్రసాదాల తయారీలో బూందీపోటులో సామర్థ్యం పెంచాలని యోచిస్తున్నారు. బూందీ పోటులో అధునాతన సాంకేతికతను వినియోగించుకునేందుకు ఆస్ట్రే లియా, స్విట్జర్లాండ్‌కు చెందిన పరిజ్ఞానంపై అధ్య యనం చేశారు.

లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడి పప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్ప త్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు, కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగి స్తున్నారు. దానికంటే ముందే ఆలయానికి సమీ పంలో ఉన్న బూందీపోటులో కిలోల కొద్దీ బూందీ తయారీకి పోటు కార్మికులు నిరంతరం శ్రమిస్తు న్నారు. కొంతకాలం క్రిందట వరకు 2లక్షల లడ్డూల వరకు తయారుచేసేవారు. ఇప్పుడు ఆ సంఖ్య రెట్టింపయి 4.50లక్షల వరకు లడ్డూలు ఉత్పత్తి చేస్తున్నారు. అయినా భక్తుల రద్దీ పెరిగే ప్రత్యేక రోజుల్లో, వారాంతపుసెలవు రోజుల్లో లడ్డూలు భక్తులకు కోరినన్ని విక్రయించడంలో టిటిడి విఫలమవుతోంది. ఇప్పుడు రానున్న రోజుల్లో పోటులో అధునాతన యంత్రాలు వినియోగించడం వల్ల బూందీ తయారీ పెరిగి, 6లక్షల వరకు లడ్డూలు తయారుచేసే సామర్థ్యంకు సిద్ధమవుతు న్నారు. ఇదేవిషయమై పాలకమండలి సమావేశం లోనూ ఇఒ ధర్మారెడ్డి మీడియాకు వివరించారు.

# టైంస్కేల్ సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణకు కృషి

## విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ హామీ



**వీరఘట్టం (శ్రీకాకుళం జిల్లా), డిసెంబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయం చేపట్టం ద్వారా మినిమమ్ టైంస్కేల్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు కృషి చేస్తున్నా మని విద్యాశాఖామంత్రి బొత్స సత్యన్నారాయణ హామీ ఇచ్చినట్లు మినిమం టైంస్కేల్ ఎంప్లాయిస్ రాష్ట్ర జెఎసి ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, రాష్ట్ర మున్సిపల్ టైంస్కేల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి బొజ్జ సుబ్బారావులు తెలిపారు. గురు వారం రాష్ట్ర క్యాంపు కార్యాలయంలో కలిసినట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో 25 నవంబర్ 1993వ తేదీ ముందు నుంచి టైంస్కేల్, ఎంఎంఆర్ ఫుల్‌టైం, పార్ట్‌టైం కంటింజెంట్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే రాజకీయ నిర్ణయం ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించినట్లు మంత్రి చెప్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరి ష్కారానికి నియమించబడిన రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘ సభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనానారాయణ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. తమ సమస్యలను వివరిస్తూ మంత్రికి ఈసందర్భంగా వినతిపత్రాన్ని అందజేశామన్నారు. రాష్ట్రంలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న మినిమమ్ టైంస్కేల్ మరియు ఇతరులు సుమారు పది వేల మంది సిబ్బంది సర్వీసులను క్రమబద్దీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ నిర్ణయం ద్వారా కృషి ప్రారంభించదని మంత్రి చెప్పారని అన్నారు. ప్రభుత్వం నియ మించిన మంత్రి వర్గ ఉపసంఘం (జిఓఎం) సమా వేశంలో ఈ అంశంపై చర్చించి తగు నిర్ణయం చేపట్టి సర్వీసు క్రమబద్దీకరణకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా కృషిచేస్తున్నట్లు మంత్రి హామీ ఇచ్చారన్నారు.

## రేపు డయల్ యువర్ ఇఒ



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం, వసతి, ఇతరత్రా సదుపాయాలపై, ఇబ్బందులుపై తమ సూచనలు, సలహాలు తెలియజేసేందుకు శనివారం (3వతేదీ, రేపు)ఉదయం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరుగుతుంది. ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్‌కు ఫోన్‌చేసి ఇఒ ఏవి ధర్మారెడ్డితో నేరుగా మాట్లాడే అవకాశం కలుగుతుంది.

### సామాన్యభక్తుల కోసమే

# విఐపి బ్రేక్‌దర్శనం సమయం మార్పు

## టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడం, దర్శన సమయం మరింత సులభతరం చేయడంలో భాగంగానే ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పుచేసినట్లు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు.

వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో రాత్రివేళ వేచివుండే సామాన్య భక్తులకు ఉదయం మరింతత్వరగా దర్శనం చేయిం చాలనే యోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఉదయంవేళ సుమారుగా 3గంటల (బ్రేక్ దర్శనం వేళ) సమయంలో 15వేలమంది సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం చేయించగలమన్నారు. బ్రేక్ దర్శన సమయంలో మార్పుతో తొలి రోజు గురు వారం ఉదయం 6గంటల నుంచి 7.30 గంటల మధ్య 8వేలమంది సామాన్యభక్తు లకు వెంకన్న దర్శనం కల్పించారు.

# ఈతకువెళ్లి ఇరువురు మృతి

## ప్రకాశం జిల్లాలో విషాదం

**బేస్తవారిపేట, ప్రభాతవార్త:** సెలవుల్లో సరదాగా సొంతూరికి వచ్చిన ఇద్దరు యువసైనికులు ఊరి బయటున్న నీటికుంటలో ఈతకు వెళ్లి మృత్యువాత పడినఘటన ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామంలో గురువారం చోటుచేసు కుంది. పూసలపాడు గ్రామానికి చెందిన కర్నాటి రామచంద్రారెడ్డి(26), అస్సాంలో పనిచేస్తున్న మార్తాల శివకోటేశ్వరరెడ్డి(27) అస్సాంలో పనిచేస్తూ సెలవుల్లో ఇరువురు గ్రామానికి వచ్చారు. ఇటీవల కాలంలో పూసలపాడు గ్రామ శివారులో రోడ్డు పనుల కోసం గ్రావెల్ కోసం కుంటలు తవ్వారు. ఆ కుంటల్లో వర్షపునీరు నిలిచింది. సెలవుల్లో సొంతూరుకు వచ్చిన ఇరువురు జవానులు స్నేహితులు కావడంతో సరదాగా ఈత కొట్టేందుకు కుంటల వద్దకు వెళ్ళారు. అయితే ఈతకు వెళ్ళినవారు రెండవరోజు మృత్యువాత పడ్డారు. కర్నాటి రామచంద్రారెడ్డికి అమ్మ పదేళ్ల కిందట చనిపోయింది. నాన్న వెంకటరెడ్డి సంతానంలో చివరివాడిగా ఉన్నాడు. మార్తల శివకోటేశ్వరరెడ్డి అనే సైనికుడికి చిన్న పుల్లారెడ్డి, రాములమ్మ దంపతులకు రెండవసంతానంగా ఉన్నాడు. ఇరువురు సైనికులు అవివాహితులు. సెలవుల్లో ఇంటికి వచ్చి సరదాగా ఈతకు వెళ్లి విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రులు, బంధువులు గుండెలు అవిశేలా రోధిస్తున్నారు. తమ గ్రామానికి చెందిన ఇరువురు సైనికులు ఒకేసారి చనిపోవడంతో గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. ప్రాణస్నేహితులుగా ఉన్న వీరిని మృత్యులోకూడా వీడని బంధంగా మిగిలారు. బేస్తవారిపేట ఎస్సై కేసునమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

# బిసిల సంక్షేమానికి కృషిచేస్తా

## టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో బిసిల అభ్యున్నతికి కృషి చేస్తుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం ఏలూరుజిల్లా జంగారెడ్డిగూడెంలో బిసిల ఆత్మీయ సమేమ్మళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో బీసీలకు అందించిన సంక్షేమ పథకాలనువివరించారు. ఒకే సామాజికవర్గానికి యూనివర్సిటీ వైస్‌చైర్మన్లు పదవులిచ్చారని, అందులో ఒక్క బిసి కూడా ఉన్నారా?అని ప్రశ్నించారు. నామినేటెడ్‌పదవుల్లో కూడా బిసిలకు అన్యాయం చేశారన్నారు. టిడిపిదేవస్థానంలో 37మంది డైరెక్టర్లు ఉండగా, అందులో 50 శాతం మంది బిసిలు ఉంఆలని, బిసిలు ఒక్కరూ లేరన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడేది తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని స్పష్టంచేశారు. జగన్ సభలకు ప్రజలు రాకపోతే వారు పొందే సౌకర్యాలన్నీ కట్‌చేయడం దారుణమన్నారు. ఆయన ఎవరైనా నల్ల దుస్తులు వేసుకొస్తే భయపెడుతున్నారని విమర్శించిరు. ఇదేం ఖర్మరా మన రాష్ట్రం అని అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిసిలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగననాడేవారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. సీఎం జగన్ ఒకపక్క బటన్ నొక్కి పథకాలు అందిస్తు న్నానని చెబుతూ మరోపక్క మరో బటన్‌నొక్కి ఆయన పొట్ట నింపుకుం టున్నారని ఎద్దేవా చేశారు. దేశంలోనే రూ.2వేలు పింఛన్‌ను మంజూరు చేసింది టిడిపిఇ ఒక్కటేనని పేర్కొన్నారు. బిసిలకు తాను సీఎంగా ఉన్న సమయంలో మంజూరు చేసిన పథకాలు, గ్రాంట్లు గురించి వివరించారు. సమాజంలో పలువురు బిసి నాయకులు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలను బీసీలకు టిడిపి కేటాయించాలని కోరారు. రజకులకు వారి చెరువులన్నింటిని పూర్తి అధికారాలతో కేటాయించాలన్నారు. తూర్పు కాపులకు న్యాయం చేయాలని, శాలివాహనులు తమ వృత్తి కోసం మట్టి కొనుగోలు చేసే దుస్థితిలో ఉన్నారన్నారు. స్వర్ణకారులను రికవరీ పేరుతో వేధిస్తున్నారని, కలపను అందజేయాలని కోరారు. కల్లు గీత కార్మికులకు 25 ఎకరాలు చొప్పున భూమిని కేటాయించాలని తదితర వినతులతో పలువురు బీసీ నాయకులు చంద్రబాబుకు వినతి పత్రాలు అందజేశారు. చంద్రబాబుకు వినతి పత్రాలు సమర్పించిన వారిలో చిత్రోజు తాతాజీ, రాజాన సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# స్వామి అమ్మవార్లకు నిత్యకల్యాణం

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల వెల్లువ



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యకళ్యాణోత్సవం దృశ్యం

**శ్రీకాళహస్తి, డిసెంబరు1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్ర మాలతో పునీతమౌతుంది. ఏ రోజు కారోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఆలయంలో స్వామి అమ్మవార్లకు నిర్వహించే నిత్యకళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయంలోని పాతాళ గంగ పక్కన ఏర్పాటు చేసిన వేదిక మీద స్వామి అమ్మవార్లను వధూవరులుగా ముస్తాబు చేసారు. పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలతో ముస్తాబు చేసారు. కళ్యాణోత్సవం సందర్భంగా వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా అర్చకులు గణపతి పూజలు జరిపారు. తరువాత నవగ్రహ పూజలు, యజ్ఞోపవీత పూజలు, మాంగళ్యపూజలు నిర్వహించారు. భక్తుల ఓంకార స్మరణ మధ్య స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సేవలను ప్రతి రోజూ నిర్వహిస్తారు. ఈ సేవలకు రోజు రోజుకు భక్తుల సంఖ్య పెరుగుతుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురు దక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురు వారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడ షాభిషేకాలు నిర్వహించారు. ఉదయంనుంచి గురు దక్షిణామూర్తి ఆలయంవద్ద భక్తులు వరుస కట్టారు.

ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో పాలు, పెరుగు, పంచా మృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభర ణాలతో శోభాయ మానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వతహారతి, చక్రహారతి, కుంభహారతి మహా మంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మ కర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

# రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకరించండి

## ఇన్వెస్ట్ ఇండియా సిఇఒ దీపక్ బగ్లాను కోరిన మంత్రి అమర్‌నాథ్



**విశాఖపట్నం (అల్లిపురం), డిసెంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని పారిశ్రామి కంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గట్టి పట్టుదలతో ఉన్నారు. గడచిన మూడు సంవత్సరాలలో పలు కొత్త కంపెనీలు రాష్ట్రంలో ఉత్పత్తిని ప్రారంభించిన సంగతి తెలిసిందే. మరికొన్ని కంపెనీలు ఉత్పత్తికి సిద్ధంగా ఉండగారానున్నరోజుల్లో మరిన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆయన ఆదేశాలతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి అమర్‌నాథ్ గురువారం ఢిల్లీ వెళ్ళారు. అక్కడ ఆయన ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో దీపక్ బగ్లాతో భేటీ అయ్యారు. భారతదేశంలో పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టేం దుకు ఆసక్తి కనబరిచే యాజమాన్యాలకు ఇన్వెస్ట్ ఇండియా సంస్థ మార్గదర్శకంగా నిలుస్తుంది. ఏఏ పరిశ్రమలు ఏఏ రాష్ట్రాల్లో నెలకొల్పడానికి అనువైన పరిస్థితులు ఉంటాయన్న సమాచారాన్ని ఈ ఇన్వెస్ట్ ఇండియా సంస్థ తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో మంత్రి అమర్‌నాథ్ దీపక్ బగ్లా తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్‌ఎనర్జీ, ఫుడ్ ప్రొసెసింగ్ తదితరు రంగాలకు చెందిన పరిశ్రమలు నెలకొల్పడానికి అనువైన పరిస్థితుల ఉన్నాయని అమర్‌నాథ్ ఆయనకు తెలియజేశారు.

భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే యాజమాన్యాలను తొలుత ఆంధ్రప్రదేశ్‌కు పంపించాలని అమర్‌నాథ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సరళమైన పారిశ్రామిక విధానం అమల్లో ఉందని మౌలిక సదుపాయాలతో కూడి భూమి అందుబాటులో ఉందని, దీంతోపాటు నైపుణ్యం కలిగిన సిబ్బందికూడా ఏపీలో పుష్కలంగా ఉన్నారని మంత్రి అమర్‌నాథ్, దీపక్ బగ్లాకు చెప్పారు. మంత్రి అభ్యర్థనపై దీపక్ సానుకూలంగా స్పందించారు. ఇదిలా ఉండగా వచ్చే ఏడాది మార్చి నెలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వె స్టర్స్ సమిట్-2023 నిర్వహణపై కూడా మంత్రి అమర్‌నాథ్, దీపక్ బగ్లాతో చర్చించారు. ఈ సదస్సుకు ఏఏ దేశాల నుంచి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిం చాలన్నటువంటి అంశాలపై చర్చించారు. మంత్రి అమర్‌నాథ్ వెంట ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, పరిశ్రమలశాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ సృజన తదితరులు పాల్గొన్నారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్‌ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్‌ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్‌ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్‌ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అదోని (13-12-22): P4J4GOL3265666, 3288179; అక్కయ్యపాలెం జిఎల్ (13-12-22): PI90GOL3173554, 3278770, 3278104, 3279440; అమలాపురం (13-12-22): P5T2GOL3254572, 3270631, 3254313, 3310464, 3279213, 3179483, 3178859; అనకపల్లి (13-12-22): P570GOL3285395, 3234298, 3223031; అనంతపూర్ (13-12-22): P567GOL3180705, 3303452, 3189170, 3265332, 3265283, 3307930; భీమవరం (13-12-22): P519GOL3221739, 3194367; చీరాల (13-12-22): P6R9GOL3196010, 3266690, 3196002, 3184735, 3296855, 3302613, 3184643, 3204800, 3179499; ధర్మవరం (14-12-22): P6Z7GOL3252690; ద్వారకానగర్ జిఎల్ (14-12-22): PI52GOL3183890, 3210401, 3179356, 3190999, 3178950, 3179352, 3281226, 3310606, 3241118, 3270362; ఏలూరు (14-12-22): P566GOL3287579, 3184315, 3255180, 3255109, 3272807, 3260911, 3260093, 3245589; గిద్దలూరు (14-12-22): PU35GOL3180795, 3180698, 3227784, 3260555, 3185536, 3280639; గూడూర్ (14-12-22): P5N7GOL3190839, 3210042; గుంతకల్ (14-12-22): P6Q1GOL3287461, 3279154; గుంటూర్ (14-12-22): P443GOL3266510, 3266324, 3266350, 3270851; హెచ్‌బి కాలోని జిఎల్ (14-12-22): PI58GOL3195918, 3210951, 3184842; హిందూపూర్ (14-12-22): P4J6GOL3307978, 3173795, 3278864, 3278944; జంగారెడ్డిగూడెం (15-12-22): PU29GOL3223163, 3185906, 3242905, 3193810, 3296690, 3210299, 3243017, 3308106, 3305058, 3269820; కాకినాడ (15-12-22): P469GOL3254595, 3254559; కంచర పాలెం జిఎల్ (15-12-22): PI54GOL3285657, 3231845, 3284304, 3228434, 3186513, 3193006, 3309133, 3172894, 3228449, 3298668; కాసీబుగ్గ (15-12-22): P6X9GOL3193362; కొత్తపేట గుంటూర్ (16-12-22): P73FGOL3302488, 3271172, 3209104, 3173217, 3298680, 3302443, 3173608, 3290406, 3190109; కూర్మన్నపాలెం జిఎల్ (16-12-22): PI57GOL3308784, 3221309, 3270118, 3272518, 3188650, 3251879, 3177393, 3220815, 3212976, 3213086, 3279496, 3179114; కర్నూల్ (16-12-22): P482GOL3253842, 3195260, 3210679, 3210540; మదనపల్లె (16-12-22): P6Q8GOL3183456, 3253785; మధురవాడ జిఎల్ (16-12-22): PI93GOL3220571, 3198068, 3181081, 3180202, 3307668, 3260938, 3223432; మార్కాపూర్ (16-12-22): PW03GOL3184118, 3209428, 3233750, 3258380, 3215859, 3215839; మర్రిపాలెం జిఎల్ (16-12-22): PI94GOL3191226, 3240223, 3222325, 3191165, 3191316; నంద్యాల్ (17-12-22): P4J5GOL3241856, 3198255, 3177386, 3190883, 3199136, 3222947, 3222835, 3200603; నరసారావుపేట (17-12-22): P6W7GOL3277503, 3270409, 3277709; నెల్లూర్ (17-12-22): P468GOL3240237, 3194794, 3247846, 3226748, 3200071, 3260870, 3309055, 3259644, 3188463, 3261036, 3223449, 3259619, 3259543, 3203908, 3221831, 3259633, 3242250, 3247868, 3309624, 3188474, 3228174; నెల్లూరు జిఎల్ (17-12-22): P19IGOL3309003, 3217907, 3225384, 3292113, 3179170, 3309290, 3247171, 3217991, 3309173, 3232540, 3309248; పాత గాజువాక జిఎల్ (17-12-22): PB47GOL3289987, 3209610, 3285755, 3266480, 3266596, 3222497, 3217675, 3259888, 3285626, 3183745; ఒంగోలె (19-12-22): P564GOL3212499, 3302472, 3309815; పెద్దవాల్తైర్ జిఎల్ (19-12-22): PI56GOL3226724, 3181872, 3189786, 3217429, 3217531, 3226488, 3178246, 3226834, 3183435, 3183364, 3221711, 3308335; పెందుర్తి జిఎల్ (19-12-22): PI92GOL3259653, 3258112, 3194419, 3232287, 3311513, 3265633, 3203737, 3184919, 3184830, 3216897, 3220434, 3310560, 3177851, 3179268, 3242094, 3311206, 3216513, 3220353, 3305305, 3193922, 3284365, 3277853, 3215195, 3278592, 3203253, 3308138, 3228074, 3304986, 3191403, 3270150, 3301930, 3242436; పిలేరు (19-12-22): P6U9GOL3183788, 3291389, 3257484; రైల్వే కోడూరు (19-12-22): PW04GOL3297757, 3310658, 3266659, 3173707, 3278746, 3266821, 3270936, 3173765, 3302615; రాజమండ్రి (19-12-22): P467GOL3210898, 3199484, 3271099, 3308347, 3239734; రాజం(19-12-22): PU36GOL3228693, 3240553, 3241075, 3204619, 3241152; రవీంద్ర నగర్ జిఎల్ (19-12-22): PI95GOL3212109, 3308116, 3204120, 3285441, 3260024, 3270230; రాయచోటి (19-12-22): P6Y3GOL3270680, 3245676, 3258959, 3172620, 3196117, 3178290, 3270743, 3270655, 3220105, 3270722, 3231747; శ్రీకాకుళం (20-12-22): P525GOL3260456, 3178392; శ్రీకాళహస్తి (20-12-22): PX96GOL3287959, 3266356, 3287486, 3190794, 3287409, 3177739; శృంగవరపు కోట (20-12-22): P25WGOL3248624, 3225258, 3284522, 3203437; సూళ్లూరుపేట (20-12-22): PT47GOL3286186, 3313825, 3293037; తాడిపత్రి (20-12-22): P6F5GOL3302148, 3232532, 3266619, 3277880, 3270907, 3232460, 3291640, 3245652, 3245618; తణుకు (20-12-22): P6I4GOL3279678, 3310077, 3258790, 3188132, 3232074, 3280958, 3265246; తెనాలి (20-12-22): P5L0GOL3302835; తిరుపతి (20-12-22): P442GOL3272574, 3286452, 3305237, 3241672, 3221744, 3289993, 3243255; తుని (20-12-22): P6I3GOL3225514, 3290372, 3184264; విజయవాడ (20-12-22): P409GOL3284839, 3200427, 3252656, 3292066, 3177750, 3285089, 3292183; విజయవాడ అడిషనల్ (21-12-22): PA76GOL3247709, 3247786, 3307555, 3211366, 3211276, 3242433, 3304393, 3297439, 3251596; వైజాగ్ (21-12-22): P408GOL3225843, 3211241, 3286648, 3198200, 3261487, 3287372, 3172456, 3225900, 3179522, 3302715, 3227065, 3211184, 3178331, 3172494, 3199612, 3227261, 3178235, 3198340, 3232470, 3302936, 3228565, 3240235, 3281444; వైజాగ్ గోపాలపట్నం జిఎల్ (21-12-22): PB91GOL3252674, 3252868, 3218542, 3246911, 3222545, 3264716, 3172445, 3261883, 3261819; విశాఖయంనగరం (21-12-22): P470GOL3309282, 3253751, 3293656, 3293605, 3220773, 3302722, 3179027, 3215206, 3183781, 3266359, 3220670, 3309411, 3184009, 3284664, 3284816

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

2-12Pg4 :Layout 1 12/2/22 12:44 AM Page 1



వార్త

మౌనంగా భరించడం కంటే
పోరాడి ఓడటం మేలు.

-ఆర్థర్ ప్రోక్లో

# మాటలతో ధరలు తగ్గవు!

అదుపు ఆజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామంటూ ఎవరు అధికారంలోకి వచ్చినా చెప్పే మాటలే చెబుతున్నారు తప్ప ఆచరణలో మాత్రం చేయలేకపోతున్నారు. స్వరం మారుతున్నదే తప్పపాట మాత్రం పాతదే అన్నట్టుగా ఉంది ధరల నియంత్రణలో పాలకుల ధోరణి. ఏ పార్టీ అధికారంలో ఉన్నాధరల నియంత్రణలో మెతకవైఖరి అవలంబిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన నాయకులే అధికారంలోకి రావడంతోనే మారిపోతున్నారేమోననిపిస్తున్నది. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ఒకరోజు ఉన్న ధర మరో రోజుఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడం లేదు.ఈ ధరలు కొండెక్కడానికి గల కారణాలు,కారకులు ఎవరో? ఎవరితో చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతో పాటు మధ్యతరగతి ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. రైతుల వద్ద పంట ఉన్నప్పుడు ధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచుకుంటున్నారు. నిన్నమొన్నటివరకు టమోట ధరలు ఆకాశాన్నంటాయి. పంటలు వచ్చే సరికి ఇప్పుడుకిలో రెండురూపాయలకు పడిపోవడంతో కర్నూలు జిల్లాలో రైతులు క్వింటాళ్ల కొద్దీ టమోటాలను రోడ్లపై పోసి నిరసనలు తెలుపుతున్నారు. అలాగే ఉల్లి ధరలు కూడా అదే స్థాయిలో పడిపోతున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు.ఎప్పటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఇందులో కొందరు దళారులు వ్యాపారులు కీలకపాత్ర వహిస్తున్నారన్న విషయం అధికారులతోసహా పాలకులందరికీ తెలిసిన విషయమే. రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి, వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు అటు రైతులు, ఇటు వినియోగదారులకు భక్షక కంపెనీ లుగా తయారయ్యాయి. దళారులను అదుపు చేయలేక పోగా కొన్ని సందర్భాల్లో వారితోనే కుమ్మకై పోతున్నారు. ఈ విషయం ఎన్నోసార్లు బయటపడింది. రైతులు ధర్నా లు నిర్వహించారు. అయినా ఏమాత్రం ఫలితం ఉండడం లేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజా స్వామ్యం అంటూ వేదికలు ఎక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడమే. నామినేషన్ పద్ధతి ఎప్పుడు, ఎవరు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతుల ప్రతినిధుల బదులు బంధుమిత్రులనో, లేక వారి తోకలుగా, బాకాలుగా ఉన్న రాజకీయ కార్య కర్తలను ఈ కమిటీల్లో నేతలు నియమిం చుకుంటున్నారు. ఇలా మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. పాలకుల దయాదాక్షిణ్యాలపై ఎన్నికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రమే కాదు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. దీంతో రైతుల వద్ద నుంచి సరుకులు వచ్చినప్పుడు ధరలను నియంత్రిస్తున్నారు.అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి మార్కెట్లోకి చొప్పించి రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తు న్నారు. రైతుల పేరుతోనే గ్రామాల్లో సరు కును నిల్వ చేసుకొని కృత్రిమ కొరతను సృష్టించి ధరలను పెంచుకొని మార్కెట్లోకి దించుతున్నారు. ఈ భాగోతం అంతా బహిరంగంగా జరుగుతున్నా లక్షలాదిమంది రైతులు అల్లాడుతున్నా పాలకులు హెచ్చరికలు, ప్రకటనలతో సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్ప పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారం చేస్తున్నారనేది వాస్తవం. అలాగే కమిషన్ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేది కూడా నిజం. అలా వారు వ్యవహరించడాన్ని తప్పుపట్టలేం.కానీ నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపేణ ప్రజాధనాన్ని తీసుకుంటున్న అధికారులను ఏమనాలి? కేవలం అధికార యంత్రాంగం, అవినీతి, నిర్లక్ష్యం, అసమర్థత, ఆశ్రిత పక్షపాతం కారణంగానే ఈ పరిస్థితి దాపురిస్తుందనే వాదనలను కొట్టివేయలేం.గతంలో ఇలాంటి పరిస్థితే వస్తే అప్పటి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో ఒక్కసారి రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్వహించారు. కోట్లాది రూపాయల విలువైన అక్రమ నిల్వలను స్వాధీనం చేసు కున్నారు.అవన్నీ మార్కె ట్లోకి రావడంతో ధరలు ఒక్క సారిగా దిగివచ్చాయి. ఏది ఏమైనా అదుపులేకుండా పెరి గిపోతున్న ధరలు జనజీవ నాన్ని అతలాకుతలం చేస్తు న్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయం గలవారి గురించి చింతలేదు కానీ రెక్కాడితేకానీ డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమితి ఆదాయ వర్గాల పరిస్థితి అయోమయంగా తయారైంది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్ప సంసారం నడపలేని పరిస్థితులు దాపురించాయి. రానురాను ఆ వర్గాల్లో అసంతృప్తి పెరుగుతున్నది. పాలకులు ఇప్పటికైనా కళ్లుతెరవాలి. ధరల నియంత్రణ విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా ఉద్యోగులకు జీతభత్యాలు ఏ రీతిలో పెంచినా ఆశించిన ఫలితాలు రాకపోగా పేదరికం మరింత పెరుగుతుంది.

యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది.



ఎమర్సన్

కొన్ని సందర్భాల్లో మౌనమే భయంకరమయిన విమర్శ అవుతుంది.



చార్లెస్ బక్స్టన్

# ప్రజావాక్కు



## పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్యనగరాలుగా పేరుపడిన మొదటి వందనగరాల్లో ఢిల్లీ,పూణె, అహ్మదాబాద్‌తోసహా అయిదు నగరాలుస్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ఠ మూట గట్టుకున్నాయి. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధాన కాలుష్య కారకాలుగా మారాయి.ఏళ్లతరబడిగా పరిశ్రమలు వెదజల్లే వాయు,రసాయనిక కాలుష్యంతో ప్రజలకు అంతు చిక్కని వ్యాధులు పుట్టుకొస్తున్నాయి.అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది. ప్రాణాంతకమైన రసాయనవ్యర్థాలు భూమి మీద పచ్చటి పంట పొలాలను,చెరువులను,కుంటలను,గాలిని కలుషితం చేస్తున్నా, ప్రజల ఉసురు తీస్తున్నా పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నియంత్రణా వ్యవస్థలు విఫలమవుతున్నాయి. పరిశ్రమలు కాలుష్యాన్ని బయటికి వదలకుండా ఈటిపిలను ఏర్పాటుచేసుకోవాలన్న నిబంధనలున్నా ఎక్కడా అమలు కావడంలేదు. రసాయన పరిశ్రమలను ఎక్కడ పెట్టాలనే నిబంధనలు గాలికి వదిలేయడంతో ప్రాణాంతకమైన పరిశ్రమలు ఎక్కడపడితేఅక్కడమనుషులప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రైతులకు న్యాయం జరగాలి!

కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చిన ఇప్పటం రైతులకు కోర్టు జరిమానా విధించిన నేపథ్యంలో సామాన్యుని ధర్మ సందేహాలు నివృతి కావాలి! అసలు ఆ గ్రామానికి 120 అడుగుల వెడల్పుగల రోడ్డు అవసరమా?అది ఎవరు నిర్ధారించారు? ఆ ప్రతిపాదిత రోడ్డుకు ఎంత ఖర్చు అవుతుంది? ఆ నిధులకు బడ్జెట్ ఉందా? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అలాగే మరి ఇళ్లస్థలాలు కోల్పోయిన రైతులకు పరిహారం మాటేమిటి? కోర్టుసుమోటోగా ఈ అంశాలపై విచారణ చేసి పేద రైతులకు న్యాయం జరిగేలా చూడాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## సైబర్ వల

ఈమధ్య కొందరు మోసగాళ్లు కేవైసి (నో యువర్ కస్టమర్) డిటేయిల్స్ అప్‌డేట్ చేసుకోవాలని లింకులు పంపిస్తూ, లేదంటే బ్యాంక్ అకౌంట్ బ్లాక్ అవుతుందని భయపెడుతూ బురిడి కొట్టిస్తున్నారు. పొరపాటున ఎవరైనా ఆ లింకులు తెరచి తమ వివరాలు పొందుపరిచిన వెంటనే వారి ఖాతాలోని డబ్బులు కాజేస్తున్నారు. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి. ఆ మాయగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

## ఆత్మవిమర్శ చేసుకోవాలి

సుప్రీంకోర్టు ఆదేశాలకు అందరూ కట్టుబడి ఉండాలని మంత్రి ఆదిమూలపు సురేష్ సెలవిచ్చారు. నిజమే. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో కోర్టు ఆదేశాలను ధిక్కరించే హక్కు ఎవరికీ లేదు. మరి ఈ రోజు రాష్ట్రహైకోర్టు ఇచ్చినఆదేశాలను అమలు చేయక పోవడంతో రాష్ట్రప్రభుత్వంపై కోర్టుధిక్కరణ కేసులు నాలుగు వేలకు పైగా నమోదు అయ్యాయి. అలాగే పలు సందర్భాల్లో రాష్ట్ర పోలీసులు, ఇతర శాఖల అధికారులు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు వ్యతిరేకంగా తప్పుడు సెక్షన్లతో కేసులు నమోదు చేస్తూఅధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వైనాలు రోజూ పత్రికల్లో చూస్తున్నాం. తాజాగా సుప్రీంకోర్టు వివేకానందరెడ్డి హత్యకేసువిచారణ రాష్ట్రంలో సవ్యంగాజరగని పరిస్థితి ఉందని తెలంగాణ సి.బి.ఐకోర్టుకుబదిలీచేసింది.అంటే రాష్ట్రంలో పాలన నిష్పక్షపాతంగా జరగడంలేదన్నది సుప్రీంకోర్టుఆదేశాలతో మరోసారి స్పష్టమైనది. దీనిపై మంత్రి ఏమి వివరణ ఇవ్వగలరు?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## కళకళలాడనున్న కల్యాణ మండపాలు

మూడు నెలల విరామం తర్వాత వివాహాలు, గృహప్రవేశాలు వంటి శుభకార్యాలకు ముహూర్తాలు రావడంతో ఊరూవాడసందడి మొదలైంది. కార్తీకమాసంలో మూఢాలు రావడంతో శుభకార్యాలు నిలిచిపోయాయి.డిసెంబర్‌లో మార్గశిరమాసం ప్రారంభం కావడంతో అన్నిప్రాంతాల్లో వివాహాశోభ సంతరించుకుంది.దీంతో రెండు తెలుగురాష్ట్రాల్లో లక్షలాదివివాహాలు జరగనున్నాయి.డిసెంబరు 12నుంచి 18 వరకు కల్యాణాలకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. దివ్యమైన ముహూర్తాలు ఉండడంతో ఇప్పటికే ఊపందుకున్న వస్త్ర, బంగారు వ్యాపారానికి తోడు కళ్యాణ మండపాలు, పూజారులు, క్యాటరింగ్‌లు అద్దె వాహనాలు, ఫొటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లకు డిమాండ్ పెరిగింది. దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## అతిథిగృహాలు నిర్మించాలి


ప్రతి మండల కేంద్రంలో అతిథిగృహాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం కృషిచేయాలి. జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు మండల కేంద్రాలకు వస్తే వారు కాసేపు సేదతీరడానికి, విశ్రాంతితీసుకోవడానికి, అలాగే ప్రజలు అధికారులను ప్రజాప్రతినిధులను కలవడానికి తమ సమస్యలు విన్నవించుకోవడానికి ఈ అతిథిగృహాలు ఉపయోగపడతాయి. ప్రజలకు ఉపయోగపడే అతిథి గృహాల నిర్మాణం కోసం అధిక నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాలుష్యాన్ని అరికట్టడం సాధ్యమయ్యేనా?

**పర్యావరణ పరిరక్షణ ఒక మహోన్నతమైన బాధ్యతగా స్వీకరించాలి. ప్రజలకు అవగాహన కలిగించడం, నినాదాలతో హోరెత్తించడం వంటి ప్రచారాలకు స్వస్తి చెప్పి, ప్రభుత్వాలే కాలుష్యానికి కారణభూతమవుతున్న పరిశ్రమల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్ వాడకంపై ప్రజలపై ఆంక్షలు విధించడం వలన ప్రయోజనం శూన్యం. ప్రభుత్వాలే ప్లాస్టిక్ తయారీ యూనిట్ల మూసివేతకు నడుంబిగించాలి. ఆచరణ లేని ఆర్భాటాలు, పొంతనలేని ప్రకటనల వలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఫలితం మాత్రం ఏమీ ఉండదు. ప్రభుత్వాల సంకల్పంతోనే కాలుష్య భూతాన్ని తరిమికొట్టడం సుసాధ్యం కాగలదు.**



సుంకవల్లి సత్తిరాజు

మనం తినే తిండి, పీల్చే గాలి, తాగేనీరు, ఇలా ఒకటేమిటి సర్వత్రా కాలుష్యమే తాండవిస్తున్నది. కాలుష్య కారకాల మధ్య జీవిస్తూ తెలిసి తెలిసి అనారోగ్యాన్ని మన శరీరంలోకి ఆహ్వానిస్తున్నాం. కావలసిన వస్తువులను అంగడిలో కొనుక్కుని, తనవితీరా తిని ఆస్వాదించే రోజులు గతించాయి. అంగట్లో కాలుష్యాన్ని ఖరీదుపెట్టి మన ముంగిట్లో పెట్టుకుని ఆనందించే రోజులను ఆస్వాదించడం చూస్తున్నాం. మన చుట్టూ ఉన్న పరిసరాలు,నివసిస్తున్న వాతావరణం, మనం అనుభవిస్తున్న సుఖసౌఖ్యాల వెనుక కాలుష్య భూతం కోరలు చాపి మనల్ని మృత్యువు ఒడిలో చేర్చడానికి సంసిద్ధంగా ఉన్న విషయాన్ని గ్రహించలేకపోతున్నాం. సహజమైన జీవన పద్ధతులను త్యజించి, కృత్రిమ జీవన విధానంలో స్వర్గాన్ని అన్వేషిస్తున్నాం.భవిష్య తరాలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నాం. కాలుష్యాన్ని భరిస్తూనే కాలుష్యాన్ని, దాని వలన కలిగే దుష్పరిణామాలను నిరోధించడానికి, కనీసం కాలుష్య ప్రభావాన్ని కనీస స్థాయికి తగ్గించడానికి ప్రయత్నించకపోవడం కేవలం మానవ వైఫల్యమే. ప్రమాదాన్ని తెలిసి తెలిసి ఆహ్వానించడం దిగజారిన మానవ ఆలోచనలకు నిదర్శనం. 'ధరణికి గిరి భారమా, గిరికి తరువు భారమా?అనే పాత సినిమా పాట నేటికీ జనం నోళ్లలో నానుతూనే ఉంది. ధరణిపై ఉన్న సకల జీవరాశులను, నిర్జీవ పదార్థాలను భూమి తన ఒడికి చేర్చుకుని ఈ అనంతమైన కాలవాహినిలో మనుగడ కొనసాగిస్తున్నది. అయితే ప్రకృతిలో పెరిగేకాలుష్యాన్ని మాత్రం భరించేశక్తి మాత్రం ఇక భూమికి లేదు. ఎన్నో జీవరాశులు కాలుష్యానికి బలైపోతూనే ఉన్నాయి. పెరిగిన జనాభా భూతలానికి బరువు కారాదు. మానవ అవసరాలు పర్యావరణానికి చేటు కారాదు. పెరుగుతున్న శాస్త్ర విజ్ఞానంమానవ మనుగడకు సోపానం కావాలి తప్ప కొండనాలుకకు మందువేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారకూడదు. ప్రస్తుతం నాగరికత పెరిగింది. విజ్ఞానం వెల్లివిరిసింది. విజ్ఞానంతో పాటు స్వార్థచింతన పెరిగింది. స్వలాభాపేక్షతో స్వయం కృతాపరాధానికి పాల్పడి, ప్రకృతిని వికృతంగా మార్చే ప్రక్రియకు నాంది పలికిన ఫలితమే పెరిగిన కాలుష్యం. ప్రకృతి ప్రకోపం. కాలుష్యం మితిమీరి, జనజీవనాన్ని అధోగతిపాలు చేస్తున్నది.హాని కారకమైన పదార్థాలు పరిమితికి మించి పర్యావరణంలోకి ప్రవేశించే ప్రక్రియను స్థూలంగా కాలుష్యం అని నిర్వచించవచ్చు. కాలుష్యం అనేక రూపాల్లో మానవాళిని కబళిస్తున్నది. కాలుష్యం లేని చోటంటూ ధరాతలంలో మచ్చుకైనా కానరాదు. మనమంతా కాలుష్యానికి ఖరీదుకట్టి కొని తెచ్చుకుంటున్నాం.జలకాలుష్యం, వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం, కాంతి కాలుష్యం ఇత్యాది కాలుష్యాలన్నీ మానవ ఆయుఃప్రమాణాన్ని అమాంతం తగ్గించేస్తున్నాయి. ప్రకృతిని పరిహసించి, పర్యావరణాన్ని హరించి భూతలంపై జీవ సమతుల్యాన్ని దెబ్బతీసిన మానవుడు తన వినాశనాన్ని తానే కొని తెచ్చుకోవడం విడ్డూరం. పారిశ్రామీకరణ ఫలాలు ఉపాధికి మార్గాలు. అదే సందర్భంలో పారిశ్రామిక కాలుష్యం పెరగడం అవాంఛనీయ పరిణామాలకు మూలం కావడం అవాంఛనీయం. ప్రపంచంతోపాటు భారతదేశం కూడా ప్రగతి పథంలో దూసుకుపోతున్నది. దేశంలో జనాభా విపరీతంగా పెరిగింది.కాలుష్యం కూడా అదే నిష్పత్తిలో పెరుగుతున్నది. కాలుష్యాన్ని అరికట్టకపోతే సంభవించే పరిణామాలు ఊహాతీతం.పూర్వకాలంలో ఇప్పుడున్నజనాభా లేదు. జనసాంద్రత తక్కువగా ఉండేది. శాస్త్ర విజ్ఞానం పెరిగింది. వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి.మరణాల సంఖ్య తగ్గింది. జనాభా విపరీతంగా పెరిగింది. పెరిగిన జనాభాకు సరిపడా ఆహారోత్పత్తి జరగాలంటే వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు రావాలని శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు ఆలోచించాయి.



అందుకు తగ్గట్టుగానే అధిక దిగుబడుల కోసం ఎరువులు, రసాయనాలు కనిపెట్టబడ్డాయి. వ్యవసాయం, పాడి పరిశ్రమలతోపాటుగా ప్రజలకుఉపాధి కల్పన కోసం అత్యంత వేగవంతంగా పారిశ్రామీకరణ జరిగింది. పారిశ్రామీకరణ వలన ఉపాధి అవకాశాలు పెరిగాయి. ఇదే సందర్భంలో పరిశ్రమల వలన కాలుష్యం పెరిగింది. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు గాలికి వదిలేయడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎంతోమంది ప్రజలు మృత్యువాత పడుతున్నారు.1984వ సంవత్సరం డిసెంబరు 2వ తేదీన భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ రసాయనిక సంస్థలో సంభవించిన ప్రమాదకరమైన 'మిక్' గ్యాస్ లీకేజీ వలన వేలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలాదిమంది బాధితులుగా మిగిలిపోయారు. 'భోపాల్ ట్రాజెడీ, లేదా భోపాల్ ఇండస్ట్రియల్ డిజాస్టర్‌గా పిలవబడే ఈ మానవ తప్పిద పారిశ్రామిక విపత్తును గుర్తుచేస్తూ భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో ముందుండాలనే సంకల్పంతో భారత ప్రభుత్వం ప్రతీ యేటా జాతీయ కాలుష్య దినోత్సవం జరపాలని నిర్ణయించింది. కేవలం గ్యాస్ దుర్ఘటన మాత్రమే కాదు హానికారక పదార్థాలవలన కాలుష్యం పెరిగి ప్రజలకు ప్రాణసంకటంగా మారుతున్ననేపథ్యంలో కాలుష్యాన్ని అరికట్టవలసిన బాధ్యతను గుర్తుచేయడమే జాతీయ కాలుష్య దినోత్సవ ప్రధానోద్దేశ్యం. వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యానికి గ్రీన్‌హౌస్ వాయువుల శాతాన్ని తగ్గించాలి. క్లోరో ఫ్లోరో కార్బన్లు, హైడ్రో ఫ్లోరో కార్బన్లు కాలుష్యానికి కారకాలవుతున్నాయి. వాయుకాలుష్యం వలన వాతావరణ సమతుల్యం దెబ్బతింటున్నది.బొగ్గు,సహజవాయువు, పెట్రోలియం మొదలైనవి హైడ్రోజన్, కార్బన్‌లతో కూడిన శిలాజ ఇంధనాలు. ఇవి తరిగిపోయే ఇంధన వనరులు. వీటివలన ఏర్పడే కాలుష్యాన్ని నివారించాలి.సౌరశక్తి వినియోగాన్ని పెంచాలి. అలాగే అణువ్యర్థాలను, రేడియో ధార్మికతను తగ్గించాలి. రేడియేషన్ అనేక జీవరాశుల అంతానికి నాందిపలికింది. జీవవైవిధ్య పరిరక్షణలో విఫలం కావడం, మానవ స్వార్థం వలన ఇతర జీవరాశులు అంతం కావడం, అడవులను నరకడం వలన వన్యప్రాణులు నశించడం, పచ్చదనాన్ని చంపేసి, ప్రకృతిని విచ్ఛిన్నం చేసి, పర్యావరణాన్ని కాలుష్యభరితం చేయడం క్షమార్హం కాదు.సమస్యలు ఎదురైనప్పుడల్లా ప్రపంచస్థాయి సంస్థలు,ప్రభుత్వాలు ఆయా సమస్యలపై ప్రజలను చైతన్యం చేయడానికి ప్రయత్నించడం చూస్తున్నాం. సమస్యలను సృష్టించింది ప్రజలు కాదు.ముందూ వెనుకా ఆలోచించకుండా, రాబోయే పరిణామాలను లెక్క చేయకుండా నూతన ఆవిష్కరణల పేరుతో వ్యాపార దృక్పథంతో ప్రజలను ఆకర్షింపచేయడం,ఆధునికత్వం పేరుతో అడ్డమైన రసాయనిక ఉత్పత్తులను తయారు చేయడం, ఆహారపదార్థాలను,పాల ఉత్పత్తులను, పండ్లను ఆధునిక పద్ధతుల్లో హానికారక పదార్థాలతో మిళితం చేసి, ప్రజల ముంగిట్లోకి తీసుకురావడం వలన జరిగే అనర్థాలను ప్రభుత్వాలు ముందేగ్రహించి వాటికి అనుమతులు నిరాకరించాలి. ప్రజల్లో అవగాహన కలిగించడం కన్నా ప్రభుత్వాలే శీఘ్రగతిన స్పందించి అనర్థాలకు అడ్డుకట్ట వేయాలి. కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నిలువరించాలి. వ్యర్థ పదార్థాలను రీసైక్లింగ్ చేసి, పునర్వినియోగం దిశగా చర్యలు చేపట్టాలి. వాయు, జల,శబ్దకాలుష్యాలతోపాటు ఇతర కాలుష్యాలను అరికట్టాలి. పచ్చదనం వైపు ప్రజలను ఆకర్షింపచేయాలి. మొక్కల పెంపకాన్ని నిత్యజీవితంలో ఒక భాగం చేయాలి. అప్పుడే కాలుష్యం అరికట్టడం సులభతరం అవుతుంది. అభివృద్ధి అంటే ఆకాశహర్మ్యాలు కాదు. ఆధునిక జీవనశైలి అసలే కాదు. ప్రజల పరిపూర్ణఆరోగ్యంతో, రసాయనాలు లేని ఆహారాన్ని తింటూ, పరిశుభ్రమైన తాగునీటితో, కాలుష్యం లేని వాతావరణంలో జీవించడమే నిజమైన అభివృద్ధి. కాలుష్యం ఏ రూపంలో ఉన్నా ప్రమాదమే. అందుచేత కాలుష్యరహితమైన భారతానికి నాంది పలకాలి. స్వచ్ఛభారత నిర్మాణానికి పునాదులు వేయాలి. ఈ ఆధునిక యుగంలో కూడా పెరిగిన కాలుష్యాన్ని అరికట్టలేకపోవడం మానవ తప్పిదం. ఇకనైనా ప్రజలు, ప్రభుత్వాలు యంత్రాంగాలు మేల్కొని భావితరాలకు కాలుష్యరహిత వాతావరణాన్ని కానుకగా అందివ్వాలి. పర్యావరణ పరిరక్షణ ఒక మహోన్నతమైన బాధ్యతగా స్వీకరించాలి. ప్రజలకు అవగాహన కలిగించడం, నినాదాలతో హోరెత్తించడం వంటి ప్రచారాలకు స్వస్తి చెప్పి, ప్రభుత్వాలే కాలుష్యానికి కారణభూతమవుతున్న పరిశ్రమల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్ వాడకంపై ప్రజలపై ఆంక్షలు విధించడం వలన ప్రయోజనం శూన్యం. ప్రభుత్వాలే ప్లాస్టిక్ తయారీ యూనిట్ల మూసివేతకు నడుంబిగించాలి. ఆచరణ లేని ఆర్భాటాలు, పొంతనలేని ప్రకటనల వలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఫలితం మాత్రం ఏమీ ఉండదు. ప్రభుత్వాల సంకల్పంతోనే కాలుష్య భూతాన్ని తరిమికొట్టడం సుసాధ్యం కాగలదు. ●

# సామాజిక మాధ్యమాలకు బానిసలవుతున్న యువత

కామిడి సతీష్‌రెడ్డి

నేడుయువత సామాజిక మాధ్యమాల బారిన పడి విలువైన భవిష్యత్‌ని సర్వనాశనం చేసుకుంటూ ఉన్నారు. కొంత మందికి క్రికెట్ పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపిఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తూఉన్నాయి. ఆరంభంలో నగదురావడంతో మరింత ఉత్సాహం చూపిస్తారు. తరువాత పందేల్లో రూ.వేలనగదు పోగొట్టుకున్న సందర్భాలున్నాయి.తొలుత బంధువులు, తెలిసినవారి వద్ద అప్పులు చేయడం, నగదు కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న తర్వాత బకాయిలు పెరిగిపోవడంతో చోరీలకు దిగి పోలీసులకు చిక్కిపోతూ ఉన్నారు. అరచేతిలో ఇమిడే సెల్‌ఫోన్‌తో సమస్త ప్రపంచాన్ని వీక్షించే అవకాశం వచ్చింది. తాము చదివే కోర్సులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి,జ్ఞానాన్ని విస్తృతం చేసుకుంటున్నారు.కొందరు మాత్రం సామాజిక మాధ్యమాలు, క్రికెట్ బెట్టింగులు, ఓటీటీల్లో సినిమాల వీక్షణతో కాలక్షేపం చేస్తూ జీవితాన్ని బలిచేసుకుంటున్నారు.డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులు సెల్‌ఫోన్‌లను ఎక్కువగా వాడతారు. నిద్రపోకుండా తెల్లవారుజామున రెండు, మూడు గంటల వరకు సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తున్నారు. రాత్రి నిద్రకపోకపోవడం వల్ల ఉదయం తరగతి గదిలో మత్తుగాఉండి అధ్యాపకులు చెప్పేపాఠాలు వారికి అర్థం కావడం లేదు. ఏకాగ్రత దెబ్బతిని చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. కరోనా లాక్‌డౌన్ కారణంగా ఇంట్లోనే ఉండాల్సి రావడం, ఖాళీ సమయం ఎక్కువగా లభించడంతో యువత ఓటీటీలు, యాప్‌లు చూడటానికి అలవాటుపడ్డారు. ఓటీటీలో కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో అశ్లీల సన్నివేశాలు, సంభాషణలు



నేరుగా ప్రసారమవుతున్నాయి. ప్రస్తుతం ఎలాంటి సెన్సార్‌షిప్ లేకపోవడంతో వీటిని చూసి పిల్లలు, యువత పాడైపోతున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హింసాత్మక, లైంగిక కార్యకలాపాల దృశ్యాలు నేరుగా ప్రసారం అవుతుండడంతో యువత తీవ్రంగా ప్రభావితమై చెడిపోతున్నారు. విద్యార్థులు ఏకాగ్రత దెబ్బతిని సరిగాచదువుపై దృష్టిసారించలేకపోతున్నారు. తలనొప్పి,కంటిచూపు ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. యాంత్రిక జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోతున్నారు. నైతిక విలువలు, ప్రమాణాలు దిగజారిపోయి అడ్డదారులు తొక్కుతున్నారు.గంజాయి,మత్తుపదార్థాలు, మద్యం అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. జల్సాలకు అలవాటుపడి ఈ దందాలోకి దిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఎనిమిది నుంచి పది గంటలు స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు,ట్యాబ్‌లలో సినిమాలు, వీడియోలు చూడడంవల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లలు, యువతలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.తలనొప్పి, కంటి చూపు సమస్యలు వస్తున్నాయి. మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. మత్తుపదార్థాల సేవనానికి అలవాటుపడి బానిసలై నగదు కోసం నేరాలకు దిగడం చాలా ఆందోళనకరం. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు వచ్చిన తర్వాత పోలీసులు నిఘాపెట్టి పట్టుకోవడం కష్టసాధ్యంగా మారింది.ఐపిఎల్ సమయంలో పెద్దఎత్తున బెట్టింగ్‌లలోయువత భారీఎత్తున నగదు పోగొట్టుకున్నారు. రూ.లక్షల అప్పుచేసి తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగుల్చుతున్నారు.సెల్‌ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చు.విద్యార్థులు,యువత పలురకాల ఆటలుఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు.యోగ,ధ్యానం సాధన చేయించడం ద్వారా ఏకాగ్రత సాధిస్తారు.పిల్లల నడవడికపై ప్రత్యేకదృష్టిపెట్టి దారితప్పకముందే వారు సన్మార్గంలో నడిచేలాచూడాలి. తల్లిదండ్రులు పిల్లలకు మాత్రం తగిన సమయం కేటాయించాలి. ●

# ఒక్క చాన్స్, ఆఖరిచాన్స్ జనం ఎటువైపు?

కైలసాని శివప్రసాద్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సాధారణ ఎన్నికలకు పదహారు నెలల సమయం ఉండగానే అధికార,ప్రతిపక్ష పార్టీల ప్రచారం ఎన్నికల సంగ్రామాన్ని తలదన్నే విధంగా ఉంది. తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలలో 98 శాతం ఇప్పటికే నెరవేర్చామని, అలాగే హామీ ఇవ్వని అనేక పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాను కనుక తనకు మరో అవకాశం కల్పించమని అధికార వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలను కోరుతున్నారు. తనకు ఇవే చివరి ఎన్నికలు కనుక 'లాస్ట్ చాన్స్' ఇవ్వమని, ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు,జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో వైఫల్యం చెందింది కనుక తనకు 'ఒక్క చాన్స్' ఇస్తే రాష్ట్రాన్ని బాగుచేస్తానని, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌లు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. జగన్‌మోహన్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడుల విజ్ఞప్తిలపై ఎప్పుడు, ఎలా స్పందించాలో ప్రజలకు సుస్పష్టంగా తెలుసు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేస్తున్న 'ఒక్క చాన్స్'పైనే ప్రజలలో అనేక సందేహాలు ఉన్నాయి. జనసేనాని తీసుకుంటున్న స్థిరత్వం లేని నిర్ణయాలు, అనుసరిస్తున్న పరిణితి చూపని వ్యూహాలు ప్రధాన కారణంగా తెలుస్తుంది. ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చే శక్తి జనసేనానికి లేకపోవచ్చు. కానీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కేంద్ర బిందువుగా మారారు. అదే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల భవిష్యత్తు పవన్ కళ్యాణ్ రాజకీయంగా తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉన్నట్లు రాష్ట్ర రాజకీయాలు తేటతెల్లం చేస్తున్నాయి.అధికార వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీతో జనసేనాని పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదు. కానీ పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో పొత్తుపెట్టుకుంటే అధికార వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ 2024 ఎన్నికల్లో ఇబ్బందులు ఎదుర్కోవడం తథ్యం అని, అదేవిధంగా జనసేన పార్టీ ఒంటరిగా కానీ, లేక బిజెపితో కలిసి పోటీచేసినా ముక్కోణపు పోటీలో తిరిగి జగన్ మోహన్ రెడ్డికి లబ్ధి చేకూరే అవకాశం ఎక్కువగా ఉంటుంది అని ప్రజలలో రకరకాలుగా వార్తలు షికార్లు చేస్తున్నాయి.పవన్ కళ్యాణ్ వలన ఎవరు అధికారంలోకి వస్తారు? ఎవరు అధికారంలోకిరారు? అని ప్రజల్లో విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. కానీ జనసేనాని అధికారంలోకి వస్తారు అని ప్రజలలో చర్చలు జరుగుతున్న దాఖలాలు మచ్చుకైనా లేవు. ఇది ఒక విధంగా జనసేనాని స్వయంకృతార్థంగానే భావించవచ్చు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్వయంగా స్థాపించిన నాటి నుంచి పరిపూర్ణ రాజకీయ నేతగా పరిణతి ప్రదర్శించి ఉంటే 2024లో జరగబోయే ఎన్నికల్లో కచ్చితంగా అతనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ప్రత్యామ్నాయంగా కనిపించేవారు.2014 ఎన్నికల నుంచి నేటివరకు తాను ముఖ్యమంత్రి అయి ప్రజలకు సేవచేయాలి అనేదానికన్నా జగన్‌మోహన్ రెడ్డిని రాజకీయంగా దెబ్బతీయాలి అనే విధంగా జనసేనాని రాజకీయాలు చేస్తున్నారు. ఈ పరిణామం చంద్రబాబు నాయుడుకు లబ్ధి చేకూరే విధంగా తయారయింది.దీనితో చంద్రబాబునాయుడు బినామీగా పవన్ కళ్యాణ్ విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పవన్ కళ్యాణ్ రాజకీయ ఎదుగుదలకు ఇదే శరాఘాతంగా మారింది అని కచ్చితంగా చెప్పవచ్చు. ఒక్క చాన్స్ అడిగే ముందు జనసేనాని ప్రజలకు అనేక విషయాలలో సుస్పష్టత ఇవ్వాల్సి ఉంది. 2024 ఎన్నికలలో జనసేనాని ఒంటరిగా పోటీ చేస్తారా? లేక ఇతర పార్టీలతో కలిసి పోటీ చేస్తారా? ఇతర పార్టీలతోకలిసి పోటీచేస్తే ఏ పార్టీతో కలిసి పోటీ చేస్తారు? ఆ పార్టీ జనసేనాని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఒప్పుకుంటారా? బిజెపితో కలిసి పోటీ చేస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఆ పార్టీ పరిస్థితి దృష్ట్యా పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఒప్పుకునే అవకాశం ఉంటుంది. గత నాలుగు దశాబ్దాలుగా గ్రామ గ్రామానా విస్తరించి భారతదేశంలోనే అత్యధిక కార్యకర్తల బలం కలిగిన ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ. అదే విధంగా భారతదేశంలో సుప్రసిద్ధ నేతగా పేరుగాంచి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి, 13 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా,మంత్రిగా వెలసి నాలుగు దశాబ్దాలకుపైగా సుదీర్ఘరాజకీయ, పాలనా అనుభవం కలిగిన నారా చంద్రబాబునాయుడు తెలుగు దేశం పార్టీకి అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ పవన్ కళ్యాణ్‌కు ఏ ప్రాతిపదికన కొద్దికాలమైనా ముఖ్యమంత్రి పదవి ఇచ్చేందుకు ఒప్పుకుంటుంది. తనకు ముఖ్యమంత్రి పదవి రాకున్నా పర్వాలేదు జగన్ మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోకి రానీయకుండా తెలుగుదేశం పార్టీతో చేతులుకలపాలి అని పవన్ కళ్యాణ్ భావించవచ్చు. దానికి పవన్‌కళ్యాణ్‌ను ఆరాధ్యదైవంగా భావిస్తూ ముఖ్యమంత్రిగా చూడాలని భావిస్తున్న అభిమానులు, పవన్‌ను బలపరిచే స్వీయసామాజికవర్గం ఒప్పుకుంటుందా?2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు పాలనపై పవన్ కళ్యాణ్ ఘోరంగా విమర్శనాస్త్రాలు సంధించారు. ఒకవేళ చంద్రబాబుతో పొత్తుపెట్టుకుంటే ఇంతలోనే చంద్రబాబునాయుడు ఎలా సచ్ఛీలుడు అయ్యారో ప్రజలకు చెప్పవలసిన బాధ్యత కూడా జనసేనానిపై ఉంటుంది. ప్రజల్లో ఉన్న ఇటువంటి అనేక సందేహాలపై సుస్పష్టత ఇచ్చిన తరువాత'ఒక్క చాన్స్' అడిగినప్పుడే పవన్ కళ్యాణ్ రాజకీయ పరిపక్వత ప్రజలకు తెలుస్తుంది. అదే సమయంలో ప్రజలను ఒక్క చాన్స్ అడగాలంటే కచ్చితంగా రాష్ట్రంలో ఉన్న 175నియోజకవర్గాల్లో పార్టీని గ్రామస్థాయి వరకు విస్తరింపచేయవలసిన అవశ్యకత ప్రతి రాజకీయ పార్టీపై ఉంటుంది అనే విషయం జనసేనాని గ్రహించాలి. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ లాంటి బలమైన జాతీయ పార్టీ నామమాత్రం బలం కలిగిన జనసేన లాంటిప్రాంతీయ పార్టీలకు రోడ్‌మ్యాప్ ఇచ్చి ప్రోత్సహిస్తుందనుకోవడం కచ్చితంగా భ్రమే. కనుక ఇటువంటి విషయాలను గ్రహించి, ప్రజలకుసేవ చేయాలని తలంపు తగ్గట్టు ప్రణాళికాబద్ధంగా ప్రజామోదం పొందే రాజకీయాలు చేసినప్పుడే ఈ రాష్ట్రానికి తద్వారా జనసేనానికి మేలు జరిగే అవకాశం ఉంటుంది.●

# ఎన్నికల వేళ గుజరాత్‌లో అందరినీ ఆకర్షిస్తున్న జంబో ఫ్యామిలీ

**గాంధీనగర్, డిసెంబరు 1:** దేశంలో గతంతో పోల్చితే ఇప్పుడు ఉమ్మడి కుటుంబాల సంఖ్య చాలా తగ్గిపోయింది. అన్నదమ్ముల మధ్య గొడవలు, తండ్రికొడుకుల మధ్య గొడవలు, ఇతర కుటుంబ సభ్యుల మధ్య గొడవలతో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. కానీ గుజరాత్‌లోని సోలంకి మహా కుటుంబం వాటన్నింటికి అతీతంగా నిలిచింది. ఈ ఉమ్మడి కుటుంబంలో 81 మంది ఉన్నారంటే నమ్మశక్యం కాదు. క్రమేజ్ ప్రాంతానికి చెందిన ఈ జంబో ఫ్యామిలీ ఐకమత్యానికి, అప్యాయతానురాగాలకు నిదర్శంగా నిలుస్తోంది. అంతేకాదు గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అతి భారీ కుటుంబం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కుటుంబంలో 60 మంది ఓటర్లు ఉండటం విశేషం. అతిపెద్ద వయసు కలిగిన ఓటరు 82 ఏళ్ల శ్యామ్ జీ భాయ్ కాగా అందరిలో చిన్న వయసున్న ఓటరు 18 ఏళ్ల పార్థ్, వేదాంత్‌లే. నేడు గుజరాత్‌లో ఎన్నికల పోలింగ్ కావడంతో సోలంకి కుటుం సభ్యులు అనే వాహనాల్లో నవగ్రామ్‌లోని పోలింగ్ బూత్‌కు



వెళ్లారు. దీనిపై ఈ కుటుంబ సభ్యుల్లో ఒకరైన ఘనశ్యామ్ స్పందిస్తూ, తమ కుటుంబంలో పెళ్లికి అందరం ఎలా హాజరవుతామో, ఓటింగ్ ప్రక్రియలోనూ అంతే ఉత్సాహంతో పాల్గొంటామని చెప్పారు. ఈ కుటుంబం కమ్మరి పని చేస్తుంటుంది. వీరి స్వస్థలం బొటాడ్ ప్రాంతంలోని లఃయాని గ్రామం కాగా 1985లో వీరు సూరత్‌లోని క్రమేజ్‌కు వలస వచ్చారు. ఇప్పటికీ ఈ కుటుంబంలోని వారి సంఖ్య 96 అని చెప్పుకోవాలి. ఈ జంబో ఫ్యామిలీ జ్యోతి బ్రాండ్ పేరిట వ్యవసాయ పనిముట్లు తయారు చేస్తుంటుంది. ఇక ఈ కుటుంబంలో ఆరు పదుల ఓట్లు ఉండటంతో రాజకీయ పార్టీలు ప్రత్యేక దృష్టి పెట్టాయని వేరే చెప్పనక్కరలేదు. అయితే తాము ఎలాంటి ప్రలోభాలకు లొంగబోమని, బలమైన దేశ నిర్మాణం కోసం తాము ఓటు వేస్తామని, అందరం కలసి చర్చించుకుని ఒకే పార్టీకి ఓటు వేస్తామని ఆ కుటుంబానికి చెందిన భవేశ్ తెలిపారు. కాగా ఈ కుటుంబంలోని వారు అత్యధికులు ఒకే ఇంట్లో ఉంటారు. కొందరు కుర్రాళ్లు మాత్రం పెళ్లిళ్లు అయ్యాక ఇంట్లో స్థలం చాలకపోవడంతో వేరే ఇళ్లలో నివసిస్తున్నారట.


# నినాదానికే పరిమితమైన గరీబీ హఠావో



## కాంగ్రెస్ హయాంలో పెరిగిన పేదరికం: ప్రధాని మోడీ

**బొడెలి (గుజరాత్), డిసెంబరు 1:** కాంగ్రెస్ పార్టీ నినాదమైన గరీబీ హఠావో వల్ల ఆ పార్టీ పాలనలో దేశంలోని పేదరికం తగ్గకపోగా మరింతగా పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ గురువారం ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ వట్టి నినాదాలతోనే పొద్దుపుచ్చింది తప్పితే ఆ పార్టీ పాలనలో ప్రజల బాగుకోసం స్థిరంగా చేసిందేమీ లేదని, పైగా ప్రజల్లో పేదరికం పెరిగిందని ఆయన అన్నారు. గుజరాత్‌లో ఛోటాదేపూర్ జిల్లాలోని బొడేలీ పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

ఈ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండో విడతలో ఈ నెల 5న పోలింగ్ నిర్వహిస్తారు. దేశంలో పేదరికాన్ని నిర్మూలిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లుగా గరీబీ హఠావో నినాదాన్ని చెబుతూనే వస్తున్నదని ప్రధాని మోడీ ఆరోపించారు. పేదరికం నిర్మూలిస్తారని ప్రజలు మీకు అధికారం ఇస్తే మీరేమో ప్రజలనే పేదరికం తొలగించాలని అడుగుతున్నారన్నారు. ఆ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించడానికి గరీబీ హఠావో నినాదాలు ఇచ్చారే తప్ప వాస్తవంగా వారు చేసిందేమీ లేదన్ని ప్రధాని దుయ్యబట్టారు. ఆ కారణంగానే వారి పాలనలో పేదరికం పెరిగిందే తప్ప తగ్గలేదని ఆయన అన్నారు. దేశంలో కాంగ్రెస్ నేతృత్వంలోని పాలనలో అనుసరించిన విధానాల వల్ల పేదలకు ఆర్థికంగా ఒనగూడినదేమీ లేదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే బ్యాంకుల జాతీయీకరణ జరిగినప్పటికీ పేదలు కనీసం వారి కోసం బ్యాంకు ఖాతాలు కూడా తెరుచుకోలేక పోయారని ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో పేదలు, గిరిజనలు, ఒబిసి కేటగిరికి చెందిన వర్గాల వారికి ఎటువంటి ప్రాధాన్యత దక్కలేదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇకపోతే.. ఈ యేడాది మొదట్లో జరిగిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఎన్నికను ప్రస్తావిస్తూ విపక్షాలకు ఓ గిరిజిన మహిళ దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉండటాన్ని ఇష్టం లేకపోయిందని, అందుకే వారు రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని బరిలోకి దించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశంలోని ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా ప్రతి గిరిజన కుటుంబానికి ద్రౌపదీముర్ము ఎంతో గర్వకారణమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. అయితే ఆశ్చర్యకర విషమేమంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆమె అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిందన్నారు. ఓ గిరిజన మహిళ దేశ అధ్యక్షురాలు కావడాన్ని వారు ఎంతమాత్రం ఇష్టపడలేదని, అందుకోసమే వారు విపక్షాల తరఫున రాష్ట్రపతి ఎన్నికల్లో అభ్యర్థిని బరిలోకి దించారని ఆయన అన్నారు. లేకుంటే ద్రౌపదీముర్ము రాష్ట్రపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేవారని ప్రధాని మోడీ అన్నారు. మొదటి విడత పోలింగ్‌లో రాష్ట్రంలోని మొత్తం 182 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 93 స్థానాలకు గురువారం పోలింగ్ నిర్వహించారు. కలోల్ నియోజవర్గం సహా మిగతా 93 స్థానాలకు రెండో విడతగా ఈ నెల 5న పోలింగ్ జరగనున్నది.



## బిల్ క్లింటన్‌కు కరోనా పాజిటివ్

**వాషింగ్టన్, డిసెంబరు 1:** కరోనా మహమ్మారి ప్రభావం తగ్గుముఖం పట్టినప్పటికీ పలు దేశాల్లో కొవిడ్ కేసులు నమోదవుతూనే ఉన్నాయి. తాజాగా అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ కరోనా బారిన పడ్డారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. తనకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆయన ట్వీట్ చేశారు. అయితే కరోనా లక్షణాలు స్వల్పంగా ఉన్నాయని ప్రస్తుతం తాను బాగానే ఉన్నానని, ఇంటివద్ద తన పనులతో బిజీగానే ఉన్నానని చెప్పారు. వ్యాక్సిన్, బూస్టర్ డోస్ వేయించుకోవడం వల్ల కరోనా తీవ్రత తక్కువగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్, బూస్టర్ డోసులు వేయించుకోవాలని కోరారు. మనం శీతాకాలంలోకి ప్రవేశించిన నేపథ్యంలో ఇది చాలా ముఖ్యమని చెప్పారు.

## భార్య పేరుపై రూ.1.90 కోట్ల బీమా కారుతో తొక్కి చంపించిన భర్త

**జైపూర్, డిసెంబరు 1:** భార్య పేరున ఉన్న రూ.1.90 కోట్లను కొట్టేయాలని భావించిన భర్త, ఆమెను దారుణంగా హత్యచేయించాడు. రాజస్థాన్‌లో జరిగిన ఈ దారుణ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. భార్యను హత్య చేయించేందుకు ఓ రౌడీషీటర్‌తో నిందితుడు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అతడు మరో ఇద్దరు స్నేహితులతో కలిసి బైక్‌పై వెళ్తున్న బాధితురాలిని కారుతో ఢీకొట్టి హత్య చేశాడు. భర్త మహేశ్ చంద్ ప్రోద్బలంతో అతని భార్య షాలు, ఆమె కజిన్ కలిసి ద్విచక్ర వాహనంపై సమీపంలోని ఆలయానికి బయలుదేరారు. ఈ క్రమంలో ఓ ఎస్‌యువి వారిని ఢీకొట్టింది. షాలు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా తీవ్రంగా గాయపడిన ఆమె కజిన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు తెలిపారు. చూడ్డానికి ఇది రోడ్డు ప్రమాదంలా కనిపించినా ఆమె కుటుంబసభ్యులు మాత్రం అనుమానించారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇన్సూరెన్స్ సొమ్ము కోసం భర్తే ఈ కుట్రకు ప్లాన్ చేసినట్లు తేలింది. భార్యది సహజ మరణం అయితే కోటి రూపాయలు మాత్రమే వస్తాయని, అదే ప్రమాదంలో మరణిస్తే రూ.1.90 కోట్లు వస్తాయన్న దుర్బుద్ధితోనే భర్త ఈ కిరాతకానికి పాల్పడినట్లు డిసిపి వందితా రాణా తెలిపారు. భార్యను హత్య చేసేందుకు హిస్టరీ షీటర్ అయిన ముఖేష్ సింగ్ రాథోడ్‌తో రూ.10 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని అడ్వాన్స్‌గా రూ.5.5లక్షలు చెల్లించినట్లు పేర్కొన్నారు. షాలును చంద్ 2015లో వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె కూడా ఉంది. రెండేళ్ల తర్వాత వారి మధ్య ముఖస్పర్ధలు వచ్చాయి. దీంతో షాలు తన పుట్టింటికి వెళ్లిపోయి అక్కడే ఉంటోంది. 2019లో భర్తపై గృహహింస కేసు కూడా పెట్టింది. ఇటీవల షాలు పేరుపై ఇన్సూరెన్స్ చేయించిన చందు, తానో కోరిక కోరుకున్నానని, అది నెలవేరాలంటే 11 రోజులు పాటు ప్రతిరోజూ బైక్‌పై హనుమంతుడి గుడికి వెళ్లాలని భార్యకు చెప్పాడు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పొద్దని కూడా హెచ్చరించాడు. తన కోరిక నెరవేరిన వెంటనే ఇంటికి తీసుకొస్తానని భార్యకు చెప్పాడు. భర్త మాటలు నమ్మిన ఆమె ప్రతి రోజూ బైక్‌పై ఆంజనేయుడి గుడికి వెళ్లి రావడం మొదలుపెట్టింది. ఈ క్రమంలోనే ఆమె తన కజిన్‌తో కలిసి బైక్‌పై ఆలయానికి వెళ్తుండగా అప్పటికే మరో ముగ్గురితో కలిసి సిద్ధంగా ఉన్న రాథోడ్ ఎస్‌యువితో ఆమెను చేజ్ చేసి ఢీకొట్టాడు. ప్రమాద సమయంలో చంద్ బైక్‌పై ఎస్‌యువిని అనుసరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి రాథోడ్‌తో ఎస్‌యువి యజమాని, సోనులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.



## చైనా జిబౌతీ మిలటరీ బేస్‌తో భారత్‌కు ముప్పు : అమెరికా

**వాషింగ్టన్, డిసెంబరు 1:** జిబౌతీలో చైనా ఏర్పాటు చేసిన మిలిటరీ బేస్‌తో భారత్‌కు ముప్పు ఉందని అమెరికా రక్షణశాఖ తెలిపింది. ఈ మిలిటరీ బేస్‌లో ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్లను, భారీ యుద్ధ నౌకలను చైనా మోహరించే అవకాశం ఉందని తన వార్షిక నివేదికలో యూఎస్ రక్షణ శాఖ వెల్లడించింది. ఈ మిలిటరీ బేస్ భారత్‌కు పెను సవాలుగా మారుతుందని అంచనావేసింది. ఈ బేస్‌లో అదనపు మిలిటరీ లాజిస్టిక్స్ వసతుల ఏర్పాటును కూడా చైనా పరిశీలిస్తోందని చెప్పింది. దక్షిణ చైనా సముద్రంలో చైనా ఇప్పటికే అక్రమంగా కృత్రిమ దీవులను నిర్మిస్తోందని దీనికి తోడు ఇండియా పసిఫిక్ ప్రాంతంలో తన మిలిటరీ సామర్థ్యాన్ని మరింత విస్తరించే పనిలో ఉందని చెప్పింది. ఈ మేరకు అమెరికా కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో యూఎస్ రక్షణశాఖ వెల్లడించింది.

## క్యూబా ట్రేడ్ కమిషనర్‌గా తెలుగు యువతి

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** తెలుగు యువతి అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. విదేశంలో ఉన్నతస్థాయి హోదాను దక్కించుకుని భారతదేశ గౌరవాన్ని ఎగురవేశారు. విజయవాడకు చెందిన యువతి షిరిన్ మొహమ్మద్ క్యూబా దేశానికి ట్రేడ్ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈమె అతి పిన్న వయస్కురాలు కావడం విశేషం. షిరిన్ మొహమ్మద్ స్వగ్రామం పూర్వపు ఖమ్మం జిల్లా డోర్నకల్. ఆమె తల్లిదండ్రులు అల్మాస్ ఫాతిమా, సాదత్ మొహమ్మద్. ఈ ఫ్యామిలీ విజయవాడలో సెటిల్ కావడంతో షిరిన్ పాఠశాల విద్యను గౌతమ్ స్కూల్‌లో, ఉన్నత విద్య అన్నామలై యూనివర్సిటీలో అభ్యసించారు. షిరిన్ మొహమ్మద్ లాటిన్ అమెరికన్ కరేబియన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా, క్యూబా ట్రేడ్ కాన్ఫరెన్స్‌కు దక్షిణ భారత వ్యాపార ప్రతినిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను క్యూబా ట్రేడ్ కమిషనర్‌గా నియమించింది అక్కడి ప్రభుత్వం.



ఆమె నియామకాన్ని భారతీయ ఆర్థిక, వ్యాపార సంస్థ ప్రెసిడెంట్ ఆసీఫ్ ఇక్బాల్, భారత్‌లో క్యూబా రాయబారి హెచ్ ఈ అలెజాండ్రో సిమాన్ కాస్, క్యూబా ఎంబసీ డిప్యూటీ చీఫ్ అబెల్ డెస్పగ్నే స్వాగతించారు. షిరిన్ చిన్న వయసులోనే ట్రేడ్ కమిషనర్‌గా నియమితులై, ఆ దేశానికి సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇండియా క్యూబా దేశాల మధ్య వ్యాపార సంబంధాలను, అవకాశాలను గుర్తించి, ఇరు దేశాల మధ్య పెట్టుబడుల బలోపేతానికి కృషి చేయడమే తన లక్ష్యమని చెప్పారు. రెండు దేశాల మధ్య బలమైన మద్దతుకు నిబద్ధతతో కృషి చేస్తామని పేర్కొన్నారు. కాగా షిరిన్ అమెరికాలోని కోల్ మన్ యూనివర్సిటీలో మాస్టర్స్ చదివారు. ఐటి రంగంలో దశాబ్ద కాలంగా ఎంటర్‌ప్రెన్యూరర్‌గా సేవలందిస్తున్నారు. ఐటి రంగంలో ఐటి ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డబ్ల్యుయు యూనివర్సిటీలో పిహెచ్‌డి పూర్తిచేశారు. ప్రణాళికలో ప్రత్యేక శిక్షణ కింద భవిష్యత్ పనిదినాలు-నమూనాలు రూపొందించారు. టిసిఎస్ కంపెనీతో పాటు వివిధ అంతర్జాతీయ కంపెనీలకు ప్రాజెక్టు కన్సల్టెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. మేనేజ్‌మెంట్ నిర్వహణలో విజయవంతం పని రోజులను అమలు చేశారు. షిరన్ మిస్ బ్రెయిన్ అండ్ బ్యూటీ మిస్ కాకతీయగా సన్మానాలు పొందారు. ఆమె విద్య, మహిళలు, పిల్లల హక్కుల సమస్యలపై పోరాడడమే కాకుండా పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ కృషి చేస్తున్నారు.

## సుప్రీంకోర్టులో మహిళా న్యాయమూర్తులతో ప్రత్యేక బెంచ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ మహిళా న్యాయమూర్తులకు అరుదైన అవకాశం



కల్పించారు. జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ బేల ఎంత్రివేదిలతో కూడిన ఇద్దరు మహిళా న్యాయమూర్తుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారు. ఇలా కేవలం మహిళా న్యాయమూర్తులతో ధర్మాసనం ఏర్పాటు చేయడం సుప్రీంకోర్టు చరిత్రలో ఇది మూడోసారి మాత్రమే. న్యాయమూర్తులు హిమాకోహ్లి, బేల త్రివేదీల ధర్మాసనం కేసుల బదిలీకి సంబంధించిన కేసులతో పాటు మ్యాట్రిమోనియల్ కేసులను కూడా విచారిస్తుంది. ఇందులో వివాహ వివాదాలకు సంబంధించిన 10 బదిలీ పిటిషన్లు, 10 బెయిల్ అంశాలు ఉన్నాయి. చివరగా 2013లో న్యాయమూర్తులు జ్ఞాన్ సుధా మిశ్రా, రంజనా ప్రకాష్ దేశాయ్‌లతో సర్వోన్నత న్యాయస్థానం మహిళా ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. కాగా ప్రస్తుతం సుప్రీంకోర్టులో ముగ్గురు మహిళా న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. జస్టిస్ హిమాకోహ్లి, బేల త్రివేది, బివి నాగరత్న ఉన్నారు. జస్టిస్ బివి నాగరత్న 2027లో 36 రోజుల పాటు భారత ప్రధాన న్యాయమూర్తిగా పని చేయనున్నారు. ఇక సుప్రీంకోర్టులో 34 మంది న్యాయమూర్తులు అవసరం ఉండగా ప్రస్తుతం 27 మంది న్యాయమూర్తులు పని చేస్తున్నారు. కాగా 2020లో మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అమరేశ్వర్ ప్రతాప్ సాహి డివిజన్ బెంచ్ చేసిన సూచనకు సమాధానం ఇవ్వటానికి మొట్టమొదటిసారిగా పూర్తిస్థాయి మహిళా బెంచ్‌ను ఏర్పాటు చేశారు.

## ఒక్క రోజులో కరోనా కేసులు 289, దేశంలో కరోనా బాధితులు 4,46,72,638

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 289 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,72,638కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,37,249 మంది కోలుకోగా 4767మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,622కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.

## సుప్రీం తీర్పు అమలులో కేంద్రం స్పష్టత ఇవ్వాలి ఇపిఎఫ్ఒ సమాఖ్య కేంద్రానికి విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ఎక్కువ మొత్తం పింఛన్ ఇవ్వాలన్న ఇటీవలిసుప్రీంకోర్టు ఉత్తర్వులను ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా ఎలా అమలుచేయాలని ఇపిఎఫ్ఒలోని పలుకార్యాలయాల్లోని సిబ్బంది ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇందుకోసం కేంద్రం ఒక మార్గదర్శకాలను జారీచేస్తే వేలాదిగా ఉన్న పిఎఫ్ చందాదారులకు మేలుజరుగుతుందని అన్నారు. అంతేకాకుండా కేంద్రంనుంచి ఎలాంటి స్పష్టత లేకపోవడంవల్ల వేలాదిగా చందాదారులు నిత్యం పిఎఫ్ ఆఫీసుల్లో సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. అఃలభారత ఇపిఎఫ్ ఫెడరేషన్ ఇందుకు సంబంధించి కేంద్ర పిఎఫ్ కమిషనర్ నీలమ్ సామిరావును వివరణ ఇవ్వాలని లేఖరాసింది. అంతేకాకుండా పనిభారం తగ్గేందుకు మరింతగా సిబ్బందిని కూడా నియమించాలనికోరారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమలుకు అనుగుణంగా మార్గదర్శకాలు కూడా రావాలనిసూచించారు. సమాఖ్య లేఖలో సంస్థ సెక్రటరీ జనరల్ ఆర్.కృపాకరన్ మాట్లాడుతూ రపస్తుత సిబ్బంది ఈ కొత్త విధులను అమలుచేయలేరని, ఇప్పటికే వారికి పనిభారం అధికం అయిందని అన్నారు. తీర్పుతర్వాత అనేకమంది సభ్యులు, పింఛన్‌దార్లు కార్యాలయాలకు వస్తున్నారని, ఎక్కువ పింఛన్ ఎప్పటినుంచి వస్తుందని ప్రశ్నలతో వేధిస్తున్నట్లు ఆయన చెప్పారు. తీర్పుపరంగాకూడా అనేక సందేహాలు నివృత్తిచేయాలనికోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఎక్కువ మొత్తం పింఛన్‌కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పుపై మార్గదర్శకాలు అమలుచేయాలనికోరారు. కొత్తపింఛన్ మంజూరుపరంగా ఉన్న షరతులపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయని, ప్రతి అధికారి కూడా ఈ ఉత్తర్వును తనకు అర్థమయిన రీతిలో అమలుచేసేందుకు నిర్ణయిస్తున్నారన్నారు. ఈ వ్యవస్థను వెంటనే నిలిపివేసి ఏకీకృత విధానంతో అన్ని ఆఫీసులకు ఒకే విధానం అమలుచేయాలనికోరారు. సుప్రీంకోర్టు తీర్పుప్రకారం ఇపుడు పింఛన్‌చెల్లింపు ఉత్తర్వులు 60 నెలల సగటు పింఛనుపూరిత జీతంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

## 65 కోట్లకు పెరుగుతున్న మహమ్మారి వైరస్ 66.41 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, డిసెంబరు 1:** మహమ్మారి వైరస్ ప్రపంచంలోని పలుదేశాలకు విస్తరిస్తోంది. చిన్న దేశాలను అయితే మరింతగా కలవరపెడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 64.81 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.41 లక్షలమంది చనిపోయారు. మరో 36,648 మందికి విషమంగా మారింది. రికవరీలు 62.60 కోట్లమందివరకూ కోలుకోగా మరో 1.55 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.86 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.61 లక్షల మంది చనిపోయారు. మరో 7624 మంది పరిస్థితి విషమంగా ఉంది.

## ఉజ్జయినిలో రాహుల్ గాంధీ జోడోయాత్ర ప్రముఖులతోపాల్గొన్న నటి స్వరభాస్కర్

**ఉజ్జయిని, డిసెంబరు 1:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్ర మధ్యప్రదేశ్‌లో తన చివరిజిల్లాలో పర్యటిస్తోంది. అగర్‌మాల్వా జిల్లాలో ఈ యాత్ర ప్రవేశించింది. భారత్‌జోటో యాత్రలో చలనచిత్రనటి స్వరభాస్కర్‌కూడా పాల్గొన్నారు. ఉత్తరాఖండ్ మాజీ సిఎం హరీష్ రావత్, రాజ్యసభ సభ్యుడు దిగ్విజయ్‌సింగ్; మాజీ ఎంపి ప్రేమ్‌చంద్ గుడ్డు, అఃలభారత మహిళా కాంగ్రెస్ మాజీ



అధ్యక్షురాలు శోభా ఓఝా ఇతర ప్రముఖులు రాహుల్ వెంట జోడోయాత్రలోపాల్గొన్నారు. ఉజ్జయినిలోని ఆర్‌డి గర్డి వైద్యకళాశాలవద్దనుంచి ఈ పాదయాత్ర ఉదయం ఆరుగంటలకే ప్రారంభం అయింది. ఉజ్జయిని సరిహద్దుల్లోనుంచి ప్రారంభం అయిన ఈ యాత్ర తదనంతరం రాజస్థాన్ చేరుతుంది. మాల్వా నిమార్ ప్రాంతంలో సుమారు 380 కిలోమీటర్లమేర పాదయాత్ర కొనసాగుతుంది. 12రోజులపాటు మధ్యప్రదేశ్‌లో ఈ యాత్రను నిర్వహించారు. వచ్చే ఏడాది అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలపరంగాచూస్తే ఈ యాత్ర మధ్యప్రదేశ్‌కు కీలకంగా మారింది. మధ్యప్రదేశ్‌నుంచి ఈ యాత్ర రాజస్థాన్‌లోకి ఈనెల 4వ తేదీ ప్రవేశిస్తుందని కాంగ్రెస్ పథకనిర్వహణ విభాగం ప్రకటించింది. ఉజ్జయినిలో తన యాత్ర సందర్భంగా రాహుల్‌గాంధీ మహంకాళి దేవాలయాన్ని సందర్శించారు. దేశంలోని 12 జ్యోతిర్లింగాల్లో ఒకటిగా ఉజ్జయిని కూడా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అంతకుముందు ఓంకారేశ్వర్ దేవాలయంలోప్రార్థనలుచేసారు. ఖాండ్వాజిల్లాలో ఈ జ్యోతిర్లింగప్రదేశం ఉంది.



## సునందా పుష్కర్ కేసుపై శశిథరూర్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 1:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తిరువనంతపురం లోక్ సభ సభ్యుడు శశిథరూర్ చిక్కుల్లో పడ్డాడు. తన భార్య సునందా పుష్కర్ మృతి కేసు నుంచి కాంగ్రెస్ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి శశిథరూర్‌కు ఊరట కల్పించడంపై ఢిల్లీ పోలీసులు హైకోర్టుకు వెళ్లారు. ఈ కేసులో థరూర్‌పై ఉన్న అభియోగాలను కొట్టివేస్తూ గతేడాది పాటియాలా హౌస్ కోర్టు ఇచ్చిన తీర్పును ఢిల్లీ పోలీసులు సవాల్ చేశారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ఢిల్లీ హైకోర్టు, కాంగ్రెస్ ఎంపి థరూర్‌కు నోటీసులు జారీచేసింది. ఈ కేసు విచారణను 2023, ఫిబ్రవరి 7వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. 2014, జనవరి 17న ఢిల్లీలోని ఓ లగ్జరీ హోటల్‌లో సునందా పుష్కర్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన విషయం విదితమే. అప్పట్లో ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. తొలుత ఇది హత్య అన్న కోణంలో విస్తృతంగా దర్యాప్తు జరిగింది. ఈ ఉదంతంలో ఆయనను ప్రధాన నిందితుడిగా చేర్చారు. శశిథరూర్‌ను ప్రధాన నిందితుడిగా నిర్ధారించేలా ఢిల్లీ పోలీసులు ఎలాంటి సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టలేకపోయారు. దీంతో ఢిల్లీ పటియాలా చివరకు ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. అయితే సునందా ఆత్మహత్య చేసుకునేలా థరూర్ ప్రేపేపించాలన్నవి ఆయనపై అభియోగాలు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు.

## వారంరోజులుగా జోడోయాత్రతో చచ్చిపోతున్నాం మధ్యప్రదేశ్ మాజీ సిఎం కమల్‌నాథ్ విడియో సంచలనం

**భోపాల్, డిసెంబరు 1:** వారం రోజులుగా ఈ యాత్రతో చచ్చిపోతున్నాం. భారత్‌జోడో యాత్రపరంగామానాయకుడు రాహుల్‌గాంధీ రెండు నిబంధనలు పెట్టారు. ఉదయం ఆరుగంటలకే లేచి ఈ యాత్రలో పాల్గొనాలి. రోజూ కనీసం 24 గంటలు నడవాలి. మధ్యప్రదేశ్ యాత్రకోసం రాహుల్ మూడు ముందస్తు నిబంధనలు పెట్టారు. ఆదివాసీ వీరుడు తాంత్యబిల్ జన్మస్థలం, ఓంకారేశ్వరం, మహంకాళి ఆలయాలను దర్శించాలని చెప్పారని మాజీ సిఎం కమల్‌నాథ్‌చేసిన వ్యాఖ్యల విడియో ఇపుడు వైరల్ కావడంతో కాంగ్రెస్‌నేతల్లోనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విడియోప్రకారం కమల్‌నాథ్ ప్రదీప్‌మిశ్రా అనే పండితునితో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలుచేసారని తెలుస్తోంది. 76 ఏళ్ల నాయకుడు ఈ కఠిన నిబంధనలపై తన బాధను పండితునివద్ద వాపోయారు. మధ్యప్రదేశ్‌లోని జోడోయాత్రలో రాహుల్‌తోప్రతిచోటా కమల్‌నాథ్ ఉన్నారు. ఓంకారేశ్వర్‌నుంచి ఉజ్జయిని మహంకాళి టెంపుల్‌వరకూ కూడా ఆయన పక్కనే నడిచారు. రాహుల్ శారీరక దారుఢ్యంపై అందరూ నోరెళ్లబెడుతున్నారు. జోడోయాత్రతో కొనసాగడమే కాకుండా అత్యంత ఎత్తయిన వాటర్‌ట్యాంకులు కూడా సులువుగా ఎక్కేస్తున్నారు. రోడ్లపైనే పుషప్స్ తీస్తున్నారు. కొన్నిసమయాల్లో సీనియర్లతోకూడా పుషప్స్ తీయిస్తున్నారు. సిద్దరామయ్యను రోడ్లపై పరుగులు తీయించారు. ఖర్గోన్ జిల్లాలో సీనియర్‌నేత మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ అయితే స్పృహతప్పి పడిపోయారు. కమల్‌నాథ్ వ్యాఖ్యలతో ఉన్న విడియోపై బిజెపి మంత్రి నరోత్తమ్‌మిశ్రా సానుభూతి వచనాలు చెప్పారు.



కమల్‌జీ మీ బాధను అర్థంచేసుకున్నా. రాహుల్‌జీ ఈ మూడు ప్రాంతాల్లోను చురుకుగా ఉన్నారు. యాత్రలో సీనియర్లను ఒత్తిడిచేయవద్దని రాహుల్‌ను ప్రార్థిస్తున్నా. ఇలాంటి యాత్రల్లో వయోవృద్ధనేతలు పాల్గొంటే దురదృష్టవశాత్తూ చనిపోయినా చనిపోవచ్చు కదా అందుకే మీలాంటివయోవృద్ధులను ఒత్తిడిచేయవద్దనే రాహుల్‌ను కోరుతున్నానని వ్యాఖ్యానించారు.



## సర్వర్లు మొరాయించి చెకిన్‌లలో క్యూలు ముంబయి ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల నిరసన

**ముంబయి, డిసెంబరు 1:** ముంబయి ఎయిర్‌పోర్టులో సిస్టమ్స్ సక్రమంగాపనిచేయక పోవడంతోప్రయాణికులు బారులు తీరి నిలుచుండిపోయారు. చెకిన్‌లలో విపరీత జాప్యం జరిగింది. విమానాలు బయలుదేరే వ్యవధి సమీపిస్తున్నా చెకిన్‌కౌంటర్లవద్ద క్యూలు మాత్రం తగ్గలేదు. ఛత్రపతిశివాజి మహరాజ్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు టి2లో ఎక్కువశాతం ఈ క్యూలుకనిపించాయి. కేవలం కౌంటర్లలో నిర్వహిస్తున్న సిస్టమ్స్ స్తంభించిపోవడంవల్లనే సర్వర్లు పనిచేయక మొరాయించడంతో ఈ సమస్యలు తలెత్తాయి. సుమారు గంటకుపైగా ప్రయాణీకులు తమ బ్యాగేజిని వదిలివెళ్లడంకోసం వేచి ఉండాల్సి వచ్చింది. అన్ని సిస్టమ్స్‌లోని సర్వర్లు డౌన్ కావడంతో ముంబయి ఎయిర్ పోర్టులో ఎక్కువ జాప్యం జరిగిందని చెపుతున్నారు. రెండో టెర్మినల్‌నుంచే ఎక్కువ అంతర్జాతీయ విమానప్రయాణాలు జరుగుతాయి ఇక్కటే అంతర్జాతీయ సర్వీసులప్రయాణీకులు కూడా ఎక్కువమంది ఉంటారు. అటువంటిది ఈ టెర్మినల్:2లోనే సర్వర్లు మొరాయించాయని కౌంటర్లలోని సిబ్బంది సమాధానం ఇచ్చారు.

# కనకమహాలక్ష్మీ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

## బుధవారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**విశాఖపట్నం, (అల్లిపురం), డిసెంబర్ 1 ప్రభాతవార్త** విశాఖలోని బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం భక్తులతో పోటెత్తింది. మార్గశిరమాసోత్సవాల్లో భాగంగా రెండో గురువారం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు బారులుతీరారు. బుధవారం అర్ధరాత్రి(గురువారం తెల్లవారుజామున) అమ్మవారికి తొలి పూజా కార్యక్రమంతో పాటు అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చనలు, సహస్ర నామార్చనలు నిర్వహించాక భక్తులకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తొలిపూజా కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ కొల్లి సింహాచలం, ఈఓ శిరీషాతో పాటు ట్రస్టుబోర్డు సభ్యులు బెహరా వెంకటరత్నం, అనురాధ, మళ్ళ ధనలత, సుబ్రహ్మణ్యం, సతీష్, సురేష్, సత్యరూపవాణి, ప్రత్యేక ఆహ్వానితులు ప్రకాష్, ఏఈఓ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. రెండో గురువారం కావడంతో భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. కొత్తరోడ్‌వరకూ క్యూలైన్లలో భక్తులు బారులుతీరారు. అమ్మవారి దర్శనానికి అర్ధరాత్రి నుంచే క్యూలైన్లో వేచివున్న భక్తులు. వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించారు.



రెండో గురువారం సందర్భంగా శ్రీ అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని విశేష పూజలు నిర్వహించారు. మహిళలు వృద్ధులు, గర్భిణులు, పిల్లలకు ప్రత్యేక వసతులు కల్పించడంతో పాటు క్యూల్లో ఉన్న పిల్లలు, గర్భిణులు ప్రత్యేక వసతులు కల్పించడంతో పాటు క్యూల్లో ఉన్న వారికి బిస్కెట్లు, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా వృద్ధులకు, గర్భిణులకు టౌన్ కొత్తరోడ్డు నుంచి ఉచిత ఆటోల్లో దేవస్థానంకు చేర్చి అమ్మవారి దర్శనాలు కల్పించారు. రెండో గురువారం సందర్భంగా ప్రత్యేక బస్సులను నగరంలోని పలు ప్రాంతాల నుంచి అమ్మవారి దేవస్థానం వరకు ఉచితంగా నడిపారు. భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ఈవో తెలిపారు.

శ్రీ అమ్మవారిని దర్శించుకున్న వారిలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, వీఎంఆర్డిఏ ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల, ఎమ్మెల్సీ వంశీకృష్ణ దంపతులు తదితర ప్రముఖులు ఉన్నారు. కాగా, భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు చర్యలు చేపట్టింది.

# దేశానికే ఆదర్శంగా సచివాలయాలు పారదర్శకంగా ప్రజలకు సేవలు

### - పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**ఒంగోలు-ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఏర్పాటైన గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సచివాలయ



గురువారం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి సురేష్

వ్యవస్థ ద్వారా ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మంత్రి అన్నారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థపై అధికారులతో మంత్రి సమీక్షించారు.. గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుతున్న సేవలను అధికారులు ఈసందర్భంగా మంత్రికి వివరించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా 19 పోర్టల్ ద్వారా సేవలు అందుతున్నాయన్నారు.. ఈ సేవలపై ప్రజా ప్రతినిధులకు కూడ పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.. సచివాలయాల్లో అందుతున్న సేవలపై సెక్రటేరియట్‌లో కూడ డాష్‌బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుతున్నాయని అన్నారు..

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు వివిధ పథకాలను గత ప్రభుత్వం మాదిరి ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా డిబిటి సిస్టమ్ ద్వారా సిఎం ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఏపి సేవా పోర్టల్, జగనన్న తోడు, వైస్సార్ బీమా తదితర కార్యక్రమాల అమలు తీరుపై మంత్రి సమీక్షింఒచారు.. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా అవినీతి రహితంగా త్వరగా అందాలనేది సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, ఆయన లక్ష్యం నెరవేర్చేలా అధికారులు, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలని మంత్రి సూచించారు. సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, స్పెషల్ సెక్రటరీ రాహుల్ పాండే, జాయింట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, అడిషనల్ డైరెక్టర్ భావన వశిష్ట, స్టేట్ కోఆర్డినేటర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు

# గుండూరు-డోన్ రైలు మార్గంలో డబ్లింగ్ పనులు

### - పలు రైళ్ల రద్దు.. మరికొన్ని పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 1 ప్రభాతవార్త** దక్షిణ మధ్యరైల్వే గుంటూరు-డోన్ ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం సాంకేతిక పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రైల్వే శాఖరద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని చీకటిగలపాలెం-గుండ్లకమ్మ రైల్వే స్టేషన్ల మధ్య 6 కిలోమీటర్లలో జరుగుతున్న నాన్ ఇంటర్లాకింగ్ పనులు కారణంగా,

గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 02 నుంచి 06 వరకు, డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 03 నుంచి 07 వరకు పూర్తిగా రద్దు చేశారు. అలాగే రేపల్లె-మార్కాపురం-రేపల్లెల మధ్య తిరిగే నెంబర్ 07889/90 ప్రత్యేక పాసింజర్ రైళ్లను ఈ నెల 03 నుంచి 06 వరకు గుంటూరు, మార్కాపురంల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల05, 06 తేదీల్లో, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల04, 05 తేదీల్లో గుంటూరు, మార్కాపురంల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# హతియా-ఎర్నాకులం మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** ప్రయాణికుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా, జార్ఖండ్‌లోని హతియ-కేరళలోని ఎర్నాకులంల మధ్య ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హతియా నుంచి ఎర్నాకులం వెళ్లే నెంబర్ 08645 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 05, 12, 19, 26 తేదీల్లో ప్రతి సోమవారం తెల్లవారు జామున 04:50 గంటలకు హతియ నుంచి బయల్దేరి, ఎర్నాకులంకు బుధవారం తెల్లవారుజామున 1:55 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఎర్నాకులం నుంచి హతియా వెళ్లే నెంబర్ 08646 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 08, 15, 22, 29 తేదీల్లో ప్రతి గురువారం ఉదయం 7:15 గంటలకు ఎర్నాకులం నుంచి బయల్దేరి హతియాకు శనివారం తెల్లవారుజామున 4:30 గంటలకు చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు రూర్‌కేల, జర్సుగూడ, శాంభల్పూర్, బర్గర్‌రోడ్, బాలన్ గీర్, తిత్లాఘర్, కెసింగ, మునిగూడ, రాయగ, పార్వతిపురం, బొబ్బిలి, విజయనగరం, దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, పెరంబూరు, ఆర్కోణం, కాట్పాడి, జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, ప్లాఘట్, త్రీశూర్, అలువ రైల్వే స్టేషన్‌లలో నిలుస్తాయి. ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ, విశాఖపట్నం-హజరత్ నిజాముద్దీన్-విశాఖపట్నంల మధ్య తిరిగే సమత, స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు బోగీలను రైల్వే శాఖ ఏర్పాటు చేసింది. విశాఖపట్నం నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12807కు, హజరత్ నిజాముద్దన్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12808 సమత సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈనెల 03 నుంచి అదనంగా ఎసి 3వ తరగతి బోగీలను ఏర్పాటు చేశారు. అలాగే విశాఖపట్నం నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే మరో రైలు నెంబర్ 12803కు, ఈనెల 02 నుంచి, హజరత్ నిజాముద్దీన్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12804 స్వర్ణ జయంతి బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈనెల 04 నుంచి అదనంగా మరో ఎసి మూడవ తరగతి బోగీలను ఏర్పాటు చేశారు. విశాఖపట్నం నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 12861 సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రనెస్‌కు ఈ నెల 01 నుంచి, కాచిగూడ నుంచి విశాఖట్నం వెళ్లే నెంబర్ 12862 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 02 నుంచి అదనంగా మరో ఎసి రెండో తరగతి బోగీలను, తిరుపతి-విశాఖపట్నం-తిరుపతిలో మధ్య తిరిగే నెంబర్ 22708/07ఎసి డబుల్‌డెక్కర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లకు ఈ నెల 02 నుంచి 31 వరకు అదనంగా మరో ఎసి చర్‌కార్ బోగీని, రాష్ట్రం మీదుగా సికింద్రాబాద్-దర్భాంగా-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17007/08 దర్భాంగ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 03 నుంచి జనవరి 03 వరకు అదనంగా మరో రెండు స్లీపర్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్-హిస్సార్-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 22737/38 సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైలుకు ఈ నెల 06 నుంచి జనవరి 01 వరకు అదనంగా మరో స్లీపర్‌క్లాస్ బోగీని, విజయవాడ-లింగంపల్లి-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 12795/96 ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఈనెల 01 నుంచి జనవరి 01 వరకు అదనంగా మరో ఎసి చైర్‌కార్ బోగీని, నర్సాపూర్-ధర్మవరం-నర్సాపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 17247/48 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ నెల 01 నుంచి జనవరి 01 వరకు అదనంగా మరో స్లీపర్‌క్లాస్ బోగీని ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# అడుగు వేయనివ్వరా?

≫ఆయన గుర్తుచేసారు. రాష్ట్ర విభజన అనంతరం నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందుగా పోలవరం ముంపు మండలాలను ఆంధ్ర ప్రదేశ్‌లో కలపాలని కేంద్రంపై వత్తిడి తేవడం జరిగిందన్నారు. ముంపు మండలాలను ఆంధ్రాలో కలపకపోతే పోలవరం ప్రాజెక్టు పేపరు మీదే మిగిలిపోతుందని హెచ్చరించడం జరిగిందన్నారు. ఏడు ముంపు మండలాలను కలపని పక్షంలో ప్రమాణ స్వీకారం చేయనని కేంద్రానికి చెప్పడం జరిగిందని ఆ విధంగా పోలవరం ప్రాజెక్టు ముందడుకు తాను ఎంతో కృషిచేస్తే ప్రాజెక్టులో అడుగు వేయొద్దనడానికి మీకున్న హక్కులేమిటని పోలీసులను నిలదీసారు. అవసరమైతే ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.తన పట్టు వల్లే ఆనాడు కేంద్రంలో రాజ్‌నాథ్‌సింగ్, ప్రధాని మోడి, ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు అందరు కలిసి రాష్ట్రపతి వద్దకు వెళ్లి ఆర్డినెన్స్ జారీచేయడానికి తీసుకున్న చర్యలు నిజం కాదాని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో గవర్నమెంట్ ఏర్పడకముందే చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఆర్డినెన్స్ ఇచ్చి ముంపు మండలాలను రాష్ట్రంలో కలిపారన్నారు. ఆ తరువాతే తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం జరిగిందని నిర్వాసితుల విషయంలో కూడా అనేక చర్యలు తీసుకున్నామన్నారు. అందువల్ల పోలవరం ప్రాజెక్టును చూసే నైతిక హక్కు తనకున్నదని నొక్కిచెప్పారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని ఓ జాతీయ ప్రాజెక్టును చూడడానికి నిలుపుదలచేయడం అంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఏ స్థాయిలో నిరంకుశ వ్యక్తుల కబంధ హస్తాల్లో చిక్కుకుపోయిందో ప్రజలు గుర్తించాలన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్నతి పూర్తిగా ఉన్మాద పరిపాలనని ఒక సైకో పాలన రౌడీల పాలనని తీవ్రంగా ధ్వజమెత్తారు. గతంలో ఎన్నడూలేని నక్సలైట్ల త్రెట్ ఇప్పుడు తెరపైకి ఎందుకు తెచ్చారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రిగా తాను 22 సార్లు సందర్శించి అనేక మెలకువలు చెప్పి 72 శాతం పనులు పూర్తయ్యేలా కృషిచేస్తే ప్రాజెక్టును చూడడానికి వెళ్లొద్దని అనడం ఎంతటి అవివేకమో ప్రజలు అర్థంచేసుకోవాలన్నారు. అందుకే తాను ప్రజలను కోరేది ఒక్కటే జగన్ దిగిపోతేనే రాష్ట్రానికి పట్టిన ఖర్మ వీడిపోతుందన్నారు.

చంద్రబాబు రెండో రోజు పర్యటనలో వేలాదిగా పార్టీ శ్రేణులు అభిమానులు రావడంతో పోలవరం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అడ్డగించడంతో చంద్రబాబు తన శ్రేణులతో నడిరోడ్డుపై బైఠాయించారు. ఐదుగురు సభ్యులతో కలిసివెళ్లి ప్రాజెక్టును చూస్తామని అడిగినా అంగీకరించలేదు. ఆయనను ముందుకు వెళ్లనీయకుండా బ్యారిగేట్లు అడ్డుగాపెట్టి రహదారిని అడ్డుకున్నారు. పోలీసుల తీరుపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. 75 సంవత్సరాల కలగావున్న ప్రాజెక్టును తాను ముఖ్యమంత్రి అయ్యాక చేపట్టానని 72 శాతం పనులు చేయించానని అలాంటి తనను చూడడానికి అంగీకరించకపోవడం ముఖ్యమంత్రి తీరుకు నిదర్శనమని సిఎంపై తీవ్ర విమర్శలు చేసారు. చంద్రబాబు రెండోరోజు పర్యటనలో పోలవరం వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. తాను ప్రాజెక్టు పనులు చేపట్టగానే అనేక చర్యలు తీసుకున్నానని సముద్రంలోకి వృధాగా ఏటా రెండుమూడు టిఎంసిల నీరు పోతుంటే రైతులు ఇక్కడ ప్రజల సహకారంతో పట్టిసీమను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. తద్వారా కృష్ణాకు పట్టిసీమ నీరు సరఫరాచేసి కృష్ణాకు వచ్చే శ్రీశైలం నీరును రాయలసీమకు మళ్లించి అక్కడ కరువును కడతేర్చామన్నారు. అంతగా పోలవరాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని ఈ ప్రాజెక్టు ఒక చరిత్రన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కనీస అవగాహన గానీ శ్రద్ధగానీ లేవన్నారు. ఆయనకు ఉత్తుత్తి బటన్‌లు నొక్కుతున్నారు తప్ప రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం వంటి ప్రాజెక్టు చేపట్టడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. రాష్ట్రానికి పట్టిన ఐదేళ్ల ఖర్మ పోవాలంటే జగన్‌ను వదిలించాలన్నారు. జగన్‌వంటి సైకో దిగిపోతేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. పేదలను దోచుకుంటూ ప్రభుత్వ పుస్తకాలపై చిరునవ్వుతో బొమ్మలు వేయించుకుంటున్నారని ఎద్దేవాచేసారు. లారీలకు లారీల అక్రమ డబ్బు తాడేపల్లి ప్యాలెస్ చేరుతోందని ఆరోపించారు. జగన్ బ్రాండ్‌లతో జనం జేబులు ఆరోగ్యాన్ని పీల్చిపిప్పిచేస్తున్నారన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలపై అసలు జగన్ ఫొటో ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఎవరు మంచిచేసారో ఎవరివల్ల రాష్ట్రం దిగజారిపోతుందో ప్రజలు ప్రశ్నించాలని ఆయన కోరారు. జగన్ దోచుకోనిదంటూ ఏదీలేదన్నారు.రాష్ట్రానికి మంచి రోజులు రావాలన్నా పిల్లలకు ఉద్యోగాలు కావాలన్నా తిరిగి తెలుగుదేశం అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమన్నారు. పేదలకు 30 లక్షల ఇళ్లు కట్టిస్తామన్న పెద్దమనిషి ఏం సాధించారని ఎద్దేవాచేసారు. తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను పూర్తిగా విస్మరించి పేద ప్రజల సొంతింటి కలను జగన్ చెరిపేసారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసిపిని ఓడించాలని ఓడిస్తారా..లేదా తమ్ముళ్లూ... అంటూ బిగ్గరగా అన్నారు. చంద్రబాబు రెండోరోజు పర్యటన ఆద్యంతం ఉద్రిక్తత మధ్య సాగింది. మాజీమంత్రి పీతల సుజాత, మాజీ మంత్రి జవహర్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితర ఏజెన్సీ ప్రాంత నాయకులు పాల్గొన్నారు.

### విశ్వవిద్యాలయాలు రాజకీయాలకు కేంద్రమవ్వడం బాధాకరం!

# ఎన్‌పిఎఫ్ మాతృభాషలో ఉండాలి

### ఎబివిపి జాతీయ కార్యదర్శి నాగోతు హరికృష్ణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబర్ 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 14 విశ్వవిద్యాలయాలు విద్యకు కాకుండా రాజకీయాలకు కేంద్రమవ్వడం బాధాకరమని అఖిల భారత విద్యా పరిషత్(ఏబివిపి) జాతీయ కార్యదర్శి నాగోతు హరికృష్ణ అన్నారు.గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ చాలా యూనివర్సిటీల ల్యాబ్‌లలో సరైన వసతులు లేక,సరైన క్వాలిటీ ఫ్యాకల్టీలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు.నూతనంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం(ఎన్ఇపి) ద్వారా సమస్యలున్నాయని కావున కేంద్రం అమలుపరుస్తున్న ఎన్ఎఫ్‌పిని మాతృభాషలో ఖచ్చితంగా ఉండేలా అమలు చేయాలన్నారు.గత నెల నవంబర్ 27న ఏబివిపి 68వ జాతీయ మహాసభలు కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థి నాయకులకు మార్గనిర్దేశం చేశారన్నారు.అలాగే ఇంకో ముఖ్య అతిథిగా కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విచ్చేసి దేశంలో ప్రవేశపెట్టిన విద్యా విధానం గురించి వివరించారన్నారు.విద్యార్థలకు విద్యతో పాటు,సేవా కార్యక్రమాలు చేస్తూ నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించినట్లు తెలిపారు.అనంతరం సమావేశంలో పలు డిమాండ్లను ప్రతిపాదించినట్లు ఆయన చెప్పారు.ఇందులో యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 70 శాతం టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు.అడ్మిషన్లు,పరీక్ష ఫలితాలలో జరిగిన అక్రమాలు తొలగించి,రీ-వాల్యుయేషన్ ఫలితాలను ఆన్‌లైన్‌లోనే విడుదల చేయాలన్నారు.జీఓ నెంబర్ 77 రద్దు చేసి,ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఎబివిపి జాతీయ కార్యదర్శి నాగోతు హరికృష్ణ.

విడుదల చేయాలన్నారు.అలాగే పెండింగ్‌లో ఉన్న వసతి దీవెనను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏబివిపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు సుప్రియ,విభాగ్ కన్వీనర్ గేటు ఎర్రిస్వామి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేంద్రబాబు,ఎస్వీ.యూనివర్సిటీ జనరల్ సెక్రటరీ పురుషోత్తం,తిరుపతి రూరల్ భాగ్ కన్వీనర్ జితేంద్ర,తదితరులు పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రి సమక్షంలో టిడిపి నుంచి వైఎస్సార్సీలో చేరిన తెలుగుదేశం యువత

**అనకాపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త** మాడుగుల మండలం ఎల్.పొన్నవోలు గ్రామానికి చెందిన 25 మంది తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వైసీపీ పార్టీ కండువాలు కప్పుకున్నారు. వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆదర్శాలు తమను ప్రభావితం చేశాయని, బూడి ముత్యాల నాయుడు నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందడం ద్వారా సంతోషకరమని నూతనంగా పార్టీలో చేరిన యువత అన్నారు. పొన్నవోలు గ్రామ సర్పంచ్ వి.ప్రభాకర్ రాజు (చిన్ని) మాజీ సర్పంచ్ గండి పడాల శ్రీనివాస్, పార్టీ ప్రెసిడెంట్ జోగడ లక్ష్మణరావు, కన్వీనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చామంతి అర్జున్‌రావు, ఇందుపల్లి రామస్వామి, నరేష్, కె.ప్రసాద్, శ్యాంకుమార్,

ఉపేంద్ర,నరేష్ కిరణ్‌కుమార్, వరహాలు, రమేష్‌రాజు, తదితరులు తారువ డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి సమక్షంలో పార్టీలో చేరారు.

చేరికల అనంతరం పార్టీలో చేరిన అర్జునరావుకు మండల యువ విభాగం అధ్యక్ష బాధ్యతలను పార్టీ నాయకులు అందజేశారు.

# తొలి రోజే 85శాతానికిపైగా రాష్ట్రంలో వైఎస్సార్ పెన్షన్ పంపిణీ

### - సుమారు 50లక్షల మందికి రూ.1250కోట్లు వరకు పెన్షనులు పంపిణీ

**విజయవాడ,నవంబరు01,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైఎస్సార్ పెన ్షన్ కానుక పంపిణీ గురువారం తెల్లవారు జాముకే పంపిణీ ఆరంభమైంది.సాయంత్రానికి 85శాతానికిపైగానే గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది పెన్షనులను పంపిణీ చేసింది.ప్రభుత్వం రాష్ట్రంలో అవ్వతాతలు,వితుంతు,దివ్యాంగులతో పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఏపీలో వైఎస్సార్ పెన ్షన్ కానుక పంపిణీను పంపిణీ చేస్తుంది.69లక్షలకు పైగా పెన్షనరులకు ప్రతి నెల 1,584.87 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. గ్రామ,వార్డు సచి వాలయాల వారిగా ఆ ప్రాంతంలోని లబ్దిదా రురుల సంఖ్య ఆధారంగా పెన్షన్ డబ్బును ప్రభు త్వం ఆయా సచివాలయాల బ్యాంకు ఖాతాల్లో జమచేసింది.ఎటువంటి సాంకేతిక కారణాలతో ఏ ఒక్క లబ్దిదారునికికి పెన్షన్ అందలేదనే మాట రాకూడదన్న సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి నేటి నుంచే గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్లు రంగంలోకి దిగారు.

# విపక్షాలపై కక్షపూరితంగా వ్యవహారిస్తున్న కేంద్రం




సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

### ● సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి ప్రతిపక్షాలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. గురువారం హుస్నాబాద్‌లోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎమ్మెల్యేలె,ఎంపిలు,ఎమ్మెల్సీలు ప్రజా సేవలను పక్కన పెట్టి డబ్బుల సంపాదనే ధ్యేయంగా పని చేస్తుందని విమర్శించారు.దేశంలో ఉన్న నేర పూరిత ప్రజా ప్రతినిధుల కేసులను సుప్రీంకోర్టు సత్వరమే పరిష్కరించాలని, న్యాయవ్యవస్థ కళ్లు తెరిస్తేగానీ అప్పుడే దోషులకు సరైన శిక్షపడుతుందని తద్వారనే నేరాలు తగ్గుముఖం పడుతాయన్నారు. బిజెపి ప్రభుత్వం ఇలాంటి విధానాలు మానుకోవాలని హితవు పలికారు.బిజెపి పాలనలో స్కీంలు పోయి,స్కాంలే ఎక్కువ జరుగు తున్నాయని ఎద్దేవా చేశారు.చట్టం పని చట్టం చేసుకుంటూ పోతే అప్పుడే న్యాయం జరుగడంతో పాటు ప్రజలకు చట్ట వ్యవస్థపై గౌరవం పెరుగుతుం దన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి పక్షాలపై కుట్రలు చేస్తూ ఈడి,ఐటి దాడులు చేపిస్తోందని,బిజెపి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సైతం ఈడి,ఐటి దాడులు నిర్వహించినప్పుడే అసలు దొంగలు బయటపడతారన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్,రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్,కోయ్యడ సృజన్‌కుమార్,ఎడల వనేష్,కనుకుంట్ల శంకర్,ఆయా మండలాల కార్యదర్శులు కొమ్ముల భాస్కర్, ముంజ గోపి,కౌన్సిల్ సభ్యులు సంజీవరెడ్డి,సరోజన,జిల్లా మహిళా అధ్యక్షు రాలు పద్మ,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్దన్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్,శ్రీనివాస్,శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.


**ఆర్టీసిలో సంక్షేమ మండళ్లను రద్దు చేయాలి**

ఆర్టీసిలో సంక్షేమ మండళ్లను రద్దు చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్టీసిలో ట్రేడ్ యూనియన్ల కార్యకలాపాలకు అనుమతించాల న్నారు. ఆర్టీసి కార్మిక సంఘాలను రద్దు చేయడం సమంజసం కాదన్నారు. వాటిని వెంటనే కొనసాగించాలని చాడ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసిలో కార్మికులు చాలీచాలని వేతనాలతో అధికపని ఒత్తిడితో పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న ముఖ్య మంత్రి కె చంద్రశేఖరరావు .. రాష్ట్రంలో కూడా ఆర్‌టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఫిట్‌మెంట్‌తో కూడిన వేతనసవరణ అమలుపరచాలని డిమాండ్ చేశారు. జనవరి 2020 నుంచి రావలసిన 6 డిఎలను, రిటైర్డ్ అయిన, చనిపోయిన ఆర్‌టీసీ ఉద్యోగుల కుటుంబసభ్యులకు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ నగదు, 2013 వేతన సవరణ ఏరియర్స్, బాండ్స్‌కు సంబంధించిన డబ్బులు, సహకార సంఘాలకు ఉన్న బకాయి డబ్బులు చెల్లించాలని చాడ కోరారు. తక్షణమే ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను పునరుద్ధరించి, గుర్తింపు సంఘ ఎన్నికలను నిర్వహించాలని చాడ వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్కాలర్‌షిప్ రద్దు నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహారించుకోవాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి 8వ తరగతిలోపు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఇబిసి, పేద విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను ఇవ్వబోమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రక టించ డం సరైంది కాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. తక్షణమే ఈ ప్రకటనను వెనక్కి తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్‌షిప్‌లు వారి చదువుకు ఎంతోకొంత ఉపశమనంగా ఉంటుందన్నారు. కానీ ప్రస్తుతం ఉచిత నిర్బంధ విద్యను సాకుగా చూపి కేవలం 9, 10 తరగతుల విద్యార్థులకే ఈ స్కాలం ్షిప్‌లను పరిమితంచేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని తమ్మి నేని మండిపడ్డారు. దీని వల్ల ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఇబిసి విద్యార్థులు చదు వులకు దూరమై డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం ఉందన్నారు. దేశం 100 శాతం అక్షరాస్యత సాధించాలని ఒకవైపు చెబుతూనే ఇలాంటి ప్రమాదకర నిబంధ నలు తేవడంతో లక్ష్యం నెరవేరదన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసు కోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.



# చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు

**- పోర్టు దందాలు పెట్టినా లోకేష్‌ను జనం నమ్మరు - ఆయనకు రాజకీయ అవగాహన సున్నా - సైకోల్లా చంద్రబాబు, లోకేష్‌లు మాట్లాడుతున్నారు : రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి**

ప్రభాతవార్త, విశాఖపట్నం

చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలని, 2024 తరువాత టీడీపీ పార్టీ కూడా ఉండదని, చంద్రబాబు తన జీవితంలో మళ్లీ సీఎం కాలేదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయిరెడ్డి అన్నారు. గురువారం విజయవాడలో జయహో బీసీ మహాసభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ లోకేష్, చంద్రబాబులకు వచ్చే ఎన్నికల తరువాత రాజకీయ భవిష్యత్ ఉండదన్నారు. 2014లో చంద్రబాబుకు అధికారం అప్పగిస్తే నిర్లక్ష్యవైఖరితో, అసంబద్ధంగా పరిపాలన చేశాడని ఆరోపించారు. ఈ కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందన్నారు. మూడు పర్యాయాలు బాబును ముఖ్యమంత్రిగా గెలిపిస్తే ఆయన చేసిందేమిటని నిలదీశారు. గోబెల్స్, చంద్రబాబు అన్నదమ్ముల్లాంటి వారని, చెప్పిన అబద్ధాన్నే పదే పదే చెబితే.. నిజమని ప్రజలు మిగతా11లో

'వేచలపు దొరబాబు' ఆధ్వర్యంలో...

# 'బూడి'కి బ్రహ్మరథం

**ప్రజాశీస్సులతోనే వైఎస్సార్‌సీపీ సంక్షేమ పాలన : ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు**




విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలం, లంకవానిపాలెం గ్రామానికి గురువారం విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకు ఆ గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రజలతో మేళ తాళాలు, చిడతలు తప్పెటగుళ్ళతో 'బూడి'ని ఘనంగా స్వాగతించారు. దొరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటా 'బూడి'కి బ్రహ్మరథం పట్టారు. హారతిలు, పూలమాలలతో ముంచేత్తారు. ఈ సందర్భంగా బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఢోకాలేదన్నారు. గ్రామంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. గ్రామ మిగతా 9లో

# ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకరించండి

**ఇన్వెస్ట్ ఇండియా సీఈఓ దీపక్ బగ్లాను కోరిన మంత్రి అమర్‌నాథ్ -గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు నిర్వహణపై చర్చ**



అల్లిపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గట్టి పట్టుదలతో ఉన్నారు. గడచిన మూడు సంవత్సరాలలో పలు కొత్త కంపెనీలు రాష్ట్రంలో ఉత్పత్తిని ప్రారంభించిన సంగతి తెలిసిందే. మరికొన్ని కంపెనీలు ఉత్పత్తికి సిద్ధంగా ఉండగా రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆయన ఆదేశాలతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి అమర్‌నాథ్ గురువారం ఢిల్లీ వెళ్ళారు. అక్కడ ఆయన ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో దీపక్ బగ్లాతో భేటీ అయ్యారు. భారతదేశంలో పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచే యాజమాన్యాలకు ఇన్వెస్ట్ మిగతా11లో



# రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రతా చర్యలపై సమీక్ష




(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

రాష్ట్రపతి విశాఖ పర్యటన నేపథ్యంలో భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు, నేవీ అధికారులు కలిసి గురువారం ఎఎస్ఎల్‌లో పాల్గొన్నారు. అందులో భాగంగా ఐఎన్ఎస్ డేగ, ఐఎన్ఎస్ చోళ, రాష్ట్రపతి ప్రయాణించు రహదారులు, నేవీ డే జరుగుప్రాంగణం, నేవీ హౌస్ తదితర ప్రాంతాలను సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించి, తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి 1 సునీల్ సుమిత్, గరుడ్, డిఎస్‌పి 2 కె.ఆనందరెడ్డి, క్రైమ్స్ డిసిపి జి.నాగన్న, ఎడిసిపిలు డి.గంగాధర్, అరిఫుల్లా, కె.సుబ్రహ్మణ్యం, ఎసిపిలు ఇతర పోలీస్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి

# పోటెత్తిన భక్తజనం

**బుధవారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు**
**అమ్మవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు**
**పకడ్బందీ భద్రత చర్యలు చేపట్టిన పోలీసు యంత్రాంగం**





(ప్రభాతవార్త-అల్లిపురం)

బురుజుపేట, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం భక్తులతో పోటెత్తింది. మార్గశిరమాసోత్సవాల్లో భాగంగా రెండో గురువారం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు బారులుతీరారు. బుధవారం అర్ధరాత్రి (గురువారం తెల్లవారు జామున) అమ్మవారికి తొలి పూజా కార్యక్రమంతో పాటు అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చనలు, సహస్ర నామార్చనలు నిర్వహించాక భక్తులకు దర్శనాలు ప్రారరభమయ్యాయి. ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తొలిపూజా కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ కొల్లి సింహాచలం, ఈఓ శిరీషాతో పాటు ట్రస్టుబోర్డు సభ్యులు బెహరా వెంకటరత్నం, అనురాధ, మళ్ళ ధనలత, సుబ్రహ్మణ్యం, సతీష్, సురేష్, సత్యరూపవాణి, ప్రత్యేక మిగతా11లో



# ఒడిశా రోడ్డు ప్రమాదంలో విశాఖ వాసుల మృతి

**ఆగివున్న లారీని ఢీకొట్టిన కారు - అక్కడికక్కడే నలుగురు మృతి**

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

ఒడిశా రాష్ట్రం ఖుర్దా రోడ్డు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగివున్న లారీని వెనుక నుంచి కారు ఢీకొన్న సంఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. గురువారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ విషాద సంఘటనలో విశాఖకు చెందిన నలుగురు వ్యక్తులు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. అందులో నగరంలోని బీచ్ రోడ్డు ప్రాంతానికి చెందిన బ్యూటీషియన్ మారియా ఖాన్ (24), విశాలాక్షినగర్ ప్రాతానికి చెందిన మిగతా 11లో






# విశాఖలో పోలీస్ నిఘా

**- బహిరంగంగా మద్యం సేవించిన వారికి అరదండాలు - విస్తృతంగా వాహనాల తనికీలు - డ్రంక్ అండ్ డ్రైవర్లపై కొరడా.. 30 మందిపై కేసులు నమోదు- ప్రజా శాంతికి భంగం కలిగించిన 64 మందిపై కేసులు - సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన సదస్సులు**



11లో

# గంజాయి రవాణాపై ఎస్ఈబి ఉక్కుపాదం

**-42 కేజీల గంజాయి స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్**
**- అక్రమ మద్యం విక్రయాలపై నిఘా... దాడులు**



11లో

# జగనన్న ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తా

**వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు**



ప్రభాతవార్త, విశాఖపట్నం

రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలను అనుగుణంగా పనిచేసి, ఆయన రుణం తీర్చుకుంటానని విశాఖపట్నం వైసీపీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. గురువారం మద్దిలపాలెం పార్టీ ప్రధాన కార్యాలయంలో విశాఖ మైనార్టీ ముఖ్యనేతలు మాజీ ఎమ్మెల్యే, వుడా పూర్వపు ఛైర్మన్ ఎస్ఎ రెహ్మాన్ ఆధ్వర్యంలో పంచకర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ తనపై నమ్మకముంచి జిల్లా శాఖ పార్టీ బాధ్యతలు తనకు అప్పగించినందుకు మిగతా11లో

# క్రికెట్ లీగ్ పోటీలను ప్రారంభించిన మేయర్

**-మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం : నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి**

అల్లిపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ఏ వృత్తిలో ఉన్న మానసిక ఉల్లాసానికి క్రీడల ఎంతో అవసరమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె విశాఖ రైల్వే గ్రూప్‌లో డాక్టర్ టిడిఆర్ రెడ్డి సారథ్యంలో ప్రైమరీ క్రికెట్ లీగ్ పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా నగర్ మేయర్ మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఏ వృత్తిలో ఉన్నప్పటికి కొంత సమయం క్రీడలు ఎంతో అవసరమని ఏ వృత్తిలో ఉన్నప్పటికీ కొంత సమయం క్రీడలకు కేటాయించాలని తద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక సమస్యలు తొలగిపోతాయని తెలిపారు. రైల్వే గ్రౌండ్‌లో డాక్టర్ టిడిఆర్ రెడ్డి సారథ్యంలో డిసెంబర్ 1వ తేదీ నుంచి ఆరవ తేదీ వరకు ఈ క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో పలు డాక్టర్లు టీమ్‌లు పాల్గొంటున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రీడలకు ఎంతో ప్రాముఖ్యతమిగతా11లో




## కొత్తభల్లుగుడ జిటిడబ్ల్యూఏ పాఠశాల డిప్యూటీ వార్డెన్ దంపతులు ఆత్మహత్య

### సంఘటనపై అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, డిసెంబర్ 1, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని కొత్త భల్లుగుడ గ్రామంలో జిటిడబ్ల్యూఏ పాఠశాలలో డిప్యూటీ వార్డెన్‌గా పనిచేస్తున్న గుజ్జెలి రాధ (30) ఆమె భర్త నన్ని సుమన్ (34)లు అనుమానాస్పదంగా మృతి చెందారు. పాఠశాల క్వార్టర్స్ లో డిప్యూటీ వార్డెన్ రాధ దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఈ సంఘటనపై పోలీసులు సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దీనికి సంబంధించి స్థానిక ఏటీడబ్ల్యూఓ మల్లికార్జునరావు, హెచ్ఎం పద్మలు విలేకరులకు అందించిన వివరాలిలా ఉన్నాయి. కొత్తభల్లుగుడ పాఠశాలలో డిప్యూటీ వార్డెన్‌గా పనిచేస్తున్న జే.రాధ ఆమె దంపతులు ఆత్మహత్య చేసుకున్న ...



... మృతి చెందిన దంపతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఈ సందర్భంగా తెలియజేసారు.

## గడప గడపకు మన ప్రభుత్వంలో మంజూరవుతున్న నిధులతో పనులు వేగవంతం చేయండి

### అరకులోయ శాసనసభ్యులు - చెట్టి ఫాల్గుణ

అరకులోయ, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులతో పనులు వేగవంతం చేయాలని స్థానిక శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అరకులోయ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ... ప్రతి సచివాలయానికి రూ. 20 లక్షల రూపాయలు ... ఈ సమావేశంలో అధికారులతో పాటు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## సిఎం వైఎస్ జగన్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రైజ్‌మనీ టోర్నమెంట్ పోటీలు

పాడేరు,డిసెంబర్ 1,ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా సిఎం ప్రైజ్‌మని(నగదు) టోర్నమెంట్ ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు అల్లూరి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వి.జగన్మోహనరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ... ఈ పోటీలను విజయవంతం చేయాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వి.జగన్మోహనరావు కోరారు.

## కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ డే దినోత్సవ కార్యక్రమం

అల్లిపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



స్థానిక డా.వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమం సంయుక్తంగా నిర్వహించారు. ... ఈ కార్యక్రమానికి బహుమతిని అందజేస్తూ ఈకార్యక్రమానికి అనేక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హిట్ 2 చిత్రం యల్ల సురేంద్ర అవకాశం ఇవ్వడం సంతోషకర విషయం

అనకాపల్లి, ప్రభాతవార్త



హిట్-2 చిత్రంలో మల్ల సురేంద్ర హీరో నాని సమర్పణలో అడివి శేషు హీరోగా మీనాక్షిచౌదరి హీరోయిన్, దర్శకుడు శైలేష్ కొలను నిర్మించిన సస్పెన్స్ థ్రిల్లర్ పాన్ఇండియా మూవీ శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అవుతున్న హిట్-2 చిత్రంలో మల్ల సురేంద్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాత్రలో నటించారు. ...

## సారా విక్రయాలు చేపట్టిన వ్యక్తులు గుర్తింపు

### ప్రత్యామ్నాయ ఉపాధికి ఆర్థిక సహాయం

పాడేరు, డిసెంబర్ 1,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాలు మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన నాటుసారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ... పాడేరు, అరకు, చింతపల్లి ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## దట్టమైన పొగ మంచు - ఎముకలు కొరికే చలి

### - మండలాన్ని వనికిస్తున్న చలిపులి

### - ముంచంగిపుట్టులో 7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు

ముంచంగిపుట్టు, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చలి పులి తన ప్రతాపాన్ని చూపుతుంది. గడిచిన కొద్దిరోజులు అంతంత మాత్రంగా ఉన్న చలి గురువారం తన ప్రతాపాన్ని చూపింది. దీంతో సరిహద్దు ప్రాంతాల గిరిజనులు గజగజ వణికిపోతున్నారు. ముంచంగిపుట్టు మండలంలో రోజు రోజుకూ చలి తీవ్రత పెరిగి ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. దీంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలం పనులు, ఇతర పనులు చేసుకునేందుకు ఉదయం, సాయంత్రం బయటకు వచ్చేందుకు సహసించలేకపోతున్నారు.



ముంచంగిపుట్టులో గురువారం ఉదయం 7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. మంచు దట్టంగా కురుస్తుండటంతో రోజువారీ పనులకు వెళ్లే కూలీలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, బడికి వెళ్లే చిన్నారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచే చలిపులి తన ప్రతాపాన్ని చూపిస్తుంది. సాయంత్రం నాలుగు గంటలకు మొదలైన చలి తెల్లవారి 11 గంటలైనా వీడటంలేదు. దీనితోడు దట్టమైన పొగమంచు సైతం 11 గంటల వరకూ వీడక పోవటంతో వాహనదారులు తీవ్రఇబ్బందులు పడుతూ లైట్లు వేసుకుని ప్రయాణిస్తున్నారు. దీంతో గడ్డివాములు, కర్రలతో మంటలు వేసుకుని చలి నుంచి ఉపశమనం పొందుతున్నారు. రగ్గులు, స్వెట్టర్లు, దుప్పట్లు కప్పుకుని ప్రజలు బయటకు వస్తున్నారు. చలి తీవ్రతకు మూగ జీవాలు సైతం ఇబ్బందులు పడుతున్నాయి. విశాఖ ఏజెన్సీలో గురువారం నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ముంచంగిపుట్టు -7 డిగ్రీల సెల్సీ ఎస్, డుంబ్రిగూడ-8 డిగ్రీలు, అరుకు వేలీ-9 డిగ్రీలు, జీమాడుగుల-9 డిగ్రీలు, లంబసింగి- 9 డిగ్రీలు, పెదబయలు- 9.5 డిగ్రీలు, పాడేరు-11 డిగ్రీలు, చింతపల్లి- 12 డిగ్రీలుగా నమోదయ్యింది.

## పాడేరు ఎంపిడిఒ కార్యాలయంలో ఏసిబి అధికారులు విచారణ

### మరుగుదొడ్ల నిర్మాణాల్లో అవకతవకలపై ఏసిబి విచారణ

పాడేరు,డిసెంబర్ 1,ప్రభాతవార్త:



పాడేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అవినీతి నిరోధిక శాఖ ఏసిబి అధికారులు దాడులు చేస్తున్నారని తెలుసుకుని ఒక్క సారిగా ప్రభుత్వ శాఖల్లో ఆందోళన గురయ్యారు. ఏసిబి సర్కిల్ఇన్స్పెక్టర్ రామకృష్ణతో పాటు నలుగురు బృంధం సభ్యులు గురువారం పాడేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ తనఖీల్లో భాగంగా 2017-18 సంవత్సరంలో పాడేరు మండలంలో ఏడు పంచాయితీలు చింతలవీధి,పాడేరు, తుంపాడ, లగిశపల్లి, కుజ్జెలి,



గొండెలి, వంతాడపల్లి మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించిన డబ్బులు లబ్దిదారులకు ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వకుండా వాటిని స్వాహా చేసినట్లు వచ్చిన ఆరోపణలపై ఏసిబి అధికారులు విచారణ నిమిత్తం పాడేరు వచ్చారు. ఇందులో భాగంగా ప్రస్తుత ఎంపిడిఒను, అలాగే 2017-18 సంవత్సరానికి సంబంధించిన డేటాను ఏసిబి అధికారులు సేకరించారు. ఏడు పంచాయితీలకు చెందిన సెక్రటరీలను ఏసిబి అధికారులు పిలిపించి విచారణ చేసారు.పాడేరు మండలంలో మరుగుదొడ్ల నిర్మాణాలకు రూ/- 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి.650 మందికి మరుగుదొడ్ల నిర్మాణాలకు గాను 18వేల రూపాయలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది.అయితే లబ్దిదారులకు మరుగుదొడ్ల నిధులు చెల్లించకుండా అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలపై ఏసిబి అధికారులు వీటిపై విచారణ చేస్తున్నారు.ఇదిలా ఉండగా మరుగుదొడ్ల అవినీతిపై అప్పటి ఎంపిడిఒ,ఎపిఒ సస్పెన్షన్ కు గురయ్యారు. ఏసిబి అధికారులు పాడేరు ఎంపిడిఒ కార్యాలయంపై దాడులు చేస్తున్నారనే వార్త వ్యాప్తి చెందటంతో అందరిలో ఒకటే ఉత్కంఠ నెలకొంది. ఏసిబి అధికారులను విచారణకు సంబందించిన వివరాలు అడగ్గా సమాచారం ఇవ్వలేదు.

## మావోయిస్టుల వారోత్సవాలతో పోలీసులు అప్రమత్తం

### పాడేరు ఎస్ఐ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు

పాడేరు, డిసెంబర్ 1,ప్రభాతవార్త



మావోయిస్టు పార్టీ పిఎల్జిఎ 22వ వార్షికోత్సవాలు ఈనెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు ఆంధ్రా- ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ ప్రకటించడంతో పోలీస్ శాఖ అప్రమత్తం అయింది. వారోత్సవాల్లో భాగంగా మావోయిస్టుల నుంచి ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పోలీసులు ఎఒబితో పాటు దండకారణ్యంలో ఉన్ని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేసారు.మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టినట్టు తెలిసింది.ఇందులో భాగంగా పాడేరు పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ జి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో పోలీసు బలగాలతో అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రానికి వచ్చే బస్సులను, కార్లను, ఆటోలను, ద్విచక్రవాహనాలను, అనుమానితుల బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తూ అప్రమత్తంగా ఉన్నారు. వారోత్సవాల్లో ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉండేలా విస్తృతగా పోలీసులు వాహనతనిఖీలు చేస్తున్నారు. పాడేరు మండలం గబ్బంగి,గుత్తులపుట్టు తదితర ప్రాంతాల్లో ఎస్ఐ లక్ష్మణరావు ప్రతీ వాహనాన్ని తనిఖీలు చేస్తూ అప్రమత్తంగా ఉంటున్నారు.

## వార్డులో పార్టీ పేరువాడి సెటిల్మెంట్లు చేస్తే ఊరుకోం : కార్పొరేటర్ రోహిణి

ఆరిలోవ, డిసెంబర్ 1, ప్రభాతవార్త



వైఎస్సార్ పార్టీలోనే ఉంటూ పార్టీ పేరు వాడుకొని సెటిల్మెంట్లు... దందాలు చేస్తే సహించేది లేదని 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి అన్నారు. ఈమేరకు గురువారం సంతపాలెం సమాజిక భవనంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశం ఆమె మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా కార్పొరేటర్ రోహిణికు వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు దూళీ రఘుకు అంతర్గత పోరు నడుస్తున్న విషయం తెలిసిందే. వైఎస్సార్ పార్టీ పేరుతో బలివాడ పద్మజ అనే మహిళ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి లక్షలు లక్షలు కాజేశారని, ఆరిలోవలో నివాసముంటున్న వల్లీ అనే యువకుడు ఇచ్చిన పిర్యాధి మేరకు పోలీసులు విచారణ జరిపి కేసు నమెదు చేసి ఆమెతో పాటు మరో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారన్నారు. ఈ కేసు సెటిల్మేంటులో నాకు ఎటువంటి సంబంధం లేదని, రఘు సెటిల్మెంట్ చేస్తానని జోక్యం చేసుకోవడంతో తనకు మాకు మద్య వాగ్వాదానికి దారితీసిందన్నారు. పార్టీ పేరు ఉయోగించి ఎవరైనా సెటిల్మెంట్లుకు పాల్పడితే అధిష్ఠనం వారిపై చర్యలు తీసుకుంటుదని రోహిణి తెలిపారు.

## తూర్పులో 'ఇదేమి ఖర్మ'

ఆరిలోవ, డిసెంబర్ 1, ప్రభాతవార్త




తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు స్థానిక 10, 12వ వార్డులో గురువారం సాయంత్రం 'ఇదేం ఖర్మ' మన రాష్ట్రానికి అనే ఇంటింటికి ప్రచారం కార్యక్రమం ప్రారంభించారు. 12వ వార్డులో వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో గణబాబు నగర్లో ఇంటింటికి వెళ్ళి వారి సమస్యలు అడిగితెలుసుకున్నారు. అనంతరం కరపత్రాలు, ఇదేం ఖర్మ క్యాలండర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, జిల్లా పార్లమెంట్ సెక్రటరీ ఒమ్మ పోలరావు, విశాఖ జిల్లా పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, మగడ రాజరావు, నమ్మి గణేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు. 10వ వార్డులో కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రచారం కార్యక్రమం ఇందిరాగాంధీనగర్ నుండి ప్రారంభించారు. ప్రతి గడపకు వెళ్ళి వైఎస్సార్ ప్రభుత్వ ప్రజలను మోసం చేస్తుందని, వైకాపా నాయకులు భూదందాలకు పాల్పడుతున్నారని కరపత్రాలు ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారు : ఎంపీ శ్రీభరత్

గాజువాక, డిసెంబర్1, ప్రభాతవార్త.



మూడున్నర సంవత్సరాల జగన్మోహన్‌రెడ్డి పాలనలో కూల్చివేతలు, మూసివేతులు, కుతంత్రాలు, వేధింపులు, భూకబ్జాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదని విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంపీ శ్రీభరత్ అన్నారు. పాత గాజువాక టీడీపీ కార్యాలయంలో జరిగిన క్లస్టర్ యూనిట్ ఇంచార్జుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్బంగా ఆర్టీఎస్ అవగాహన శిక్షణ నిర్వహించారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని శ్రీభరత్ అన్నారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మీ, బొండా జగన్, పుచ్చా విజయ్‌కుమార్, ప్రసాదుల శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, మెల్లి ముత్యాలు, రౌతు శ్రీనివాస్, రామ్మోహన్‌కుమార్, నల్లూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీవీకె పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం

### కిమ్స్ కడల్స్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు- వ్యాధులపై అవగాహన పెరగాలి

గాజువాక, డిసెంబర్1, ప్రభాతవార్త



చిన్నప్పటి నుండి వ్యాధులపై అవగాహన పెంచడం వల్ల పిల్లలు శుభ్రత, పరిశుభ్రతను పాటిస్తారని కిమ్స్ కడల్స్ వైద్యులు అన్నారు. గురువారం షీలానగర్‌లోని బీవీకె పాఠశాలలో కిమ్స్ కడల్స్, వైజాగ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పీడియాట్రిక్స్, డెంటల్, ఆప్తాల్మాలజీ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని విద్యార్థులకు కంటి, దంత ఇతర పరిక్షలు చేశారు. అనంతరం చిన్నపిల్లల వైద్య నిపుణులు సంతోష్‌కుమార్ రౌతు, డాక్టర్ నిఖిల్ తెన్నేటి మాట్లాడుతూ చలికాలంలో వస్తున్న మార్పుల వల్ల చిన్నపిల్లలు వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంది కాబట్టి తల్లిదండ్రులు ఖచ్చితమైన జాగ్రత్తలు పాటించాలి. పిల్లలకు గోరువెచ్చని నీరు తాగించడం అలవాటు చేయాలి. చిన్నప్పటినుండి వారికి పరిశుభ్రత పై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్యంగా జీవిస్తారని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కృష్ణమోహన్, జ్యోస్న, సుభాషిణి, కిమ్స్ కడల్స్ వైద్య బృందం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజం మనందరి బాధ్యత : ఎంపీ జీవీఎల్

గాజువాక, డిసెంబర్1, ప్రభాతవార్త



ప్రపంచ ఎయిడ్స్ డే సందర్బంగా గాజువాక డిజైర్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీనగర్ నుండి జగ్గు జంక్షన్ గాజువాక పోలీస్ స్టేషన్ సర్కిల్ వరుకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజెపి ఎంపీ దక్షిణాది రాష్ట్రాల విప్ జీవీఎల్ నరసింహారావు, గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు విచ్చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంపీ మాట్లాడుతూ నాలుగేళ్ల కిందటతో పోల్చితే ప్రస్తుతం ఎయిడ్స్ పై ప్రతీ ఒక్కరికి అవగాహన పెరిగింది అని అలాగే ఎయిడ్స్ బాధితులు కూడా క్రమంగా తగ్గుతున్నారన్నారు. ఎయిడ్స్ పై అందరికీ అవగాహన ఉండాలని అలాగే ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను చిన్న చూపు చూడకుండా వాళ్లను స్నేహపూర్వకంగా ఆదరించాలని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహాకులు రవిబాబు, లక్ష్మణ్, నాయకులు బాటా శ్రీను, రవీంద్ర ఇండియన్ పబ్లిక్ స్కూల్ అధినేత పరశురాం, కిలాని మునలయ్య, అప్పల రాజు, నాగేశ్వరరావు, జిలకర్ర రమణ, భువనేశ్వరి, రోహిణి, పుష్పలత, పద్మ, కరణం కళావతి, రంజిత్, అభిషేక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు అక్కిరెడ్డిపాలెం విద్యార్థులు ఎంపిక

గాజువాక, డిసెంబర్1, ప్రభాతవార్త




ఈనెల 30వ తేదీన లేమర్తి అగ్రహారం ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి జిల్లాల ఆటల పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కిరెడ్డిపాలెం విర్యర్థులు 5గురు ఆర్.దేవీ, ఎస్.కీర్తన, బి.హేమలత, డి.గిరీషా, బి.లక్ష్మీలు ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మహ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం.ఎల్.కాంతం, పీఎంసీ కమిటీ చైర్మన్ సత్యారావు, వైస్ చైర్మన్ సుభాషిణి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. వీరు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభకనబరి జాతీయస్థాయి పోటీలలో ఎంపిక అవ్వాలని హెచ్ఎం అన్నారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు ఇస్మాయిల్‌ను అభినందించారు.

## పవర్ లిఫ్టింగ్ విజేత గోపిని అభినందించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి





గాజువాక, డిసెంబర్1, ప్రభాతవార్త

ఇటీవల నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్టేట్ పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ ఏపీ ద్వారా మంగాల గోపి రెండు గోల్డ్‌మెడల్స్, మూడు బ్రెంజ్ పతకాలు సాధించారు. వెయిట్ లిఫ్టింగ్‌లో విశాఖ జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో పతకాలను గెలుపొందారు. అయితే గోపిని గురువారం గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అభినందించారు. మరిన్ని పతకాలు తీసుకొచ్చి మన దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో..

## పిల్లలకు ప్రత్యేక సదుపాయాల లేమిపై బాలల కమిషన్ అసంతృప్తి

విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

బురుజుపేట, శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవాలయానికి మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా లక్షలాది మంది భక్తులు, వేలాది మంది పిల్లలు వారి కుటుంబ సభ్యులతో దర్శన నిమిత్తం హాజరయ్యే అవకాశమున్నందున పిల్లలకు, వారి తల్లులకు ఉపయుక్తంగా ఉండే ఏర్పాట్లు చేయడంలో దేవస్థానం అధికారులు విఫలమయ్యారని ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం అన్నారు. గురువారం అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఆయన దర్శనం నిమిత్తం క్యూలైన్లలోనే చంటి బిడ్డలకు పాలుపెడుతున్న తల్లులు, పాలు పెట్టేందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, వీటితో పాటు త్వరితగతిన దర్శనం చేసుకొని బయటకు వెళ్లేలా ప్రత్యేక దర్శన ఐన్లు ఏర్పాటు చేయకపోవడం, అప్పటికే లైన్లలో ఉన్న పిల్లల హాహాకారాలు, పిల్లలకు పాలు, ఆహార పదార్థాలు అందించడం, దర్శన సమయంలో తప్పిపోయిన పిల్లలకు తాత్కాలిక ప్రత్యేక షెల్టర్లు ఏర్పాట్లు దేవస్థానం అధికారులు ప్రణాళికయుతంగా ఏర్పాటు చేయకపోవడం తదితర అంశాలు బాలల హక్కుల ఉల్లంఘనగా గుర్తించిన సీతారాం అక్కడే ఉన్న తల్లిదండ్రుల నుంచి సమాచారం సేకరించారు. అనంతరం దేవస్థానం ఈఈ శిరీషా నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె సంపూర్ణ సమాచారం అందివ్వకపోవడంతో సీతారాం అసహనం వ్యక్తంచేశారు. ఉత్సవాలు కొనసాగుతున్నందున బాలల హక్కులు వారి సంక్షేమం దృష్ట్యా.. త్వరితగిన వీటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాల్సిందిగా రాష్ట్ర దేవదాయ కమిషనర్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొనివెళ్తామని గొండు సీతారాం వివరించారు.

## ఓ చేతకాని ప్రభుత్వమా - అవస్థల పాలవుతున్న బడుగుల వైపు చూడుమా : ఏకుల వెంకటేశ్

గాజువాక, డిసెంబర్1, ప్రభాతవార్త



యువత శ్రామిక రైతు తెలంగాణా పార్టీ వైఎస్ఆర్‌సీపీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మకు తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కేసీఆర్ ప్రభుత్వం అమానుచితంగా వ్యవహరించిన తీరు సామాన్య ప్రజలకు సైతం వెగటును పుట్టిస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువనేత, వైసీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఉత్తరాంధ్ర సర్దార్ గౌతు లచ్చన్న గీత కులాల యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏకుల వెంకటేశ్‌తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. షర్మిలమ్మ తన కుమార్తెను చూడటానికి వెళ్తుంటే నడిరోడ్డుపై అడ్డుకొని అరెస్టు చేయడం నీతిమాలిన చర్యని దుయ్యబట్టారు. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనునిత్యం జరుగుతున్న అన్యాయాలపై తీవ్రస్థాయిలో నినదిస్తూ ఈ నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల అభ్యున్నతికై పోరాడుతూ పాదయాత్రను చేపట్టిన వైసీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మను ట్రోల్ వాహనంతో తన కారును నడిరోడ్డు పై ప్రజలందరూ విస్తుపోయేలా చేసిన పోలీసుల ప్రవర్తన అత్యంత హేయమైన అమానుషమైన చర్యని, స్త్రీలను గౌరవించి పూజించే మన భారతావనిలో ఇంతటి ఘోర అవమానం ఆక్షేపణీయమన్నారు. షర్మిలమ్మకు, విజయమ్మకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని వెంకటేశ్ తెలంగాణా ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

## 'వేచలపు దొరబాబు' ఆధ్వర్యంలో...

# 'బూడి'కి బ్రహ్మరథం

### ప్రజాశీస్సులతోనే వైఎస్సార్‌సీపీ సంక్షేమ పాలన : ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

(7వ పేజీ తరువాయి)



సర్పంచ్ వేచలపు దొరబాబు, మాజీ వైస్ ఎంపీపీ అవుగడ్డ సోంబాబులు గ్రామంలో ఉన్న సమస్యలను డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు విన్నవించారు. గ్రామంలో విద్యుత్ సమస్యపై వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.





గ్రామంలో సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ దొరబాబుకు బూడి హామీ ఇచ్చారు. ఈ 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో కె.కోటపాడు జడ్పీటీసీ ఈర్లె అనురాధ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, ఎంపీడీఓ సచ్చిదేవి, వివిధ శాఖల అధికారులు, పెద్ద వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కేజీహెచ్‌లో ఎయిడ్స్ రోగులకు హిమా హ్యూమానిటీ రిన్ అసోసియేషన్ వితరణ

అల్లిపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం పురస్కరించుకుని హిమా హ్యూమానిటీ రిన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సును కేజీహెచ్ ఏఆర్టి సెంటర్ దగ్గర గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన నెక్ నేషనల్ కార్యవర్గ సభ్యులు చైర్మన్ భరణికాన రామారావు చేతుల మీదుగా చీరలు, పండ్లు, బిస్కెట్లు ఎయిడ్స్ రోగులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 నుంచి లోపు యువతీ యువకులు ఇటీవల కాలంలో ఎయిడ్స్ బారిన పడుతున్నారని పసి వయస్సునుంచి పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చెడు సావాసాలకు లోను కాకుండా చూసుకోవాలని తెలిపారు. హిమ సంస్థ గత 30ఏళ్ల నుంచి కేజీహెచ్‌లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమన్నారు. హిమ ఫౌండర్ టివిడి దాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ఎయిడ్స్ రోగులకు నిత్యావసర వస్తువులు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎస్ కృష్ణ గవర్నమెంట్ కాలేజ్ లెక్చరర్ గోపి, సామాజికి సేవలు గొర్రెపోతుశివ, గ్రీన్ హోమ్ ప్రయోటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ బి.కొండయ్య, సిమెన్ ఎండి యూసఫ్, ఫార్మసిస్ట్ కూండ్రపు గంగాధర్, సభ్యులు పిట్ట వరలక్ష్మి తదితరులు పాల్గొని ఎయిడ్స్ రోగులకు నిత్యావసర సరుకులు, చీరలు, దుస్తులు అందజేశారు.

## శ్రీకాశ్యప్ జూనియర్ కళాశాల నూతన విద్యార్థులకు ఆహ్వాన వార్షికోత్సవం




అల్లిపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

నగరంలో రామాటాకీస్ దరి శ్రీ కాశ్యప్ జూనియర్ కళాశాల విద్యార్థులు శ్రీ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఫ్రెషర్స్ డేని ఉత్సాహంగా జరుపుకున్నారు. నూతన విద్యార్థులు పరిచయ కార్యక్రమలో భాగంగా సీనియర్ విద్యార్థులు చేసిన వినోద, సంగీత కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కళాశాల విద్యార్థులు ఆశ్రిత, ఫిరోజ్‌లు వేడుకలను ఆరంభించగా సెక్రటరీ, కరస్పాండెంట్ టిఆర్ఎస్ వర్మ, డైరెక్టర్ ఎస్.నారాయణమూర్తి, ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ కె వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ టి మోహన్ వేది వద్ద జ్యోతిని వెలగించి వార్షికోత్స వేడుకలను ప్రారంభించారు. కరస్పాండెంట్ టిఆర్ఎస్ వర్మ మాట్లాడుతూ కళాశాలలో అత్యుత్తమ అధ్యాపకులు, మౌళికవసతులు ఉన్నందున విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దుతామన్నారు. ప్రిన్సిపాల్ పి సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాల క్రీడలకు మద్దతు ఇస్తుందని, విద్యార్థుల శారీరక ఎదుగుదలకు ఇండోర్, అవుట్‌డోర్ క్రీడా సౌకర్యాలను కలిగి ఉందని అనా న్నరు. ఈ రోజుల్లో సాంకేతికత పరంగా నేటి యువత చక్కని ప్రతిభ కనబరుస్తూ సమాజం అభ్యున్నతికి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటకాలు జానపద నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఆనందోత్సాహాల నడుమ ఘనంగా ఫ్రెషర్స్ డే వార్షికోత్సవం జరుపుకున్నారు.

## ఘనంగా విశాఖ పూరి మేరీ మాత ఉత్సవాలు

### కిక్కిరిసిన భక్తజన సందోహం



అల్లిపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

విశాఖ పూరి మేరీ మాత ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో విశాఖ పరి మేరీ మాత ఉత్సవాలు కిక్కిరిసిన భక్తజన సంతోహం విశాఖ వన్‌టౌన్‌లో గల మేరీమాత కొండ గుడి వద్ద జరుగుతున్న నవదిన ప్రార్థనల్లో మూడో రోజులో భాగంగా చిన్న వాల్తేరు సాగర్‌నగర్ రీడింగ్ రూమ్ క్రైస్తవులు పాల్గొని కొనసాగి మొక్కుబడులు కొనసాగించారు. నేడు జరిగిన ప్రార్థనల్లో విచారణ గురువులు ఫాదర్ జోజయ్య సాగర్‌నగర్ విచారణ గురువులు ఫాదర్ డివి ప్రసాద్ రీడింగ్ రూమ్ విచారణ గురువులు, రత్నం మేరీమాత గుహ వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు దేవాలయంలో జరిగిన ప్రార్థనల్లో ఆదర్శ ప్రార్థనలో ఫాదర్ జాయ్ స్టీల్‌ప్లాంట్ విచారణ గురువులు ప్రధాన పూజలు సమర్పించారు. కార్యనిర్వహక సభ్యులు సమర్పించారు. కార్యనిర్వహక సభ్యులు ఫాదర్లు జెట్టి జోసెఫ్ మల్లెల జ్యోతి మనోజ్ కోశాధికారి ధామస్ ఫుల్ వాలంటీర్లు కార్యనిర్వాహక సభ్యులు ఫాదర్ విజయ్ పీటర్ కార్యదర్శి ఫాదర్ రాజేష్ పాల్గొని నవదిన ప్రార్థనలకు విచ్చేసిన భక్తులను ఆశీర్వదించారు.

## ఘనంగా ఎయిడ్స్ డే నిర్వహణ

అగనంపూడి ప్రభాతవార్త



అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీటీసీ సిబ్బంది రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ఎయిడ్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అసుపత్రి సూపరెండింట్ డాక్టర్ ఉష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి ఆమె అన్నారు. ఎయిడ్స్ పట్ల అవగాహన ఉండాలని ఆమె అన్నారు. ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని, ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్, లత, స్టాఫ్ నర్సింగ్ సిబ్బంది, పలువురు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి సేవలో ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్ దంపతులు





అల్లిపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

మార్గశిర మాసోత్సవాలలో సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, పద్మజ దంపతులు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి గర్భాలయంలో విశేష పంచామృత అభిషేకంతో పాటు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి ప్రత్యేక పూజ అనంతరం వేద పండితులు ఆశీర్వదం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన సదుపాయాలు కల్పించారని, ఈ సందర్భంగా ఆలయ సిబ్బందిని ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్, సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారిణి శిరీషా, ధర్మకర్తల మండలి చైర్పర్సన్ కొల్లి సింహాచలం, ఏఈఓ రాంబాబు, ధర్మకర్తల మండలి సభ్యులు అనురాధ, సుబ్రహ్మణ్యం, సురేష్, మారుతి ప్రసాద్, ధనలతతో పాటు పలువురు సభ్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో వరల్డ్ ఎయిడ్స్ డే నిర్వహణ



అల్లిపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

విశాఖ ప్రభుత్వ మహిళా డి గ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి రెడ్ రిబ్బన్ క్లబ్, హెల్త్ క్లబ్‌లు సంయుక్తంగా వరల్డ్ ఎయిడ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ డా.ఎస్ శోభారాణి ఎయిడ్స్ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలంటర్లు, ఎన్‌సిసి ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఏహెచ్‌డి పుష్పలత, ఎస్ అనురాధ, సిహెచ్ తేజస్వి, ఎన్‌సిసి కోఆర్డినేటర్ డా.కె గీతాంజలి, రెడ క్లబ కోఆర్డినేటర్ డా.కె ఎల్ శిరీష, ఇతర అధ్యాపకులు విద్యార్థినుల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ గ్రంథాలయం సోషల్ క్లబ్ భవానీ భక్తుల పాదయాత్ర

అల్లిపురం, డిసంబర్ 1, ప్రభాతవార్త



భక్తి శ్రద్ధలతో నియమనిబంధనలతో అమ్మవారిని పూజించి రాజీవ్ గాంధీ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్ పాదయాత్ర జెండా ఊపి ప్రారంభించారు. లోకమాత శక్తి స్వరూపిణి దుర్గాదేవి దర్శనాన్ని కి విశాఖ నుంచి విజయవాడ వరకు 11రోజుల పాటు పాదయాత్ర చేసి అమ్మ ఆశీస్సులు పొందాలని బయలుదేరిన భవాని భక్తులకు వారి కుటుంబ సభ్యులకు ఆ జగజ్జనని ఆశీస్సులు నిండుగా ఉండాలని ప్రార్దించారు. ఈకార్యక్రమంలో ఇల్లపు శ్రీను, గురుస్వామి పి విష్ణుమూర్తి , పాదయాత్ర లో పాల్గొన్న భక్తులు అప్పారావు, అజయ్‌కుమార్, నూకరాజు, సుమన్, వెంకట్రావు, రాంబాబు, 70మంది భక్తులు అమ్మని స్మరించుకుంటూ ఈ పాదయాత్ర లో పాల్గొన్నారు.

## గ్రేటర్ 'స్థాయీ'లో వివిధ అంశాలపై చర్చ 25 అంశాలు ఆమోదం



విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

స్థాయీ సంఘం చైర్‌పర్సన్, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశమందిరంలో 'స్థాయీ' సంఘం సమావేశం జరిగింది. మొత్తం 26 అంశాలను అజెండాలో పొందుపరచగా... అన్ని అంశాలపై కులంకుశంగా చర్చించారు. ఒక అంశం మినహా అన్ని అంశాలను స్థాయీ సంఘం సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో స్థాయీ సంఘ సభ్యులందరితో పాటు అదనపు కమిషనర్ డాక్టర్ సన్యాసిరావు, కార్యదర్శి నల్లనయ్య, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, కమిషనర్లు విజయలక్ష్మి, చక్రవర్తి, ఈఈ భాస్కర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహణ



అల్లిపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన బీజేపీ జిల్లా పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ డిసెంబర్ నెలలో జరగబోయే కార్యక్రమాల గురించి జిల్లా పదాధికారులతో చర్చిస్తూ ఈనెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరగాల్సిన గృహ సంపర్క్ రెండవ విడత కార్యక్రమం గురించి తెలుపుతూ ఈ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ బూత్ కమిటీల నిర్మాణం చేపట్టే విధంగా కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌విఎస్ దిలీప్‌వర్మ, పొలిమేరశ్రీనివాసరావు, జె దామోదర్ యాదవ ఇతర జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

## పంచకర్ల రమేష్‌బాబుకు అభినందనలు వెల్లువ



ఆరిలోవ, డిసెంబర్ 1, ప్రభాతవార్త

విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమించబడిన పంచకర్ల రమేష్‌బాబును వైఎస్సాఆర్‌సీపీ పార్టీ కార్యలయంలో గురువారం 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణతో పాటు వార్డు పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి సాలుతో సత్కరించి పుష్పగుచ్ఛలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళ అధ్యక్షురాలు కె. శిరిషా, పిల్లి వీర్రాజు, బి.వెంకటరెడ్డి, బేతా దుర్గారావు, శ్రీను, అప్పలనాయుడు, బేగం కృష్ణసాయి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో అభివృద్ధి కన్నా అవినీతే ఎక్కువ

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, ప్రభాతవార్త



వైకాపా పాలనలో అనకాపల్లి నియోజకవర్గం లో అభివృద్ధి కన్నా అవినీతే ఎక్కువ అని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారా యణ అన్నారు. గురువారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి మండలం సిహెచ్ ఎన్ అగ్రహారం గ్రామంలో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్ళి వైకాపా ప్రభుత్వ నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో వైకాపా పాలనలో ఏ వర్గం ప్రజలు కూడా ఆనందంగా లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కోట్ని బాలాజీ, బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, వైస్ ప్రెసిడెంట్ సరగడం ఆదిబాబు, మాజీ సర్పంచులు ముమ్మిన పైడి రాజు, దాడి పెంటారావు, గంట్ల సూరిబాబు, మద్దాల వెంకటేశ్, పివి నాయుడు, నందిన సునీల్ ఎంఎస్ఎన్ చందాకా నరసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గీతం నర్సింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై ర్యాలీ

రుషికొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త




ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో స్థానిక రుషికొండ పరిసర గ్రామాలలో వ్యాధి నిర్మూలనపై చైతన్య ర్యాలీని గురువారం నిర్వహించారు. ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.లక్ష్మమ్మ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తూ ప్రపంచంలో ఇప్పటి వరకు ఎయిడ్స్ బారిన పడి 40మిలియన్లు మంది మరణించారని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థఎయిడ్స్ చికిత్స విషయంలో వివక్షత లేకుండా అందరికీ వైద్యం అందాలన్న ఉద్దేశ్యంతో ఎయిడ్స్ చికిత్సలో సమానత్వం అనే నినాదాన్ని ఏడాది ప్రపంచ దేశాలు పాటించాలని సూచించిందన్నారు. ఎయిడ్స్ వ్యాధి నుంచి చిన్న పిల్లలు గర్భిణీలు లకు సహితం చికిత్స అందే లా చూడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతిఒక్కరి పైన ఉన్నదన్నారు. ర్యాలీలో ఇనిస్టిట్యూట్ అసోసియేషన్ ప్రొఫెసర్ సి హెచ్ లావణ్య ఎస్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి మాలతి, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పల్లెపల్లెలో రొంగలి

### - యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు



అల్లిపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



శృంగవపరపుకోట నియోజక వర్గం కృష్ణాపురం, గ్రామంలో బంధువులు, ఆత్మీయులను కలిసి వారితో మాట్లాడుతూ వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం చేస్తున్న అబివృద్ధి పనులు, సంక్షేమం గురించి వారికి అందుతున్న పధకాల గురించి అడిగి తెలుసుకొని వారి సమస్యలపై చర్చించారు. ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మళ్లీ 2024లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని 175/175 ఎమ్మెల్యేలను గెలిపించాలని అందులో మీ అందరి భాగస్వామ్యం కావాలని కోరిన రొంగలి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైయస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి, ఎలమంచిలి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు రొంగలి జగన్నాధం కోరారు. ఈ కార్యక్రమంలో అల్లు అప్పారావు పైలా సన్యాసిదేవుడు, ఆర్ పోలినాయుడు, బొజ్జ భావన, ముసురాని సత్యం కె రమణ, పడాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 86వ వార్డు షిరిడి సాయిబాబా మందిరంలో అన్నసమారాధన

అల్లిపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



మార్గశిరమాసోత్సవాల నేపధ్యంలో 86వ వార్డు కాశీపాలెంలో గల షిరిడి సాయిబాబా మందిరంలో అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ మెడికల్‌బాబు, శ్రీనివాస్ పట్నాయక్, రామచంద్రరాజు, కాశీపాలెం గ్రామ కమిటీ సభ్యులు మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.



## ప్రభుత్వం చేసిన అప్పుల ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ

అనకాపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త




వైసీపీ మూడున్నర ఏళ్ల పాలనలో ఐదు లక్షల కోట్లు అప్పులు చేసి సంక్షేమానికి కేవలం ఒక లక్ష యాభై వేల కోట్లు ఖర్చు చేసి మిగిలిన మొత్తాన్ని స్వాహా చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ రాష్ట్రానికి పట్టిన చీడపురుగులని అనకాపల్లి జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ మండిపడ్డారు. సంక్షేమం పేరుతో చేసి అప్పులకు సంబంధించిన ఖర్చుల శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి సంక్షేమం ముసుగుతో లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్న వైసీపీ పాలనతో ప్రజలు విసుగిపోయారన్నారు. ఒక్కసారి ఓటేసిన పాపానికి ఇదేమి ఖర్మ రా అని ప్రజలు విసిగిపోయారని ధ్వజమెత్తారు. గురువారం అనకాపల్లి జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో ఇదేం కర్మ పోస్టర్ ఆవిష్కరణ అనంతరం నాగ జగదీష్ మీడియాతో మాట్లాడారు 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి నిరుపేదలకు భరోసాగా నిలిచారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతు రుణమాఫీ అన్నా క్యాంటిన్లు, సంక్రాంతి, రంజాన్, క్రిశ్మస్ వంటి కానుకలతో పాటు మరో 40 రకాల పేదల సంక్షేమ పథకాలను రద్దు చేసి ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నవరత్నాలు నవ మోసాలుగా మారిపోయాయని ఆరోపించారు. ఇచ్చింది గోరంత దోపిడీ చేసింద కొండంత నవరత్నాల పథకాలు అమలుతీరు ఉన్నదని మండిపడ్డారు. పేద మధ్యతరగతి ప్రజలు పెరిగిన ధరలను జగన్‌రెడ్డి మంత్రులు బాధలను భరించలేక తీవ్ర అసహనంతో ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గతంలో పేద బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషిచేసిన చంద్రబాబును మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని జోష్యం చెప్పారు. పేదలందరికీ ఇళ్ల పేరుతో కాంట్రాక్టర్లను సిమెంట్ కంపెనీలను పెంచి పోషిస్తున్నారన్నారు. నిర్మాణ సామాగ్రి ధరలు టిడిపి పాలనలో కంటే రెండు రెట్లు పెరిగిపోవడంతో పేదలు ఇల్లు కట్టుకోవడానికి పుస్తెలతాడు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం ఈ జిల్లాకు చెందిన మంత్రులు ఒక్క రూపాయి అయినా విడుదల చేశారా అని ప్రశ్నించారు. జిల్లాలో రహదారుల బాగు కోసం ప్రభుత్వం పట్టించుకునే దాఖలాలు లేవని ఆరోపించారు. అనంతరం మాడుగుల ఇంచార్జి పివిజీ కుమార్ మాట్లాడుతూ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఒక్క అబివృద్ధి పని కూడా జరగడంలేదని ఆరోపించారు. పెద్దేరు, కోణం, తాండవ, రైవాడ రిజర్వాయర్లకు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని అన్నారు. రైతులకు సాగునీటి కోసం నానా యాతన పడాల్సిన వస్తుందని అన్నారు. టిడిపి హయాంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు జరిగాయని వైసీపీ పాలనలో పేదలకు సరైన లభించే కోరడం లేదని రానున్న ఎన్నికల్లో వైసీపీ పై ఉన్న ప్రజా వ్యతిరేకతతో టిడిపికి సానుకూలంగా మారుతుందన్నారు. చోడవరం ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ వైసీపీ పాలనలో గ్రామీణ రహదారులు అధ్వానంగా మారిపోయిన పట్టించుకునే నాధుడు లేడని ప్రతిరోజు ఎమ్మెల్యేలు, ఎంపీలు తిరుగుతున్న రోడ్‌లే అధ్వానంగా ఉన్న కనీసం పట్టించుకోకపోడం ఎంతవరకు సమన్యాయం అన్నారు. గ్రామీణ రహదారులు బాగు చేయాలనంటే మళ్ళీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.


**మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

O.S. 70/2021

**Between:**

పిళ్ళా సత్తిబాబు ...వాది

**మరియు**

భీముని వీరునాయుడు ...ప్రతివాది

టు,

**ప్రతివాది:** భీముని వీరునాయుడు S/o నూకరాజు, మేలిపాక జగన్నాధపురం గ్రామం, అచ్చుతాపురం మండలం, విశాఖపట్నం జిల్లా.

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయినందున మీకు నోటిసు నిమిత్తము తేది: 05-12-2022 కి వాయిదా అయివున్నది. కావున సదరు దినమున అనగా తేది: 05-12-2022 న ఉదయం గం॥ 10-30 ని॥లకు మీరు స్వయముగా కాని, ప్లీడరు గారి ద్వారాగాని పై కోర్టులో అనగా మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును. అట్లు కానియెడల మీ పరోక్షమందు పై నెంబరు దావాను పరహరించడమగునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

**రాజాన గోవిందరావు,**
యలమంచిలి అడ్వకేటు, యలమంచిలి
తేది: 01-12-2022 సెల్ నెం. 9848460118

# అమెరికాలో విద్యనభ్యసించేందుకు నాల్గవ దశకు అర్హత సాధించిన గురుకుల విద్యార్థులు

పి.ఎం.పాలెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త




విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో గల డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల్లో చదువుతున్న 9 మంది విద్యార్థులు కెనెడి లూగర్ యూత్ ఎక్స్చేంజి, స్టడీ ప్రోగ్రాం 2023-24 ఎంపికలో భాగంగా ఒక సంవత్సరం పాటు అమెరికాలో విద్యనభ్యసించేందుకుగాను నాల్గవ దశకు అర్హత సాధించినట్టు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల సమన్వయకర్త ఎన్.రూపవతి తెలియజేశారు. అమెరికన్ కార్నర్, లొకేటెడ్ ఇన్ సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజీ ఫర్ వుమెన్ ఇన్ బేగంపేట్, హైదరాబాద్ 9 నవంబర్‌న జరిగిన డిస్కవరీ డే రౌండ్‌లో ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు మేఘాద్రిగెడ్డ గురుకులం నుండి టి.గౌతమీ, బి.గంగా ప్రతిభ, సీఓఈ గురుకులం నుండి రోడా ఎవెంజెలిన్, శ్రీకృష్ణాపురం గురుకులం నుండి ఎస్.జ్ఞానేశ్వర్‌రావు, కొక్కిరపల్లి గురుకులం నుండి ఎన్.లావణ్య, టి.ఉషారాణి, తాళ్లపాలెం గురుకులం నుండి బి.వర్షిని, బి.కీర్తి, నక్కపల్లి గురుకులం నుండి ఎస్.ఆశ్రితలు వారి ప్రతిభకనబరిచి తదుపరి దశకు ఉత్తీర్ణత సాధించి అమెరికాలో విద్యనభ్యసించే అవకాశాన్ని సొంతం చేసుకోబోతున్నారని ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త ఎన్.రూపవతి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను శ్రీయుత సాంఘిక సంక్షేమ మంత్రి మెరుగు నాగార్జున, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి రంగా పావనమూర్తి, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎన్.సంజీవరావు తదితరులు అభినందనలు తెలియజేశారని తెలిపారు.

# నవోదయలో ప్రపంచ ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవం

పి.ఎం.పాలెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త




ఎయిడ్స్ మహమ్మారి ఇంకా పూర్తిగా అంతరించి పోలేదని ఇప్పటికీ భారతదేశం ఎయిడ్స్ రోగుల సంఖ్యలో ప్రపంచంలో రెండవ స్థానంలో ఉందని, ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మాత్రమే నివారించగలమని ఈ విషయాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నవోదయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జి.కాంతారావు అన్నారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాల్లో విద్యార్థులు నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపారు. ఎయిడ్స్ వ్యాధి లక్షణాలను, జాగ్రత్తలను, రోగుల పట్ల సహానుభూతితో వ్యవహరించాల్సిన అవసరాన్ని ఉపాధ్యాయుడు గరిమెళ్ళ నాగేశ్వర రావు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు నీలాప్రసాద్, రమణమ్మ, భక్తవత్సలం, స్టాఫ్ నర్స్ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా పూర్వవైభవానికి కృషి చేయాలి : గండి బాబ్జీ

మాధవధార, డిసెంబర్ 1 ప్రభాతవార్త



తెలుగుదేశం పూర్వవైభవానికి అందరూ సమిష్టిగా కృషిచేయాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండి బాబ్జీ పిలుపునిచ్చారు. టీడీపీ రాష్ట్ర బీసీ సాధికారిక సమితి గవరా కమ్యూనిటీ డైరెక్టర్‌గా విల్లూరి తిరుమల దేవి చక్రవర్తి నూతనంగా టిడిపి రాష్ట్ర పార్టీ నియమించినందుకు విశాఖ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో బాబ్జీని కలిసి పుష్ప గుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కరించి గౌరీ, పరమేశ్వరుల ప్రతి మను బహుకరించారు. 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి, విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, విశాఖ దక్షిణ నియోజకవర్గ ముస్లిం సెల్ అధ్యక్షుడు ఎండి ఎలియాస్ పాల్గొన్నారు.

# సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులకు వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం

మాధవధార, డిసెంబర్ 1 ప్రభాతవార్త



9వ యూత్ జూనియర్, సీనియర్ ఆంధ్ర ప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్-2022లో సత్య కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరము బిఏ చదువుతున్న కుమారి ఎస్ పల్లవికి బంగారు పతకం, డిగ్రీ రెండవ సంవత్సరం బిఏ చదువుతున్న మిస్టర్ ఆర్ రాంబాబుకు కాంస్య పతకం లభించాయి. ఈ ఛాంపియన్ షిప్‌ను ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్, గుంటూరు వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సంయుక్తంగా నవంబర్ 26 నుండి 28 వరకు గుంటూరులో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించారని కోచ్ చల్లా రాము తెలియజేశారు. ఇందులో కుమారి ఎస్ పల్లవికి 216కేజీల వెయిట్ అందరికన్నా ఎక్కువ ఎత్తి నందుకు స్ట్రాంగ్ ఉమెన్ అవార్డ్‌ను కైవసం చేసుకుంది. వచ్చే నెలలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశిభూషణరావు విద్యార్థులను అభినందిస్తూ నగదు బహుమతిని అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి, కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్య వేణి, ప్రకాష్ సిల్క్స్ అధినేత యు.ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ నిర్ణయించిన ధరకే అమ్ముకోవాలి

హుకుంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త




మండలం పరిధిలో గల సూకూరు గ్రామపంచాయితీ ముల్లుశోభ గ్రామంలో స్థానిక సర్పంచ్ ధనసాని సత్యవతి అధ్యక్షతన కాఫీ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాఫీబోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ గోవంతి, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, కాఫీ బోర్డు ఈఐ రమేష్, స్థానిక రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాఫీ పండించే రైతులు కాఫీ పండు 1కిలో ధర రూ.50 తగ్గకుండా అమ్ముకోవాలని, ఏజెన్సీలో నాంది ఫౌండేషన్, మన్యాతోరణం, వనపాల, సంస్థల వారికి గ్రేడింగ్ పద్దతి కాకుండా అన్నిరకాల (చిన్న పెద్ద)కాఫీ పళ్లకు ఒకే రేటుతో కొనాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని, కాఫీ పప్పును గవర్నమెంట్ రేటు ప్రకారం రూ.255 ప్రస్తుత ధర ఉందని రైతులకు తెలియజేశారు. ఈ విషయాన్ని రైతులు గమనించి మోసపోకుండా పైన తెలిపిన ధరకేఅమ్ముకోవాలని వారు కోరారు. కాఫీ సభసిస్టెంట్ బాలయంనాయుడు, హార్టికల్చర్ అసిస్టెంట్ కృష్ణ, లైజాన్ వర్కర్స్, స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు మురళి గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా ప్రధమ మహాసభలు జయప్రదం చేయండి

పాడేరు, డిసెంబర్1,ప్రభాతవార్త



డిసెంబర్ 20, 21 తేదీలలో సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధమ మహాసభలు పాడేరు కేంద్రంలో జరుగుతున్నాయి. కార్మిక వర్గం జయప్రదం చేయాలని సిఐటియు పాడేరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాలి సహాయ కార్యదర్శి ఎల్ సుందర్ రావు ఉపాధ్యక్షులు పి బాలదేవ్ ఎస్ బి పోతురాజు మంగమ్మ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. కార్మిక సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు అనేక మైనవి పాడేరు జిల్లా వ్యాప్తంగా జరిగాయని భవిష్యత్తులో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమించడానికి ఈ మహాసభలో చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించేందుకు జరుగుతున్నాయని నాయకులు తెలిపారు. కాఫీ కార్మికులు హాస్టల్‌లో పనిచేస్తున్న వర్కర్స్ ముఠాకళాసీలు పంచాయితీ వర్కర్లు భవన నిర్మాణ కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై అనేక పోరాటాలు సిఐటియు నిర్వహించిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కుల్ని కాలరాసే విధంగా చట్టాలు తీసుకొస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని తెలిపారు. మహాసభలు సందర్భంగా 20న పెద్ద ఎత్తున ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని తెలిపారు.

# ప్రాజెక్టు అధికారికి ఘన సత్కారం

పాడేరు, డిసెంబర్1,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొర్రా నాగరాజు ఐటీడీఏ సమావేశ మందిరంలో కలిసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరు జిల్లా వైస్ చైర్మన్ సోనాయి గంగరాజు ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు పాల్గొన్నారు.

# పజా సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం

## పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ

పాడేరు, డిసెంబర్1,ప్రభాతవార్త



ప్రజల సమస్యల పరిష్కరించడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రతి గడపలోని సమస్యలనూ గుర్తించి వాటిని ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని ఆమె తెలిపారు. పాడేరు మం డలం వంతాడపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని సిప్పి పుట్టు, అల్లివరం, వనగరాయి నక్కల పుట్టు, కిండంగి, సిరిబయలు గ్రామాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరై గడప గడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. మొత్తం 522 గడపలను సందర్శించి స్వయంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఏ విధంగా పొందగలుగుతు న్నార న్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో తీసుకొచ్చిన పాలనా సంస్కరణలను దేశమం తా అమలు చేయడానికి మిగిలిన రాష్ట్రాలు కూడా ప్రస్తుతం ఆలోచన చేస్తున్నాయని ఆమె అన్నా రు. కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు మన రాష్ట్రంలో అమలు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థలను అక్కడ కూడా ప్రారంభించాలని ఆలోచన చేస్తున్నాయని అంటే ఎంత గొప్ప వ్యవస్థ ను తీసుకువచ్చారో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆమె తెలిపారు. స్థానిక సర్పంచులు మాదల రమణమ్మ, కిండంగి సర్పంచ్ డుంబేరి శ్రీలక్ష్మి, ఎంపీపీ సొనారి రత్నకుమారి, ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, సల్లా చిట్టెమ్మ, సర్పంచులు సీదరి రాంబాబు, వంతాల రాంబాబు, గొల్లూరి నీలకంఠం, లకే పార్వతమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సరస్వతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, సోనారి రమణమూర్తి, మినిములూరు కన్నా పాత్రుడు, మహిళ నాయకులు కోడ సుశీల, లకే రామసత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి జగదీష్ చంద్రబోస్

భీమునిపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

జగదీష్ చంద్రబోస్ ప్రఖ్యాత శాస్త్రవేత్త అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి అని భీమిలి డైట్ ప్రిన్సిపల్ మాణిక్యం నాయుడు అన్నారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థలు బుధవారం జగదీష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగదీష్ చంద్రబోస్ పాఠశాలలో చదువుతున్నప్పుడే వివిధ సంస్కృతి మతాలకు చెందిన వారితో కలిసి మెలిసి ఉండేవారని వారిని ఇంటికి తీసుకెళ్తే ఆయన కుటుంబ సభ్యులు కూడా తన మిత్రులందరికీ ఆదరిస్తూ చూసే వారిని అన్నారు. ఈయన రేడియో, మైక్రోవేవ్ ఆప్టిక్స్‌తో వృక్షశాస్త్రంలో గణనీయమైన ఫలితాల్ని సాధించారన్నారు. భారతదేశం నుండి అమెరికా పేటెంట్ హక్కుల పొందిన మొట్టమొదటి శాస్త్రవేత్త బోస్ అని అన్నారు. విద్యార్థులు అధ్యాపకులు జగదీష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ అధ్యాపకులు జిబిఎస్ నాగేశ్వర రావు, త్రినాధరావు, హరిణి, మహాలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ స్కూల్‌కు ఫ్యాన్ల అందజేత

భీమునిపట్నం, డిసెంబర్ 1 ప్రభాతవార్త



భీమిలి పట్నం మండలం తాళ్లవలస ఎంపీపీ స్కూల్‌లో హెచ్ఎన్ఎస్ ఫౌండేషన్ అధినేత ఎస్ఆర్ఎన్ మూర్తి 10 కుర్చీలు రెండు ఫ్యాన్లు అందచేశారు. ఎస్ఆర్ఎన్ మూర్తి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చాలామందికి ఆర్థిక సాయం చేశానని, నేను చదువుకునే రోజుల్లో కనీసం కరెంటు కూడా లేదని దీపం బుడ్లు కింద చదివి ఇంత స్థాయికి ఎదగానని నాలాగే మీరు కూడా బాగా చదివి ఉపాధ్యాయులు పెద్దలు చెప్పిన మాట శ్రద్ధగా విని ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని చెప్పారు. అలానే ఈ స్కూలుకి తన వంతు సహాయంగా కుర్చీలు, ఫ్యాన్లు ఇచ్చినందుకు ఆనందంగా ఉందని అదే విధంగా ఏ అవసరం వచ్చినా సరే తన వంతు సహాయం మా సంస్థ ద్వారా చేస్తానని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ ఈశ్వర్ కుమార్ హెచ్ఎం ఎన్ అప్పారావు కలిసి ఎస్ఆర్ఎం మూర్తిని సాల్వో కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందుమతి, శ్యామల, కమిటీ సభ్యులు రమాదేవి, సత్యవతి, రాజు పాల్గొన్నారు.

# ముమ్మరంగా తనిఖీలు : సి.ఐ.రమేష్

చింతపల్లి డిసెంబర్ 01 ప్రభాతవార్త



మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా చింతపల్లి పోలీసులు సిఐ రమేష్ ఆధ్వర్యంలో అంతర్ల గ్రామం వద్ద వాహనాల తనిఖీలు చేశారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వారోత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఎక్కడ ఏమి జరిగినా తమకు సమాచారం అందుతుందని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లు మానుకోవాలి : సి.ఐ.రమేష్

చింతపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



తమశాఖ కల్పిస్తున్న ఉచిత ఉపాధి అవకాశాలను అర్హులైన గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని సిఐ రమేష్ అన్నారు. గురువారం లంబసింగి వారపు సంతలో గిరిజన యువతతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబసింగి ప్రాంతం టూరిస్టు హబ్ కావున యువత చెడు అలవాట్లకు లోనుకా కుండా ఉండాలన్నారు. గిరిజన యువత డబ్బులకు ఆశపడి గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారు కుటుంబాలకు దూరమవ్వడమే కాకుండా వారి బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకున్న వారవుతారన్నారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడపడం, ముగ్గురు ప్రయాణించడం, మితిమీరిన వేగం వంటి వాటి వలన పలు ప్రమాదాలు సంభవించి అంగవైకల్యం, ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్‌కు బంగారు బాట వేసుకోవాలని ఆయన యువతకు సూచించారు.

# సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ

జి.మాడుగుల, డిసెంబర్ 1 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం గేమ్మెల పంచాయితీ కునేటి గ్రామ పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణకు (విగ్రహదాత) ముఖ్య అధితిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు, స్థానిక జడ్పీటీసీ డా.మత్స్యారాస వెంకట లక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు డి.నరసింగరావు, జి.బాలయ్య దొర, పాఠశాల చైర్మన్ వి.సన్యాసి దొర, ఈ కార్యక్రమంలో ముఖ్య గౌరవ అతిధి మాజీ మంత్రి మత్స్యారాస బాలరాజు, స్థానిక చార్పంచ్ ఎస్.కొండబాబు, ఎంపీపీ కొర్ర పద్మ, మాజీ ఎంపీపీ బుజ్జి, సాలూభం సర్పంచ్ ఐసరం అనుమంతురావు, సాగిన చిన్నబాబు అసారి, చింతపల్లి మాజీ వైస్ ఎంపీపీ బి.కృష్ణరావు, జిల్లా కరాటే చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ బాకూరు పాండు రాజు పాల్గొన్నారు.

# తెదేపా ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి గోడపత్రిక ఆవిష్కరణ

జి.మాడుగుల, డిసెంబర్ 1 ప్రభాతవార్త



జి.మాడుగుల మండల కేంద్రంలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనే గోడ పత్రికను తెలుగు దేశం పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఇందులో స్థానిక ఎం.పి.పి. కొర్రపద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ప్రజల బాధలు, వ్యధలు, నిత్యావసర ధరలు పెరుగుదల మొదలైన వాటిని తీర్చలేని ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, వి.కొండలరావు, ప్రధాన కార్యదర్శి, కిముడు కళ్యాణం, ఎంపీటీసీ, ఈశ్వరరావు, కె.భీంబాబు, ఎల్.రామ కృష్ణ, వి.చిరంజీవి నాయుడు, డి. ఈశ్వర్ రావు, ఎం.నారాయణ రాజు, ఆర్.కొండబాబు, కూడా చిన్న పాల్గొన్నారు.

# మావోయిస్ట్ వారోత్సవాలతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం

గూడెంకొత్తవీధి డిసెంబర్ 1 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో ఏజెన్సీ వ్యాప్తంగా మావోయిస్టుల పిఎల్‌జిఏ వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు చింతపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ప్రతాప్ శివకిషోర్ సూచనల మేరకు గురువారం గూడెంకొత్తవీధి వారపు సంతలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 234 బెటా లియన్ అసిస్టెంట్ కమాండెంట్ బీరేందర్ కుమార్ల ఆధ్వర్యంలో భద్రతాపరమైన చర్యల్లో భాగం గా పెట్రోలింగ్ నిర్వహించి వాహనాల తనిఖీలు చేపట్టి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. వార పు సంతలో అనుమానితులుగా, అపరిచితులుగా ఉన్నటువంటి వ్యక్తులను పరిశీలించి వారి చిరు నామా వివరాలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ సంఘ విద్రోహ చర్యలలో భాగమైనటువంటి మావోయిస్టు వారోత్స కార్యకలాపాలకు గిరిజన ప్రజలెవరు సహకరించవద్దని అన్నారు. అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నటువంటి గిరిజన ప్రాంతాలను అనగదొక్కి మావోయిస్టులు తమ ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నా రని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం గానీ పోలీసు శాఖ గాని పని చేస్తుందని అన్నారు. అనేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పోలీసుశాఖ ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తుందని అది ప్రజలందరూ గమనించి చట్టవిరోధమైన చర్యలకు పాల్పడకూడదని కోరారు.సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షులు రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుంది

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగత శ్రీనివాస్

పాయకరావుపేట డిసెంబర్ 1 ప్రభాతవార్త



నూతన పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి తిరిగి పూర్వ వైభవం వస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగత శ్రీనివాస్ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజును పిసిసి అధ్యక్షుడిగా నియమించడంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జరిగిన కార్యకర్తలు ఆత్మీయ సమావేశంలో జగత శ్రీనివాస్ మాట్లాడుతూ గిడుగు రుద్రరాజు సామాన్య కార్యకర్త నుండి పిసిసి అధ్యక్ష స్థాయికి ఎదిగారని ఆయన పట్టుదల, కార్యదీక్ష, ఈ ఎదుగుదలకు కారణమని అన్నారు. రుద్రరాజు అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత కార్యకర్తల్లో మనోధైర్యం పెరిగిందని, కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రి హేమంత్ పోలవరపు అప్పలరాజు, జగన్నాథం, రాజు, సతీష్ పాల్గొన్నారు.

# జగన్ నాసిరకు మద్యం తాగి మహిళల పసుపు తాళ్ళు తెగిపోతున్నాయి

## ఏమిటి కర్మ రాష్ట్రానికి ప్రారంభోత్సవ సభలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఘాటైన వ్యాఖ్యలు -నాసిరకం మద్యంతో జగన్ జేబుల్లో డైరెక్ట్‌గా 25 వేల కోట్లు జమ

పాయకరావుపేట డిసెంబర్ 1 ప్రభాతవార్త



జగన్ ఐదేళ్ల పదవీకాలంలో జగన్ ప్రవేశపెట్టిన నాసిరకం మద్యం వల్ల సీఎం జేబుల్లో డైరెక్ట్‌గా 25 వేల కోట్ల రూపాయలు జమ కానుందని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పాయకరావుపేట నియోజకవర్గం ఇన్‌చార్జ్ వంగలపూడి అనిత అన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఏమిటి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని వెంకట్ నగరం గ్రామంలో అనిత ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో భాగంగా ఏమిటి కర్మ రాష్ట్రానికి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అనిత మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం నేరుగా వారి అకౌంట్లో డబ్బు జప చేస్తున్నట్లు గొప్పగా చెబుతున్న సీఎం జగన్ అదే పేద ప్రజలకు నాసిరకం మద్యం త్రాగించి వేల కోట్ల రూపాయలు అర్జించి డైరెక్టర్గా తన జేబులో డబ్బు జమ చేసుకుంటున్నారని విమర్శించారు. తన బినామీయుల ద్వారా నాశనం మద్యం తయారు చేయించి ప్రభుత్వ మద్యం షాపుల్లో అమ్మి ఇస్తున్నారని ఇలా సంవత్సరానికి 5 వేల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని మొత్తం ఐదు ఏళ్లకు 25 వేల కోట్ల రూపాయలు సంపాదిస్తారని ఘాటుగా విమర్శించారు ఈ నాసి రకం మద్యం తాగి చాలామంది నిరుపేదల పసుపు తాళ్లు తెగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఏ రాష్ట్రంలోని లేని బ్రాండ్లు మన రాష్ట్రంలోనే ఉంటున్నాయని ఈ కొత్త రకం బ్రాండ్లు అన్ని జగనన్న బ్రాండ్ లేవని అన్నారు. జగన్ తుక్లాక్ పాలన చూసి ఇదేం కర్మ రాష్ట్రానికి అని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగించడంతోపాటు చంద్రబాబు హాయంలో ఉన్న పథకాలు కూడా తిరిగి కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంక వెంకటరమణ, టిడిపి మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు,పెద్దిరెడ్డి శ్రీను, కొప్పిశెట్టి వెంకటేష్, అబద్ధం, జానకి శీను, కాశీ నాయుడు, వంకా సత్యనారాయణ, విలియం కేరి, చింతకాయల రాంబాబు, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జనరంజక పాలన జగన్ననతోనే సాధ్యం : ఎమ్మెల్యే గొల్ల బాబురావు

ఎస్. రాయవరం, డిసెంబర్1, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలకోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం పాటుపడి, అనునిత్యం జనరంజక పాలన అందిస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. గురువారం మండలంలోని పెద ఉప్పలం పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 40 లక్షల నిధులతో నిర్మించిన సచివాలయం, 60 లక్షల నిధులతో జల జీవన్ మిషన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్‌లు, పక్కా ఇళ్ళు మంజూరు చేశామని, రైతు భరోసా, అమ్మఒడి లాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులకు, విద్యార్థులకు అండగా నిలబడిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకోసం పథకాలు ప్రవేశపెట్టి వాటిని పక్కా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. వైకాపా ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాల అమలుపై స్థానిక ప్రజల యొక్క అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. పక్కా ఇళ్ళు నిర్మాణాలపై అధికార్లను వివరాలడిగి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటరమణ నాగేశ్వరరావు, పెద ఈశ్వర రావు, నూకినాయుడు, మాతా గురునాధరావు, శ్రీను, ప్రసాద్, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, అధికారులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదాలను నివారించే దిశగా చర్యలు

యలమంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



యలమంచిలి జాతీయ రహదారిపై గత కొద్ది నెలలుగా జరుగుతున్న ప్రమాదాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. దీంట్లో భాగంగా గురువారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల హైవే రోడ్డులో తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ కొకరాపల్లి రేగుపాలెం పోతిరెడ్డి పాలెం పులపర్తి హైవే జంక్షన్లో రేడియం స్టిక్కర్లతో కూడిన ఇనుప డ్రమ్ములను, స్టాపర్లను ఏర్పాటు చేశారు. ప్రధానంగా జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించే దిశగా ఈ చర్యలు చేపడుతున్నామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్, రూరల్ ఎస్సై సన్నిబాబు తెలిపారు.

# ఘంటసాల శతజయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు

యలమంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఘంటసాల శతజయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆదివారం జరుగునున్న శత జయంతి ఉత్సవాలలో ఘంటసాల అభిమానులు, సంగీత ప్రియులు పాల్గొనాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో శతజయించి ఘంటసాల శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జూనియర్, సీనియర్స్ విభాగాల్లో పాటల పోటీలు నిర్వహిస్తున్నామని, అదే రోజు సాయంత్రం విజేతలకు బహుమతి ప్రధానం జరుగుతుందని సాయంత్రం ఆదివారం సాయంత్రం జబర్దస్త్ టీంచే వినోద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఘంటసాల స్వరమాధురి ఆర్కెస్ట్రా ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఘంటసాల అభిమానులు, సంగీత ప్రియులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆడారి పూరి జగన్నాధ రావు, ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఉమ్మడి స్వాతిదాసు

ఆరిలోవ, డిసెంబర్ 1, ప్రభాతవార్త



జీవీయంసీ 9వ వార్డులో వార్డు కార్పొరేటర్ ఉమ్మడి స్వాతిదాసు జన్మదినం వేడుకులు ఘనంగా నిర్వహించారు. శ్రీ భక్తతుకారం ఆలయం ప్రాంగణంలో శ్రీ అయ్యప్ప మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల కాలం నిత్యాన్నదానం కార్యక్రమానికి గురువారం ఉమ్మడి స్వాతిదాసు ముఖ్యఅతిధిలుగా హాజరయ్యారు. అయ్యప్ప మిత్రబృందం సభ్యులు స్వాతిదాసులకు ఘనస్వాగతం పలికి సాలువతో సత్కరించారు. అనంతరం అయ్యప్ప స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వాములకు, భవానిలకు వాళ్ళు చేతుల మీదుగా ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు సోమేశ్ గురుస్వామి, శ్యామ్ గురుస్వామి, గోపి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి

కశింకోట డిసెంబర్ 1,ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపాలెంలో గురువారం ఆర్టీసి బస్సు డీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇక వ్యక్తి మృతి చెందాడు.కశింకోట ఎస్సై ఎ,ఆదినారాయణరెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.నాతవరం మండలం మల్లు భూపాలపట్నం గ్రామనికి చెందిన ముసురుపాము అప్పారావు(54) అనకాపల్లి గాంధీనగర్లో వాచ్మేన్గా విధులు నిర్వహిస్తున్నాడు.గురువారం ఉదయం తన సొంత గ్రామానికి ఏపి31డిఇ8654 నెంబరు గల బైకుపై బయలుదేరి వెళ్ళి పొలంపని చూసుకొని తిరిగి అనకాపల్లి వెళ్తుండగా మండలంలోని తాళ్లపలెం శివారు బంగారయ్యపేట జంక్షన్ వద్ద గాయిత్రి పాఠశాల వద్ద మద్యాహ్నం 1.45 నిముషాలకు చేరేసరికి నర్సీపట్నం వెళ్తున్న ఎపిఎస్ ఆర్టీసి నెంబరు ఎపి31జడ్0550 నెంబరు గల స్పీడుగా వచ్చి డీకొనడంతో అప్పారావుకు తీవ్రమైన రక్తగాయాలు అవ్వడంతో స్థానికులు దగ్గరలో ఉన్న తాళ్లపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ డ్యూటీ డాక్టరు అప్పారావు మృతి చెందినట్లు ధృవీకరించారని తెలిపారు.మృతుడు అప్పారావు భార్య లచ్చుమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పారావు మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## ఉద్దండపురంలో ర్యాలీ

నక్కపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా మండలంలోని ఉద్దండపురం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా భవానీ ఆధ్వర్యంలో ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సారధ్యంలో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ పి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి నాగరాజు, ఎఎన్ఎం బి.కుమారి, ఆశ కార్యకర్త అప్పలనరస, సత్యవతి, సొసైటీ నిర్వాహకులు డి. ఆదినారాయణ, నర్సింగరావు, అశ్వినిలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గడప గడపకు..ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ డిసెంబర్1,ప్రభాతవార్త

ప్రజా సమస్యలు పరిష్కాంకే నేడు గడప గడపుకు కార్యక్రమం ద్వారా మీముందకు వచ్చానని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. 53రోజులు విరామం తరువాత మండలంలో పప్పుశెట్టిపాలెం పంచాయితీ గ్రామంలో పర్యటించారు. సర్పంచ్ విజయలక్ష్మి,రామకృష్ణనాయుడు ఘనస్వాగతం పలికారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి అనతరం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం కోనసాగిస్తున్నారు. కాలిగాయం కారణంగా వీల్చైర్లో వీధుల వెంట తీరుగుతూ ప్రజలు నుండి వినతులు వింటూ సాగారు. మఖ్యంగా తాగునీరు పైపులైన్లు లీకేజీలపై మహిళలు సమస్యలు తెలిపారు. అలాగే స్థానిక గూళ్ళ వీధిలో డ్రైనేజీ పూర్తగా మసుకుపోవడం,నీటి ప్రవాహానికి సిసిరోడ్డు క్రింద బాగంలో మట్టి కోతకు గురికావండంలో ప్రామాదంగా ఉందని మహిళలు చెప్పేందకు వచ్చినా అక్కడ అగకపోవడంతో అసహనం వ్యక్తం చేసారు. వెంటనే పిఎ వారి సమస్యను నమెదు చేసుకున్నారు. ఇక్కడే పైపు లీకేజీతో నిత్యం బుదగా ఉండటంపై వివరించారు. పాఠశాలలో నాడు-నేడు పనులను పరిశీలించి అంగనవాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన సీమంతం కార్యక్రమంలో పాల్గోన్నారు. అంంతకు ముందకు సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి,రామకృష్ణనాయుడు ఎమ్మెల్యేను సత్కరించారు . ప్రదాన రహదారికి అనుకోని నిర్మాణ దశలో ఉన్న జగనన్న కాలనీని సందర్పించి లబ్దిదారులతో మాట్లాగుతూ త్వరగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని సూచించారు. అలాగే ఏవూనా సమస్యలు పై అరాతీసారు. ఈక ర్యక్రమంలో జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు,మండల పార్టీ అధ్యక్షుబు లెక్కల సత్యనారాయణ,మండల మమిళా అధ్యక్షురాలు లోచల సుజాత,వైస్ ఎంపిపిలు సుర్ల అదినారాయణ,జక్కు నాగమణి,బిసికార్పోషన్ డైరెక్టర్ బొందల రాజు,ఎంపిటీసిలు,సర్పంచ్లు,మఖ్యానాయుకులు,అన్నిశాఖల అధికారులు,సిబ్బంది,కార్యరద్సి రఘురాం,సచివాయం సిబ్బంది,గ్రామ వాలంటీర్లు,ప్రజలు పాల్గోన్నారు.

## ఎన్టీపిసి సింహాద్రి నుండి ఏకో టూరిజం అభివృద్ధికి నిధులు

పరవాడ, డిశెంబర్1, ప్రభాతవార్త



సింహాద్రి ఎన్టీపిసి సియస్ఆర్ నిధులతో అల్లూరి జిల్లా అనంతగిరిలో ఏకో టూరిజం అభివృద్ధికి అటవీశాఖతో కలసి 3 సంవత్సరాల కాలపరిమితికి నిధులు ఖర్చు చేయడానికి ఒప్పదం చేసుకున్నారు. ఈమేరకు ఎన్టీపిసి సింహాద్రిలో గురువారం విశాఖపట్నం అటవీశాఖ అధికారులతో సింహాద్రి అధికారులు తమ సియస్ఆర్ నిధులు ఖర్చు చేయడానికి ఒప్పందం చేసుకున్నారు. సింహాద్రి ఎన్టీపిసి అటవీశాఖ సంయుక్తంగా మూడు సంవత్సరాల పాటు ఎన్టీపిసి సియస్ఆర్ నిధుల నుండి 5.50 కోట్ల రూపాయలతో కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం ను అనంతగిరిలో చేపట్టనున్నామని ఎన్టీపిసి అధికారులు ప్రకటించారు.ఈసందర్భంగా ఎన్టీపిసి సింహాద్రి సిజియం గిరీష్ చంద్ర చౌక్ ,విశాఖపట్నం డిఎఫ్ఓ అనంత శంకర్ ఒప్పంద పత్రంపై సంతకాలు చేసారు.ఈ ఒప్పందం ప్రకారం 2022-23లో 250 లక్షల రూపాయలు తో ప్రారంభించి 5.50 కోట్ల రూపాయలను వివిధ పద్దతిలో అభివృద్ధికి అందించనున్నామని తెలిపారు. ప్రారంభ సమయంలో నిధితో ప్రాజెక్టు కొరకు అవసరమైన మౌలిక సదుపాయాలు ను ఎన్టీపిసి జిల్లా అటవీశాఖ అభివృద్ధి చేసి వాటిని తరువాత సమీప గిరిజన గ్రామాల్లో విదయసేవలకు అందజేయనున్నారు. వీటి ద్వారా వచ్చే ఆదాయంను అనంతగిరిలో సౌకర్యాలు, అటవీ సంరక్షణ మరియు రక్షణతో పాటు సమాజ అభివృద్ధి పనులకు మాత్రమే ఉపయోగించుకునే విధంగా నిభందలు తయారు చేసి ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎన్టీపిసి అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్టీపిసి సింహాద్రి ఆధ్వర్యంలో పవర్ ఫిస్టు శక్తి శిల్పం

పరవాడ,డిసెంబర్1, ప్రభాతవార్త



పవర్ ఫిస్టు శక్తి శిల్పం ఏర్పాటు ద్వారా సింహాద్రిలో ఉద్యోగులు, కార్మికుల మధ్య ఐక్యత శక్తిని చిహ్నంగా గుర్తుంచుకోవడంతోపాటు సింహాద్రి సిజియం జిసి చౌక్ అన్నారు. గురువారం సింహాద్రి డీపాంఎనిగర్ సర్కిల్ వద్ద పవర్ ఫిస్టు శక్తి శిల్పం ఏర్పాటు చేయగా ఆ విగ్రహాన్ని సిజియం జీసి చౌక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పవర్ ఫిస్టు శక్తి శిల్పం సర్కిల్కు చౌక్ అనిపేరు పెట్టారు. ఈ సందర్భంగా విగ్రహం తయారీ, ఏర్పాటుకు కృషి చేసిన హెచ్ఓడి,సివిల్,సిహెచ్ఎస్,ఎలక్ట్రికల్ మరియు మానవవనరులశాఖ అధికారులు, సిబ్బందిని సిజియం అభినందించారు. ఈకార్యక్రమంలో అధికారులు గోవిందరాజన్,ఆర్కె రథ్,ఎస్కె సిన్హాతదితరులతో పాటు డిపాటి సభ్యులు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాంకీ ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగాల కోసం యువతకు ఉచిత శిక్షణ

పరవాడ, డిసెంబర్1, ప్రభాతవార్త

పోలీసు ఉద్యోగాల శిక్షణకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు రాంకీ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా శిక్షణ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని రాంకీ అధికార ప్రతినిధి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 6511 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెల్సిందే.ఈ మేరకు పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతకు రాంకీఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్యామ్ ఇన్స్టిట్యూట్ ద్వారా ఆఫ్లైన్ ఆన్లైన్ ఉచితంగా శిక్షణ నిర్వహణకి ఏర్పాట్లు చేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.పి రామిరెడ్డి తెలిపారు. శ్యామ్ ఇన్స్టిట్యూట్వారి శాంకేతిక సహకారంతో కానిస్టేబుల్ , సబ్ఇన్స్పెక్టర్ ఉద్యోగాల పరీక్షల కోసం సిద్దమవుతున్న యువతకు విజయవాడ, గుంటూరు,నరసరావుపేట,మాచర్ల,బాపట్ల, కర్నూలు,మచిలిపట్నం, పల్లపల్లి,ఒంగోలు,విశాఖపట్నం,తిరుపతి తదితర కేంద్రాల్లో ఈనెల 10వ తేదిన ఉదయం 9.30 గంటలకు ఉచిత శిక్షణకు అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నేటి నుండి ఈనెల 6వ తేది వరకు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వారిని కోరుతున్నామని అన్నారు. అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 300 మంది యువతి, యువకులకు గుంటూరు జిల్లా పెదపరిమిలోని రాంకీ ఫౌండేషన్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇవ్వనున్నామని పవిత్ర, స్వచ్ఛమైనటుంటిల ఉచితంగా అందిస్తామన్నామని తెలిపారు.మరో 500 మందికి ఆన్లైన్లో శిక్షణ నివ్వనున్నామని తెలిపారు మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9390502357లో వివరాలు అడిగి తెల్సుకునవచ్చని అన్నారు.

## పిఎల్జివి వారోత్సవాల వేళ పోలీసు తనిఖీలు

కొయ్యూరు, డిసెంబర్1, ప్రభాతవార్త



ఎఒబిలో పిఎల్జివి వారోత్సవాలు మావోయిస్టులు పిలుపునిచ్చిన నేపద్యంలో పోలీసుశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా ఆశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు గురువారం కొయ్యూరు నుండి బాలారేవుల వరకుగల రోడ్లలో కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో కొయ్యూరుఎస్ఐ రాజారావు ఆధ్వర్యంలో పోలీసుబలగాలు వాహనతనిఖీలుతోపాటు అనుమానిత ప్రాంతాలను తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా సిఐ,ఎస్ఐలు మాట్లాడుతూ-సంఘవిద్రోహశక్తులకు సహకరిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు

7వపేజీ తరువాయి

భావిస్తారని అనుకుని నిత్యం అబద్దాలను ప్రచారం చేస్తారని ఎద్దేవా చేశారు. కుల పిచ్చి ఉన్న చంద్రబాబు చేసేవన్నీ దొంగ పనులన్నారు. చంద్రబాబు కేవలం తన కులం, తన కుటుంబం, తన మనుషుల కోసమే పనిచేశారని ఆరోపించారు. జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా ఒకవైపు ప్రజల సంక్షేమం, మరోవైపు రాష్ట్రాభివృద్ధి, ఇంకోవైపు సామాజిక న్యాయాన్ని పాటిస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకువెళుతుంటే సైకోల్లా బాబు కొడుకులు నోటికొచ్చినట్టు మాట్లాడాతున్నారన్నారు. లోకేష్కు రాజకీయ అవగాహన లేదన్నారు. ఏ విషయంమీదైనా కనీస అవగాహన లేని వ్యక్తి లోకేష్, చెడ్డ అలవాట్లన్నీ లోకేష్ సొంతమన్నారు. అటువంటి లోకేష్ పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టినా ప్రజలు నమ్మరన్నారు. లోకేష్ వంటి అసమర్థుడ్ని ప్రజలు నాయకుడిగా అంగీకరించరని, అధికారం వస్తుందని ఇద్దరూ కలలు కంటున్నారని వారి కలలు కల్లలే అన్నారు. నూటికి నూరుశాతం వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిచితీరుతాడని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతు పక్కాగా అమలవుతున్నాయన్నారు. చంద్రబాబును ఎందుకు పంపుతారు. ఏమీ చేయలేని అసమర్ధులు చంద్రబాబు, లోకేష్లు అటువంటి వారి జోలికి ఎవరు ఎందుకు వెళ్ళతారని ప్రశ్నించారు. తెలుగు డ్రామాల పార్టీకి ఆధినాయకుడు అయిన చంద్రబాబు, అభద్రతాభావంలోఉన్నట్టు స్పష్టమవుతోందని, సానుభూతి కోసం కొత్త డ్రామాలకు తెర లేపుతున్నారని విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు.

## ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకరించండి

7వపేజీ తరువాయి

ఇండియా సంస్థ మార్గదర్శకంగా నిలుస్తుంది. ఏపి పరిశ్రమలు ఏపి రాష్ట్రాల్లో నెలకొల్పడానికి అనువైన పరిస్థితులు ఉంటాయన్న సమాచారాన్ని ఈ ఇన్వెస్ట్ ఇండియా సంస్థ తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో మంత్రి అమర్నాథ్ దీపక్ బగ్లా తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాలకు చెందిన పరిశ్రమలు నెలకొల్పడానికి అనువైన పరిస్థితుల ఉన్నాయని అమర్నాథ్ ఆయనకు తెలియజేశారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే యాజమాన్యాలను తొలుత ఆంధ్రప్రదేశ్కు పంపించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్లో సరళమైన పారిశ్రామిక విధానం అమల్లో ఉందని మౌలిక సదుపాయాలతో కూడి భూమి అందుబాటులో ఉందని, దీంతోపాటు నైపుణ్యం కలిగిన సిబ్బంది కూడా ఏపీలో పుష్కలంగా ఉన్నారని మంత్రి అమర్నాథ్, దీపక్ బగ్లాకు చెప్పారు. మంత్రి అభ్యర్ధనపై దీపక్ సానుకూలంగా స ్పందించారు. ఇదిలా ఉండగా వచ్చే ఏడాది మార్చి నెలలో విశాఖలో నిర్వమించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్-2023 నిర్వహణపై కూడా మంత్రి అమర్నాథ్, దీపక్ బగ్లాతో చర్చించారు. ఈ సదస్సు కు ఏప దేశాల నుంచి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించాలన్నటువంటి అంశాలపై చర్చించారు. మంత్రి అమర్నాథ్ వెంట ప్రభుత్వ విఫ్ ధర్మశ్రీ, పరిశ్రమల శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ సృజన పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

7వపేజీ తరువాయి

ఆహ్వానితులు ప్రకాష్, ఏఈఓ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. రెండో గురువారం కావడంతో భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. కొత్తరోడ్వరకూ క్యూలైన్లలో భక్తులు బారులుతీరారు. అమ్మవారి దర్శనానికి అర్ధరాత్రి నుంచే క్యూలైన్లో వేచివున్న భక్తులు. వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించారు. రెండో గురువారం సందర్భంగా శ్రీ అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని విశేష పూజలు నిర్వహించారు. మహిళలు వృద్ధులు, గర్భిణులు, పిల్లలకు ప్రత్యేక వసతులు కల్పించడంతో పాటు క్యూల్లో ఉన్న పిల్లలు, గర్భిణులు ప్రత్యేక వసతులు కల్పించడంతో పాటు క్యూల్లో ఉన్న వారికి బిస్కెట్లు, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా వృద్ధులకు, గర్భిణులకు టౌన్ కొత్తరోడ్డు నుంచి ఉచిత ఆటోల్లో దేవస్థానంకు చేర్చి అమ్మవారి దర్శనాలు కల్పించారు. రెండో గురువారం సందర్భంగా ప్రత్యేక బస్సులను నగరంలోని పలు ప్రాంతాల నుంచి అమ్మవారి దేవస్థానం వరకు ఉచితంగా నడిపారు. భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ఈవో తెలిపారు. శ్రీ అమ్మవారిని దర్శించుకున్న వారిలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్, వీఎంఆర్డిఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, ఎమ్మెల్సీ వంశీకృష్ణ దంపతులు తదితర ప్రముఖులు ఉన్నారు. కాగా, భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు చర్యలు చేపట్టింది.

### ఒడిశా రోడ్డు ప్రమాదంలో విశాఖ వాసుల మృతి

7వపేజీ తరువాయి

రాఖీ (45), ఫొటోగ్రాఫర్ కబీర్తో పాటు మరో వ్యక్తి చనిపోయినట్టు ప్రాథమిక సమాచారం. ఈ నలుగురు భువనేశ్వర్లోని ఓ వివాహానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్టుగా తెలుస్తోంది. సంఘటన గురించి తెలిసిన వెంటనే మృతుల బంధువులు స్నేహితులు హుటాహుటిన ఖుర్దాకు బయలుదేరి వెళ్లారు.

## జగనన్న ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తా

7వపేజీ తరువాయి

పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో పార్టీ అభ్యర్థుల గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేసి రుణం తీర్చుకుంటానన్నారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి చేపడుతున్న పలు పథకాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. వైయస్సార్సీపీ పార్టీకి బ్యాక్బోన్ మైనార్టీలేనన్నారు. మైనార్టీల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైయస్సార్సీపీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫరూఖి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్, రాష్ట్ర హజ్ కమిటి సభ్యులు కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ బర్కత్ ఆలీ, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ షరీఫ్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యులు అప్రోజ్, రాష్ట్ర నూర్ బాషా డైరెక్టర్ మున్ని సీనియర్ నాయకులు గౌస్, రెహమతుల్లాహె బైగ్, కెవి బాబా, మహమ్మద్ జుబైర్, హబీబ్, బాబ్జి, మగబుల్, దుబాయ్ బాషా, ఫర్వీన్ మరియు అధిక సంఖ్యలో మైనార్టీ సోదరులు, మతపెద్దలు పాల్గొన్నారు.

## క్రికెట్ లీగ్ పోటీలను ప్రారంభించిన మేయర్

7వపేజీ తరువాయి

ఇస్తున్నారని మన విశాఖ నగరం నుంచి అనేక మంది క్రీడాకారులు దేశ విదేశాలలో క్రీడలలో పాల్గొని మన నగరానికి మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ లీక్ మ్యాచ్ నిర్వాహకులు, టిడిఆర్ రెడ్డి, పైడా కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో పోలీస్ నిఘా

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ నగరంలో నేరాలను నియంత్రించేందుకు నగరమంతా పోలీసులు విస్తృత తనికీలు నిర్వహిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టి ప్రజాశాంతికి భంగం కలుగజేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఈనెల 30వ తేదీన ఇసుక, మద్యం, ఎన్డిపిఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైమ్ బీట్స్, మొబైల్స్తో గస్తీ నిర్వహించి 288 వెహికల్స్ను తనిఖీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో 10 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సబ్ అధికారులు దాడులు నిర్వహించి 3 కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేసి 6.84 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 64 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 30 మందిపై కేసులు నమోదు చేశారు. ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన 1598 మందిపై కేసులు నమోదు చేశారు. ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి 464 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు, విజిబుల్ పోలీసింగ్, దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్, ఒటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## గంజాయి రవాణాపై ఎస్ఈబి ఉక్కుపాదం

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖనగరంలో గంజాయి రవాణా, అక్రమ మద్యంపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు ఉక్కుపాదం మోపారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు సబ్ అధికారులు వరుసగా దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. తాజాగా నగరంలోని గాజువాక సబ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి నేరాలపై దాడులు నిర్వహించారు. అందులో భాగంగా 42 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. వారి నుంచి ఆరు సెల్ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. సబ్ జాయింట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో ఏఈఎస్ శ్రీనాథుడు, గాజువాక సిఐ మన్మధరావు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సర్కిల్ టు సబ్ స్టేషన్ పరిధిలోని లాడ్జీల్లో ఎన్డీపిఎస్, గంజాయి, మత్తు పదార్థాల వినియోగం, అమ్మకాలపై విస్తృత దాడులు నిర్వహించారు. భీమిలి సబ్ స్టేషన్ పరిధిలోని అనుమానిత ప్రదేశాల్లో గంజాయి అక్రమ రవాణా, అక్రమ మద్యం అమ్మకాలపై తనిఖీలు నిర్వహించి ఆరు బాటిళ్లతో కేసు నమోదు చేశారు.

## నేడు పాడేరు శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం వద్ద భారీ అన్నసమరాధన

పాడేరు,డిసెంబర్ 1,ప్రభాతవార్త

ఈనెల 2వ తేదీ శుక్రవారం పాడేరు శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం 27వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్నసమరాధన నిర్వహించనున్నామని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం ధర్తకర్త కొట్టగుల్లి సుబ్బారావు పేర్కొన్నారు. ఈ అన్నసమరాధన కార్యక్రమానికి అయ్యప్పస్వామి భక్తులు, స్థానికులు,గ్రామ పెద్దలు,వర్తక సంఘం పెద్దలు,ఉద్యోగులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు ,అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కొట్టగుల్లి సుబ్బారావు కోరారు.

## 3న గాజువాక పర్యటించనున్న బాలల కమిషన్ సభ్యులు సీతారాం

గాజువాక, డిసెంబర్1, ప్రభాతవార్త

ఈనెల 3 శనివారం నాడు గాజువాక, పెదగంట్యాడ మండలాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం పర్యటించనున్నట్లు మంగళగిరి కమిషన్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ పర్యటనలో ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలు, ఇంటర్మీడియట్ కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర బాలలకు, విద్యార్థులకు సంభందించిన వివిద అంశాల పై సమయానుకూలంగా వివిద శాఖల అధికారులతో భేటీ కానున్నట్టు తెలిపింది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతీ రెండవ శనివారం సెలవులు, పండుగ సెలవుల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణ, పాఠశాలలు, కళాశాలల ప్రాంగణ నోటీసు బోర్డుల్లో ఫీజుల వివరాలు ఎంత వరుకు ప్రదర్శిస్తున్నారో లేదో విద్యార్దులతో భేటీ కానున్నారు. విద్యార్దుల హక్కులతో ముడిపడి ఉన్న వివిద సదుపాయాలు అమలు తీరు తెన్నులను గమనించనున్నారు కమిషన్ సభ్యులు. పరిశీలన అనంతరం అసంతృప్తి చెందితే ఆయా పాఠశాలలు, కళాశాలల గుర్తింపులు రద్దు చేయడానికి ఆయా యాజమాన్యాలపై, అధికారుల పై శాఖా పరమైన చర్యలకు సిఫారుసు చేయనున్నట్టు తెలిపారు.

## మీకు అండగా మేముంటాం - ఉద్యమాన్ని కొనసాగించండి

### మత్స్యకారులకు రాజకీయ పక్షాలు భరోసా

నక్కపల్లి,డిసెంబర్1,ప్రభాతవార్త:



ఈప్రాంతంలో మత్స్యకారులకు న్యాయం జరిగేంత వరకు మీ వెంట మేముంటామని న్యాయం జరిగేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిద్దామని రాజకీయ పక్షాల నాయకులు మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. ఔషద పరిశ్రమ వ్యర్థ జలాలను విడిచిపెట్టేందుకు నూతనంగా నెలకొలే ్ప మూడు అంగుళాల పైపులైన్లు సముద్రంలోకి వేయడం కుదరదని సంవత్సరం నుంచి చేస్తున్న శాంతియుత ధర్నా నేటికి సంవత్సరం కావడంతో ఆంధ్రా మత్స్యకార జేఏసి, మత్స్యకార సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు రాజకీయ పక్షాలు సంఘీభావం తెలిపాయి. మీకోసం ఎటువంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని హామీ ఇచ్చారు. సభకు హాజరైన టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి ఎమ్మెల్యే, రాష్ట్ర బీజేపీ నాయకులు, గ్రంధాలయ సంస్థ మాజీ




చైర్మన్ తోట నగేష్, జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అజయ్ శర్మ, జెడ్పిటిసి గోసల కాసులమ్మ, జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. అప్పలరాజు, ఆంధ్రా మత్స్యకార రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరయ్యతో పాటు మండల టీడీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ లతో పాటు పలువురు మత్స్యకార నాయకులు శాంతియుత ధర్నా శిభిరానికి చేరుకొని, ఎండకు, వాన జడియకుండా న్యాయం కోసం సంవత్సర కాలంపాటు శాంతియుతంగా ఆందోళన చేసిన మత్స్యకారులను అభినందించారు. చేయి చేయి కలిపి విజయం సాధించేంత వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చేంత వరకు మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వంగలపూడి అనిత మాట్లాడుతూ, సంవత్సరకాలం పాటు ఒకే సమస్యపైన పోరాటం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అనిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పైపులైన్లు విషయమై ఇప్పటికై అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించకపోవడం దారుణమని అన్నారు. యాజమాన్యం ఎవరి ధైర్యం చూసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని, నిబంధనలు పాటించని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వరు, వారి వల్ల రాజయ్యపేటతో పాటుచుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, ఈ వ్యర్థ జలాల వల్ల మత్స్య సంపద దెబ్బతింటుందని అన్నారు. ప్రభుత్వం దిగివచ్చి ఈప్రాంతానికి, మత్స్యకారులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు మీ వెంట ఉంటామని అన్నారు. తోట నగేష్ మాట్లాడుతూ, యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. అధికారులు యాజమాన్యానికి అనుకూలంగా మారారని, అందుకే ఈ సమస్య నేటికీ పరిష్కారం కాలేదని అన్నారు. అవసరమైతే మత్స్యకారుల



సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెలతామని, మత్స్యకారులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని అన్నారు. ప్రధానంగా మత్స్యకార గ్రామాల్లో ఉన్న ప్రతీ ఒక్క మత్స్యకారుడికి ఆరోగ్య భద్రత కల్పించాలని వారు చేసిన సిఎస్ఆర్ కార్యకలాపాలు శ్వేతపత్రం విడుదల చేయాలని, పైపులైన్ల నిర్మాణం పూర్తిగా విరమించుకోవాలని అన్నారు. అజయ్ శర్మ మాట్లాడుతూ, మత్స్యకారుల ఉపాధి దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, న్యాయం జరిగేంత వరకు ఎన్ని సంవత్సరాలైనా పోరాడుదామని అన్నారు. జనసేన రాష్ట్ర కార్యదరి ్శ శివదత్తు మాట్లాడుతూ, సంవత్సరాల కాలం నుంచి పైపులైన్ల విషయమై పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ ప్రాంతపు మత్స్యకారులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇప్పటికే సంవత్సరం నుంచి మత్స్యకారులు చేసిన ప్రతీ పోరాటానికి గెడ్డం బుజ్జి, తను కలుస్తూ వచ్చామని ఈ పోరాటం ఏస్థాయికి వెళ్ళినా వారికి అండగా ఉంటామని అన్నారు. యాజమాన్యం స్పందించకపోవడం దారుణమని, ఇదే తీరు కొనసాగితే భవిష్యత్లో పెద్దఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. వీరితో పాటు సంఘీభావంగా పలువురు నాయకులు మాట్లాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర ్గ సభ్యులు ఎం. అప్పలరాజు, కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి గోవిందు, మత్స్యకారనాయకులు గరికిన సింహాద్రి, పిక్కి తాతీలు, కామేశ్వర్రావు, చోడిపల్లి అప్పన ్న, పిక్కి గంగరాజు, వాసుపల్లి నూకరాజు, పిక్కి కోదండరావు, గంటిపల్లి చినకాసులు, గోసల చినతాతారావులతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

### పాదయాత్ర చేపడతాం : జనసేన

పైపులైన్ల విషయమై ప్రభుత్వం స ్పందించి న్యాయం చేయకపోతే పెద్దఎత్తున జనసేన పార్టీఆధ్వర్యంలో నక్కపల్లి నుంచి అనకాపల్లి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపడతామని జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు హెచ్చరించారు. మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ధర్నాకు మద్దతు తెలుపుతూ, శాంతియుత ధర్నా సంవత్సరం అయిన సందర ్భంగా వారిని అభినందించడానికి జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కోన తాతారావు, ఆడబాల లక్ష్మి, ముమ్మిని నాగమణి, కృష్ణ, శ్రీనుబాబు, ఉషాకిరణ్, పంచకర్ల సందీప్, అంగ ప్రశాంతి తదితరులు శిభిరానికి చేరుకొని భరోసా ఇచ్చారు. శివదత్తు మాట్లాడుతూ, గెడ్డబుజ్జి, తను అండగా 365 రోజులుగా వారితోపాటు ప్రత్యేకంగా, పరోక్షంగా వెంటే నడిచామని అన్నారు. విజయం సాధించేంత వరకు ఎటువంటి పోరాటానికైనా జనసేన వెనుకడుగు వేయదని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టిలో ఉందని, దీనిపై పోరాటానికి పిలుపు రానుందని అన్నారు. కురందాసు అప్పలరాజు, మైలపల్లి నూక రాజు, పిక్కి స్వామి, బంగారి, అల్లాడ రమణ, సతీష్,గంటా నర్సింగరావు, గిరీష్, ఆనంద్, గణేష్లు ఉన్నారు.

## బిబిఎన్ఎల్సేవలు మెరుగుపర్చేందుకు తక్షణ చర్యలు

కొయ్యూరు, డిసెంబర్1, ప్రభాతవార్త



గ్రామాలతోసైతం మండలపరిధిలోని అన్నిపంచాయితీల్లో ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కమ్యూనికేషన్ బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలు ఆధునీకరణచేస్తున్నట్టు కేంద్రకమ్యూనికేషన్ అదనపుకమిషనర్ కాంతారావు తెలిపారు. గురువారం మండలంలో ఆయన ఆ శాఖాసిబ్బంది తదితర స్థానిక తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిపి బడుగురమేష్లతో కలిసి మండలంలో పర్యటించారు. ప్రస్తుతం ఉన్న బిఎస్ఎన్సేవల వినియోగం పలుప్రాంతాల్లో ఏర్పాటుచేసే టవర్లపై ఆరా తీసారు. దీనిపై ఎంపిపి రమేష్ మాట్లాడుతూ-బిఎస్ఎన్ఎల్ సేవలు మండలంలో కల్పిస్తున్న ఆశాఖ అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఐదేళ్లగా మండలంలో సేవలు కల్పిస్తున్నప్పటికీ అక్కడ ఏప్రాంతంలో ఒకేసారి ఫోన్ పలికే పరిస్తితి నెట్ వాడకంద్వారా కల్పించవలసిన ప్రభుత్వసేవలు సక్రమంగా రావడంలేదని తెలిపారు. మరిముఖ్యంగా మారుమూల గ్రామాల్లో నెట్ ఉన్నా ఏరోజు అందడం లేదన్నారు. దీనివలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనివలన ప్రభుత్వసంక్షేమపథకాలు నేటికీ పొందలేక ఇబ్బంది పడుతున్నట్టు వివరించారు. నిమ్మలపాలెంలో టవర్ పరిస్తితిలో ఉండటంపై సర్పంచ్ త్రినాధ్పడాల్, ఎంపిపి బడుగురమేష్లు బిఎస్ఎన్ఎల్ సేవలపై అదనపుకమిషనర్కు వివరించారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ-టవర్లకు 4జిస్థాయి పెంచి సేవలు మెరుగుపర్చాలని ఆదేశించారు. మారుమూలగల సర్వీసులు, గవర్ల నిర్మాణపనులను వేగవంతంచేయాలని, ఫిర్యాదురాకుండా నెట్,సెల్ సర్వీసులు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, సర్పంచ్ పీటాసింహాచలం, బిఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు.


## ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

కశింకోట డిసెంబర్ 1,ప్రభాతవార్త

కశింకోట ప్రాదజమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దీనోత్సవము సందర్భంగా గురువారం డాక్టర్ ఎస్.తిరుపతిరావు ఆధ్వర ంలో కశింకోట గ్రామం పురా వీధుల్లో ర్యాలి జరిగింది.ఈ ఎయిడ్స్ వ్యాధీ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ముఖ్యముగా వివాహేతారా సంబంధాలు ఉండరాడని తధ్వరా వ్యాధి తీవ్రతను అరికట్టా వచ్చునని ఆవగాహన కలిపించారు. సత్యానారయణ,మురలీకృష్ణ యరిము సూపర్ వైజర్, పారామెడికల్ సిబ్బంది,ఆశలు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో పేదలకు దుప్పట్ల పంపిణీ


నక్కపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గపు ఎమ్మెల్యే, మాజీ ఎంపీ గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు పాయకరావుపేట నియోజకవర్గంలో గురువారం అభిమానులు, టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నక్కపల్లిలో సామాజిక భవనం వద్ద టీడీపీ నాయకులు మీగడ సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, టీడీపీ నాయకులు అడ్డూరి లోవరాజు, మీసాల బాబులు అల్లాడ తాతారావు, పాము నాగేశ్వరరావు (పచ్చిపులుసు) అల్లాడ రాము, కోసూరి శ్రీను, కె.బుజ్జితో పాటు పెదతీనార్ల ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ర్యాలీ... మానవహారం

నక్కపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఇసిటిసి కౌన్సిలర్స్ ఆర్.రమణమ్మ, బి.శిరీషా, బి.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కేజీబీవీ విద్యార్థినులకు డా.జనార్ధన్ ఎయిడ్స్ ఏ విధంగా వ్యాపిస్తుంది. దాని నిర్మూలనకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలనేది అవగాహన కల్పించారు. ఎయిడ్స్ సోకిన వారిని చిన్న చూపు చూడకూడదని, వారి పట్ల ప్రేమ ఉండాలన్నారు. కేజీబీవీలో మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ త్రివేణి, గొడిచెర్ల వైద్య సిబ్బంది, ఝాన్సీ, నూకరత్నం, ఆశాకార్యకర్తలు, జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్జీవోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వుడా చిల్డ్రన్ పార్క్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**విశాఖపట్నం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం 2 డిసెంబర్‌న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ ఏఎస్ఆర్ నగర్ ఫీడర్, 11కెవి వుడా చిల్డ్రన్ పార్క్ ఫీడర్, 11కేవీ బిఎస్ లేఔట్ ఫీడర్ విద్యుత్ మరమ్మతులు, చెట్టు కొమ్మలు ట్రిమ్మింగ్ చేయు నిమిత్తం, ఈ క్రింద పేర్కొన్న ప్రాంతాలలో ఉదయం 9.30గం.ల నుండి మధ్యాహ్నం 2-30గం. వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని షిరిడీ సాయి టెంపుల్ ఏరియా, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ఏరియా, అల్లూరి సీతారామరాజు స్టాట్యూ ఏరియా, ఏఎస్ఆర్ నగర్, వుడా చిల్డ్రన్ పార్క్, రాకెట్ పార్క్ ఏరియా, క్షత్రియ కళ్యాణ మండపం ఏరియా, బిఎస్ లేఔట్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జోన్-1 ఈఈ జి.సత్యనారాయణ తెలిపారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినం

**పి.ఎం.పాలెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
డా.ఎన్.ఉమాసుందరి ప్రాంతీయ వైద్య సంచాలకులు, విశాఖపట్నం వారి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి కార్యాలయంలో పూర్ణేంద్ర పర్యవేక్షణలో డా.ఎ.మల్లికార్జున జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులతో అల్పాహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను అందరితో సమానంగా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఐవి వ్యాధిగ్రస్తులైన పిల్లలతో కలెక్టర్ అల్పాహారం గావించారు. జిల్లా ప్రోగ్రాం అధికారులు డా.ఎస్. జీవనరాణి, డా.ఎన్.రామారెడ్డి, బి.నాగేశ్వరరావు, డా.బి. ఉమాపతి, డా.సమత, జిల్లా కోఆర్డినేటర్ బి.సుమతి, ఏఓ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన



**హుకుంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
విద్యార్థి దశ నుండే ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఏ సింహాచలం నాయుడు అన్నారు. గురువారం స్థానిక కళాశాల నుండి నాలుగు రోడ్ల ప్రధాన కూడలి వరకు నిర్వహించిన ర్యాలీ కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించ డం వలన తమ తల్లిదండ్రులతోపాటు గ్రామాలలో కూడా ప్రచారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో సిబ్బంది రమేష్ నాయుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ డే



**పాడేరు, డిసెంబర్1,ప్రభాతవార్త**
గురువారం ఎయిడ్స్ డేను పురస్కరించుకొని, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 జంతు శాస్త్ర విభాగం వారు కళాశాల ప్రిన్సిపల్ వి.చిట్టబ్బాయి ఆధ్వర్యంలో ఎయిడ్స్ గురించి, తీసుకో వలసిన జాగ్రతలు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల చొరవ గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, మురళీధర్, రమేష్, జువాలాజి విభాగం, ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నివారణ దినం



**పాడేరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నర్సింగ్ స్టూడెంట్స్, వైస్ ఫౌండే షన్, రెడ్ క్రాస్, స్వచ్ఛంద సంస్థలు, డిగ్రీ కాలేజీ పిల్ల లతో పాత బస్టాండ్ నుంచి ఐటిడిఎ మీటింగ్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా.విశ్వేశ్వర నాయుడు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కృష్ణారావు, జిల్లా ఇమ్మ్యునైజేషన్ ఆఫీసర్ డా.ప్రభావతి, మోనిటరింగ్ ఎవల్యూషన్ ఆఫీసర్ కృష్ణ, పీఓడిటిటి డా.భారతి కుమారిదేవి, అరకు, పాడేరు, ఐసిటిసి కేంద్రాల నుంచి కౌన్సిలర్స్, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

**భీమునిపట్నం, డిసెంబర్ 01, ప్రభాతవార్త**



అనిల్ నీరుకొండ డెంటల్ కాలేజ్ నుంచి ఓరల్ మెడిసిన్, రేడియాలజీ, ఓరల్ పాథాలజీ, మైక్రో బయాలజీ విభాగాలు నుంచి విద్యార్థి-విద్యార్థినులు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా 2022 సంవత్సరం యొక్క థీమ్ ఈక్వలైజ్ - సమానం అనే నినాదంతో హెచ్ఐవి వల్ల వచ్చే ఎయిడ్స్‌పై ప్రజలలో అవగాహన కల్పించడానికి గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీ కృష్ణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్, ఓరల్ మెడిసిన్, రేడి యాలజీ విభాగ అధిపతి డాక్టర్ బదరి రామకృష్ణ, ఓరల్ పాథాలజీ, మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ వేణు నాయుడుతో పాటు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాములకు సన్మానం



**భీమునిపట్నం, డిసెంబర్ 01, ప్రభాతవార్త**
తగరపువలస నుంచి శబరిమలై సైకిల్ యాత్రకు వెళ్ళిన స్వాములు క్షేమంగా వెళ్లి క్షేమంగా ఇంటికి వచ్చిన స్వాములకు ఆధ్యాత్మిక మార్గంలో నిత్యం ఉన్న మణికంఠ స్వీట్ అధినేత ఆదిమూలం నాగరాజు బ్రదర్స్ సైకిల్ యాత్రకు వెళ్లి వచ్చిన గుడ్ల నరసింహారెడ్డి, డి.సూరిబాబు, దుర్రి గురువులు రెడ్డి, కాకి సూరిబాబు, వి.రమణారెడ్డి, దుర్రి అప్పలరమణని ఘనంగా పూలమాలలు వేసి శాలువా వేసి అయ్యప్ప స్వామి ఫోటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక మార్గంలో తన బాటలో నడుస్తున్న మాల్యాద్రి, కొండబాబు, వెంపాడ శ్రీనివాసరెడ్డి, అప్పలరాజు పాల్గొన్నారు.

## ఆంధ్రా యూనివర్సిటీ సెమిస్టరు పరీక్ష ఫలితాలలో గాయత్రికి 10 పాయింట్లు

**భీమునిపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త**



30 నవంబర్‌న ఆంధ్రా యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సంవత్సరం రెండవ సెమిస్టరు పరీక్ష ఫలితాలలో బి.గాయత్రికి 10 పాయింట్లుకు గాను 9.37 మార్కులు మరగడ లోహితకు 9.33, కుసుమకు 9.22, హరిత, వెంకటలక్ష్మికు మార్కులతో ప్రతిభ కనబరచగా బి.కామ్‌లో ప్రవీణ్ కుమార్‌కు 8.50 మార్కులతో ప్రతిభ కనబరిచారు. వీరే కాకుండా 9పాయింట్లుకు పైగా 6 మందికి 8 పాయింట్లుకు పైగా 27మంది సాధించి ఆంధ్రాయూనివర్సిటీలో 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. పై విద్యార్థులను శ్రీ కృష్ణా డిగ్రీ కళాశాల ఛైర్మన్ బి.నరసింగరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కె.చిట్టిరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, రొట్టెలు పాలు పంపిణీ

**ఆనందపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



తెలుగుదేశం శాసనసభ్యులు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకి వేములవలస ఉప సర్పంచ్ టిడిపి యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆనందపురం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భిణీ స్త్రీలకు, వేద గ్రాస్తులకు, హాస్పిటల్ సిబ్బందికు, పాలు, పళ్ళు, రొట్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ రావు మాట్లాడుతూ గంట శ్రీనివాసరావు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఇలాంటి పుట్టిన రోజులు మరి ఎన్నో సంతోషంగా జరుపుకోవాలన్నారు. పార్టీ ఏదైనా, నియోజకవర్గం ఎక్కడైనా ఆయన ఎంటర్ అయితే గెలిచి తీరుతారన్నారు. విశాఖపట్టణం జిల్లాలో ఎక్కడి నుంచి పోటి చేసినా గంటా గెలుపు గ్యారెంటీఅని గత ఎన్నికల్లో కూడా భీమిలి నుంచి విశాఖ నార్త్‌కు వచ్చి గెలిచారాయన అని ఐతే టీడీపీ ఓటమి పాలవడంతో అధికారం లేకుండానే ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారన్నారు. అటువంటి గొప్ప నాయకులు మా వంటి యువకులకు మార్గ దర్శకులని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్‌రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముడసల శ్రీను, బాలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు న్యాయం చేయాలి



**భీమునిపట్నం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
బుధవారం ఇంటక్ నాయకులు చిట్టివలస జ్యూట్ మిల్ ఇంటక్ అధ్యక్షులు కాకర్లపూడి వరహాల రాజు ఆధ్వర్యంలో జిల్లా ఇంటక్ అధ్యక్షులు మంత్రి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి బి.నాగభూషణం, చిట్టివలస జ్యూట్ మిల్ యజమాని ప్రతినిధి రాంకుమార్ ఆర్పీఎఫ్ కమిషనర్ విజయ ప్రసాద్‌కి మారు పేర్లని కార్మికులకు ఇంతకముందు ఢిల్లీలో సెంట్రల్ కమిషనర్ సూచన మేరకు న్యాయం చేయాలని కోరుతూ ఇంటక్ అధ్యక్షుడు కాకర్లపూడి వరహాల రాజు ఆధ్వర్యంలో చెప్పడం జరిగింది. అలాగే హైకోర్టు లాయర్‌ని సంప్రదించి అవసరమైతే ఖర్చులన్ని ఇంటక్ తరపున వరహాల రాజు పెట్టుకుంటామని తెలియచేశారు. కార్మికులు ఏ ఒక్క రూపాయి పెట్టుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు ఐక్యకార్యాచరణ కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం.. కరపత్రాలతో ప్రచారం

**ఆనందపురం డిసెంబర్ 1, ప్రభాతవార్త**



వేములవలస కూడలిల్లో గురువారం ఆర్ ఎంపి, ఉత్తరాంధ్ర జోనల్ ఆఫీస్ నందు, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రజా అవగాహన, చేతి కరపత్రాల కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ట్రాఫిక్ ఎస్.ఐ. రఘురాం పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యువతి, యువకులు జాగ్రత్తలు వహిస్తే ఎయిడ్స్ మహమ్మారి నుండి బయట పడ వచ్చును అన్నారు. ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మం వాహనాదారులకు, పాదచర్లకు ముద్రించిన చేతి కరపత్రాలను అందజేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగం జోషి, జిల్లా కార్యదర్శి కడగల్ల నారాయణరావు, కోర్ కమిటీ సభ్యులు పచ్చిపులుసు కనకారావు, రామకోటేశ్వరరావు జిల్లా సహాయ కార్యదర్శి జి.బి రాజు, మండల కార్యదర్శి పి.సుధాకర్ రెడ్డి, మహిళా నాయకురాలు వరలక్ష్మి, గౌరవ సలహా దారులు అల్లాడ త్రినాధరావు, పోలీస్ డిపార్ట్మెంట్, హేమంత్, ఆది, సభ్యులు పల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ



**చింతపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త**
పరాయి వారితో శృంగారం వద్దు, దీని వలన ఎయిడ్స్ వ్యాధికి గురి అయ్యే ప్రమాదం ఉందని శృంగారం ద్వారా మాత్రమే ఎయిడ్స్ సంక్రమించే వ్యాధని సురక్షితమైన సూదులు, సిరంజిల మార్పిడి, ఒకరికి ఉపయోగించిన బ్లేడు మరొకరికి ఉపయోగించటం, రక్త మార్పిడి, ఎయిడ్స్ సోకిన తల్లి నుంచి బిడ్డకుపాలు పెట్టడం వలన ఎయిడ్స్ సోకే లక్షణాలను గుర్తుపెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చింతపల్లి ఏరియా సూపరింటెండెంట్ ఆదిత్య కీర్తి అన్నారు. గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వైద్యాధికారులు సుధా శారద, ఇందిరా ప్రియాంక, రమేష్, నరేష్‌లతో కలిసి స్థానిక ఏరియా ఆసుపత్రి ఆవరణ నుంచి హనుమాన్ జంక్షన్ కూడలి వరకు పరాయి వారితో శృంగారం వద్దు, ఎయిడ్స్ వ్యాధిని దరిచేర నీయవద్దు, ఎయిడ్స్ అంటువ్యాధి కాదు... అంటించుకునే వ్యాధని ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు నివారణ ఒకటే మార్గం. ప్రాణాలను కాపాడుకోండి అంటూ ఫ్ల కార్డులు చేతబూని భారీ ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం పాత బస్టాండ్ కూడలి వద్ద మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ యువతి, యువకులు తప్పనిసరిగా రక్షణ కవచం ఉపయోగించాలని గర్భిణులు తప్పకుండా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని వారి తెలిపారు. ఐసిటిసి కౌన్సిలర్ చక్ర కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ నెల్లి గోవింద్, అనిల్, గ్రామ సచివాలయం ఏఎన్ఎంలు లోసారి లక్ష్మమ్మ, దిబ్బా వెంకటరమణమ్మ, కోపూరు విజయ లక్ష్మి, ఎంఎల్ హెచ్‌పిలు దీప్తి, శ్రీవాణి, హెల్త్ అసిస్టెంట్‌లు కెవిఎన్ఎస్ మూర్తి, కె మదర్ తెరిసా నెహ్రూ, ఇరట చిట్టిబాబు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఎల్‌జి మావోయిస్టుల వారోత్సవాలు

**చింతపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త**



పిఎల్‌జి మావోయిస్టుల వారోత్సవాలు సందర్భంగా అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని ప్రాంతాలను సిఆర్పిఎఫ్ బలగాలతో క్షుణంగా తనిఖీ చేస్తున్నారు. తనిఖీల్లో భాగంగా ప్రతి వ్యక్తిని సోదా చేస్తున్నారు. అంతేకాకుండా ప్రత్యేకమైన పోలీసు బలగాలతో మారుమూల ప్రాంతాల సైతం తనిఖీలు చేపట్టారు. వాహనాల రికార్డులను పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరం ఎస్ఐ సాయికుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యుల ఆర్థిక సహాయం



**మాడుగుల, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
చీడికాడ గ్రామంలో ఉన్నటువంటి కొనగల సత్యనారాయణ, చిన్న టిఫిన్ కొట్టు పెట్టుకొని చిరు వ్యాపారం చేస్తున్నారని వారికి గత ఐదు సంవత్సరాల నుండి ఊపిరితిత్తులు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని, మాడుగుల మండల సమరసతా సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచార తవ్వ సన్యాసిశెట్టి, భారత నిర్మాణ సేవా ట్రస్ట్ మాడుగుల వారికి కొనగల సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితి కోసం, వారి కుటుంబ పరిస్థితి కోసం తెలియజేశారు. వీరు ప్రతి నెల ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్ కొరకు రూ.4000 అద్దె చెల్లిస్తున్నారని మందులు కూడా కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారని తెలియజేశారు. భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి వారికి అవసరమైన ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్‌ను అనకాపల్లి ఎటిఎఫ్‌టీం వారి సహకారంతో పేషెంట్‌కి అవసరమైన ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్‌ని అందజేశారు. సమరసత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ తవ్వ సన్యాసి శెట్టి, ట్రస్ట్ సభ్యులు సిహెచ్ మధు, జాగాని ఈశ్వరరావు, కొప్పాక రామ్‌కి, వేమవరపు అశోక్, చేబ్రోలు జగన్, గౌరీపట్టపు మహేష్ కుమార్ వీరు ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్ను అందించారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులు అనకాపల్లికి చెందిన ఏటిఎఫ్ టీంకు, మాడుగుల భారత నిర్మాణ సేవా ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## దివ్యాంగులకు క్రీడల పోటీలు



**మాడుగుల డిసెంబరు 1 ప్రభాతవార్త**
అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం (డిసెంబర్ 3) పురస్కరించుకొని మాడుగుల మండలం వీరనారాయణ పాఠశాలలో గురువారం దివ్యాంగులకు క్రీడా పోటీలు పోటీలు నిర్వహించారు. దివ్యంగుల దినోత్సవంలో భాగంగా అనకాపల్లి జిల్లా వడ్డది మాడుగుల మండలం వీరన్నారాయణం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యంగు పిల్లలకు పరుగుల పందెం, మ్యూజికల్ చైర్, క్యారమ్స్, డ్రాయింగ్, షటిల్, వాలీ బాల్ వంటివి నిర్వహించి వాళ్లలో మానసిక ఉత్తేజన్ని కలిగించారు. ప్రత్యేక ఉపాధ్యాయులు నలమహారాజు, సత్యారావు, ఆచారి పోటీలలో గెలిపొందిన దివ్యంగు పిల్లలకు బహుమతులు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు, బోధన ఉపాధ్యాయులు పార్ట్ టైం బోధకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ వార్డెన్ రాధా దంపతుల మృతి బాధాకరం

### ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం



**అరకులోయ డిసెంబర్ ఒకటి ప్రభాతవార్త**
మండలంలోని కొత్త బల్లుగూడ జిటి డబ్ల్యూ ఏ పాఠశాల డిప్యూటీ వార్డెన్ జి రాధా దంపతుల మృతి చాలా బాధాకరమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సివేరి అబ్రహం అన్నారు. బుధవారం భల్లు గూడ పాఠశాల డిప్యూటీ వార్డెన్ రాధా ఆమె భర్త సుమన్ అనుమానాస్పద రీతిలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందారన్న విష యం తెలుసుకున్న ఆయన హుటాహుటిన సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ వాటిని రాధా దంపతుల మృతి చాలా బాధాకరమన్నారు. దంపతులకి ముగ్గురు పిల్లలు ఉన్నారని, వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. అంతకుముందు మృతి చెందిన రాధా దంపతుల బంధువులను సివేరి అబ్రహం పరామర్శించి ఓదార్చారు.

## సబ్బవరం తుని హైవే పనులు ప్రారంభించాలి



**చోడవరం డిసెంబర్ 1 ప్రభాతవార్త**
సబ్బవరం నుంచి వెంకన్నపాలెం చోడ వరం వడ్డాది రావిగమతం కొత్తకోట నర్సీ పట్నం మీదుగా తుని వరకు నిర్వహించి తలపెట్టిన జాతీయ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని, ఆ రహదారికి జాతీయ హోదా ప్రకటించాలని కోరుతూ గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ గురునాథరావు, ప్రభు త్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ న్యూఢిల్లీలోని సంబంధిత అధికారులను కలిసి కోరారు. వారు ఢిల్లీలో నేషనల్ హైవే రోడ్లు ట్రాన్స్‌పోర్ట్ సెంట్రల్ డైరెక్టర్ జనరల్ రవి ప్రసాద్‌ని, సెక్రటరీ రోడ్లు, ట్రాన్స్‌పోర్ట్ చైర్మన్ నేషనల్ హైవే అథారిటీ అలోకు ఉపాధ్యాయుని కలిసి జాతీయ హోదా కల్పించడంతోపాటు జాతీయ రహదారి నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అధికారులకు వివరించి, హైవే పనులు ప్రారంభించాలని హోదా ప్రకటించాలని కోరారు.

## మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా తనిఖీలు

**జి.మాడుగుల, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం పోలీస్ వారు ఆధ్వర్యంలో జి మాడుగుల, మధ్యగరువు వారంతపు సంతులు డ్రోన్స్ ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేసూ, ప్రతి వెహికల్ ప్రతి వ్యక్తులను నిర్ధారణ ఆధారాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపడం జరుగుతున్నదని అంతేకాకుండా టూరిస్టులపై కూడా నిఘా పెట్టడం జరిగింది. ఒకపక్క వారోత్సవాలపై నిఘా పెడుతూ మరో ప్రక్క గిరిజన యువతకి ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించుచూ వాళ్లలో మార్పు తీసుకురావడానికి గిరిజన అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందని జి.మడుగులు సీఐ సత్యనారాయణ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## వనబసింగి పంచాయితీలో గ్రామసభ

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 1ప్రభాతవార్త**



స్థానిక సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ జేజేఎం నిధులతో అన్ని గ్రామాలలో త్రాగు నీరు సౌకర్యం గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా 10 లక్షల రూపాయలతో పంచాయితీ అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాట్లు, డ్రైనేజీ కాలువల శుభ్రత, గ్రామ పరిసర ప్రాంతాల బ్లీచింగ్ తదితర అవసరాలపై నిధులు వాడకం, ఎన్ఆర్ఈజీఎస్ కూలీలకు పని దినాలు పెంచాలని తీర్మానం చేయడం జరిగిందని గ్రామ పంచాయితీ పరిధిలో పలు సమస్యల పై ప్రజలు ధ్వజం ఎత్తారని అన్ని సమస్యలను పరిష్కారం కోసం పోరాడుతానని సర్పంచ్ వాగ్దా నం చేశారన్నారు. ఉపసర్పంచ్ కె కాసులమ్మ, వార్డు మెంబర్లు, పంచాయతీ సెక్రటరీ సింహా చలం, సచివాలయ సిబ్బంది, వీఆర్వీలు, గ్రామ వాలంటరీ పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆదర్శవంతమైన పాలన:ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

**అరకులోయ డిసెంబర్ 1 ప్రభాతవార్త**



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో పారదర్శకతతో ఆదర్శవంతమైన పాలనను అందిస్తోందని స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గురువారం మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ పరిధిలోని ఎండపల్లి వలస గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శాసనసభ్యులు చెట్టి పాల్గుణ నిర్వహించారు. దీనిలో భాగంగా 131 గడపలను సందర్శించిన ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలను వివరించారు. అలాగే ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా సమస్యలు ఇంకేమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆదర్శవంతమైన పాలన కొనసాగుతుంద న్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలతో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడు తున్నట్టు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత, వైసీపీ నాయకులు శెట్టి అప్పాలు, సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ పంచా యితీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపు మన ప్రభుత్వం కార్యక్రమం

**యలమంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



గడపగడపు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) ఆధ్వర్యంలో యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సామలింగపాలెం సచివాలయం పరిధిలో కట్టుపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సం క్షేమ పథకాలు అర్హత కలిగిన వారందరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ తమకు అర్హత ఉన్నప్పటికీ పథకాలు అందకపోయినట్లయితే కౌన్సిలర్‌కు, తనకు తెలి యజేయాలన్నారు. కట్టుపాలెం ఎస్సీ కాలనీ యువకులు అంబేద్కర్ విగ్రహం కావాలని ఎమ్మెల్యే కన్నబాబుని కోరారు, వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ యువకుల కోరికపై తన సొంత నిధులతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వృద్ధులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ చేశారు. ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ను స్కూలు నందు జరుగునున్న గోరుముద్ద పథకం గురించి అడిగి గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే ఆ సమస్యను పరిశీలించే దిశగా చర్యలు తీర్చడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సి పల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, ఎంపీపి బోదెపు గోవింద్, తహశీల్దార్ రాణి అమ్మాజీ, ఎంపిడిఓ ప్రసాద్ రావు, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, పట్టణ వైసిపి అధ్యక్షుడు బి.ఎర్రయ్య దొర, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, కర్రి శివ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాస రావు, కౌన్సిలర్లు, వెలుగు ఏపీఎం, మెప్మా సిబ్బంది, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఎయిడ్స్ డేపై అవగాహన



**యలమంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
యలమంచిలి పట్టణంలో గురజాడ అప్పా రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.జి.విజయ ప్రతాప్, డా.చిట్టిబాబు, ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులచే ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యలమంచిలి ప్రధాన కూడలిలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రధానంగా రక్తమార్పిడి సమయంలోనూ, కొన్ని కొన్ని సందర్భాల్లో జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు నియామక పత్రం

**యలమంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
యలమంచిలి మండల పరిధిలోని లైన్ కొత్తూరు, రేగుపాలెం గ్రామాలకు కొత్తగా నియామకమైన వాలంటీర్లకు నియామక పత్రం ఎంపీపీ గోవింద్ అందజేశారు. ఈ సందర్భంగా గోవింద మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వాలంటీర్ల వ్యవస్థ వల్ల ప్రతి గ్రామంలోనూ ఎటువంటి సమస్యలు వచ్చిన తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఈ వాలంటీర్ వ్యవస్థ వల్ల ఎంతో ఉపయోగం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన వాలెంటీలను అభినందిస్తూ ఇది నిర్వహణలో జాగ్రత్తగా వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ కొత్తూరు గ్రామ సర్పంచ్ కొళ్ళు త్రినాథ్ కొత్తలు సర్పంచ్ మర్రి రాజు, ఎంపీడీవో ఉమా ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య అందించడమే లక్ష్యం

**యలమంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను ఎంపీపీ బోధపు గోవింద్ పరిశీలించారు. ఎంపీపీ బోదుపు గోవింద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మెరుగైన వైద్య అందించడమే ప్రధాన లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం వల్ల ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందుతుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 68 మంది వైద్య సేవలు అందుకున్నట్లు వైద్యులు తెలిపారు. ఎంపీడీవో ప్రసాదరావు, సర్పంచ్ మర్రి రాజు, నాగిరెడ్డి అచ్చియ్య నాయుడు, కరణం రవి పాల్గొన్నారు.

## కనకమహలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**యలమంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
యలమంచిలి పట్టణం ధర్మవరం వీధిలో కొలువైయున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మావారి మార్గశిర మాసోత్సవాలలో భాగంగా రెండో గురువారం అమ్మావారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. అనుకున్న కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరు పొందిన కనకమహలక్ష్మీ అమ్మవారిని చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి దర్శించుకుని, పసుపు, కుంకుమ, చీర, రవికలు సమర్పించారు.

## ప్రతి పౌరుడు విధిగా ఓటు నమోదు చేసుకోవాలి



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
ప్రతి పౌరుడు 18 ఏళ్లు నిండిన వెంటనే విధిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పలాస ఆర్‌డిఓ తమరాల సీతారామ్మూర్తి కోరారు. స్థానిక స్వర్ణ భారతి విద్యాసంస్థల ఆవరణలో డిగ్రీ కళాశాల విద్యార్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. జనవరి 26న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారందరికీ ఓటు హక్కు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.లావణ్య, ఎలక్షన్ డిటీ బలివాడ శ్రీహరి, సర్వేయర్ తవిటినాయుడు, విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, ఎఓ నీలిమ, చిడిపోతు పితాంబర్ పాల్గొన్నారు.

## జిల్లాలో యాదవులకు రెండు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వాలి



**కవిటి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
జిల్లాలో అత్యధిక జనాభా ఉన్న యాదవులకు రెండు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వాలని యాదవ కుల రాజకీయ ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం సోంపేట శైలజా కళ్యాణ మండపంలో 8 నియోజకవర్గాల యాదవ కులస్తులతో జెఎసి ఏర్పాటు చేశారు. ఈ నెల 18న కంచిలిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఐదు ఎంపిపి, జెడ్పీటిసిలు, మున్సిపల్ చైర్‌పర్సన్, రెండు మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, డిసిసిబి చైర్మన్, డిసిఎంఎస్ చైర్మన్ పదవులు యాదవులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్తు రామారావు, నర్తు నరేంద్ర, కాళ్ల ధర్మారావు, సాలిన ఢిల్లీ, ఉలాల బాలయ్య, అందాల శేషగిరి, కడియాల ప్రకాష్, దాసరి రాజు, పత్రి తవిటయ్య, ఉలాల కోదండరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ లేని సమాజం ఆరోగ్యవంతమైన సమాజం



**సంతకవిటి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
మందరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి కృష్ణారావు ఆధ్వర్యంలోగురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో నినాదాలు విద్యార్థులు చేశారు. ఎయిడ్స్ వ్యాధి అంటు వ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని ఎయిడ్స్‌కు మందు లేదు, నివారణ ఒక్కటే మార్గం. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పరీక్ష చేయించుకుని ఆరోగ్యంగా జీవించాలని, ఎయిడ్స్ లేని సమాజం ఆరోగ్యవంతమైన సమాజం అని నినాదాలు చేశారు. ఈసందర్భంగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎయిడ్స్ వ్యాధి ఎలా సంక్రమిస్తుంది, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల చిన్నచూపు చూడకూడదని, అనైతిక శృంగారం వద్దని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడే అప్పలనాయుడు, అదపాక దామోదరరావు, కూన కుమారి, జక్కా ఆనందకుమార్, బొడ్డేపల్లి నాగభూషణరావు, ఎం.శివరామకృష్ణ, వావిలపల్లి నాగయ్య, జిఎంఆర్‌విఎఫ్ సూపర్‌వైజర్ పొట్నూరు గోవిందరావు, వి.చిన్నంనాయుడు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కల దాడికి గురైన చుక్కల దుప్పులు



**పాతపట్నం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
పాతపట్నం రేంజ్ అటవీశాఖ పరిధిలో వన్యప్రాణులకు రక్షణ కరువైంది. ముఖ్యంగా చుక్కల దుప్పులు తరచూ నీటి కోసం జనావాసాల్లోకి వచ్చి మృత్యుఒడికి చేరుకుంటున్నాయి. మరి కొన్ని వేటగాళ్ల బారిన పడుతున్నా యని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా గురువారం ఉదయం మండలంలోని సూర్యనారాయణపురం గ్రామంలో రెండు చుక్కల దుప్పులు కుక్కల దాడికి గురయ్యాయి. స్థానికులు కుక్కల బారి నుంచి రక్షించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. స్పందించిన అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ పి.యశస్వి, ఎఫ్‌బిఓ లక్ష్మీనారాయణలు సంఘటన స్థలానికి చేరుకుని రెండు దుప్పులను స్వాధీనం చేసుకుని గాయపడిన దుప్పులకు చికిత్స అందించారు. అందులో ఒక దుప్పి చికిత్స పొందుతూ మరణించగా కోలుకున్న దుప్పిని అటవీ ప్రాంతంలో విడిచి పెట్టినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. మరణించిన దుప్పిని పోస్టుమార్టం అనంతరం దహనం చేశామన్నారు.

## నివారణే ఎయిడ్స్ వ్యాధికి నిర్మూలన



**సీతంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త**
ఎయిడ్స్ వ్యాధికి నిర్మూలనకు నివారణ ఒక్కటే మార్గమని సీతంపేట మండలం దోనుబాయి హెచ్‌ఎం సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా దోనుబాయి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులచే అవగాహనా ర్యాలీ చేపట్టారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను చులకనగా చూడ రాదని, అటువంటి వారికి మనోధైర్యాన్ని నింపేలా ప్రవర్తించాలన్నారు. ఈ ర్యాలీలో ఎయిడ్స్ వ్యాధి నివారణా మార్గాలను నినదించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంతో పాటు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రోగులను అదరిద్దాం! ఎయిడ్స్ వ్యాధిని తరిమేద్దాం!



**రేగిడి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
రాజాం జిఎంఆర్ఐటి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్‌పై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ సిఎల్‌విఆర్‌ఎస్‌విప్రసాద్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, వ్యాధిని ముందుగానే గుర్తించడం వల్ల తగు జాగ్రత్తలు తీసుకుని జీవితకాలం పెంచుకోవడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ శశికుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుత ఎయిడ్స్ రోగగ్రస్తులు యొక్క వివరాలను వివరిస్తూ ప్రజల్లో ఈ వ్యాధిని గురించి అవగాహన కల్పించాలని అది యువత మరియు ప్రజలందరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎయిడ్స్ రోగులను ఆదరిద్దాం, ఎయిడ్స్ వ్యాధిని తరిమేద్దాం, ఎయిడ్స్ అంటువ్యాధి కాదు, అంటించుకునే వ్యాధి, ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడం మనందరి బాధ్యత తదితర నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.హెచ్.అరుణకుమార్, రెడ్ క్రాస్ సభ్యులు పెంకి చైతన్యకుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను ఓదార్చిన తహశీల్దార్

**హిరమండలం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన హిరమండలం మార్కెట్‌లో బుధవారం రాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆరు దుఖాణాలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ బి.మురళీమోహన్, వైఎస్సార్ సీపీ నాయకులు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎ.వి.సురేష్‌లు అగ్నిప్రమాద బాధితులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చే విధంగా స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతికి తెలియజేయడం జరిగిందని అధైర్యపడవద్దని ఓదార్చారు.

## టైంస్కేల్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు కృషి

### – విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ హామీ



**వీరఘట్టం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయం చేపట్టం ద్వారా మినిమమ్ టైంస్కేల్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు కృషి చేస్తున్నామని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణ హామీ ఇచ్చినట్లు మినిమం టైంస్కేల్ ఎంప్లాయిస్ రాష్ట్ర జెఎసి ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, రాష్ట్ర మున్సిపల్ టైంస్కేల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి బొజ్జ సుబ్బారావులు తెలిపారు. గురువారం రాష్ట్ర క్యాంపు కార్యాలయంలో కలిసినట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో 25 నవంబర్ 1993వ తేదీ ముందు నుంచి టైంస్కేల్, ఎంఎంఆర్ ఫుల్‌టైం, పార్ట్‌టైం కంటింజెంట్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే రాజకీయ నిర్ణయం ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించినట్లు మంత్రి చెప్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నియమించబడిన రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘ సభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనానారాయణ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. తమ సమస్యలను వివరిస్తూ మంత్రికి ఈసందర్భంగా వినతిపత్రాన్ని అందజేశామన్నారు. రాష్ట్రంలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న మినిమమ్ టైంస్కేల్ మరియు ఇతరులు సుమారు పది వేల మంది సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ నిర్ణయం ద్వారా కృషి ప్రారంభించదని మంత్రి చెప్పారని అన్నారు. ప్రభుత్వం నియమించిన మంత్రి వర్గ ఉపసంఘం (జిఓఎం) సమావేశంలో ఈ అంశంపై చర్చించి తగు నిర్ణయం చేపట్టి సర్వీసు క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా కృషిచేస్తున్నట్లు మంత్రి హామీ ఇచ్చారన్నారు. మినిమం టైం స్కేల్ ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు సానుకూలంగా ఉండి హామీ ఇచ్చిన విద్యాశాఖామంత్రి బొత్స సత్యన్నారాయణ జెఎసి ద్వారా వారు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రికి వినతిపత్రం సమర్పించిన వారిలో ఎస్.రఘునాద్, రాష్ట్ర మున్సిపల్ టైంస్కేల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పి.పరశురాం, కె.పున్నారావు, శివ, తదితరులు ఉన్నారు.

## పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పొందవచ్చు



**కోటబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరు పుస్తకపఠనాన్ని అలవర్చుకోవాలని తద్వారా విజ్ఞానాన్ని పొందవచ్చునని మండల అధ్యక్షుడు రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావులు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ ఎదురుగా రోడ్డు ప్రక్క ఉన్న విశాలాంధ్ర బుక్‌హౌస్ సంచార గ్రంథాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా మానసిక వికాసం చెందుతారన్నారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు అవసరమైన పుస్తకాలు అందజేస్తున్న విశాలాంధ్ర బుక్‌హౌస్ సిబ్బందికి వారు అభినందించారు. కార్యక్రమంలో సరియాపల్లి సర్పంచ్ ప్రతినిధి పిట్ట శ్రీనివాస్,మహమ్మద్ సజీర్ ఖాన్, ఎన్.ఈశ్వరరావు ఉన్నారు.

## గ్రామకంఠాన్ని గుర్తించండి : సబ్ కలెక్టర్



**కోటబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని గ్రామకంఠాన్ని, రెవెన్యూపరమైన స్థలాలను గుర్తించి 15 రోజుల్లోగా తనకు సమర్పించాలని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి పంచాయతీ ఇఓ ఆర్.యోగేశ్వరరావుకు, విఆర్వోకు ఆదేశించారు. గురువారం సంత మైదానంలోని సర్వే నెంబరు 36లో ఉన్న గ్రామ కంఠాన్ని ఆయన పరిశీలించారు. దానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వపరమైన భూముల్లో ఆక్రమణలు ఉంటే వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో తహశీల్దార్ ఈశ్వరమ్మ, సర్వేయర్ పి.వి.సూర్యనారాయణ, ఆర్ఐ శివతో పాటు కాళ్ల సంజీవరావు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, మాజీ సర్పంచ్‌లు దేవాది సింహాద్రి, కమ్మకట్టు అప్పలరాజురెడ్డి ఉన్నారు.

## నాడు-నేడు అభివృద్ధి పనులు పరిశీలన



**మెళియాపుట్టి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
మెళియాపుట్టి మండలం బందపల్లి గ్రామంలోని స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల నందు నాడు నేడు ద్వారా జరిగిన పాఠశాల అభివృద్ధి పనులు పరిశీలించారు. అనంతరం పాఠశాల విద్యార్థినిలతో కాసేపు ముచ్చటించి పాఠశాలలో గల మౌలిక వసతులు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు జననేత జగన్ మామయ్య పాలనలో సౌకర్యాలు బాగానే ఉన్నాయని తాము ఎంతో ఆనందంగా చదువుకుంటున్నామని, తమ పాఠశాలకు ప్రహారీగోడ నిర్మించమని శాసనసభ్యురాలను కోరారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రహారీగోడ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం దీనబందపురం గ్రామంలో అర్హులైన వాళ్లకు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పత్రాలు పంపిణీ చేశారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తం కావాలి



**పాలకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
ప్రపంచ ఎయిడ్స్ డేను సందర్భంగా పాలకొండ పట్టణంలోని అన్నవరం పిహెచ్‌సి పరిధిలోని ఆరోగ్యసిబ్బందితో పాటు పలు కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. పాలకొండ మండలం అన్నవరం పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ సత్యవతి ఆధ్వర్యంలో ఎయిడ్‌సపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ సోకిన వారిని అంటరానివారిగా చూడరాదని, 2030 నాటికి కొత్త ఇన్ఫెక్షన్ రాకుండా ఎయిడ్స్ నివారణామార్గాలు పాటించాలని పలు నినాదాలు చేశారు. ఎయిడ్స్ మహమ్మారి రక్త మార్పిడి, ఇతర కారణాలవల్ల కలుగుతుందని, ఈ వ్యాధికి నివారణ ఒక్కటే మార్గమన్నారు. నిర్ధారణ కాబడిని వారికి ఎఆర్‌టి సెంటర్‌లో ఉచితంగా మందులు ఇస్తారన్నారు. కార్యక్రమంలో అన్నవరం పిహెచ్‌సి సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

**డిగ్రీకళాశాలలో :** పాలకొండ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ జి.జనార్ధననాయుడు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ 1,2 యూనిట్‌ల విద్యార్థినీవిద్యార్థులు ఎయిడ్స్‌పై భారీ మానవ ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎయిడ్స్‌కు మందులేదు, నివారణే మార్గమని, అప్రమత్తతతో ఉండాలని నినదించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.ప్రభాకరరావు, ఐక్యవేసి కోఆర్డినేటర్ బి.రాజు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

**జూనియర్ కళాశాలలో :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు విభాగంలో అవగాహనా కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ కుమారస్వామి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సివిక్స్ ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెలమల అప్పారావులు ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులపట్ల సానుభూతితో వ్యవహరించాలన్నారు. వారికి మనోధైర్యం నింపాలన్నారు. కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు శ్రీనివాసరావు, విజయ్‌రాజు, మాణిక్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శుక్రవారం, 02 డిసెంబర్ 2022

### ముమ్మర వాహన తనిఖీలతో

## బెంబేలెత్తిపోతున్న వాహన చోదకులు



**కొత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
ఇటీవల కాలంలో మండల కేంద్రమైన కొత్తూరు నాలుగు రోడ్ల కూడళ్లలో ఒకటైన అలికాం బత్తిలి ప్రధాన రహదారి మార్గంలో కొత్తూరు పోలీసుల ఆధ్వర్యంలో రోజువారీ వాహన తనిఖీలు జరుగుతున్నాయి. దీంతో అదే మార్గంలో ప్రయాణిస్తున్న వాహన చోదకులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ మేరకు గురువారం ఉదయం వాహన తనిఖీలు చేపట్టారు. ఎటువంటి పత్రాలు లేకుండా విచ్చలవిడిగా రోడ్డుపై తిరుగుతున్న వాహనాలను ఆపి తనిఖీలు చేపట్టడంతో వాహన చోదకులు అవస్థలు వర్ణణాతీతం. అలాగే యువత ట్రిపుల్ రైడింగ్‌లు వేగంగా వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పోలీసులు తెలిపారు. అటువంటి వారిపై తప్పక పెనాల్టీలు విధిస్తున్నట్లు పేర్కొన్నారు. వీటితో పాటు అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా వేసినట్లు తెలిపారు. వాహన సంబంధిత పత్రాలు లేకుండా రోడ్లపై వాహనాలు నడపకూడదని నిబంధనలకు విరుద్ధంగా నడిపే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని మరో ప్రశ్నకు బదులిచ్చారు. అతివేగం ప్రమాదాలకు దారి తీస్తుందని యువతకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప పత్రాలు లేకుండా రోడ్లపై వాహనాలను నడపకూడదని అన్నారు. వాహన తనిఖీల్లో కొత్తూరు పోలీసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**బూర్జ, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
మండలంలో కొల్లివలస పంచాయతీ పరిధిలో ఉన్న సుంకురాడ జంక్షన్ వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో సమ్మిటి గోవిందరావు (48) మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం మృతుడు గోవిందరావు ఆమదాల వలస మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన వ్యక్తి. గురువారం ఉదయం తాను యధావిధిగా డ్యూటీకి వెళ్తుండగా సంకురాడ గ్రామానికి సమీపంలో ఉన్న సిఎస్‌పి రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో గోవిందరావు రోడ్డుమీద పడిపో యాడు. ఇంతలో వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో గోవిందరావు తీవ్రంగా గాయ పడ్డారు. వెంటనే అక్కడ ఉన్న స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇన్‌చార్జ్ ఎస్సై రఘునాథ్ ప్రమాద స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు గోవిందరావుకు భార్య దుర్గమ్మ, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్లు బంధువులు తెలిపారు.

## రీసర్వేతో భూరికార్డులు టాంపరింగ్‌కు చెక్



**సంతబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో భాగంగా చేపట్టిన రీసర్వేతో భూరికార్డులు టాంపరింగ్‌కు చెక్ పడిందని తహశీల్దార్ చలమయ్య అన్నారు. మండలంలోని నౌపడ సచివాలయంలో కూర్మనాధపురం గ్రామానికి చెందిన రైతులకు గురువారం భూహక్కు పత్రాలను పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంతబొమ్మాళి మండలం కూర్మనాధపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుని డ్రోన్ సర్వే ద్వారా సమగ్ర సర్వే చేశామన్నారు. ఏ రైతుకు ఏయే సర్వేనెంబరులో ఎంత విస్తీర్ణం భూమి ఉంది, సరిహద్దులు, కమతాల మ్యాపులతో పూర్తి సమాచారం గుర్తించడం జరిగిందని తెలిపారు. కూర్మనాధపురం గ్రామంలో 205 మంది రైతులకు సమగ్ర భూసర్వే చేశామని మొదటి విడతగా 40 మందికి భూహక్కు పత్రాలు అందిస్తున్నామని రీసర్వే డీటీ హరి తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి, ఎంపిటిసి ప్రతినిధి లోపింటి రాములు, ఆర్ఐ చంద్రమౌళి, వీఆర్వో పార్వతి, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## హౌసింగ్, శానిటేషన్‌పై ప్రత్యేక సమీక్ష



**పలాస, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
హౌసింగ్, శానిటేషన్‌పై ప్రత్యేక సమీక్ష మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నిర్వహించారు. రాష్ట్రంలో పేదలందరికీ గృహాలు నిర్మించాలనే ధృడ సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రంలోని నిరుపేదల కోసం 33 లక్షల ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు మహత్తర కార్యక్రమాన్ని చేపట్టి స్థలాలు సైతం వారికి అప్పగించి, ఇల్లు నిర్మాణ పనుకు అవసరమైన రుణాలను రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా చెల్లిస్తోంది. కావున ప్రజలకు అందజేసిన ఇళ్ల స్థలాల్లో ఇళ్ల నిర్మాణం ప్రతి ఒక్కరు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంకా మిగిలిపోయిన నిజమైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే 90 రోజుల స్కీమ్‌లో వారిని వెంటనే చేర్పించి వారి ఇళ్ల స్థలాలు మంజూరు చేయించాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌చార్జిలు, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులు వేగవంతం కావాలి : ఎంఇఓ డి.రామారావు



**ఆమదాలవలస, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించే ఉద్దేశ్యంతో మంజూరు చేసిన పాఠశాలలు నాడునేడు పనులు వేగవంతం కావాలని మండల విద్యాశాఖ అధికారి డి.రామారావు తెలిపారు. గురువారం కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో పనులను పరిశీలించి భవిష్యత్తులో చేయవల్సిన పనులలో నాణ్యతను చక్కగా పరిశీలించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లుకు సూచించారు. పేరెంట్స్ కమిటీలను భాగస్వాములు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్‌గా నాడునేడు పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్య మరియు సంక్షేమ అధికారి పైడి కూర్మారావు, తల్లిదండ్రుల కమిటీలకు అవగాహన కల్పించి కమిటీ చైర్మన్, వర్క్ ఏజెన్సీలు పనులు నాణ్యవంతంగా జరిగేటట్లు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ మొదలవలస ఉష, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సనపల శ్రీనివాస్, పొడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**తన స్టామినా ఏంటో , తనకు ఏ పాత్రలు సెట్ అవుతాయో తెలుసుకుని, ఆ దిశగా సాగిపోతున్న హీరో .. మిగిలినవారికి దొరకని ఛాన్స్ ఒకటి అడివి శేష్‌కు దొరికింది.. హీరోలు నిర్మాతలుగా మారితే ఆ సినిమాకు హీరోగా అడివి శేష్‌నే తీసుకోవటం, మహేష్‌బాబు తీసిన మేజర్‌కు శేష్‌నే హీరో.. నాని తీసిన హిట్2కు కూడ డిటో.. త్వరలో నాగ్ తీయబోతున్న సినిమాలోనూ శేష్ హీరో.. హిట్ 2 సినిమా విడుదల నేపథ్యంలో అడివి శేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు..**

## నాకు సినిమా తప్ప మరోటి పట్టదు..

**హిట్2 విషయంలో కొంచెం టెన్షన్‌గా కన్పిస్తున్నారు?**

ఏ సినిమా టైమ్‌లో అయినా ఇలాగే ఉంటాను. కావాలంటే మేజర్ ప్రమోషన్ వీడియోలు చూడండి.. అది బై డిఫాల్ట్ నాలో ఉంది. విడుదల కు ముందు టెన్షన్ పడటం, ఎంతకూ చేస్తున్నదే చేస్తూ ఉండటం,, నిర్మాత వదిలేస్తే ఆ సినిమా అలా చేస్తూనే ఉంటాను.. ఒకటికి పది వేల వెర్షన్లు ..

**ఎందుకు అలా? మీ వర్క్ మీద మీకు నమ్మకం లేకనా? సంతృప్తి పాయింట్ అన్నది లేకనా?**

నమ్మకం అని కాదు. ఇంకా బెటర్, ఇంకా బెటర్ అని అనుకుంటూనే ఉంటాను. అదే సమస్య.. ఎక్కడో విన్నాను. నిరంతరం ప్రాక్టీస్ చేస్తేనే సచిన్ కాగలం అని.. సచిన్‌ను కావాల నుకుంటున్నాను.

**అంతేనా హిట్2ను హిట్ చేసి తీరాల్సిన బాధ్యత మీద ఉందను కుంటున్నారా?**

అదేం లేదు.. ఏ సినిమా చేసినా హం డ్రెడ్ పర్సంట్ ఇవ్వటానికి చూస్తాను.

**థ్రిల్లర్ అంటేనే ఓ సెట్ ఆఫ్ ఆడియెన్స్‌కు పరిమితం అవుతాయి.. హిట్2 ఆ విషయంలో మరీ లిమి టెడ్ అవుతుందని ఏమైనా అన్పి స్తోందా?**

థ్రిల్లర్లకు ఆ సమస్య ఎపుడూ ఉం టుంది.. సాధారణంగా థ్రిల్లర్ సినిమాల్లో కిల్లర్‌కు కూడ ఒక ఫ్లాష్‌బ్యాక్ , మోటివ్ సెట్ చేస్తూ ఉంటారు. అలాంటిది ఏమీ లేకుండా హిట్2 డిజైన్‌చేశాను. ఎవరుచంపారు. అన్నది కాకుం డా ఎందుకు చంపారు అన్నది కీలకంగా ఉంటుంది.. అందు వల్ల రెగ్యులర్ యూత్ ఆడియెన్స్ టికెట్‌లతో పాటు అదనపు టికెట్‌లు కూడ తెగుతాయనే అనుకుంటున్నాను..

**మీకంటూ మీకు నప్పే పాత్రలు , సినిమాలు సెట్ చేసుకున్నారు.. మొత్తానికి ఓ లైన్‌లోకి ఒదిగిపోయారు. మరి దీనిని విస్తరించుకుంటూ ముందుకు వెళ్లే ఆలోచనలు ఉన్నాయా?**

కచ్చితంగా కొంచెం కొంచెంగా పెంచుకోవాలనే చూస్తున్నాను.. మేజర్ అలాంటి ప్రయత్నమే. త్వరలో ఓ ఆస్కార్ అవార్డు సినిమాను తెలుగులో చేస్తున్నాను. పాన్‌ఇండియా లెవల్‌లో ఉంటుంది.. అన్నపూర్ణ సంస్థతో పాటు ఓ హాలీవుడ్ సంస్థ కూడా ఈసినిమాతో ఇక్కడ పరిచయం అవుతోంది. చాలా రఫ్ క్యారెక్టర్ అందులో నాది.

**హీరోలు సినిమా నిర్మించాలంటే మీరే గుర్తుకొస్తారు?**

అదేదో అలా సెట్ అవుతోంది. నా వర్క్‌మీద నమ్మకం అని అనుకుంటాను. అది నా అదృష్టం

**హిట్2 అయిన తర్వాత కూడ ఇంకా సినిమాలేనా? పెళ్లికి గ్యాప్ ఏమైనా తీసుకుంటారా?**

**పెళ్లి ఆలోచన అంతగా లేదు.. ఎందుకంటే ఇంట్లో అమ్మ నాన్నకే సమయం ఇవ్వలేకపోతున్నాను.. నాకు సినిమా తప్ప మరోటి పట్టదు..**



**పార్టీలకు కూడ దూరం.. అందువల్ల ఇపుడైతే పెళ్లి గురించి ఆలోచన లేదు.. చేసుకోవాలి. ఇక తర్వాత పెళ్లే అని ఎప్పడయినా అన్పిస్తే అపుడు ఉంటుంది.**

**సినిమాలో మీరు ఉంటే స్క్రిప్టు కెలికేస్తారనే భయం దర్శకులకు ఉంటుందా?**

నేను కెలకను.. నేను రైటర్‌గా ఉన్న సిని మాలకు ఎలాగూ అలా అనుకునే అవ కాశం ఉంటుంది.. రైటింగ్ చేయని హిట్ 2 లాంటి సినిమాల విషయంలో అనేక సందేహాలు వ్యక్తం చేస్తాను.. వాటికి సమాధానాలు వస్తే చేయి కాదు వేలు కూడ పెట్టనక్కర్లేదు. హిట్ 2 సినిమా విషయంలో నా సందేహాలకు దర్శకుడు స్క్రిప్టులోనే సమా ధానాలు ఇచ్చేశారు. అందువల్ల ఈసినిమాకు నేను హీరోను మాత్రమే.

**ఇంకా ఎన్నాళ్లు ఇలా సటిల్ట్ పెర్ఫామెన్స్, ఫ్లర్టింగ్, లిప్ లాక్స్. .బోర్ కొట్టేస్తే..?**

అలా అని కాదు. అమెరికాలో పుట్టి పెరగటం వల్ల సటిల్డ్ పెర్ఫామెన్స్ అలవాటు.. ఈసినిమాలో కాస్త దాన్ని దాటి చేశాను.. మిగిలినవన్నీ కథకు అనుగుణంగానే తప్ప కావాలని కాదు.

# రష్యాలో ఐకాన్‌స్టార్!



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం తన 'పుష్ప' మూవీ ప్రమోషన్స్ కోసం రష్యాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే.. ఆయనతో పాటు యూనిట్ . చిత్ర దర్శకుడు సుకుమార్, హీరోయిన్‌రష్మిక మందన్నా నిర్మాతలు కూడ ఉన్నారు. అక్కడ ఈచిత్రం టీం మీడియా సమావేశాలు, ఇతర కార్యక్రమాలు అన్నీ సోషల్ మీడియా ద్వారా వైరల్ అవుతున్నాయి.. తాజాగా బన్నీ ఫొటో ఒకటి వైరల్ అవుతోంది.. ఐకాన్‌స్టార్ అనే పేరుకు తగ్గట్టుగా ఈ ఫొటోలోఆయన కన్పిస్తున్నారంటూ అక్కడి మీడియా పేర్కొం టోంది.. రష్యాలో ఈ రేంజ్ స్టైల్, బాడీ లాంగ్వేజ్ తో అక్కడి వారిని కూడ ఆయన ఆశ్చర్య పరుస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. అక్కడ పదలు కొద్దీ ప్రీమియర్ షోలకు, ప్రమోషనల్ మీడియా సమావేశాలకు అల్లు అర్జున్‌తోపాటు యూనిట్ సభ్యులు హాజరుకాబోతున్నారు.

# 'రిపీట్' మూవీ ఓ సరికొత్త థ్రిల్లర్: హీరో నవీన్‌చంద్ర

హీరో నవీన్ చంద్ర నటించిన కొత్త చిత్రం 'రిపీట్'. మధుబాల కీలకపాత్రలో నటిస్తున్నారు, సత్యం రాజేస్, మైమ్ గోపి, స్మృతి వెంకట్, అచ్యుత్‌కుమార్ తదితరులు ఇతర పాత్రల్లో కన్పించనున్నారు.. ఫీజీ ముత్తయ్య, విజయ్ పాండే నిర్మించిన ఈచిత్రానికి అరవింద్ శ్రీనివాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. గురువారం ఈచిత్రం డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.. ఈసందర్భంగా చిత్రంలో నటించిన అనుభవనాలను హీరో నవీన్ చంద్ర తెలిపారు. ఆయన మాటల్లోనే.. ఈసినిమాను డెజావు పేరుతో తమిళంలో రూపొం దించారు. దాన్నుంచి తెలుగులోకి రిపీట్ మూవీగా చేశారు. రియల్ ఇన్ సిడెంట్స్ ఆధారంగా తెరకెక్కించిన చిత్ర మిది.. గురు వారం నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవు తోంది. ఈసినిమా చూస్తున్న వాళ్లు నాకు రాత్రి నుంచే స్క్రీన్ షాట్స్ పంపుతున్నారు. స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు ఎంగేజింగ్‌గా ఉందని చెబుతున్నారు. ఈ సినిమాలో విక్రమ్ అనే క్యారెక్టర్ లో నటించాను.. ఒక మూడ్‌లో సెటిల్డ్‌గా పెర్ఫార్మ్ చేయాల్సిన క్యారెక్టర్ ఇది. ఇలాంటి కథల్లో నటించేటపుడు ఏకబిగిగా షూటింగ్ చేసేయాలి. కొద్దిరోజులు మరో సినిమాకు పనిచేసి ఇక్కడి కొస్తే ఆ ఫీల్ ఉండదు.. అందుకే డే అండ్ నైట్ షూటింగ్ చేసి ఈసినిమాను కంప్లీట్ చేశాం.. రిపీట్ మూవీలో మధుబాల గారితో కలిసి పనిచే యటం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.. నేను ఆవిడకు అభిమానిని... ఒక ఫ్యాన్‌బాయ్ లాగా ఆమెతో కలిసి నటించాను.. నవీన్ జీ అని పిలిచేది.. నేను రాత్రిళ్లు షూటింగ్ చేయటం చూసి ఆమె ఇన్‌స్ప్రైర్ అయి తను రెండు రోజులు నైట్ షూట్స్ చేశారు. కెరీర్ బిగినింగ్‌లో ఇలా రెస్ట్ లేకుండా షూటింగ్స్ చేశామని, మళ్లీ ఈసినిమాకు అలా పనిచేశామని ఆమె చెప్పింది.. అందరితో చాలా గౌరవంగా సరదాగా ఉంటారు మధుబాల గారు. ఈసినిమా తెలుగు వెర్షన్ చేస్తున్నపుడు నా సీన్స్, డైలాగులు తెలుగులో షూట్ చేశాం. సత్యం రాజేష్ కీరోల్ చేశాడు.. మా దర్శకుడు చాలా సింపుల్.. ఈ కథకు ఉన్నంత బడ్జెట్‌లో కాంపాక్ట్‌గా రూపొందించారు. నేను డైరెక్టర్, కెమెరామెన్ కలిసి మంచి అండర్ స్టాండింగ్‌తో వర్క్‌చేశాం.. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో నా మూవీస్, వెబ్‌సిరీస్‌లు బ్యాక్‌టు బ్యాక్ వస్తున్నాయి.. హాట్‌స్టార్ చూసేవాళ్లంతా నా మూవీస్ ఫాలో అవుతున్నారు. ఇటీవల పరంపర రిలీజైంది.. దాంతో నాకు మంచి గుర్తింపు వచ్చింది.. ప్రస్తుతం వీరసింహారెడ్డి, రామ్‌చరణ్–శంకర్ చిత్రాలతోపాటు మరిన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులు చేస్తున్నాను. ఓటిటి, మూవీ ఏదైనా నటుడిగా బాగా పెర్ఫార్మ్ చేయటమే నా బాధ్యత.



# 'తిరగబడరా సామి' ప్రారంభం

యంగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా ప్రముఖ దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తిరగబడరా సామి'.. సురక్ష ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా పతాకంపై నిర్మాత మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం పూజా కార్య క్రమాలు గ్రాండ్‌గా ప్రారంభమయ్యాయి.. నిర్మాతల మండలి అధ్యక్షుడు సి.కల్యాణ్ క్లాప్ ఇవ్వగా,



ప్రముఖ నిర్మాత కెఎస్ రామారావు కెమెరా స్విచ్చాన్ చేశ్వారు.. మరో ప్రముఖ నిర్మాత పోకూరి బాబూరావు స్క్రిప్టును అందించారు. ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడ కాశీ విశ్వనాద్, దర్శకుడు వీరశంకర్, గోనంగి సుబ్బారావు, నగ్రాశివాసు, రాజా వన్నెంరెడ్డి, బెక్కం వేణుగోపాల్, నిర్మాతల సంఘం కార్యదర్శి టి. ప్రసన్నకుమార్, ప్రముఖ నిర్మాత డి.ఎస్‌రావు, జీవిత రాజశేఖర్ పాల్గొన్నారు. ఈచిత్రానికి జెబి సంగీతం అందిస్తున్నారు. జవహర్‌రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తు న్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా బెక్కెం రవీందర్ వ్యవహరిస్తున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రం త్వరలోనే చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

# 'ముఖ-చిత్రం' ట్రైలర్

వికాస్ వశిష్ట, ప్రియ వడ్లమాని, చైతన్యరావ్, అయేష్ ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ముఖచిత్రం.. ఈసినిమాలో హీరో విశ్వక్‌సేన్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు.. దర్శకుడు సందీప్ రాజ్ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే మాటలు అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని నిర్మాత ఎస్.కెఎన్ సమర్పణలో పాకెట్ మనీ పిక్చర్స్ పతాకంపై ప్రదీప్ యాదవ్ , మోహన్ యల్ల నిర్మిస్తున్నారు. ఈసినిమాతో గంగాధర్ దర్శకుడిగా టాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు. ఈసినిమా ఈనెల 9న



విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు సాయిరాజేష్ మాట్లాడుతూ, నేను తప్ప కలర్‌ఫొటో చిత్రానికి పనిచేసిన వాళ్లందరూ ఈసినిమాలో ఉన్నారని అన్నారు. సందీప్ రాజ్ మరోసారి ఒక్లాసిక్ మూవీ చేశాడని ఆశిస్తున్నా అన్నారు. చిత్ర దర్శకుడు గంగాధర్ మాట్లాడూత, ముఖ చిత్రం చిన్న చిత్రంగా మొదలైంది కానీ విశ్వక్‌సేన్ మా టీంలోకి వచ్చాక పెద్దసినిమా అయ్యిందన్నారు టీజర్ కట్ చేసి ఆయనకు చూపించినపుడు నా పాత్ర ఏంటి అని కూడ అడగకుండా ఈసినిమా నేను చేస్తాన మీరు షూటింగ్ డేట్ ఫిక్స్ చేసుకోండి అని అన్నారని తెలిపారు. సంగీత దర్శకుడు కాలభైరవ, హీరోయిన్లు అయేషా ఖాన్, ప్రియా వడ్లమాని, వికాస్ వశిష్ట, సందీప్ రాజ్, ఎస్కేఎన్, విశ్వక్‌సేన్ తదితరులు మాట్లాడారు.




న్యూ ఫొటోలుక్
పల్లవి దొర

# జిన్నా: ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్




లేటెస్ట్‌గా ఈ దీపావళి కానుకగా టాలీవుడ్‌లో వచ్చినటువంటి చిత్రాల్లో మంచు వారి డైనమిక్ హీరో మంచు విష్ణు హీరోగా పాయల్ రాజ్ పుత్ హీరోయిన్‌గా అలాగే సన్నీలియోన్ మరో కీలకపాత్రలో నటించిన చిత్రం జిన్నా.. దర్శకుడు హత్యా తెరకెక్కించిన ఈ చిత్రం హారర్ అండ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా అయితే వచ్చింది. మరి ఆడియెన్స్‌ను థియేటర్లలో థ్రిల్ చేసిన ఈ చిత్రం ఇపుడు ఓటిటి వీక్షకులను అలరించేందుకు రెడీ అయ్యింది. మరి చిత్ర స్ట్రీమింగ్ హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడి యోలో డిసెంబర్2 నుంచే అందుబాటులోకి రానున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. అపుడు మిస్ అయ్యి ఇపుడు చూడాలి అనుకుంటున్నవారికి శుభవార్తే ఇది.

# విజయ్ మూవీ తెలుగులో రీరిలీజ్



గత కొన్నాళ్ల నుంచిటాలీవుడ్ కొత్త ట్రెండ్‌స్టార్ట్ అయిన సంగతి తెలిసిందే.. కొత్త పాత చిత్రాలు కొన్ని స్పెషల్‌షోలు రీరిలీజ్‌లతో అభిమానులు అయితే ప్రదర్శించుకుం టున్నారు. అయితే ఇది మన టాలీవుడ్ సినిమాల నుంచి ఎక్కువగా కన్పిస్తుండగా లేటెస్ట్‌గా అయితే తెలుగులో తమిళ హీరో విజయ్ నటించిన భారీ హిట్ చిత్రం అదిరింది ..రిలీజ్‌కు రెడీ అయ్యిం ది... దళపతి విజయ్ సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అయితే హైదరాబాద్ సుదర్శన్‌లో ఈ నెల 4న సాయంత్రం 6గంటలకు స్పెషల్ షో ప్లాన్‌చేశారు.. ఈచిత్రాన్ని దర్శకులు అట్లీ తెరకెక్కించారు. సమంత, కాజల్ హీరో యిన్లుగా నటించారు. ఏఆర్‌రెహమాన్ సంగీతం అందించారు.

# 'తునివు' డేట్‌పై ఆసక్తి



కోలీవుడ్ సినిమా వద్ద భారీ బాక్సాఫీసు క్లాష్ వచ్చే ఏడాది సంక్రాంతిలో ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. అక్కడి స్టార్‌హీరోలు దళపతి విజయ్, హీరో అజిత్‌కుమార్ హీరోలుగా నటిం చిన చిత్రాలు 'వారిసు', 'తునివు' సంక్రాంతి బరికి అనౌన్స్‌కావ టంతో అంతటా ఆసక్తి నెల కొంది.. ఈ ఎపిక్ క్లాష్ సౌత్ ఇండియా సినిమా వద్ద చాలాక్రేజీగా మారింది.. కొన్ని రోజులు వరకు కూడ ఈచిత్రాలు డేట్స్ రెండు కూడ బయటకు రాకుండా మేకర్స్ సస్పెన్స్‌గా ఉంచారు. ఇపుడు విజయ్ సినిమా జనవరి 12కి డేట్ లాక్ చేసుకోగా, నెక్ట్స్ అయితే ఇపుడు అందరూ అజత్ సినిమా వైపు చూస్తున్నారు.. రీసెంట్‌గా అయితే రెండు సినిమాలు ఒకరోజు వచ్చే ఛాన్స్ ఉందని బజ్ విన్పిస్తోంది. తునివు డేట్‌తో అయితే క్లారిఫై కానుంది.. ఈచిత్రం ఓ రోజు ముందు వస్తుందా? వెనుక వస్తుందా? అనేది తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.



## విద్యార్థులకు చదువే ఆస్తి : డిప్యూటీ సీఎం



సాలూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త : తల్లిదండ్రులు తమ పిల్లల పాఠశాలలకు పంపిస్తే చాలని వారికి చదువు అనే ఆస్తిని ఇచ్చే బాధ్యత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చూసుకుంటారని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. గురువారం ఉదయం స్థానిక కోదండ రామ కల్యాణ మండపంలో జగనన్న విద్యాదీవెన కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాజన్నదొర మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గంలో చదువుతున్న పేద విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా సుమారు రెండు కోట్ల 28 లక్షల రూపాయలు నేరుగా విద్యార్థుల తల్లుల అకౌంట్లో సిఎం వేస్తున్నారని తెలిపారు. నాడు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యార్థులు చదువు కోసం ఫీజు రీయంబర్స్‌మెంటు అందించి వారిని ఎంతో ప్రోత్సహించి వారి కుటుంబాలకు వెలుగులు అందించారన్నారు. అదేవిధంగా జగన్మోహన్‌రెడ్డి తండ్రి అడుగుజాడల్లో తల్లిదండ్రులు విద్యార్థుల చదివించడం కోసం బాధ పడకుండా జగనన్న విద్యాదీవెన ద్వారా ఫీజులు కట్టి వారికి బంగారు భవిష్యత్ అందిస్తున్నారని స్పష్టం చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం రాజన్నదొర చేతులు మీదుగా విద్యార్థుల తల్లులకు జగననన విద్యాదీవెన చెక్కును అందించారు. ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి, చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ వైస్ చైర్మన్లు జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, రాపాక మాధవరావు, వెంకటరమణ, పప్పల లక్ష్మణ, రెడ్డి సురేష్, రంగునాయుడు, దండి శ్రీను, ఉపాధ్యాయులు, వార్డెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును పరిశీలించిన కలెక్టర్, జేసీ



పార్వతీపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త : జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఓ ఆనంద్ గురువారం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ పార్వతీపురం మండలంలో పరిశీలించగా, జాయింట్ కలెక్టర్ కొమ రాడ మండలం అర్తాంలో పరిశీలించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు, రవాణా, నాణ్యత, తేమ పరీక్షలు నిర్వహణ, సిబ్బంది లభ్యత తదితర అంశాలను వివరంగా పరిశీలించారు. అందులో సమస్యలు, నివారణ ఏవిధంఆ చేపట్టాలి అనే అంశాన్ని స్వయంగా తెలుసు కున్నారు. సమస్యలను సిబ్బందికి అడిగితెలుసుకున్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో 306 రైతుభరోసా కేంద్రాలు ఉండగా ఎ.బి.సి కేటగిరిలలో 188 రైతు భరోసాకేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఇందులో పిఎసిల ఆధ్వర్యంలో 106, గిరి వెలుగు ఆధ్వర్యంలో 12, జిసిసి ఆధ్వర్యంలో 19, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 4, రైతు ఉత్పాదక సంఘం (ఎఫ్‌పిఒ) ఆధ్వర్యంలో 47 ఉన్నాయని తెలిపారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యతా ప్రమాణాలు చూసి పరికరాలను సరఫరా చేశామని చెప్పారు. రవాణా, హామాలీలను ప్రభుత్వమే ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రైతులు గిట్టుబాటు ధరకు మాత్రమే విక్రయించాలని ఆయన సూచించారు. రైతులు అనవసరంగా నష్టపోరాదని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్‌పాల్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేముళ్లనాయక్, వ్యవసాయ ఎడి వెంకటేష్, వ్యవసాయ అధికారి రేఖ, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచగవ్య పిచికారీతో అధిక జీడి దిగుబడి



పాచిపెంట, డిసెంబర్ 1 ప్రభాతవార్త : పంచగవ్యను పిందె దశ నుంచి కనీసం మూడుసార్లు పిచికారి చేసుకుంటే జీడి తోటలలో జీడిపిక్కల దిగుబడి 25 శాతం పెరుగుతుందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో గురువారం బొబ్బిలివలస గ్రామంలో మర్రి చిన్నమ్మి మహిళా రైతు జీడి తోట పెంపకాలను పరిశీలించారు. గత ఐదు సంవత్సరాలుగా పంచగవ్యను జీడితోటలకు వాడుతున్నారని ప్రతి సంత్సరం దిగుబడి పెరుగుతూ వస్తుందని పంచగవ్య వాడకముందు ఒక చెట్టుకు నాలుగు ఐదు కిలోలు మాత్రమే జీడి పిక్కల దిగుబడి వచ్చేదని గత సంవత్సరం 12 కిలోలు ఒక్కచెట్టుకు దిగుబడి వచ్చిందని రైతు తెలిపారు. అంతేకాకుండా పంచగవ్య వాడిన చెట్ల నుంచి పిక్క తయారైన తరువాత జీడి పండు రాలిపోతుందని ప్రత్యేకంగా కొమ్మలు కదపడం పళ్లు చేరడం వంటివి చేయనవసరం లేదని తెలిపారు. ఈ మహిళా రైతును ఆదర్శంగా తీసుకుని తుమ్మలపాటి చిన్నయ్య, జట్ల త్రినాద్, బి.పరమేష్ రైతు కూడా ముందుకు వచ్చి పంచగవ్యను తయారు చేశారు. తయారీ విధానం ఐదు కిలోల ఆవుపేడలో అరకిలో నెయ్యి వేసి నాలుగు రోజులు పాటు బాగా కలియబెట్టాలి ఐదవ రోజున ఐదు లీటర్ల ఆవు మూత్రం రెండు లీటర్ల ఆవు పాలు రెండు లీటర్ల పెరుగు మూడు లీటర్ల కళ్ళు, మూడు లీటర్ల కొబ్బరినీళ్ళు, ఒక కిలో బెల్లం కూడా మగ్గిన 12 అంటిపళ్లు గుజ్జు కలిపి గుడ్డతో మూతి బిగించి 15 రోజుల తరువాత పలుచటి గుడ్డతో వడబోసుకోని ఈ మిశ్రమాన్ని ఆరు నెలల వరకు విలువ చేసుకుని వంద లీటర్ల నీటికి మూడు లీటర్ల పంచగవ్యను కలిపి అన్ని పంటలపై పిచికారి చేసుకోవడం ద్వారా మొక్కల పెరుగుదల రావడమే కాకుండా చీడపీడలను నియంత్రించుకుని నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయి సాదించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి సిఎంఎఫ్ ప్రతినిధులు యశోద, ఐసిఆర్ పి.విజయ్, సిఆర్ పి.తిరుపతినాయుడు, వి..ఎ.మోహన్‌కృష్ణ రైతులు పాల్గొన్నారు.

## నదిలో చిక్కుకున్న వృద్ధుడిని కాపాడిన యువకులు



మక్కువ, డిసెంబర్ 1 ప్రభాతవార్త : మండల కేంద్రమైన మక్కువ సువర్ణ ముఖి నదిలో చిక్కుకున్న వృద్ధుడిని స్థానిక యువకులు గమనించి ప్రమాదం నుంచి కాపాడిన సంఘటన గురువారం జరిగింది. వివరాలు ప్రకారం బహిర్భూమికి వచ్చిన వృద్ధుడు సువర్ణముఖి నదిలో దిగిన సమయానికి ప్రాజెక్టు నుంచి కిందకి నీరు విడుదల చేయడంతో నది మధ్యలో ఉన్న వృద్ధుడు మీరు ఉధృతంగా ప్రవహించడంతో నది మధ్యలో ఉన్న బోడికొండను ఎక్కి ప్రాణాన్ని దక్కించుకున్నాడు. ఈ విషయాన్ని సువర్ణముఖి నదికి వచ్చిన యువకులు గమనించి వృద్ధుడిని నీటిలో నుంచి ఇద్దరు బయటికి తీసుకొచ్చారు. వృద్ధుడిని కాపాడిన యువకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పారదర్శకంగా రైతు భరోసా కేంద్రాలు



బొబ్బిలి డిసెంబర్ 1 ప్రభాతవార్త : రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు పారదర్శికంగా వ్యవహరిస్తాయని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. గురువారం మండలంలో రంగరాయి పురంగ్రామంలో రైతుభరోసాకేంద్రాన్ని ఎమ్మెల్యే వంబంగి వెంకటచినప్పల నాయుడు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ఏవిదమైన ఇబ్బందులు పడకుండా రైతు బరోషా కేంద్రాలు ఏర్పాటు చేసి అసరాలకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈకార్య క్రమంలో గడగపకు కార్యక్రమం కూడా జరిపి ప్రతీ ఇంటికి వెళ్ళి సంఓఏమ పథకాలు ప్రతీ ఒక్కరకు అందుతున్నాయా లేదాని అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కరరావు. ఎడి శ్యామసుందర్ సత్యనారాయణ, కొట గొంద తదితరులు పాల్గొన్నారు.

## లింగ వివక్షతకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు



గంట్యాడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త : మండలంలోని బుడతనాపల్లి గ్రామంలో వైఎస్సార్ క్రాంతి పథకం ఆధ్వర్యంలో లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ వైఎస్సార్ క్రాంతి పథకం ఎపిఎం శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఎక్కడైనా పనిచేసే చోట లైంగిక వేధింపులు వంటి సంఘటనలు జరిగితే తక్షణమే ప్రభుత్వం కల్పిస్తున్న దిశా యాప్‌లను ఉపయోగించుకోవాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులతో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసిలు చినబాబు, ముత్యాలనాయుడు, అచ్చంనాయుడు, గౌరి తదితరులు పాల్గొన్నారు.

## 19 గ్రామాల భూసర్వే పూర్తి : తహశీల్దార్



రామభద్రపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త : మండలంలో జగనన్న భూ సర్వే పథకం అతివేగంగా జరుగుతుందని తహశీల్దార్ గణపతిరావు తెలిపారు. ఇప్పటికి 19 గ్రామాల భూసర్వే పూర్తయిందని 10,900 ఎకరాలు సర్వే పూర్తయిందన్నారు. జగనన్న భూసర్వ పథకం రైతులకు మణిహారమని ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వినూత్న ఆలోచన, ఆచరణ అని ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు సహకార గ్రామంలో ఒక టీము, రామభద్రపురంలో ఇటీవల సర్వే రైతులను ముందు పెట్టి చేస్తున్నారని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సంతోష్‌కుమార్, విఆర్‌ఓ పి.శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై అవగాహన ర్యాలీ!



గుర్ల, డిసెంబర్ 1 ప్రభాతవార్త : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకం యూనిట్ 1,2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంయుక్తంగా గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా కళాశాల జువాలజీ అద్యాపకులు గౌరీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సమాజంలో ఎయిడ్స్‌ని నిర్మూలించుటకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ గ్రామాల్లో ప్రజలను ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండేలా వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నార. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఎస్.రామకృష్ణ, జాతీయ సేవా పథకం యూనిట్ -1,2 పిఒలు, ఎం.రవివర్మ, టి.ప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆప్తాలమి అసిస్టెంట్ శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైర్లు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి ట్రస్టు సేవలు అమోఘం



శృంగవరపుకోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త : మండలంలోని చినఖండేపల్లి కేంద్రంగా నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి ట్రస్టు ఫర్ యూనివర్సల్ వెల్ఫేర్ సేవలు అమోఘమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. గురువారం ఎస్.కోటలోని గిరిజన కళాశాల బాలుర వసతి గృహం విద్యార్థులకు సత్యసాయిట్రస్టు ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సత్యసాయిట్రస్టు ఆధ్వర్యంలో చనఖండేపల్లి గ్రామంలో క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నారని ఈ సందర్భంగా విద్య,వైద్య, అక్షర సేవలు అందించడం మన అదృష్టమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో పేద విద్యార్థులు సత్యసాయిట్రస్టు ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వమించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి రమణమూర్తి, వసతి గృహం సంక్షేమ అధికారి శాంతి, విద్యార్థులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేతబడి పేరుతో వేదిస్తున్న వారికి చట్టపరమైన చర్యలు తప్పవు



భోగాపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త : మండలంలో చింతపల్లి గ్రామంలో చేతబడి భూత వైద్యులు అనుపేరుతో ఎవరైనా వేదించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ విజయనాథ్ అన్నారు. కొంతమంది ప్రజలు మూఢనమ్మకాలను తమ మనుసులో నుంచి తొలగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భోగాపురం ఎస్.ఐ సురేష్, గోవిందపురం పిహెచ్‌సి డాక్టర్ త్రినాథరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శుక్రవారం, 02 డిసెంబర్ 2022

## లక్ష్యానికి మించి డిపాజిట్లు సేకరించాలి

– డీసీసీబీ సీఈఓ కెంబూరు జనార్థన





విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త : జిల్లాలోని లక్ష్యానికి మించి డిపాజిట్లను సేకరించాలని డీసీసీబీ సీఈఓ కెంబూరు జనార్థన ఆదేశించారు. ఈ ఏడాది మార్చి నెలాఖరులోగా 350 కోట్ల రూపాయల డిపాజిట్లను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇంతవరకు 250 కోట్ల రూపాయలు డిపాజిట్లను సేకరించామన్నారు. అయితే మార్చినెలాఖరునాటికి 500 కోట్ల రూపాయలు డిపాజిట్లను సేకరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. డీసీసీబీ ప్రధాన కార్యాలయం సమావేశ భవనంలో జరిగిన బ్రాంచ్ మేనేజర్లు, సూపర్‌వైజర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగతా వాణిజ్యబ్యాంకుల కంటే డిపాజిట్లపై సహకారబ్యాంకుల్లో వడ్డీరేట్లు ఆశాజనకంగా ఉన్నందున ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు విస్తృతప్రచారం చేయాలన్నారు. సహకారనిధి ప్రత్యేక డిపాజిట్ పథకం ద్వారా డిపాజిట్లపై 8శాతం, సీనియర్ సిటిజన్లకు 8.5 శాతం వడ్డీరేట్లు ఇస్తామన్నారు. అందువల్ల గ్రామ, పట్టణస్థాయిల్లో విస్తృతంగా ప్రచారం చేసి డిపాజిట్ల సేకరణపై ప్రత్యేక దృష్టిసారించాలని జనార్థన కోరారు. ముఖ్యంగా వాయిదా మీరిన రుణబకాయిల వసూళ్లపై లీగల్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీసీబీ జనరల్ మేనేజర్ కంది చంద్రరావు, అప్కాబ్ డీజీఎం జి.ఎస్.ఎన్. రాజు, డీసీసీబీ ఓఎస్‌డి ఎస్.రామ్మూర్తి, డీసీసీబీ డిజీఎంలు పి.విజయలక్ష్మి, కె.వి.వి.ఆర్. ఎన్.సత్యనారాయణ (వాసు), సి.హెచ్.ఉమామహేశ్వరరావు, ఎ.జి.ఎంలు పి.వి.రమణ, లక్ష్మణరావు, పి.రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ ట్యూమర్ వ్యాధిగ్రస్తుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ



నెల్లిమర్ల, డిసెంబరు 1 ప్రభాతవార్త : మండలంలోని తంగుడుబిల్లి గ్రామంలో బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న పొదిలాపు చరణ్ (12)ను ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) గురువారం పరామర్శ చేశారు.ఆయన తండ్రి శ్రీనివాసరావుతోనూ, కుటుంబీకులతోనూ మాట్లాడారు. మనో ధైర్యంతో ఉండాలని సూచించారు.చరణ్ ను ఆరోగ్యాన్ని మెరుగు పర్చేందుకు ఏ రకమైన సహకారానికి తాను సిద్ధమేనని ఆయన అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వాళ్లె నాగేశ్వరరావు, మొయిద శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత




వేపాడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త : అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న వ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసినట్టు వల్లంపూడి ఎస్.ఐ రాజేష్ తెలిపారు. వేపాడ మండలం గుడివాడ గ్రామానికి చెందిన సిరపు రపు రామునాయుడు అనే వ్యక్తి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గురువారం సిబ్బందతో పాటు దాడిచేసి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో ఏడు మద్యం సీసాలను సీజ్‌చేసి, అమ్మకదారుడిని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయనపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తున్నామన్నారు.

## విద్యార్థుల చట్టాలపై అవగాహన ఏర్పరుచుకోవాలి



కురుపాం, డిసెంబర్ 1 ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి చట్టాలు తెలుసుకోవాలని కురుపాం ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ ఇ.ఆంజనేయులు అన్నారు. గురువారం కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి చట్టంపై విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అలాగే అమ్మాయిలు ప్రతి ఒక్కరూ వద్ద దిశ యాప్‌లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంనకు ప్రిన్సిపాల్ హరికృష్ణ అద్యక్షత వహించారు. లాయర్ అశోక్, లోక్ అదాలత్ సభ్యులు జి.వెంకటరావు, పిఎల్‌ఓ కోటేశ్వరరావు, గోవిందలు పాల్గొన్నారు.

## ఎలా ఉందో దిగ్గజాల దశ..!?





విజయనగరం (ప్రభాత వార్త) : ఒకరు విజయనగరం జిల్లాలో తెలుగుదేశం రాజకీయాలను నాలుగు దశాబ్దాలపాటు తన అధీనంలో ఉంచుకుని చక్రం తిప్పిన వ్యక్తి... ఆయన ఒకే అంటేనే ఎవరికైనా టికెట్. అధినేత ఒకనాడు ఎన్టీఆరే కానీ.. ఇప్పుడు చంద్రబాబు నాయుడే అవ్వనీ ఆయన టిక్కు పెడితేనే క్లిక్కు.. లేదంటే లక్కు అధోగతి పట్టేసినట్టే..!

ఇంకొకరు క్యారెక్టర్స్, పార్టీలు వేరైనా.. గాని ఒకేలా హవా నడిచిన.. మొదట్లో కాంగ్రెస్ వ్యవహారాలను.. తర్వాత వైసీపీ రాజకీయాలను ఒంటి చేత్తో శాసించిన ఘనాపాటి..!

ఇంతకీ ఆ ఒకరు.. ఆ ఇంకొకరు ఎవరు.. ఈ పాటికే అర్థ మయ్యే ఉంటుంది. మొదటి వ్యక్తి తెలుగుదేశం పార్టీకి విజయనగరం జిల్లాలో మూలవిరాట్టు.. మచ్చలేని రాజకీయ నాయకుడు పూసపాటి అశోక్ గజపతిరాజు..! ఇక రెండో వ్యక్తి విజయనగరం జిల్లాలో కాంగ్రెస్ వైభోగానికి బీజాలు వేసి అంచెలంచెలుగా హస్తాన్ని ఒక స్థాయికి తీసుకువెళ్లిపోయిన ఘటానాఘట సమర్థుడు బొత్స సత్యనారాయణ ఊరఫ్ సత్తిబాబు! విజయనగరం జిల్లాలో ఈ ఇద్దరు నాయకులది ఘన చరిత్రే.. ఒకరికి ఒకరు తీసిపోని విజయాల పరంపర..! వీరిలో అశోక్ గజపతి సాక్షాత్తు రాజకుటుంబం నుంచి రాజ కీయాల్లోకి వచ్చి ప్రజా జీవితంలో నలభై నాలుగు సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటే సత్తిబాబు ఎటువంటి రాజకీయ.. కుటుంబ నేపథ్యం లేకుండా వచ్చి తొలినాళ్ళలో ఉనికి కోసమే నానా పాట్లు పడి రెండు ఓటముల తర్వాత మూడో ప్రయత్నంలో 1999 పార్లమెంట్ మధ్యంతర ఎన్నికల్లో గెలుపు సాధించి ఆనాటి నుంచి విజయనగరం జిల్లాలో మకుటం లేని మహారాజుగా వెలిగిపోవడమేగాక రాష్ట్ర స్థాయిలో కూడా మొదట కాంగ్రెస్ పార్టీలో.. పిదప వైసీపీలో కీలక స్థాయికి ఎదిగిన దిగ్గజం..! ఈ ఇద్దరి గురించి ఇంత ఉపోద్ఘాతం అవసరమా అనుకోడానికి లేదు.. వారి చరిత్ర ఇంకా చాలా ఉంది. ఎంత చెప్పినా ఇంకా తరగనిది. అంతం కానిది..! ఇప్పుడు అసలు విషయాని కొస్తే.. అన్నట్టు ఈ ఇద్దరి క్రెడిట్లో అనేక ఘన విజయాలతో పాటు ఒక కామన్ క్లీన్ స్వీప్ చరిత్ర కూడా నమోదై ఉంది. అశోక్ గజపతిరాజు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ 1994 ఎన్నికల్లో విజయనగరం జిల్లాలోని 12 స్థానాలనూ గెలుచుకుని చరిత్ర సృష్టిస్తే సత్తిబాబు జమానాలో మొన్న 2019 ఎన్నికల్లో వైసీపీ జిల్లాలో తొమ్మిదింటికి తొమ్మిది స్థానాలనూ కైవసం చేసుకుని విజయ ఢంకా మోగించింది. ఇప్పుడు మ్యాటర్ ఏంటంటే అంతటి ఘన చరిత్ర కలిగి ఉండి గొప్ప విజయాలు సాధించిన అశోక్ గజపతిరాజు.. సత్తిబాబుల దశ రేపు 2024 ఎన్నికల్లో ఎలా ఉండబోతోంది!? ఈ ఇద్దరిలో అశోక్ ఇప్పటికీ తెలుగుదేశం పార్టీలో నిర్ణాయక శక్తిగానే ఉన్నారు. ఆయన చెప్పిన వారికే టికెట్ వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే సత్తిబాబు పరిస్థితి అలా లేదు.. ఆయన శాసించే స్థితిలో లేరు. అయినా గాని జిల్లాలో గెలుపోటములు ఆయన ఖాతాలోకే వెళ్లే పరిస్థితులు ఇప్పటికీ కొద్దో గొప్పో ఉన్నాయనేది నిర్వివాదం..! ఇంతకీ అసలు ఈ ఇద్దరూ తమ పార్టీలను విజయం వైపు నడిపించే స్థితిలో ఉన్నారా.. 1994లో వలె అశోక్ గజపతిరాజు మొత్తం స్థానాలను తెలుగుదేశం గొడుగు కిందకు తెచ్చే స్థితిలో ఉండకపోవచ్చు.. అలాగే సత్తిబాబు 2019 మాదిరి తొమ్మిది స్థానాలను వైసీపీ బుట్టలో వేసే సీన్ కూడా లేదు.. అసలు సత్తిబాబు సారథ్యంలోనే రేపటి ఎన్నికలకు వైసీపీ వెళ్లే పరిస్థితి కాదు..! ఇప్పుడిక కీలక అంశాన్ని ప్రస్తావిస్తే అసలు ఇటు అశోక్.. అటు సత్తిబాబు జిల్లాలో తమ పార్టీలను సంపూర్ణ విజయం వైపు నడపడం సంగతి అటుంచితే.. ఘన విజయమైనా కట్టబెట్టే పరిస్థితి ఉంటుందా అన్నది ప్రశ్నార్థకం. అయితే అసలు ఈ ఇద్దరూ వారి వారి నియోజకవర్గాల్లో గెలిచే సీన్ ఉన్నదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న..!

**ఆ అంశాలను కూలంకషంగా రేపటి కథనంలో చదువుదాం!**

02-12Pg10exS:Layout 1 12/2/22 12:41 AM Page 1





# ఫ్రాన్స్‌పై ట్యునీసియా గెలుపు

**అల్‌రయాన్(ఖతార్):** ఫిఫా ప్రపంచకప్ నాకౌట్‌ముందు మరో సంచలనం నమోదయింది. ఇప్పటికే ప్రీక్వార్టర్స్ బెర్త్ దక్కించుకున్న డిఫెండింగ్ ఛాంపియన్(ఫ్రాన్స్) తమ చివరిగేమ్‌లో అనూహ్యంగా ఓడింది. ఆ జట్టుజోరుకు అనామక ట్యునీషియా బ్రేకేసి మెగా టోర్నీలో సంచలనం రేపింది. బుధవారం జరిగిన గ్రూప్‌డి పోరులో ట్యునీషియా 1:0తో ఫ్రాన్స్‌ను ఓడించింది. మరో మ్యాచ్‌లో డెన్మార్క్‌ను ఆస్ట్రేలియా ఓడించడంతో ట్యునీషియాకు నాకౌట్ బెర్త్ దూరం అయింది. అయినా తమ చరిత్రలో చిరకాలం గుర్తుండిపోయే విజయం సాధించింది. 65శాతం బంతిని తన కబ్జాలోనే ఉంచుకున్నా ట్యునీషియాతోపోలిస్తేఫ్రాన్స్ ఆటగాళ్లు రెట్టింపుపాస్‌లు అందించినా గోల్‌కొట్టడంలో విఫలం అయ్యారు. ఎంబాపే సహ కొందరుఫ్రాన్స్ ఆటగాళ్లు మంచి ఛాన్స్‌లను వృథాచేసారు. ప్రథమార్ధంలోఫ్రాన్స్ స్పష్టమైన పైచేయి సాధించినా జట్టుగోల్‌చేయకుండా ట్యునీషియా రక్షణ వ్యూహం పనిచేసింది. సెకండాఫ్‌లో కొంచెం దూకుడుగా కదిలిన ట్యునీషియా ఆటగాళ్లు 58వ నిమిషంలో మంచి అవకాశం సృష్టించుకున్నారు. నిర్ణీత సమయం 90 నిమిషాలు పూర్తి అయి ఇంజురీ టైమ్ మొదలయ్యాక ఇంకోనిమిషం ఆట మిగిలి ఉండగా ఫ్రాన్స్ స్టార్‌గ్రీజ్‌మన్ ట్యునీషియా బాక్స్‌లో బంతి అందుకుని మెరుపుషాట్‌తోనెట్‌లోకి పంపించేశాడు. దీనితో ట్యునీషియా ఆటగాళ్లు షాకైన్నారు. కానీ రిఫరీ రీప్లేకోరితే అది ఆఫ్‌సైడ్ అని తేలడంతోఫ్రాన్స్‌కు గోల్ దక్కలేదు. మ్యాచ్ ట్యునీషియా సొంతం అయింది. ప్రపంచకప్‌లో ఆరుసార్లు తలపడిన ఆస్ట్రేలియా రెండోసారి నాకౌట్‌కు చేరింది. గ్రూప్‌డి మరోమ్యాచ్‌లో ఆసీస్ 1:0తో డెన్మార్క్‌పై విజయం సాధించింది. 60వ నిమిషంలో మాథ్యూ లెకీ విన్నింగ్ గోల్‌చేసి 2006 తర్వాత ఆసీస్‌ను ప్రీక్వార్టర్స్‌కు చేర్చాడు. ఈగ్రూప్‌లో తొలిరెండు మ్యాచ్‌ల్లో విజయాలు, చివరిమ్యాచ్‌లో ఓటమితోఫ్రాన్స్, ఆరుపాయింట్లతో గ్రూప్ టాపర్‌గా నిలిచింది. ఆస్ట్రేలియా కూడా అవే పాయింట్లతోఉన్నా గోల్ డిఫరెన్స్ తో రెండోస్థానంలో ఉంది. ఒకగెలుపు, ఓటమి డ్రాతో ట్యునీషియా నాలుగుపాయింట్లతోమూడోస్తానంలో ఉంది. డెన్మార్క్ ఒక డ్రా, రెండు ఓటములతో ఒక పాయింట్‌తోనాలుగోప్లేస్ దక్కించుకుంది.

# ముగ్గురుసభ్యులతో కొత్త క్రికెట్‌సలహాకమిటీ!



**న్యూఢిల్లీ:** బిసిసిఐ కొత్తక్రికెట్ సలహాకమిటీనిప్రకటించింది. ముగ్గురుసభ్యుతోకూడిన ఈ కమిటీ వివరాలు వెల్లడించింది. మాజీ క్రికెటర్లు అశోక్ మల్హోత్ర, జతిన్ పరంజేప్, సులక్షణ నాయక్‌లతో తాజాగా భర్తీచేసింది. ఈ సిఎసి తక్షణమే తమ బాధ్యతలను స్వీకరించింది. టి20 ప్రపంచకప్ వైఫల్యంతో వేటుకు గురైన చేతన్‌శర్మ సారథ్యంలోని సెక్షన్‌కమిటీస్థానంలో కొత్త సెలక్షన్‌ప్యానెల్ ఏర్పాటవుతుంది. ఈనెల 15వరకూ గడువున్న ఈప్రక్రియలో ఇప్పటికే 100మందికిపైగా దరఖాస్తులుచేసుకున్నారు. వందమందినుంచి కొత్త సిఎసి ఐదుగురిని ఎంపికచేసింది. కొత్త సిఎసికి ఎంపికైన మల్హోత్ర భారత్ తరపున ఏడు టెస్టులు, 20 వన్డేలు ఆడాడు. జతిన్ టీమిండియాకు నాలుగు వన్డేల్లోప్రాతినిధ్యం వహించాడు. ఇక సులక్షణభారత మహిళాక్రికెట్‌జట్టులో చాలాకాలం సేవలందించింది. ఆమె తన 11 ఏళ్లక్రికెట్‌కెరీర్‌లో రెండుటెస్టులు,46 వన్డేలు, 31 టి20లు ఆడింది. సెలక్షన్‌కమిటీతోపాటు జట్టుకోచ్‌లను కూడా సిఎసియే ఎంపికచేస్తుంది. బిసిసిఐ అనుసరించాలనిభావిస్తున్న స్ప్లిట్‌కోచింగ్‌తోపాటు వేర్వేరు కెప్టెన్లప్రతిపాదనలపైనా చర్చించాల్సి ఉంటుంది. ప్రస్తుత కోచ్‌లపనితీరుతోపాటు సెలక్షన్‌కమిటీతో రొటేషన్‌పాలసీ వంటి అంశాలు చర్చించి వాటిపై బిసిసిఐకి క్రికెట్ సలహా కమిటీ నివేదిక అందచేస్తుంది.

# ఫిఫా టోర్నీనుంచి ఇరాన్, వేల్స్ నిష్క్రమణం

**దోహా:** ఫిఫా ప్రపంచకప్ టైటిల్‌ఫేవరెట్లలో ఒకటైన ఇంగ్లండ్ అంచనాలను నిలబెట్టుకుంటూ నాకౌట్‌కు చేరింది. ఎలాంటి నాటకీయతకు తావులేకుండా వేల్స్‌పై గెలిచి అగ్రస్థానంతో ముందంజవేసింది. ఇరాన్ మరోవైపు పోటీ ఎదుర్కొని నిలబడ్డ అమెరికాగ్రూపులో రెండోస్థానంతో ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టింది టోర్నీనుంచి ఇరాన్, వేల్స్ నిష్క్రమించాయి. అర్ధరాత్రి దాటినతర్వాతజరిగిన గ్రూప్‌బి పోరులో ఇంగ్లండ్ 3:0తేడాతో వేల్స్‌ను చిత్తుచేసింది. రెండు గోల్స్‌తో మార్కస్ రష్‌ఫోర్డ్ 50వ, 68వ నిమిషాల్లో సత్తా చాటాడు. ఫిల్‌ఫోడెన్ 51వనిమిషంలో గోల్‌కొట్టాడు.



2020 యూరోకప్‌ఫైనల్‌లో ఇటలీతో పెనాల్టీ షూటౌట్‌లో గోల్‌చేయడంలో విఫలం అయి జాతి వివక్ష దూషణలకు గురైన రష్‌ఫోర్డ్ ఇప్పుడు జట్టుకే హీరోగా నిలిచాడు. ఆట పదోనిమిషంలో గోల్‌చేసేందుకు రష్‌ఫోర్డ్‌కు మంచి అవకాశం వచ్చింది. కానీ ప్రత్యర్థి గోల్‌కీపర్‌ను ఆతడు దాటలేకపోయాడు. 38వ నిమిషంలో ఫోడెన్ కిక్‌గోల్ పోస్టుపైనుంచి వెళ్లిపోయింది. రెస్ట్ తర్వాత ఇంగ్లండ్ ఉధృతంచేసింది. ఫ్రీకిక్‌సాయంతో పెనాల్టీవద్దకు బయటినుంచి బంతిని నేరుగా గోల్‌పోస్ట్‌లోకి పంపించి రష్‌ఫోర్డ్ ఖాతాతెరిచాడు. వెంటనే కెప్టెన్ హ్యారీకేన్ బంతి అందుకున్న ఫోడెన్ ఎలాంటి తప్పుచేయకుండా గోల్ సాధించాడు. ప్రత్యర్థిని నిలువరించేందుకు వేల్స్ కూడా గట్టిగానే ప్రయత్నించింది. కానీ గోల్ పోస్టుముందు అద్భుతంగా నిలిచిన ఇంగ్లండ్ గోల్‌కీపర్ పిక్‌ఫోర్డ్ ముందు ఆజట్టు ఆటలుసాగ లేదు. అంతలోనే ఇద్దరు డిఫెండర్లను, గోల్‌కీపర్‌ను తప్పిస్తూ రష్‌ఫోర్డ్ చక్కటిగోల్‌చేసాడు. బంతి గోల్‌కీపర్ కాళ్లమధ్యనుంచి లోపలికి వెళ్లింది. తర్వాత ఆధిక్యాన్ని ఇంగ్లండ్ నిలబెట్టుకుంది. మూడుమ్యాచ్‌ల్లో రెండు విజయాలు ఒడ్రాతో గ్రూపులో అగ్రస్థానంలో ఇంగ్లండ్‌నిలిచింది. 64 ఏళ్లతర్వాతప్రపంచకప్‌లో ఆడిన వేల్స్ జట్టు ఒడ్రా, రెండు ఓటములతో చివరిస్థానంతో నిష్క్రమించింది. ప్రీక్వార్టర్స్ లో సెనెగల్‌లో ఇంగ్లండ్ తలపడుతుంది.

# లబుషేన్, స్టీవ్‌స్మిత్‌ల డబుల్‌సెంచరీ



**పెర్త్:** వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్‌స్మిత్ 311 బంతుల్లో 17 ఫోర్లతో 200 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. మార్నస్ లబుషేన్ 350 బంతుల్లో 20ఫోర్లు సిక్స్‌తో 204 పరుగులుచేసి డబుల్‌సెంచరీలతో చెలరేగారు. తమకు కలిసొచ్చిన ఫార్మాట్‌లో చెలరేగిపోయారు. దాంతో 293/2 ఓవర్‌నైట్‌స్కోర్‌తో రెండోరోజు ఆటను కొనసాగించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌ను 598/4తో డిక్లేర్‌చేసింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఐదు విఫలం అయినా ఉస్మాన్ ఖ్వాజా 65, ట్రావిస్ హెడ్ 99 తో రాణించారు. విండీస్ బౌలర్లలో క్రైగ్‌బ్రాత్‌వైత్ రెండు వికెట్లు, జైడెన్‌సీల్స్, కైల్‌మేయర్స్ తలోవికెట్ పడగొట్టారు. టెస్టుల్లో 29వ సెంచరీచేసిన స్టీవ్‌స్మిత్ ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్‌బ్రాడ్‌మాన్‌రికార్డును సమంచేసాడు. స్మిత్ 155 ఇన్నింగ్స్‌లో 29 సెంచరీలుచేయగా బ్రాడ్‌మాన్ 79 ఇన్నింగ్స్‌లో ఈఘనతసాధించాడు. భారత క్రికెటర్ సచిన్‌టెండూల్కర్ 148వ ఇన్నింగ్స్‌లో 29 శతకాలుపూర్తిచేసాడు. ఆస్ట్రేలియా తరపున టెస్టుల్లో అత్యధికశతకాలు చేసిన క్రికెటర్లలో రిక్కీపాంటింగ్ 41, స్టీవ్‌వా 32, మాథ్యూ హెడెన్30 తర్వాతస్థానాల్లోనిలిచారు. 293/2 ఓవర్‌నైట్‌స్కోరుతో రెండోరోజు ఆటను కొనసాగించిన ఆసీస్ దూకుడుగా ఆడింది. బుధవారంసెంచరీపూర్తిచేసిన లబుషేన్‌రెండోరోజు డబుల్‌సెంచరీపూర్తిచేసాడు. ఇక స్మిత్ కూడా 59 పరుగులవద్ద రెండోరోజు ఇన్నింగ్స్‌ప్రారంభించి సెంచరీతోపాటు డబుల్‌సెంచరీ అందుకున్నాడు. లబుషేన్‌తోకలిసి 251 పరుగులజోడించిన స్మిత్‌తర్వాత ట్రావిస్‌హెడ్ 99 పరుగులుచేసాడు ఆతడితోకలిసి 196 రుగులజోడించాడు. స్మిత్ డబుల్‌సెంచరీ పూర్తయ్యాక ట్రావిస్‌హెడ్‌సెంచరీ ముంగిట ఔట్‌కావడంతోకెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఆసీస్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేసాడు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన విండీస్ 23 ఓవర్లలో 66 పరుగులుచేసింది.

ఆట



# వన్డేసిరీస్‌కు ముందు బంగ్లాకు షాక్

## వెన్నునొప్పితో స్టార్‌ఫేసర్ దూరం

**న్యూఢిల్లీ:** భారత్‌తోమూడు వన్డేలసిరీస్‌ప్రారంభానికిముందు బంగ్లాదేశ్ జట్టుకు గట్టిషాక్ తగిలింది. జట్టు స్టార్‌పేసర్ అహ్మద్ వెన్నునొప్పితో ఆదివారంజరిగే తొలి వన్డేకు తూరం అయ్యాడు. కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ ఆడటంపైకూడా సందేహాలునెలకొన్నాయి. వామప్‌గేమ్‌లో ఆతను గజ్జగాయానికి లోనయ్యాడు. టస్కిన్ అహ్మద్ తొలివన్డే ఆడటంలేదని బంగ్లా క్రికెట్‌బోర్డు చీఫ్ సెలక్టర్ మిన్‌హజుల్ అబెదిన్ తెలిపాడు. వెన్ను నొప్పితో భారత్‌తోజరిగే తొలి వన్డేకు టస్కిన్ అహ్మద్ దూరం అయ్యాడు. ఆతని గాయం పురోగతినిబట్టి మిగతా మ్యాచ్‌లు ఆడటంపై తుదినిర్ణయం తీసుకుంటామని వెల్లడించాడు. తమీమ్ ఇక్బాల్ స్కాన్‌రిపోర్టు కోసం చూస్తున్నట్లు అబెదిన్ తెలిపాడు. ఫిజియోస్కాన్‌రిపోర్టు కావాలన్నాడు. ఆది వచ్చాకే ఆడేదీ లేనిదీ తెలుస్తుందన్నాడు. ఆతడు జట్టులో లేకుంటే బౌలింగ్ బలహీనం అవుతుంది. ఆతనిస్థానంలో షోర్‌ఫిఫుల్ ఇస్లామ్ ఆడే అవకాశం ఉంది. మూడు వన్డేల సిరీస్‌తోపాటు టెస్ట్‌సిరీస్‌కోసం బంగ్లాదేశ్‌కు టీమిండియా వెళు తోంది. న్యూజిలాండ్‌పర్యటనకు దూరంగ ఆఉన్న కోహ్లీ, రోహిత్, రాహుల్‌లు ఈసిరీస్‌తో రీ ఎంట్రీ ఇస్తున్నా రు. ఈపర్యటనతో టీమిండియా వన్డేప్రపంచకప్ సన్నాహాలుప్రారంభం అవుతుంది. డిసెంబరునాలుగునుంచి పదివరకూ మూడువన్డేలసిరీస్‌జరుగుతుంటే ఈనెల 14నుంచి 26వరకూ రెండు టెస్ట్‌లసిరీస్‌జరుగుతుంది. ఈ రెండుసిరీస్‌లకు 15 మందిసభ్యులతో ఉన్న జట్లను బిసిసిఐ వెల్లడించింది. వన్డేజట్టులో రోహిత్‌వర్మ, శుభ్‌మన్‌గిల్, కోహ్లీ, రజత్‌పటీదార్, శ్రేయస్ అయ్యర్; రాహుల్‌త్రిపాఠి, వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్, షెహబాజ్ అహ్మద్, కెఎల్‌రాహుల్; రిషబ్‌పంత్, ఇషాన్‌కిషన్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, దీపక్ చాహర్; కుల్దీప్‌సేన్‌లు ఉంటారు. ఇక టెస్ట్ టీమ్‌లో రోహిత్‌తోపాటు గిల్, పుజారా, కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కెఎల్‌రాహుల్; రిషబ్‌పంత్, శ్రీకర్‌భరత్, కుల్దీప్‌యాదవ్, శార్థూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్‌లుంటారు.

# పోలండ్‌పై గెలిచి ప్రీక్వార్టర్స్‌కు అర్జెంటీనా



**దోహా:** ఫిఫా ప్రపంచకప్ 2022లో నాకౌట్‌చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో అర్జంటీనా అదరగొట్టింది. బుధవారం గ్రూప్‌సీలో భాగంగాజరిగిన మ్యాచ్‌లో అర్జంటీనా 2:0తో పోలండ్‌ను ఓడించి ప్రీక్వార్టర్స్‌కు దూసుకువెళ్లింది. 46వ నిమిషంలో అర్జంటీనా ఆటగాడు అలెక్స్‌మాక్ ఆలిస్టర్‌గోల్‌చేసి 1:0 ఆధిక్యం సాధింస్తే 67వ నిమిషంలో జులియన్ అల్వరెజ్ మరోగోల్‌కొట్టి 2:0తో ఆధిక్యం డబుల్‌చేసాడు. చివరివరకూ అర్జంటీనా ఆధిక్యం కాపాడుకుని విజయంతో నాకౌట్‌చేరింది. చివరి ప్రపంచకప్ ఆడుతున్న అర్జంటీనా స్టార్ లియోనల్ మెస్సీ టైటిల్ గెలవాలన్న ఆశలు సజీవంగా నిలిచాయి. గ్రూప్‌సిలో జరిగిన మరో మ్యాచ్‌లో మెక్సికో 2:1తో సౌదీ అరేబియానోడించింది. ఈఫలితంతో అర్జంటీనాతో పోలండ్‌కు మార్గం సులువుచేసింది.సౌదీ అరేబియాతోమ్యాచ్‌లో 2:1తేడాతోఓడిన అర్జంటీనా తర్వాత 2:0తో మెక్సికోపై గెలిచింది. అయితే సౌదీ మెక్సికోమధ్య మ్యాచ్‌ఫలితంమీద అర్జంటీనా ప్లేఆఫ్స్ ఆశలుఆధారపడి ఉన్నాయి. లియోనెల్‌మెస్సీకి పోలండ్‌తోజరిగే మ్యాచ్‌చివరి వరల్డ్‌కప్‌మ్యాచ్ అవుతుందని భావించారు. అయితే మెక్సికో, సౌదీని ఓడించి అర్జంటీనాకు లైన్‌క్లియర్‌చేసింది. లియోనెల్ మెస్సీకి ఇది 999వ మ్యాచ్‌కాగా 22వ ఫిఫా వరల్డ్‌కప్ మ్యాచ్‌కావడం గమనార్హం.

# జొమాటో షేర్ల ర్యాలీ


**ముంబై, డిసెంబరు 1:** ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ జొమాటో పేరు మార్కెట్లో మరోసారి చర్చల్లోకి వచ్చింది. చైనాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా గ్రూప్ తన జొమాటో పెట్టుబడుల్లో 3.5శాతాన్ని విక్రయిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే షేర్లను విక్రయించింది. షేర్ల విక్రయం వల్ల ఒత్తిడి పెరుగుతుందని అందరూ భావించినప్పటికీ, సింగపూర్ ప్రభుత్వం జొమాటోలో వాటాలు కొనుగోలుచేయడం ఇన్వెస్టర్లలో భారీ ఊరటనిచ్చింది. నవంబరు 30న సింగపూర్ ప్రభుత్వ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీకి చెందిన సంస్థ దేశీయ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో 9.80కోట్ల షేర్లను కొనుగోలు చేసింది. ప్రస్తుతం



ఇది అతిపెద్ద పెట్టుబడిగా చెప్పుకోవచ్చు. ఈ క్రమంలో కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇలో రూ.65.55 వద్ద ట్రేడవుతోంది. కామాస్ ఇన్వెస్ట్‌మెంట్స్ జొమాటోకు చెందిన 9.80 కోట్ల షేర్లను కొనుగోలు చేసింది. దీంతో జొమాటోలో 1.14 శాతం వాటాను సొంతం చేసుకుంది. ఈ డీల్ తర్వాత కామాస్ మొత్తం పెట్టుబడులు 4శాతానికి చేరుకుంటుంది. ఒక్కో షేరును రూ.62 చొప్పున రూ.607 కోట్లను వెచ్చించి కొనుగోలు చేసింది. ఇదే క్రమంలో అలిపే సింగపూర్ 26,28,73,507 జొమాటో షేర్లను 62.06 రూపాయల వద్ద విక్రయించింది. ఈ బ్లాక్ డీల్ నేపథ్యంలో స్టాక్ దాదాపుగా 5శాతం పెరిగింది. ఓపెన్ మార్కెట్ పద్ధతిలో చైనా కంపెనీ అలీబాబా రూ.1,630 కోట్ల విలువైన

# వారం మొత్తం స్టాక్ సూచీలకు లాభాలే

**ముంబై, డిసెంబరు 1:** అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఎనిమిదో రోజూ దూసుకెళ్లింది. గురువారం ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. గత కొన్ని రోజుల తరహాలోనే సూచీలు గురువారం కూడా సరికొత్త గరిష్టానికి చేరాయి. అమెరికాలో వడ్డీరేట్ల పెంపు విషయంలో వేగాన్ని తగ్గిస్తామన్న ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ సంకేతాలు సూచీల పరుగుకు



దోహదం చేశాయి. మరోవైపు చమురు ధరలు దిగువ శ్రేణుల్లో ట్రేడవుతుండడం, రూపాయి బలపడడం కూడా ర్యాలీకి కలిసొచ్చాయి. సెన్సెక్స్ ఉదయం 63,357.99 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఇంట్రాడేలో 63,583 వద్ద సరికొత్త జీవనకాల గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 184.54 పాయింట్లు పెరిగి 63,284.19 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 54.15 పాయింట్లు పెరిగి 18,812.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్, టిసిఎస్, టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐసిఐసిఐ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూని లీవర్, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, డాక్టర్ రెడ్డీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. వొడాఫోన్ ఐడియా షేరు గురువారం ఒకశాతానికిపైగా క్షీణించింది. క్యామాస్ ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.608 కోట్లలో 98 మిలియన్ల జొమాటో షేర్లను కొనుగోలు చేసింది. మరోవైపు అలీబాబా గ్రూప్ 263 మిలియన్ల షేర్లను విక్రయించిన విషయం విదితమే. దీంతో జొమాటో స్టాక్ ధర గత రెండు రోజుల్లో 5శాతానికిపైగా పెరిగి రూ.66.65 వద్ద నిలిచింది.

# తగ్గిన జెట్ ఇంధన ధరలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** విమాన ఇంధన ధరల్ని దేశీయ చమురు మార్కెటింగ్ సంస్థలు 2.3శాతం కుదించాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గడమే ఇందుకు కారణం. మరోవైపు పెట్రోల్, డీజిల్‌తో పాటు వంట గ్యాస్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. తాజా సవరణతో విమాన ఇంధనం ధర కిలోలీటర్‌పై రూ.2,775 తగ్గి రూ.1,17,587.64కు చేరింది. ఇది విమానయాన సంస్థలకు ఊరటనిచ్చే అంశం. ఆయా సంస్థల కార్యకలాపాల నిర్వహణకు



అయ్యే ఖర్చులో 40శ్రాతం వాటా ఇంధనానిదే. గత నెల కూడా కిలోలీటర్ ఎటిఎఫ్ ధరను చమురు సంస్థలు రూ.4,842.37 తగ్గించాయి. అంతర్జాతీయ ముడి చమురు ధరలు, విదేశీ మారక రేట్లను అనుగుణంగా ఎటిఎఫ్ ధరల్ని ప్రతినెలా ఒకటో తారీఖున సవరిస్తుంటాయి. పెట్రోల్, డీజిల్ ధరల్ని మాత్రం చమురు సంస్థలు మార్చలేదు. వరుసగా ఎనిమిది నెలల నుంచి ఈ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, లీటరు డీజిల్ ధర రూ.89.62గా ఉంది. మరోవైపు వరుసగా ఏడు నెలల పాటు వంటగ్యాస్ వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించినప్పటికీ, ఈ నెల మాత్రం ఎలాంటి సవరణ చేయకపోవడం విశేషం.

# రూ.98వేల కోట్లు పీనోట్స్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశీయ కేపిటల్ మార్కెట్లో పార్టిసిపేటరీ నోట్ల ద్వారా పెట్టుబడులు అక్టోబర్ చివరికి రూ.97,784 కోట్లకు చేరాయి. ఈ యేడాది ఇవి గరిష్టస్థాయి పెట్టుబడులు కావడం గమనించాలి. సెబి వద్ద నమోదైన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు విదేశీ ఇన్వెస్టర్లకు పీనోట్స్‌ను జారీచేస్తుంటారు. ఈ నోట్స్ ద్వారా విదేశీ ఇన్వెస్టర్లు భారత కేపిటల్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టుకోవచ్చు. సెబి వద్ద ఉన్న డేటా ప్రకారం, సెప్టెంబరు చివరికి పీనోట్స్ పెట్టుబడులు ఈక్విటీ, డెట్, హైబ్రిడ్ సెక్యూరిటీల్లో కలిపి రూ.88,813 కోట్లుగా ఉంటే, అక్టోబరు చివరికి రూ.97,784 కోట్లకు చేరాయి. సాధారణంగా ఎఫ్‌పిఐ పెట్టుబడుల ధోరణిని పీ నోట్ల పెట్టుబడులు అనుసరిస్తుంటాయి. అక్టోబరు నాటికి వచ్చిన పీనోట్ల మొత్తం పెట్టుబడుల్లో రూ.88,490 కోట్లు ఈక్విటీల్లో, రూ.9,105 కోట్లు డెట్‌లో, రూ.190కోట్లు హైబ్రిడ్ సెక్యూరిటీల్లోకి వచ్చాయి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ నిదానించినప్పటికీ, భారత్ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది. ఇది విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది. రూపాయి స్థిరంగా ఉండడం విదేశీ ఇన్వెస్టర్లలో నమ్మకం కలిగిస్తోంది అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వికె విజయ్‌కుమార్ తెలిపారు.



# ఆపిల్ విషయంలో మాట మార్చిన మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 1:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడు, ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ మాట మార్చారు. టెక్ దిగ్గజం ఆపిల్‌పై యుద్ధాన్ని ప్రకటించిన ఆయన వెనక్కి తగ్గారు. కొన్ని రోజుల కిందట ఆపిల్‌పై మస్క్ పలు ఆరోపణలు చేశారు. ట్విట్టర్‌లో ఆపిల్ తమ ప్రకటనల్ని నిలిపివేసిందన్నారు. అలాగే తమ యాప్ స్టోర్ నుంచి ట్విట్టర్‌ను తొలగిస్తామని ఆపిల్ సంస్థ బెదిరిస్తోందని ఆరోపించారు. అసలేం జరుగుతోందని ఆపిల్ సిఇఒ టిమ్ కుక్‌ను ప్రశ్నిస్తూ ట్వీట్లు చేశారు. యాప్ స్టోర్ నుంచి ట్విట్టర్‌ను తొలగిస్తే, తానే మొబైల్ ఫోన్ల రంగంలోకి దిగుతానని కూడా ప్రకటించారు. ఈ క్రమంలో మస్క్ ఆపిల్ సిఇఒ టిమ్ కుక్‌తో భేటీ అయ్యారు. ఆపిల్ ప్రధాన కార్యాలయంలో కుక్‌ను కలిసి తర్వాత మస్క్ మాట మార్చేశారు. అసలు ఆపిల్ తమ యాప్ స్టోర్ నుంచి ట్విట్టర్‌ను తొలగించాలని ఎప్పుడూ అనుకోలేదని చెప్పారు. టిమ్‌కుక్‌తో సమావేశమైన తర్వాత మస్క్ ట్విట్టర్‌లో ఈ విషయాన్ని ప్రస్తావించారు. మా ఇద్దరి మధ్య మంచి సంభాషణ జరిగింది. ఇతర విషయాలతోపాటు యాప్ స్టోర్ నుంచి తొలగించే అవకాశం ఉన్న ట్విట్టర్ గురించిన అపార్థాన్ని మేము పరిష్కరించాము. ఆపిల్ ఎప్పుడూ అలా భావించలేదని టిమ్ స్పష్టంగా చెప్పారు అని మస్క్ ట్వీట్ చేశారు.



# 8 డాలర్లు కాదు 80 డాలర్లు ఇస్తాం! ట్విట్టర్ బ్లూటిక్‌పై పేటిఎం చీఫ్


**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ట్విట్టర్‌లో నకిలీ ఖాతాల బెడద తొలగిస్తే నెలనెలా చెల్లించే ఫీజు విషయంలో ఎలాంటి ఇబ్బందిలేదంటూ పేటిఎం చీఫ్ విజయ్ శేఖర్ శర్మ గురువారం ట్వీట్ చేశారు. ఫేక్ అకౌంట్లను ఎప్పటికప్పుడు ఏరివేస్తే బ్లూటిక్ కోసం నెలకు 8 డాలర్లు కాదు 80 డాలర్లు అయినా చెల్లిస్తామని అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేటిఎం ఎదుర్కొంటున్న ఇబ్బందిని ట్విట్టర్ చీఫ్ ఎలాన్ మస్క్ దృష్టికి తీసుకొచ్చారు. పేటిఎం కస్టమర్ కేర్ పేరు, పేటిఎం అధికారిక లోగోతో నడుస్తున్న ట్విట్టర్ అకౌంట్‌ను రీట్వీట్ చేస్తూ, ఇలాంటి నకిలీ ఖాతాలను ఎప్పటికప్పుడు ఏరివేసే సమర్థవంతమైన వ్యవస్థను తీసుకురావాలని పేటిఎం చీఫ్ విజయ్ శేఖర్ శర్మ ఎలాన్ మస్క్‌ను కోరారు. అలా చేస్తే ట్విట్టర్ బ్లూ టిక్ ఫీజు ఒకటి కాదు పది రెట్లు పెంచినా మారుమాట్లాడకుండా చెల్లించేందుకు సిద్ధమని శర్మ వివరించారు. ట్విట్టర్‌లో నకిలీలను తొలగించేందుకు, సెలబ్రిటీల ఖాతాలకు అధికారిక గుర్తింపునిచ్చేందుకు కంపెనీ ఆయా ఖాతాలకు బ్లూ టిక్ బ్యాడ్జిని అందిస్తుంది. ఇందుకోసం నెలనెలా నాలుగు డాలర్ల ఫీజును ఆయా వ్యక్తులు, సంస్థల నుంచి ట్విట్టర్ వసూలు చేసేది. ట్విట్టర్‌ను కొనుగోలుచేశాక మస్క్ ఈ ఫీజును రెట్టింపు చేశారు. నెలనెలా 8డాలర్లు చెల్లించాలని తేల్చి చెప్పారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తినా మస్క్ వెనక్కి తగ్గలేదు.



# వాణిజ్యం

## యూనికార్న్ చేతికి 'యూనిమాక్ట్స్'

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** యూనికార్న్ స్టార్టప్ కంపెనీ జెట్‌వెర్క్ మాన్యుఫాక్చరింగ్ అమెరికాకు చెందిన యూనిమాక్ట్స్‌ను 39మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.320 కోట్లు పెట్టి కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొనుగోలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే పూర్తవుతుందని తెలిపింది. జెట్‌వెర్క్ కంపెనీ గత ఆరు నెలల్లో నాలుగో కంపెనీని కొనుగోలు చేస్తుండడం గమనించాలి. తాజా ఒప్పందం మాత్రం తొలి విదేశీ కొనుగోలు అవుతుంది. ఏరోస్పేస్, డిఫెన్స్,



ఆయిల్ అండ్ గ్యాస్, రైల్వేకు సంబంధించి సరఫరా వ్యవస్థలో భాగమైన కంపెనీలను జెట్‌వెర్క్ ఇప్పటి వరకు కొనుగోలు చేసింది. ఇండస్ట్రియల్, కన్స్యూమర్ ఉత్పత్తులను కాంట్రాక్ట్ విధానంలో తయారు చేసి అందించడం జెట్‌వెర్క్ చేసే పని.

## ఎన్‌డిటివి నుంచి తప్పుకున్న రవీశ్ కుమార్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ఎన్‌డిటివిలో సుదీర్ఘకాలం పాటు పనిచేసిన సీనియర్ జర్నలిస్టు, రామన్ మెగసెసె అవార్డు గ్రహీత రవీశ్ కుమార్ ఆ సంస్థ నుంచి తప్పుకున్నారు. ఎన్‌డిటివిలో చోటు చేసుకుంటున్న కొన్ని పరిణామాల వల్ల ఆయన రాజీనామా చేశారు. ఎన్‌డిటివి ప్రమోటర్ సంస్థ అయిన ఆర్ఆర్‌పిఆర్ హోల్డింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంస్థ వ్యవస్థాపకులు రాధికా రాయ్, ప్రణయ్ రాయ్ రాజీనామా చేసిన మరుసటి రోజే రవీశ్ కుమార్ వైదొలగడం విశేషం. రవీశ్ రాజీనామాను ఎన్‌డిటివి గ్రూప్ ప్రెసిడెంట్ సుపర్ణ సింగ్ ధ్రువీకరించారు. రవీశ్ కుమార్ రాజీనామా విషయాన్ని సంస్థ ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా తెలియచేశారు. రాజీనామా వెంటనే అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఎన్‌డిటివి అదానీ గ్రూప్ టేకోవర్ చేస్తున్నట్లు చేసిన ప్రకటనకు కొద్ది రోజుల ముందే యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించిన రవీశ్, ఇకపై ఆ మాధ్యమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియచేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.